


బారముల్లా ఇండియా పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతం.

మిత్రవింద వేగంగా పరిగెత్తుతుంది. ఆయాసంతో ఆమె గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి. కాళ్ళు విపరీతంగా నొప్పి పుడుడుతున్నాయి. ఒళ్ళంతా చెమటతో నిండిపోయింది. పరిగెత్తుతునే వెనక్కు తిరిగి చూసింది. వెనుక రాహుల్ వేగంగా ఆమె వైపుకు దూసుకు వస్తున్నాడు. అతని మొహం అస్తమిస్తున్న సూర్యుడిలా ఎర్రగా ఉంది. కోపంతో ప్రళయకాల ప్రభంజనుడిలా ఊగిపోతున్నాడు అతను. పళ్ళు పట్టపటకొరుకుతూ ఆమె కేసి దూసుకు వస్తున్నాడు. అతని చేతిలో యాసిడ్ సీసా ఉంది.

ఆ యాసిడ్ తో ఆమె మొహాన్ని కాల్చాలని అతన ప్రయత్నం. అదృష్టవశాత్తు ఈ విషయం ముందే గ్రహించింది మిత్రవంద. విద్యుత్ వేగంతో రియాక్ట్ అయింది. అడ్డుగా ఉన్న అతన్ని బలంగా పక్కకు తోసి మెయిన్ గేటు వైపు పరిగెత్తింది. క్షణంలో మెయిన్ రోడ్డు మీదుక వచ్చింది.

రాహుల్ తన వెనుక వస్తున్నాడో లేదో ఆమె గ్రహించలేదు. ఎలాగైన తన ప్రాణాలు కాపాడుకోవాలి ఆమె ప్రయత్నం. అందుకే తుపాకి నుంచి వెలువడిన బుల్లెట్ లా ముందుకు దూసుకుపోయింది. లేని శక్తిని కాళ్ళకు తెచ్చుకుని రేసు గుర్రంలా ముందుకు పరిగెత్తింది. పరుగెత్తటం అలవాటు లేకపోవటం వల్ల కాళ్ళు విపరీతంగా నొప్పి పుడుతున్నాయి. ఇంకా కొంచం సేపు ఇలాగే పరిగెత్తితే ఆమె తప్పకుండ ఆలసిపోతుంది.

అప్పుడు తప్పకుండ రాహుల్ చేతికి చిక్కుతుంది. ఆ తరువాత ఆమెను పాలాక్షుడు కూడా కాపాడలేడు. ఈ విధమైన ఆలోచనలతో మరికొంత దూరం పరిగెత్తింది. అప్పటికే ఆమె బాగా డస్సిపోయింది. విపరీతంగా దాహం వేస్తుంది. బ్యాగ్ లో వాటర్ బాటిల్ ఉంది. కాని దాన్ని తీసి తాగే

సమయం ఆమెకు లేదు. కొంచం వేగం తగ్గించి దాక్కోవటానికి ఏదైన స్థలం ఉందా లేదా చుట్టు చూసింది. ఎదురుగా అవతలవైపు మెయిన రోడ్డు మీద ఆమెకు విశాలమైన కంచె కనిపించింది. ఆ కంచె ఇనుపతీగలతో గట్టిగా నిర్మించబడిఉంది. మాములుగా అయితే ఆ కంచెకు కన్నం చెయ్యటం చాల కష్టం. కాని మిత్రవింద అదృష్టవంతురాలు. ఎవరో ఆ కంచెలో పెద్ద కన్నం చేశారు. ఒక మనిషి సునాయసంగా దూరే కంత చేశాడు. ఫెన్సింగ్ అవతలవైపు చిన్న గుహ ఉంది. అది సహజంగా ఏర్పడిన గుహ. మనుష్యులు నిర్మించింది కాదు. ఆ గుహలో ఏముందో ఎవరికి తెలియదు. ఆ విషయం గురించి ఆమె ఆలోచించలేదు.

ఫెన్సింగ్ లో కంత చూడగానే ఆమె కళ్ళు మెరిశాయి. ఇంకేం ఆలోచించలేదు. రోడ్డు క్రాస్ చేసి అవతలవైపుకు చేరుకుంది. ఫెన్సింగ్ లో ఉన్న కంతలోంచి దూరి గుహ దగ్గరకు చేరుకుంది. ఎందుకైన మంచిదని ఒకసారి అటు ఇటు చూసింది. చుట్టుపక్కల ఎవరు కనిపించలేదు. భారంగా నిటుర్చి గుహలోకి వెళ్ళింది.

టైం ఎంతయిందో తెలియదు. కాని బయట మాత్రం విపరీతంగా వేడిగా ఉంది. సూర్యుడు తన ప్రతాపాన్ని పూర్తిగా చూపిస్తున్నాడు. ఎండ విపరీతంగా మండిపోతుంది. పైగా వేడిగాలులు కూడా వీస్తున్నాయి. గుహలోకి వచ్చిన మిత్రవింద నేలమీద కూర్చుంది. లోపల చాల చల్లగా ఏసీలో కూర్చున్నట్టుగా ఉంది. బ్యాగ్ తీసి నేలమీద పెట్టింది. దానిపక్కన తన సెల్ పెట్టింది.

ఆమెను తరుముకుంటు వచ్చిన రాహుల్ అప్రయత్నంగా ఫెన్సింగ్ దగ్గర ఆగిపోయాడు. అంతవరకు కోపంతో కుతకులాడిపోతున్న అతని మొహం ప్రసన్నంగా మారింది. మిత్రవింద గుహలోకి వెళ్ళటం అతను చూశాడు. ఆమె తన చేతికి చిక్కలేదని అతను వర్రికాలేదు. పైపెచ్చు సంతోషించాడు. దానికి కారణం మిత్రవింద దాక్కున్న చోటు.

అది భారత భూభాగానికి చెందిన స్థలం కాదు. పాకిస్థాన్ కు చెందినది. అందుకే దాదాపు పాతికమైళ్ళు చుట్టు ఆ కంచెను ఏర్పాటుచేశారు. ఆ కంచెదాటి ఎవరు లోపలికి వెళ్ళటానికి వీలులేదు. ఒక వేళ వెళితే వాళ్ళు తిరిగిరారు. తిరిగివస్తే శవ రూపంలో వస్తారు. ఈ విషయం అక్కడ ఉన్న వాళ్ళందరికి తెలుసు. నిజానికి ఈ విషయం మిత్రవిందకు కూడా తెలుసు. కాని కంగారులో భయంలో ఆమె ఆ విషయం మరిచిపోయింది. పెనం మీద నుంచి తప్పించుకోవాలని నిప్పుల కుంపటిలోకి వెళ్ళింది. ఆ సంగతి ఆమెకు ఆ సమయంలో గుర్తుకురాలేదు.

అందుకే రాహుల్ లోపలికి వెళ్ళలేదు. కొన్ని క్షణాలపాటు బయట ఉండిపోయాడు. తరువాత ఏదో తట్టినట్టు తలపంకించి వెనక్కి తిరిగాడు. చేతిలో ఉన్న యాసిడ్ సీసాను రోడ్డు పక్కకు విసిరేశాడు. అది బళ్ళున పగిలి అందులో ఉన్న యాసిడ్ నేలపాలైంది.

తన కోసం రాహుల్ బయట కాచుకున్నాడని మిత్రవింద భావిస్తోంది. అందుకే ఆమె అక్కడ నుంచి కదలలేదు. ఈజిప్షియన్ మమ్మీలా కళ్ళు మూసుకుని కూర్చుంది. పరిగెత్తి పరిగెత్తి విపరీతంగా అలసిపోయిందామే. పైగా కాళ్ళు విపరీతంగా నొప్పిపుడుతున్నాయి. దాహంతో నాలిక పిడచకట్టుకుపోయింది. బ్యాగ్ లోంచి వాటర్ బాటిల్ తీసి నీళ్ళు గొంతులోకి పోసుకుంది. అప్పుడు కాని

ఆమె ప్రాణం కుదుటపడలేదు.

నీళ్ళు తాగిన తరువాత బాటిల్ కు మూత పెట్టి తిరిగి బ్యాగ్ లో పెట్టేసింది. బ్యాగ్ పక్కన పెట్టుకుని భారంగా కళ్ళు మూసుకుంది. విపరీతంగా అలసిపోవటం వల్ల వెంటనే ఆమెకు నిద్రపట్టేసింది. క్షణంలో గాఢనిద్రలోకి జారుకుంది. ఎంత సేపు నిద్రపోయిందో ఆమెకు తెలియదు. తిరిగి కళ్ళు తెరిచేసరికి సాయంత్రం కావస్తోంది. సూర్యుడు తన డ్యూటి ముగించుకుని పశ్చిమాద్రి చాటుకు తప్పుకుంటున్నాడు. పొద్దున తిండి కోసం వెళ్ళిన పక్కులు తిరిగి తమ గూటికి చేరుకుంటున్నాయి.

మెల్లగా లేచింది మిత్రవింద. నేలమీద పెట్టిన బ్యాగ్ ను అందుకుని భూజం మీదకు వేసుకుంది. దాని పక్కన ఉన్న తన సెల్ ఫోన్ విషయం మరిచిపోయింది. నింపాదిగా నడుస్తూ గుహలోంచి బయటకు వచ్చింది. చుట్టుపక్కల ఎవరు కనిపించలేదు. అంతా నిశబ్దంగా నిస్తేజంగా ఉంది. మెల్లగా నడుస్తూ కంత వైపు వెళ్ళబోయింది. అప్పుడే ఆమె ఊహించని సంఘటన జరిగింది.

“ఆగండి”అంటు గంభీరంగా వినిపించింది.ముందుకు వెళ్ళబోతున్న మిత్రవింద బ్రేక్ పడినట్టు చప్పున ఆగిపోయింది. ఆమె గుండెలు రాకేట్ వేగంతో కొట్టుకోసాగాయి. శరీరం చిగురుటాకులా కంపించింది. కట్‌రాయిలా బిగుసుకుపోయింది.

“దయచేసి వెనక్కి తిరగండి. నా వల్ల మీకు ఎలాంటి ప్రమాధం రాదు”అని వినిపించింది. ఈ సారి ఆ గొంతులో ఎక్కడలేని మృదుత్వం కనిపించింది.           గొంతులో కనిపించిన మార్పును వినగానే మిత్రవింద తేరుకుంది. మెల్లగా ధైర్యాన్ని కూడదీసుకుని వెనక్కి తిరిగింది.

ఆమెకు పదడుగుల దూరంలో ఒక పాకిస్థాన్ మిలిట్రి అధికారి ఠీవిగా నిలబడిఉన్నాడు. అతను పూర్తిగా పాకిస్థాన్ మిలిట్రి యూనిఫారమ్ వేసుకున్నాడు. పొడుగ్గా బలంగా హీమ్యాన్ లా ఉన్నాడు. మిలిట్రి హెయిర్ కటింగ్ బిస్మార్క్ మీసాలు.

అతన్ని చూడగానే అంతవరకు మిత్రవిందలో ఉన్న భయం పూర్తిగా పోయింది. దానికి కారణం అతని మెస్మరైజింగ్ పర్సనాలిటి కాదు. అతను కళ్ళు. ఆ కళ్ళు అచ్చంగా ఆవుకళ్ళలాగా ఉన్నాయి. వాటిలో కరుణ ప్రేమ అప్యాయతొట్టోచ్చినట్టు కనిపిస్తున్నాయి. సృష్టిలో ఒక అవుకు మాత్రమే అలాంటి కళ్ళు ఉంటాయి. మనుష్యులకు అలాంటి కళ్ళు సాధారణంగా ఉండవు. ఒకవేళ ఉన్నా అవి ఆడవాళ్ళకు ఉంటాయి. కాని మగవాళ్ళకు ఉండటం చాల అరుదు. అందుకే మెస్మరైజ్ అయినట్టు ఆ కళ్ళవైపు చూస్తూ ఉండిపోయింది మిత్రవింద.

అతను ఆమె వాలకం పట్టించుకోకుండ తన దోరణిలో తాను సాగిపోయాడు.           “మీరు ఉదయం గుహలోకి వెళ్ళి దాక్కోవటం గమనించాను. మీ వెనుక మిమ్మల్ని తరుముకుంటు ఒక యువకుడు రావటం కూడా చూశాను. అతని చేతిలో ఒక సీసా ఉంది. అందులో ఏముందో నేను ఉహించుకోగలను. మీరు గహలోకి వెళ్ళిన తరువాత అతని అయిదునిమిషాలపాటు బయట ఉన్నాడు. తరువాత సీసాను పడేసి వెళ్ళిపోయాడు. అతనికి భయపడే మీరు గుహలోకి వెళ్ళారని నాకు అర్ధమైంది. అతను వెళ్ళిపోయిన మీకు తెలియదు. ఈ విషయం మీకు చెప్పాలని గుహ దగ్గరకు రాబోయాను. కాని

ఇంతలోనే ఒక కాల్ వచ్చింది. మా సూపీరియర్ ఆఫీసర్ చేశాడు. ఆయన ఏదో అర్జంట్ పని చెప్పాడు. అందుకే హడావిడిగా వెళ్ళిపోయాను. కంగారులో ఈ విషయం మీకు చెప్పలేకపోయాను. తరువాత సాయంత్రం వరకు ఆ విషయం నాకు గుర్తురాలేదు. ఇప్పుడే తిరిగి వచ్చాను.

మీరు అప్పుడే గుహలోంచి బయటకు వస్తున్నారు. నేను చేసిన పొరపాటు ఏమిటో నాకు తెలిసివచ్చింది. ఆ విషయం మీకు వెంటనే చెప్పిఉండే బాగుండేది. మీరు హాయిగా ఇంటికి వెళ్ళిపోయేవారు. కాని చెప్పలేకపోయాను. మీకు కూడా అతను వెళ్ళిపోయిన విషయం తెలియదు. అందుకే భయంతో ఇంత వరకు ఉన్నారు. ఇదంతా నా తప్పే. అనవసరంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టినందుకు నన్ను మన్నించండి"అన్నాడు అపాలజటిక్ గా అతను.

అతని మాటలతో మిత్రవింద భయం పూర్తిగా పోయింది."ఇందులో మీ తప్పు ఏం లేదు. తప్పంతా నాదే. ఇది పాకిస్థాన్ భూభాగం అని తెలిసికూడా వచ్చి దాక్కున్నాను. మీరే నన్ను క్షమించాలి. నా పేరు మిత్రవింద. ఇప్పుడే డిగ్రీ పూర్తిచేశాను"అంది తనని తాను పరిచయం చేసుకుంటు మిత్రవింద. "నా పేరు జహీర్ అబ్బాస్. మిలిట్రి కౌంటర్ టెర్రరిజం డిపార్ట్ మెంట్ లో క్యాప్టన్ ను"అన్నాడు అతను.

"థ్యాంక్యు క్యాప్టన్. ఇక నేను బయలుదేరుతాను. ఇప్పటికే ఆలస్యమైంది. మా ఇంట్లో వాళ్ళు కంగారుపడుతుంటారు"అంటు బయలుదేరబోయింది మిత్రవింద.

"ఆగండి నేను వచ్చి మిమ్మల్ని కంచె దాటిస్తాను"అంటు ఆమె దగ్గరకు వచ్చాడు అబ్బాస్. ఇద్దరు పక్కపక్కన నడుస్తూ కంచె దగ్గరకు చేరుకున్నాడు. మిత్రవింద మెల్లగా కంతలోంచి దూరి అవతలకు చేరుకుంది.

"వెళ్ళేముందు ఒక చిన్న సలహ"అన్నాడు అబ్బాస్ నవ్వుతూ.

"ఏమిటి?

"ఏ పరిస్థితిలోను మళ్ళి ఇటువైపు రాకండి. మీ అదృష్టంబాగుండి ఈ రోజు సెక్యూరిటి గార్డ్స్ లేరు. ఇంకో పనిమీద వెళ్ళారు. కనుక మీరు క్షేమంగా బయటపడ్డారు. ఇంకోసారి మాత్రం ఇలాంటి సాహసం చెయ్యకండి"అన్నాడు మెల్లగా అబ్బాస్. కాని గొంతులో చిన్న హెచ్చరిక అస్పష్టంగా కనిపించింది మిత్రవిందకు. అలాగే అని తలూపి ముందుకు సాగిపోయింది. అప్పటికే బాగా చీకటిపడిపోయింది. రోడ్డుమీద పెద్దగా జనసంచారం లేదు. ఆటోకోసం ముందుకునడుస్తూ అప్రయత్నంగా వెనక్కి తిరిగి చూసింది. అబ్బాస్ ఇంకా అక్కడే నిలబడిఉన్నాడు. ఆమె తన వైపు తిరగగానే చెయ్యిఊపాడు. మిత్రవింద కూడా చెయ్యిఊపింది. అది చూసి అబ్బాస్ లోపలికి వెళ్ళిపోయాడు.అది చూసి నవ్వుకుంది మిత్రవింద. కొంచం దూరం వెళ్ళిన తరువాత ఆమెకు ఖాళీ ఆటో ఒకటి కనిపించింది. అందులోకి ఎక్కి తన అడ్రస్సు చెప్పింది. ఆటో వేగంగా గమ్యస్థానం వైపు దూసుకుపోయింది. అరగంట తరువాత ఆటో ఆమె ఇంటి ముందు ఆగింది. ఆటో ఫేర్ చెల్లించి

లోపలికి వెళ్ళింది. గుమ్మం దగ్గర ఆమె తండ్రి చక్రపాణి తల్లి విశాలాక్షి విచారంగా కూర్చున్నారు. వాళ్ళ మొహంలో కళ పూర్తిగా ఇంకిపోయింది. ఒక మద్యతరగతి అమ్మాయి సమయానికి రాకపోతే ఆ ఇంటిల్లిపాదికి మనస్సుకు శాంతి ఉండదు. ఆందోళనతో తల్లిడిల్లిపోతారు. మిత్ర విందం తల్లి పరిస్థితి కూడా ఇంచుకుమించు అలాగే ఉంది.

అందుకే ఉదయం నుంచి సాయంత్రం వరకు భయంతో గిజగిజలాడిపోయారు. చక్రపాణి ఈ రోజు ఆఫీసుకు వెళ్ళలేదు. వాళ్ళ భయానికి బ్రేకు వేస్తూ గేటు చప్పుడు వినిపించింది. ఇద్దరు ఆత్రంగా చూశారు. లోపలికి వస్తున్న కూతురిని చూడగానే వాళ్ళ మొహాలు మళ్ళీ వికసించాయి.

“ఏమిటమ్మా ఇంత ఆలస్యం అయింది”అడిగాడు తండ్రి. అసలు విషయం చెప్పటం తెలిస్తే తల్లి తండ్రి ఇద్దరు తల్లిడిల్లిపోతారు. రేపటినుంచి ఆమెను బయటకు వెళ్ళనివ్వరు. ఇంటికే పరిమితం చేస్తారు. అందుకే మిత్రవింద అసలు విషయం చెప్పకుండ చిన్న అబద్ధం ఆడింది.

“నేను ఇంటికి తిరిగివస్తుంటే అనుకోకుండ కళ్ళు తిరిగాయి. తలనొప్పి విపరీతంగా వచ్చింది. ఒక్క అడుగుకూడా ముందుకు

వెయ్యలేకపోయాను.

అందుకే లలిత ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకున్నాను. లలిత తల్లి నాకు కాఫీ ఇచ్చి పడుకోబెట్టింది. కళ్ళు మూసుకున్న వెంటనే గాఢనిద్రలోకి జారుకున్నాను. తిరిగి మేలుకువ వచ్చేసరికి ఈ వేళ ఆయింది. మీరు నా గురించి కంగారుపడుతుంటారని గుర్తుకువచ్చింది. వెంటనే ఆటో పట్టుకుని వచ్చేశాను”, “ఇప్పుడు ఎలా ఉంది? అంతవరకు మౌనంగాఉన్న విశాలాక్షి అడిగింది.

“ఇప్పుడు ఫర్వాలేదమ్మా కంగారులో అసలు విషయం చెప్పటం మరిచిపోయాను. నేను ఫస్ట్ క్లాసులో పాసయ్యాను”అంది మిత్రవింద.

“కంగాట్స్. తల్లి ఈ విషయం నాకు ముందే తెలుసమ్మా”అన్నాడు చక్రపాణి ఆప్యాయంగా.

తరువాత కొంచం సేపు తల్లితండ్రితో మాట్లాడి తన గదిలోకి వెళ్ళింది మిత్రవింద. మంచంమీద ఆమె చెల్లెలు వసంత సేన పడుకుని ఉంది. ఆమె చేతిలో ఏదో తెలుగు నవల ఉంది.

“అక్కా అబద్ధాలు చెప్పటం ఎప్పటినుంచి నేర్చుకున్నావు”అంది పుస్తకం మూస్తూ వసంత సేన.“నేను అబద్ధాలు చెప్పటం ఏమిటి? మొహం చిట్లిస్తూ అడిగింది మిత్రవింద.“నువ్వు లలిత ఇంటికి వెళ్ళలేదు. ఆ విషయం నేను ఖచ్చితంగా చెప్పగలను”అంది వసంత సేన పెద్ద డిటెక్టివ్ లా ఫోజుపెట్టి.“అన్ని తెలిసినట్టు మాట్లాడకు. నేను లలిత ఇంటినుంచే వస్తున్నాను”అంది చిరాకుగా మిత్రవింద.

“నువ్వు లలిత ఇంటికి వెళ్ళలేదని నేను నిరూపించగలను. ఉదయం నువ్వు కాలేజికి వెళ్ళిన తరువాత లలిత నాకు కాల్ చేసింది. అప్పుడు టైం పన్నెండుగంటలు కావస్తోంది. నీ గురించి అడిగింది. ఇంకా కాలేజినుంచి రాలేదని చెప్పాను. మళ్ళీ ఒక గంట తరువాత కాల్ చేసింది. ఇంకా రాలేదని చెప్పాను. అలా నాలుగుసార్లు చేసింది. చేసిన ప్రతిసారి నీ గురించి అడిగింది. నువ్వు నిజంగా లలిత ఇంట్లో ఉంటే తను నాకు ఎందుకు కాల్ చేస్తుంది. నీ గురించిఎందుకు అడుగుతుంది. అంటే నువ్వు లలిత ఇంటికి వెళ్ళలేదని తెలుస్తోంది. నువ్వు ఎక్కడికైన వెళ్ళు నాకేం అభ్యంతరం లేదు. కాని అమ్మ నాన్నకు మాత్రం నువ్వు అబద్ధం చెప్పావు. అసలు నిజం వాళ్ళకు తెలిస్తే చాల బాధపడతారు. అందుకే ఈ విషయం నాలోనే ఉండిపోవాలంటే నువ్వు నాకో సహయం చెయ్యాలి”అంది వసంత సేన.

“ఏం చెయ్యాలి? మెల్లగా అడిగింది మిత్రవింద.

“నాకు అయిదువందలు ఇవ్వాలి. రేపు మా స్నేహితులతో సినిమా ప్రోగ్రాం పెట్టుకున్నాను. తప్పకుండ వెళ్ళి తీరాలి. కాని చేతిలో ఒక్క రుపాయి కూడా లేదు. అందుకే నువ్వు సర్దాలి.”

“అంటే బ్లాక్ మెయిల్ చేస్తున్నావన్న మాట.

“నువ్వు ఏమైన అనుకో. నాకేం అభ్యంతరం లేదు. కాని డబ్బు మాత్రం ఖచ్చితంగా ఇచ్చి తీరాలి.

“నాన్నగారు ఇచ్చిన పాకెట్ మని ఏం చేశావు”కోపంగా అడిగింది మిత్రవింద.

“అది మొదటి వారంలోనే అయిపోయింది. ఆ వివరాలు నీకెందుకు. డబ్బు ఇస్తావో లేదో చెప్పు ముందు”అంది వసంత సేన.

“ఇవ్వక చస్తానా ఇదిగో అయిదువందలు మళ్ళీ నన్ను అడగకు. నేను ఇవ్వలేను. ప్రతి సారి నువ్వు అడిగినప్పుడల్లా ఇవ్వటానికి నేను బాంకర్ ను కాదు”అంది మిత్రవింద.

వసంత సేన ఆ మాటలు పట్టించుకోలేదు. డబ్బు తీసుకుని గదిలోంచి వెళ్ళిపోయింది. బ్యాగ్ ను టేబుల్ మీద పెట్టి అలసటతో మంచంమీద వాలిపోయింది. జరగిన దంతా సినిమా రీలులా ఆమె కళ్ళముందు కనిపించింది. జరిగింది తలుచుకుంటే ఇప్పటికి ఆ1మె రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయి. ఆ రోజు మామూలుగా కాలేజికి బయలుదేరింది మిత్రవింద. ఫలితాలు తెలుసుకుని సంతోషంతో ఇంటికి బయలుదేరుతుంటే ఆకస్మాతుగా ఆమెకు ఎదురువచ్చాడు రాహుల్. అతను మిత్రవింద క్లాస్ మెట్. చాల అందంగా స్మార్టుగా ఉంటాడు. తల్లితండ్రికి ఒక్కడే కొడుకు. తల్లి చిన్నప్పుడే పోయింది. అప్పటినుంచి తండ్రి తనే అన్ని అయి రాహుల్ ను పెంచి పెద్ద చేశాడు. ఒక్కగానొక్క కొడుకు కనుక మితిమీరిన గారాబం చేశాడు. దాంతో రాహుల్ కు చదువు పెద్దగా అబ్బలేదు. అతికష్టంమీద బండిని డిగ్రివరకు లాక్కు వచ్చాడు. చదువు అబ్బలేదు కాని మిగత

అవలక్షణాలు అతనికి బాగా వచ్చాయి. అందమైన అమ్మాయిలను చూస్తే విడిచి పెట్టడు. వాళ్ళను ఏదో విధంగా లొంగదీసుకోవటానికి ప్రయత్నిస్తాడు. ముందు డబ్బు ఆశ చూపిస్తాడు. లొంగితే సరి. లొంగకపోతే భయపెడ్తాడు. తన దగ్గరఉన్న రౌడిలతో ఇంటిమీద దాడిచేయిస్తాడు. అప్పటికి లొంగకపోతే కిడ్నాప్ చేసి రేప్ చేస్తాడు. అతని కామదాహానికి చాల మంది అమ్మాయిలు బలిఅయ్యారు. కాని ఒక్కరు కూడా పోలీసులకు కంప్లయింట్ చెయ్యలేదు. దానికి కారణం రాహుల్ తండ్రికి ఉన్న రాజకీయపరపతి డబ్బు బలం. అధికారపార్టీతో రాహుల్ తండ్రికి సత్ సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా సెంట్రల్ లేబర్ మినిస్టర్ తో అయనకు మంచి స్నేహం ఉంది. నెలకు రెండుమూడుసార్లు ఆ సదరు మంత్రి రాహుల్ తండ్రి దగ్గరకు వస్తాడు. ఇద్దరు రాహుల్ తండ్రి ఫారమ్ హౌజ్ లో ఎంజాయ్ చేస్తారు. ఈ విషయం మాములు ప్రజలతో పాటు పోలీస్ డిపార్ట్ మెంట్ కు కూడా బాగా తెలుసు. అందుకే వాళ్ళు రాహుల్ మీద ఎవరు కంప్లయింట్ ఇచ్చిన పట్టించుకోరు.

దాంతో రాహుల్ ఆగడాలకు అంతులేకుండ పోయింది. అప్పుడే రాహుల్ దృష్టి మిత్రవింద పడి పడింది. ఆమె అందం ఒంపు సొంపులు అతన్ని విపరీతంగా ఆకర్షించాయి. అయితే ఆశ్చర్యం ఏమిటంటే రాహుల్ ఆమెను కామించలేదు. నిజంగానే ప్రేమించాడు. పెళ్ళిచేసుకోవాలని భావించాడు. ఆ ఉద్ధేశంతోనే ఆమెతో తన ప్రేమ విషయం చెప్పుకున్నాడు.కాని మిత్రవింద ఒప్పుకోలేదు. తనకు ప్రేమ లాంటి వాటిమీద నమ్మకం లేదని ఖచ్చితంగా చెప్పేసింది. అంతేకాదు తన తండ్రికి కొడుకులు ఎవరు లేరని ఆయన తరువాత కుటుంబాన్ని తనే ఆదుకోవాలని చెప్పింది. అందుకే తనని మరిచిపోమని సున్నితంగా చెప్పింది.

కాని ప్రేమ పొరలు కమ్ముకున్న రాజేష్ కు ఆ మాటలు వినిపించలేదు. ఎలాగైన ఆమెను పెళ్ళిచేసుకోవాలని తీర్మానించుకున్నాడు. అందుకే ప్రేమ లేఖలు రాయసాగాడు. కాని మిత్రవింద మాత్రం కొంచం కూడా స్పందించలేదు. ఆ ప్రేమలేఖలు చదవకుండానే చింపి అవతలపారేసింది. ఆయిన రాహుల్ పట్టువిడువలేదు. పట్టువదలని విక్రమార్కుడిలా ఉత్తరాలు రాస్తునే ఉన్నాడు. మిత్రవింద వాటిని చింపేస్తునే ఉంది.

ఈ తతంగం డిగ్రి మూడో సంవత్సరం వరకు సాగింది. అయిన రాహుల్ తన ప్రయత్నం మానలేదు. అతను ఒకసారి పెద్ద ప్రేమలేఖ రాశాడు. అందులో తను మిత్రవిందను ఎంతగా ప్రేమిస్తుంది వివరంగా రాశాడు. తను ఆమెను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నానని రాశాడు. అంతేకాదు పెళ్ళయిన తరువాత ఆమె పై చదువులకు కూడా సహకరిస్తానని రాశాడు. "

ఆ ఉత్తరం తీసుకుని మిత్రవింద ప్రిన్స్ పాల్ దగ్గరికి వెళ్ళి చూపించింది. ఆయన రాహుల్ ను పిలిచి గట్టిగా చీవాట్లు పెట్టాడు. ఇంకోసారి ఇలాంటి పిచ్చి పని చేస్తే కాలేజినుంచి పంపించేస్తానని హెచ్చరించాడు. అందరిముందు మిత్రవింద అలా చెయ్యటం అతను సహించలేకపోయాడు. అవమానంతో రగిలిపోయాడు. ఎలాగైన మిత్రవిందకు తగిన బుద్ధి చెప్పాలని భావించాడు. ఆ సమయం కోసం కాచుకున్నాడు. ఆ సమయం రానే వచ్చింది.

డిగ్రి ఫలితాలు తెలుసుకోవటానికి మిత్రవింద తప్పకుండ కాలేజికి వస్తుంది. ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నాడు. కెమికల్ కంపెనికి వెళ్ళి యాసిడ్ సీసా కొన్నాడు. అది తీసుకుని నిన్న కాలేజికి చేరుకున్నాడు. తనకు దక్కని అందం ఇంకేవరికి దక్కకూడదని అతని

ప్రయత్నం. మిత్రవింద మొహంమీద యాసిడ్ పోసి ఆమె రూపాన్ని వికృతంగా చెయ్యాలని భావించాడు. అందుకే సమయం కోసం కాచుకున్నాడు. ఫలితాలు చూసుకుని మిత్రవింద ఒంటరిగా రావటం చూశాడు. ఆమె మీద యాసిడ్ పొయ్యాటానికి సిద్ధపడ్డాడు.

కాని అదృష్టవశాత్తు ఈ విషయం ముందే మిత్రవింద గమనించింది. ఎదురుగా ఉన్న రాహుల్ ను తోసి మెయిన్ రోడ్డు మీదకు పరిగెత్తింది. పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి తన ప్రాణాలను కాపాడుకుంది. మనుష్యులందరు చెడ్డవాళ్ళు కారు. భారత్ దేశంలో మంచివాళ్ళు ఉన్నట్టుగానే తన శతృవు దేశమైన పాకిస్థాన్ లో కూడా మంచివాళ్ళు ఉన్నారని జహీర్ అబ్బాస్ నిరూపించాడు. అతను మంచివాడు సంస్కారం ఉన్నవాడు. అందుకే మిత్రవిందను జాగ్రర్తగా కంచె దాటించి కాపాడాడు. ఆ సంఘటన జహీర్ అబ్బాస్ గుర్తుపెట్టుకున్నాడో లేదో తెలియదు. కాని మిత్రవింద మాత్రం ఆ సంఘటన మరిచిపోలేకపోయింది. ముఖ్యంగా జహీర్ అబ్బాస్ ను మరిచిపోలేకపోయింది.




మరునాడు కంప్యూటర్ క్లాసుకు బయులదేరింది మిత్రవింద. స్నేహితురాలికి కాల్ చేద్దామని సెల్ ఫోన్ కోసం బ్యాగ్ లో చూసింది. సెల్ ఫోన్ కనిపించలేదు. కంగారుగా బ్యాగ్ మొత్తం వెతికింది. కాని సెల్ ఫోన్ జాడలేదు. ఎక్కడ మరిచిపోయానా అని ఆలోచనలో పడింది. ఆమెకు వెంటనే గుర్తుకువచ్చింది. కంగారులో సెల్ ఫోన్ గుహలో మరిచిపోయింది. అదే సమయంలో జహీర్ అబ్బాస్ చేసిన హెచ్చరిక కూడా గుర్తుకువచ్చింది.

ఎట్టిపరిస్థితిలోను మళ్ళీ అటువైపు రావద్దని మరిమరి చెప్పాడు అతను.

ఇప్పుడు ఏం చెయ్యాలో మిత్రవిందకు గుర్తుకురాలేదు. అది మాములు సెల్ ఫోన్ కాదు. ఆ సెల్ ఫోన్ పోయిన మిత్రవింద పుట్టినరోజునాడు చక్రపాణి దాన్ని కానుకగా కూతురికి ఇచ్చాడు. అప్పటినుంచి ఆసెల్ ఫోన్ ను చాల జాగ్రర్తగా చూసుకుంటుంది మిత్రవింద. తను తప్ప ఆ సెల్ ఫోన్ ను ఎవరు

వాడనివ్వడు. చివరకు చెల్లెలు వసంత సేనకు కూడా ఇవ్వది. అలాంటి సెల్ ఫోన్ ఇప్పుడు పాకిస్తాన్ భూభాగంలో ఉన్న గుహలో ఉంది.

ఇంతకంటే విచిత్రమైన సంఘటన ఇంకేం ఉండదు.

ఏం చెయ్యాలా అని తర్జనభర్జన పడింది మిత్రవింద. వెళ్ళాలా వద్దా అని ఆలోచనలో పడింది. చివరకు వెళ్ళాలని నిర్ణయించుకుంది. ఆటోలో అక్కడికి చేరుకుంది. కంచె కు కొద్ది దూరంలో ఆటోను ఆపి దిగింది. ఆటోవాడికి ఫేర్ ఇచ్చి మెల్లగా అటువైపు నడిచింది. సరిగ్గా కంచెకు పదడుగుల దూరంలోకి వచ్చి చుట్టు చూసింది. ఆశ్చర్యం ఆ రోజు కూడా ఒక్క సెక్యురిటి గార్డ్ కూడా కనిపించలేదు. చుట్టు నిశబ్దంగా నిస్తేజంగా ఉంది.

అయిన మిత్రవింద తొందరపడలేదు. ఒకసారి మృత్యుమొహంలోకి వెళ్ళి తిరిగివచ్చింది. మళ్ళీ అలాంటి సాహసం చెయ్యటం ఆమెకు ఇష్టంలేదు. అందుకే అయిదునిమిషాల పాటు కాచుకుంది. అప్పటికి ఎవరు రాలేదు. దాంతో ఆమెకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది. ఎందుకైన మంచిదని అటుఇటు చూసింది. రోడ్డు మీద పెద్దగా ట్రాఫిక్ లేదు. లారీలు బస్సులు మాత్రం వేగంగా దూసుకుపోతున్నాయి.

క్షణంలో కంచెలోంచి అవతలకు వెళ్ళింది మిత్రవింద. తరువాత పరుగులాంటి నడకతో గుహ వైపు దూసుకుపోయింది. అప్పుడే ఆమె ఎంతమాత్రం ఊహించని అనుహ్యమైన సంఘటన జరిగింది. లోపలనుంచి అప్పుడే జహీర్ అబ్బాస్ వస్తున్నాడు. అతనిచేతిలో మిత్రవింద సెల్ ఉంది. ఆ సమయంలో అతన్ని చూసి ఆమె చాల ఆశ్చర్యపోయింది. నిజానికి అదిరిపోయింది. కాని అబ్బాస్ మిత్రవిందను చూసి కొంచం కూడా రియాక్ట్ కాలేదు. చాల క్యాజువల్ గా రిలాక్స్ గా ఉన్నాడు.

“మీరు దీనికోసం వస్తారని నాకు తెలుసు”అన్నాడు అతను నవ్వుతూ.

“ఎలా తెలుసు”అంది మిత్రవింద.

“ఫోన్ చూస్తే అర్ధమైంది. ఈ రోజు నాకు సెలవు. ఏం తోచక సరదాగా ఇలా వచ్చాను. క్యాజువల్ గా గుహలోపలికి వెళ్ళాను. అక్కడ నేలమీద ఈ సెల్ ఫోన్ కనిపించింది. తీసి చూశాను. అందులో మీ నాన్నగారి ఫోటో కనిపించింది. మీకు మీ నాన్నగారంటే చాల ఇష్టమని అప్పుడే గ్రహించాను. దీన్ని ఎలాగైన మీకు అందచెయ్యాలని ప్రయత్నిస్తున్నాను. మీ ఫ్రెండ్స్ కు కాల్ చేద్దామని భావించాను. కాని ఈ లోగా మీరే వచ్చారు. ఇదిగో మీ సెల్ ఫోన్”అన్నాడు అబ్బాస్.

మెల్లగా వెళ్ళి తన సెల్ ఫోన్ అందుకుంది మిత్రవింద.

“మీరు ఊహించింది నిజమే. ఈ సెల్ ఫోన్ నాకు ఎంతో అమూల్యమైంది. దీన్ని విడిచి ఒక్క క్షణం కూడా ఉండలేను. పోయిన సంవత్సరం పుట్టిన రోజు నాడు మా నాన్నగారు దీన్ని నాకు గిఫ్ట్ గా ఇచ్చారు. అప్పటినుంచి దీన్ని ఎంతో జాగ్రర్తగా చూసుకుంటున్నాను”అంది మిత్రవింద.

“ఇప్పుడు మీకు అర్జంట్ పని ఉందా”అడిగాడు అబ్బాస్.

“లేదు ఎందుకు అడిగారు”ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద.

“ఈ రోజు మాకు సెలవు. అందరితో పాటు సెక్యురిటికి కూడా సెలవు. నాకేం తోచటం లేదు. మీకు అభ్యంతరంలేకపోతే కొంచంసేపు కబుర్లు చెప్పుకుందాం”అన్నాడు అతను.

అతను ఎంతో స్వచ్చంగాతెలగు మాట్లాడుతున్నాడు. అది గమనించి మిత్రవింద ఆశ్చర్యపోయింది.

“రండి ఆ బండరాయిమీద కూర్చుందాం”అంటు అబ్బాస్ ముందుకు దారితీశాడు. మిత్రవింద అతన్ని అనుసరించింది. ఇద్దరు ఆ బండమీద పక్క పక్కన కూర్చున్నారు. సమయం ఎంతయిందో తెలియదు. సూర్యుడు మాత్రం తన ప్రతాపాన్ని పూర్తిగా చూపిస్తున్నాడు. బయట ఎండ మండిపోతుంది. కాని కంచె అవతల మాత్రం కొంచం చల్లగా ఉంది. ముఖ్యంగా బండరాయి దగ్గర అంతగా ఎండలేదు. చుట్టుపక్కల పెద్దపెద్ద చెట్లు ఏపుగా పెరిగిఉన్నాయి. అవి ఎండనుంచి ఇద్దరినికాపాడుతున్నాయి.

“మీకు నిజంగా అర్జంట్ పనిలేదా”అడిగాడు తిరిగి అబ్బాస్.

“ఉంటే ఇక్కడ ఎందుకు కూర్చుంటాను. ఎప్పుడో సెల్ తీసుకుని వెళ్ళిపోయేదాన్ని”అంది మిత్రవింద.

“మీ నవ్వు చాల బాగుంటుంది మిత్రవిందగారు”అన్నాడు అబ్బాస్ నవ్వి.

“అలా అని నేను ఎప్పుడు నవ్వుతూ ఉండలేను. అలాచేస్తే నన్ను పొగిడినవాళ్ళే నవ్వు నాలుగువిధాల చేటు అని కూడా అంటారు”అంది మిత్రవింద.

అబ్బాస్ పెద్దగా నవ్వాడు.

“మీరు చాల బాగా మాట్లాడతారు సరే ఆ విషయం పక్కన పెట్టండి. డిగ్రీ పూర్తిచేశారు కదూ.”

“అవును.”

“ఇంకేం చదవాలనుకుంటున్నారు.”

“నాకు సివిల్ సర్వీస్ చెయ్యాలని ఉంది. అది వీలుకాకపోతే విదేశాంగ శాఖలో మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని ఉంది.”

“మంచి ఆలోచన. మీ లాంటి తెలివైన అమ్మాయికి అలాంటి ఉద్యోగం బాగుంటుంది. మీ కోరికతప్పకుండ నెరవేరుతుంది. గట్టిగా ప్రయత్నించండి. తప్పకుండ విజయం సాధిస్తారు.”

“నా కోరిక కూడా అదే. మా నాన్నకు మగపిల్లలు లేరు. ఇద్దరం ఆడపిల్లలమే. నా కంటే వసంత సేన చిన్నది. తను డిగ్రి మొదటిసంవత్సరం చదువుతోంది. ఇంకో రెండు సంవత్సరాలలో నాన్నగారు రిటైర్ అయిపోతారు. ఈ లోగా నేను మంచి ఉద్యోగం సంపాదించుకోవాలి. నాన్నగారితో పాటు కుటుంబ బాధ్యతను తీసుకోవాలి. తరువాత చెల్లెల్ని బాగాచదివించి ప్రయోజకురాలిని చెయ్యాలి. తరువాత మంచి సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలి. ఇవి నా లక్ష్యం” అంది మిత్రవింద.

చివరి మాట అంటున్నప్పుడు ఆమె కళ్ళలో వింత వెలుగుకనిపించింది అబ్బాస్ కు. ఆమె ప్రవర్తన ఆశయం అతన్ని ఎంతో మెస్మరైజ్ చేశాయి. ఈ కాలంలో చాల మంది ఎవరి స్వార్ధం వాళ్ళు చూసుకుంటున్నారు. కుటుంబం గురించి కాని కన్న వాళ్ళ గురించి కాని ఆలోచించటం లేదు. కాని మిత్రవింద వాళ్ళందరికి బిన్నంగా ఉంది. తన కుటుంబపరిస్థితుల గురించి ఆమెకు బాగా తెలుసు. అందుకే తనకంటు ఒక లక్ష్యం ఏర్పరచుకుంది. ఆ లక్ష్యం సాధించే దిశగా వెళుతుంది. ఇంతకంటే గొప్ప విషయం ఇంకేం ఉంటుంది.

“చాల మంచి ఆశయం మిత్రవిందగారు. మీ మాటలు విన్నతరువాత మీ మీద నాకు ఇంకా గౌరవం పెరిగింది. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్. జీవితంలో ఖచ్చితంగా మీరు ఉన్నతస్థితికి చేరుకుంటారు. ఇది ఖచ్చితంగా జరిగితీరుతుంది”అన్నాడు అబ్బాస్.

“థ్యాంక్యు అబ్బాస్ గారు”అంది మిత్రవింద.

ఆ తరువాత వాళ్ళు చాల విషయాలు మాట్లాడుకున్నారు. అబ్బాస్ మాట్లాడుతుంటే ఆమెకు సమయం

తెలియటంలేదు. గంటలు క్షణాల్లా గడిచిపోతున్నాయి. గంట తరువాత మిత్రవింద బయలుదేరింది. ఇద్దరు తరుచు అక్కడే కలుసుకోవటానికి తీర్మానించుకున్నారు.

“శనివారం ఆదివారం ఇక్కడ ఎవరు ఉండరు. సెక్యూరిటి అందరికి సెలవు. మనం నిరభ్యంతరంగా కలుసుకోవచ్చు”అన్నాడు అబ్బాస్.

అలాగే అని తలూపింది మిత్రవింద.తరువాత అబ్బాస్ ఆమెను కంచె దాటించాడు. రోడ్డు మీద నడుస్తూ వెనక్కి తిరిగి చూసింది. అబ్బాస్ ఇంకా కంచె అవతల ఉన్నాడు. ఆమె తిరగగానే గట్టిగా చెయ్యి ఊపాడు. తను కూడా ఊపింది మిత్రవింద. తరువాత అబ్బాస్ మెల్లగా నడుచుకుంటు లోపలికి వెళ్ళిపోయాడు.

మిత్రవింద ఆటోలో కంప్యూటర్ ఇన్ స్ట్యూట్ చేరుకుంది.

ఆ రోజు నుంచి అబ్బాస్ తో పరిచయం మొదలైంది. ఇద్దరు వారానికి రెండు సార్లు కంచె దగ్గర కలుసుకునేవారు. ఎన్నో విషయాల గురించి మాట్లాడుకునేవారు. మాటల సందర్భంలో అబ్బాస్ తన కుటుంబం గురించి చెప్పాడు. అతనికి తండ్రి లేడు. తల్లి మాత్రమే ఉంది. తోడబుట్టినవాళ్ళు కూడా ఎవరు లేరు. ఇద్దరు తరుచు కలుసుకోవటం వల్ల ఒకరి మీద ఒకరికి సహజంగానే ప్రేమ ఏర్పడింది. కాని ఎవరు బయటపడలేదు. అతను ముందు ప్రపోజ్ చేస్తాడని మిత్రవింద, మిత్రవింద ప్రపోజ్ చేస్తుందని అతను ఎదురుచూశారు. కాని ఎవరు ముందుకు రాలేదు.

ఒక పాకిస్థాన్ అధికారితో తనకు పరిచయం ఉందని మిత్రవింద ఎవరితోను చెప్పలేదు. చివరకు తన గాఢ స్నేహితురాలైన లలితతో కూడా చెప్పలేదు. ప్రతి వారం రెండురోజులు అబ్బాస్ ను కలుసుకోవటానికి వెళుతుంది. ఎవరికి తెలియకుండ తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. ఈ రహస్యం ఎన్నో రోజులు దాగదు. ఈ రోజు కాకపోయిన రేపయిన తెలుస్తుంది. ఈ లోగా అందరి నోట్లో నానకముందే తండ్రికి చెప్పాలని మిత్రవింద ఉద్దేశం. ఆ ఉద్దేశంతోనే ప్రతి రోజు తన ప్రేమ విషయం తండ్రికి చెప్పాలని ప్రయత్నిస్తోంది. కాని చెప్పలేకపోతుంది. ఆయన కనిపించగానే ఆమె నోట్లో తడిఆరిపోతుంది. గొంతులోంచి మాటలు పెగిలి రాదు. గొంతుకు ఏదో అడ్డంపడినట్టు మూగబోతుంది.

ఈ మద్య కాలంలో రెండు విషయాలు జరిగాయి. మిత్రవింద కోరుకున్నట్టుగా జరిగింది. విదేశాంగ శాఖలో ఉద్యోగ ప్రకటన వెలువడింది. ఆ సంస్థలో పొలిటికల్ అటాచిగా పనిచెయ్యటానికి అభ్యర్థులు కావాలి. అడఅయిన మగఅయిన ఎవరైన దరఖాస్తులు పంపించుకోవచ్చు. ముందు రిటర్న్ పరీక్షలు ఉంటాయి. అందులో మెరిట్ లో పాసయ్యిన వాళ్ళను ట్రయినింగ్ కు పిలుస్తారు. ఆ రోజే అప్లయ్ చేసి పోస్ట్ చేసింది మిత్రవింద. తరువాత అదే రోజు మార్కెట్టుకు వెళ్ళింది. పరీక్షకు కావల్సిన పుస్తకాలు గైడ్స్ కొనుక్కుంది. రేపటినుంచి చదవు మొదలు పెట్టాలని తీర్మానించుకుంది. మరునాడు శనివారం. కంచె దగ్గరకు వెళ్ళి అబ్బాస్ ను కలిసే రోజు. ఉదయం నాలుగు గంటలు చదివింది మిత్రవింద. కూతరు చేస్తున్న ప్రయత్నాలను చక్రపాణి హర్షించాడు.

“నువ్వు తప్పకుండ విజయం సాధిస్తావు”అని ఆశీర్వదించాడు. ఆదే రోజు సాయంత్రం మిత్రవింద కంచె దగ్గరకు వెళ్ళింది. ఆ రోజు వాతావరణం కొంచం ఆహ్లాదకరంగా ఉంది. ప్రతి రోజు ఆ సమయంలో ఎర్రని ఎండగా ఉండేది. కాని ఆ రోజు విచిత్రంగా ఎండ కొంచం కూడా లేదు. ఆకాశంలో నల్లని మేఘాలు క్రమ్ముకున్నాయి. పూర్తిగా నలచీరతో కప్పినట్టు ఆకాశంలో కారు మేఘాలు క్రమ్ముకున్నాయి. ఏ క్షణంలో అయిన వర్షం వచ్చే సూచన కనిపిస్తోంది.

అందుకే ఆటోలో కంచె దగ్గరకు చేరుకుంది మిత్రవింద.ఆటోవాడికి డబ్బు ఇచ్చి అటు ఇటు చూసింది. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ చాల తక్కువ. కార్లు బస్సులు లారీలు మాత్రం తరుచు వెళుతుంటాయి. కాని నడిచే మనుష్యులు సాధారణంగా కనిపించరు. మెల్లగా కంచె దాటి లోపలికి ప్రవేశించింది మిత్రవింద. ఆమెకోసం సిద్ధంగా ఉన్నాడు జహీర్ అబ్బాస్. బండమీద కూర్చుని ఆమె కోసం ఎదురుచూస్తున్నాడు.

“వర్షం వచ్చేలా ఉంది”అంది మిత్రవింద.

“వర్షం వచ్చేంతవరకు కూర్చుందాం. ఒక వేళ వర్షం వస్తే గుహలోకి వెళ్ళి కూర్చుందాం”అన్నాడు అబ్బాస్..

మిత్రవింద మెల్లగా వెళ్ళి అతని పక్కన కూర్చుంది. వాళ్ళ పరిచయం అయి మూడు నెలలు దాటింది. ఎన్నోసార్లు ఇద్దరు పక్కపక్కన కూర్చుని కబుర్లు చెప్పుకున్నారు. కాని అబ్బాస్ ఎప్పుడు హద్దు దాటలేదు. కనీసం తన చేతి వేలితో కూడా ఆమెను తాకలేదు. ఒక ఫర్ ఫెక్ట్ జంటిల్మేన్ లా ప్రవర్తించాడు. అతని స్థానంలో ఇంకేవరైన ఉంటే వాళ్ళ ప్రవర్తన వేరే విధంగా ఉండేది.

“ఈ రోజు మా గురించి నీకు చెప్పాలనుకుంటున్నాను మిత్రవింద”అన్నాడు అబ్బాస్ సంభాషణ మొదలుపెడ్తూ.

“ఎందుకు చెప్పాలనుకుంటున్నావు. ప్రత్యేకమైన కారణం ఏమైన ఉందా” అడిగింది మిత్రవింద.

“ప్రత్యేకమైన కారణం అంటు ఏం లేదు. నా గురించి పూర్తిగా చెప్పాలని ఎన్నో రోజులనుంచి అనుకుంటున్నాను. కాని అవకాశం రాలేదు. ఈ రోజు అవకాశం వచ్చింది. అందుకే చెప్పాలనుకుంటున్నాను.”

“ఏమిటా అవకాశం”ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద.

“నువ్వు త్వరలో విదేశాంగశాఖ వాళ్ళు నిర్వహించే పరీక్షలు రాయబోతున్నావు. నువ్వు ఈ పాటికే చదవటం మొదలుపెట్టిఉంటావు. తప్పకుండ నువ్వు విజయం సాధిస్తావని నాకు నమ్మకం ఉంది. కాని నా కథ వింటే నువ్వు ఇంకా మోటివేట్ అవుతావు. నా చదువు కోసం మా అమ్మ ఎంతో కష్టపడింది. అది వింటే నీకు జీవితం పట్ల ఒక అవగాహన ఏర్పడుతుంది. అదే నిన్ను విజయం వైపు నడిపిస్తుంది. ఆ నమ్మకం నాకుంది. నువ్వు సరే అంటే చెప్తాను. లేదంటే మానేస్తాను. ఇంకో టాపిక్ మాట్లాడుకుందాం”అన్నాడు.

“వద్దు అబ్బాస్ మీ కథ చెప్పు వింటాను”అంటు సర్దుకుని కూర్చుంది మిత్రవింద.

అబ్బాస్ చెప్పటం మొదలుపెట్టాడు. అతని గొంతు గంభీరంగా లయబద్ధంగా సాగిపోతుంది.

“మాది చాల దిగువ మద్యతరగతి కుటుంబం. నాన్నగారు గవర్నమెంట్ స్కూలులో టీచరుగా పనిచేసేవారు. నేను తప్పఆయనకు ఇంకో సంతానం లేదు. మా నాన్నగారు చాల నిజాయితిపరుడు. అంతే కాదు ఆయనకు దేశభక్తి ఎక్కువ. ఎప్పుడు నన్ను ఒళ్ళో కూర్చోపెట్టుకుని దేశభక్తుల కథలు చెప్పేవారు. అవినాకు ఎంతో అసక్తిగా ఉండేవి. నాన్నగారికి మిలిటిరిలో చేరి దేశానికి సేవచెయ్యాలని ఎంతో కోరిక ఉండేది. కాని ఆయన ఇంటి ఆర్ధికపరిస్థితులు చాల అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆయన పై చదువు చదవలేకపోయాడు. పొట్టకోసం స్కూల్ లో టీచరుగా చేరారు. “

“మాకు కొంచం కూడా ఆస్థిపాస్తులు లేవు. ఎప్పుడో తాతలనాటి ఇల్లు మాత్రం ఉంది. అది చాల పాతకాలం నాటి ఇల్లు. గోడలు పెచ్చులు ఊడిపోయాయి. రంగు పూర్తిగా వెలిసిపోయింది. అక్కడక్కడ బీటలు వారిపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకచిన్న సైజు బూత్ బంగళాలా ఉంటుంది. మాకు మా నాన్నగారి జీతం తప్ప ఇంకో ఆదాయం లేదు. అయిన నాన్నగారు బాధపడేవారు కాదు. అమ్మ కూడా నాన్న మాటకు ఎదురుచెప్పేది కాదు. అందరిలా ఇది లేదు అది లేదు అని సాధించేది కాదు. నాన్న ఎంత తెస్తే అంతలో సర్దుకునేది. తనకు లేని వాటి గురించి అసలు బాధపడేది కాదు. “

“నాన్నగారికి నేనంటే చాల ఇష్టం. అప్పుడు నాకు పద్నాలుగు సంవత్సరాలు. ఆ సంవత్సరం టెన్త్ క్లాసు పరీక్షలు రాయబోతున్నాను. రోజు రాత్రి నన్ను పక్కన కూర్చోపెట్టుకుని దేశభక్తుల కథలను చెప్పేవాడు. అంతే కాదు కన్నా నువ్వు బాగాచదువుకుని పెద్ద మిలిటిరి అఫీసర్ కావాలి. దేశాన్ని కాపాడాలి. నీ దేశానికి మాత్రమే కాకుండ నీ కుటుంబానికి కూడా మంచి పేరు తీసుకురావాలి అని రోజు చెప్పేవాడు. “ “పదేపదే ఆ మాటలు చెప్పటం వల్ల అవి నాలో బలంగా నాటుకుపోయాయి. ఎలాగైన నాన్నగారి కోరిక తీర్చాలని దృఢసంకల్పం కలిగింది. నాన్నగారి కోరిక పూర్తిచెయ్యాలంటే నేను బాగా చదువుకోవాలి. అంతే కాదు మిలిటిరి ఆఫీసర్ కావాలంటే చాల ఖర్చుఅవుతుంది. నిజానికి నాన్నగారికి నన్ను అంత పెద్ద చదువుచెప్పించటానికి తాహతు లేదు.అయిన నాన్నగారు వెనుకడుగు వెయ్యలేదు. స్కూల్ నుంచి వచ్చిన తరువాత పదిమంది పిల్లలకు ట్యూషన్ చెప్పేవారు. వాళ్ళిచ్చిన జీతం పెద్దగా ఉండేది కాదు. కాని ఆయన జీతానికి అవి తోడుఅయ్యేవి. “

“నేను కూడా కష్టపడి చదవసాగాను. ఆ వయస్సులో నా తోటి పిల్లలు సరదాగా ఆడుతూ

ఉండేవారు. సినిమాలు షికార్లకు వెళ్ళేవారు. మంచి మంచి బట్టలు కట్టుకుని జాలిగా ఉండేవారు. కాని నేను మాత్రం ఒంటరిగా గదిలో కూర్చుని చదువుకుంటుఉండేవాడిని. నా మనస్సులో నాన్నగారి ఆశయం తప్ప ఇంకో విషయం ఉండేది కాదు. అన్ని సుఖాలు సరదాలు వదులుకుని పూర్తిగా నా దృష్టినిచదువుమీద కేంద్రికరించాను. "

"ఉంటే తినేవాళ్ళం లేని రోజు పస్తులు ఉండేవాళ్ళం. అమ్మనాన్న ఇద్దరు పస్తులు ఉండి నాకు పెట్టేవారు. ఈ విషయం నాకు తెలియనివ్వకుండ చాల జాగ్రర్త పడ్డారు. కాని ఆ విషయం నేను ఒకరోజు అనుకోకుండ గమనించాను. నాకు ఏడుపు ఆగలేదు. నా కోసం నా తల్లితండ్రి పడుతున్న కష్టం చూసి చలించిపోయాను. ఆరునూరైన వాళ్ళ కోరిక తీర్చాలని కంకణం కట్టుకున్నాను. ఆ రోజు నుంచి నా దృష్టి అంతా పూర్తిగాచదువుమీద కేంద్రికరించాను. ఒక్క క్షణం కూడా వృధా చెయ్యకుండ పూర్తిగా చదువులో లీనమయ్యాను. ప్రతి రోజు రాత్రి పన్నెండుగంటలవరకు చదువుకునేవాడిని. ప్రతి క్లాసులో మెరిట్ లో పాసవుతూ నేను సెకండరి లెవల్ కు వచ్చాను. మీ దేశంలో దాన్ని ఇంటర్మీడియట్ అంటారు. మొదటి సంవత్సరం మంచి మార్కులతో పాసయ్యాను. రెండో సంవత్సంలోకి వచ్చాను. అది పూర్తయిన తరువాత నేషనల్ డిఫెన్స్ ఎకడమీ పరీక్షలు రాయాలి.అందులో మంచి ర్యాంకు సంపాదిస్తే మిలిట్రిలో నాకు ఆఫీసర్ ఉద్యోగం వస్తుంది. "

"రెండో సంవత్సరం మొదలైంది. రెండునెలలు సాఫిగా గడిచిపోయాయి. అప్పుడే మా జీవితంలో భయంకరమైన సంఘటన జరిగింది. ఆ సంఘటన మా బతుకులను అతలాకుతలం చేసింది. ఆ రోజు నాకు ఇంకా గుర్తు ఉంది. ఆ రోజు నాన్నగారు స్కూల్ అయిన తరువాత ఇంటికి బయలుదేరారు. ఆయన రోడ్డు దాటుతుంటే ఒక లారీ వేగంగా వచ్చి ఆయనను గుద్దేసి వెళ్ళిపోయింది. ఆ ఇంపాక్ట్ కు నాన్నగారు అక్కడికి అక్కడే రక్తపుమడుగులో చనిపోయారు. ఆయన మొహం గుర్తుపట్టటానికి వీలులేకుండ లారి టైర్ పచ్చడిచేసింది.

"విషయం విని నేను అమ్మ హుటాహుటిన స్పాట్ కు చేరుకున్నాం. అక్కడ నాన్నగారి శవం చూసి అమ్మ తట్టుకోలేకపోయింది. బోరున ఏడుస్తూ నాన్నగారి శవం మీద పడిపోయింది. నాకు కూడా దుఖ్ఖం అగలేదు. ఆ షాక్ నుంచి తేరుకోవటానికి అమ్మకు నెలరోజులు పట్టింది. నాకైతే దుఖ్ఖం అగటంలేదు. ప్రతి క్షణం నాన్నను తలుచుకుంటు ఏడ్చేవాడిని. "

"నాన్నకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సాంక్షన్ అయ్యాయి. ఆ డబ్బు నా చదువుకు ఏ మాలకు సరిపోదు. అర్ధాంతరంగా నా చదువు ఆపవలసివస్తుందేమో అని భయం వేసింది నాకు. నాన్న సంపాదిస్తున్నప్పుడే మాకు ఆ డబ్బు సరిపోయేది కాదు. ఇప్పుడు నాన్న పోయాడు. సంపాదన పోయింది.ఏం చెయ్యాలో నాకు తోచలేదు. చదవు మానేసి ఏదైన ఉద్యోగం చూసుకుంటే మంచిదనిపించింది. అమ్మ కూడా పెద్దగా చదవుకోలేదు.అంతా వానకాలం చదవు. అయిన పరిస్థితులు చూసి అమ్మ ఏమాత్రం భయపడలేదు. పైగా నాకు ధైర్యం నూరిపోసింది. "

"ఆమె ఏ ధైర్యంతో అలా మాట్లాడుతుందో నాకు అర్ధం కాలేదు. కాని రెండు రోజుల తరువాత నాకు అసలు విషయం అర్ధమైంది. అమ్మకు ఒక పనిమనిషి తెలుసు. ఆమె పదిమంది ప్రభుత్వ ఉద్యోగుల

ఇంట్లో పని చేసేది. ఇప్పుడు ఆమె కొడుకుకు మంచి ఉద్యోగం వచ్చింది. అందుకే పని మానేసి వెళ్ళిపోతుంది. ఆ పనులు తనకు ఇప్పించమని అమ్మ కోరింది. ఆ పనిమనిషి అమ్మను తీసుకువెళ్ళి ఆ పదిమందికి పరిచయం చేసింది.అలా అమ్మ ఆ ఇంట్లో పాచిపనికి కుదిరింది. "

"పాచిపని గురించి నాకు పెద్దగా అవగాహన లేదు. అది కూడా మాములు పనే అనుకున్నాను. దాని కష్టనష్టాలు కాని నాకు తెలియవు. ప్రస్తుతం అయితే నా చదువుకు వచ్చిన ఆటంకం తొలగిపోయింది. నేను దీక్షగా చదువుకోవటం ప్రారంభించాను. టైం ప్రకారం అమ్మ ఫీజు కట్టేది. నేను కాలేజికి వెళ్ళిన వెంటనే తను పనికి వెళ్ళిపోయేది. ఎప్పుడో సాయంత్రం ఆరుగుంటలకు తిరిగివచ్చేది. తరువాత నాకు వంటచేసి పెట్టేది. భోజనం చేసిన తరువాత కూడా నేను కొన్ని గంటలు చదువుకునేవాడిని."

"ఆరునెలలు గడిచాయి. ఒక రోజు రాత్రి పన్నెండుగంటలవరకు చదువుకున్నాను. తరువాత నిద్రవస్తే పడుకున్నాను. అర్ధరాత్రి దాహం వేసి మేలుకున్నాను. పక్కన ఉన్న కూజా కోసం చూశాను. నీళ్ళకూజా కనిపించలేదు. ఎప్పుడు అమ్మ కూజాని మంచి నీళ్ళతో నింపి నా పక్కన పెట్టేది. ఆ రోజు మరిచిపోయిందనుకుంటాను. అందుకే మెల్లగా లేచి వంటింట్లోకి వెళ్ళాను. కడుపునిండా నీళ్ళు తాగి వస్తుంటే అమ్మ గదిలో వెలుతురు కనిపించింది. ఆ గదిలో లైటు వెలుగుతోంది. "

"అంత రాత్రి వేళ గదిలో లైట్లు ఎందుకు వెలుగుతుందో నాకు అర్ధం కాలేదు. ఆఫ్ చేద్దామని లోపలికి వెళ్ళాను. అక్కడ అమ్మ కనిపించింది. నేలమీద కూర్చుని తన కాళ్ళకు చేతులకు కొబ్బరి నూనే రాసుకుంటోంది. నాకేం అర్ధంకాలేదు. చప్పున వెళ్ళి ఆవిడ చేతులు పట్టుకుని చూశాను. రెండు చేతుల మీద కాయలు కాచి ఉన్నాయి. కొన్ని కాయలు ఎర్రగా పుండ్లుగా మారిపోయాయి. ఇక కాళ్ళ గురించి చెప్పటానికి వీలులేదు."

"నాకు దుఖ్ఖం ఆగలేదు. బోరుమని ఏడుస్తూ అమ్మను చుట్టుకుపోయాను. పాచి పని అంటే ఎలా ఉంటుందో ఆ రోజు నాకు తెలిసింది. నా కోసం నా చదువుకోసం అమ్మ పడరాని కష్టాలు పడుతోంది. నేను కొడుకునై ఉండి ఆమెకు ఏం చెయ్యలేకపోతున్నాను. ప్రేక్షకుడిలా చూస్తూ ఉండిపోతున్నాను. ఇంత జరిగిన తరువాత అమ్మను కష్టపెట్టటం నాకు ఇష్టం లేదు. అందుకే నేనుచదువు ఆపేసి ఏదైన ఉద్యోగం చూసుకుంటానని చెప్పాను. అమ్మ చల్లగా నవ్వింది. నా తలనిమిరి అంది.

"ఒక మనిషి తన లక్ష్య సాధనకోసం ఎంతో కష్టపడాలి. మద్యలో ఎన్నో అడ్డంకులు బాధలు సమస్యలు వస్తాయి. వాటికి భయపడి వెనక్కి తిరిగివెళ్ళకూడదు. తన లక్ష్యాన్ని మరిచిపోకూడదు. ధైర్యంతో అన్ని ఎదురుకుని ముందుకు సాగాలి. అలా జరగాలంటే ఆ మనిషికి లక్ష్య శుద్ధి ఉండాలి. అప్పుడే ఆ మనిషి తన ప్రయత్నంలో విజయం సాధించగలడు. ఇది నీకు వర్తిస్తుంది. మీ నాన్నగారి ఆశయం గుర్తుతెచ్చుకో. నేను పడుతున్న కష్టాలు బాధలు పట్టించుకోకు. వాటిని మరిచిపో. నీ ఆశయం వైపు దృష్టిని సారించు. అప్పుడే నువ్వు విజయం సాధించగలవు. ఇంకా ఎన్నోరోజులు ఉండదు ఈ కష్టం. మహాఅయితే ఇంకో మూడు సంవత్సరాలు. ఆ తరువాత నీ చదువు పూర్తయిపోతుంది. నువ్వు తప్పకుండ మిలిటరీ ఆఫీసర్ అవుతావు. ఆ క్షణం నుంచి నేను పని మానేస్తాను. మహారాణిలా కుర్చిలో కూర్చుంటాను. సరేనా. జరిగింది మరిచిపో. వెళ్ళి పడుకో. నిద్రరాకపోతే చదువుకో" అంది. "

“ఆ మాటలు నాలో విశేషమైన ప్రభావం చూపించాయి. నా కర్తవ్యం గుర్తుచేశాయి. వెంటనే కళ్ళుతుడుచుకుని నా గదిలోకి వెళ్ళాను. పుస్తకాలు ముందు పెట్టుకుని చదవాను. ఆ రోజు తరువాత నేను వెనక్కి తిరిగిచూసుకోలేదు. ప్రతిరోజు అమ్మ నా కోసం పడుతున్న కష్టాలు గమనిస్తునే ఉన్నాను. కాని ముందులాగా స్పందించటం మానేశాను. దాని స్థానంలో దృఢ నిశ్చయం పెంపొందించుకున్నాను. “

“డిగ్రీ మంచి మార్కులతో పాసయ్యాను. కాలేజి ఫస్ట్ వచ్చాను. స్టేట్ లో నాలుగవ ర్యాంకు సంపాదించుకున్నాను. ఆ రోజు నేను పడిన సంతోషం అంతా ఇంతా కాదు. అమ్మ కూడా సంతోషపడుతుందని అనుకున్నాను. కాని తను కొంచం కూడా రియాక్ట్ కాలేదు. మిలిటరి ఉద్యోగానికి ఏం చెయ్యాలి “అని మాత్రం అడిగింది.

ఆమె ఉద్దేశం నాకు అర్ధమైంది. నేను మిలిటరి ఆఫీసర్ అయితే కానిఆమె సంతోషంగా ఉండదని నాకు అర్ధమైంది. వెంటనే నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షలకు కూర్చున్నాను. రాత్రి పగలు అని తేడా లేకుండ కష్టపడి చదివాను. అందులో కూడా మంచి ర్యాంకు సంపాదించుకున్నాను. క్యాప్టన్ ఉద్యోగం తెచ్చుకున్నాను. ఇది నా కధ మిత్రవింద. నేను ఇలా ఉండటానికి నా అభివృద్ధికి కారకురాలు నా కన్న తల్లి. ఆమె లేకపోతే నేను ఇంత గొప్పవాడిని అయ్యేవాడిని కాను. అవిడ విశిష్టమైన వ్యక్తిత్వ ప్రభావం నా మీద ఎంతో ఉంది. అది నాకు ఎంతో గర్వకారణం”అంటు పూర్తిచేశాడు అబ్బాస్.

అంతా విన్న మిత్రవింద వెంటనే ఏం మాట్లాడలేకపోయింది. ఆమె మనస్సు బాధతో తల్లిడిల్లిపోయింది. అబ్బాస్ వెనుక ఇంత కధ ఉంటుందని ఆమె ఊహించలేదు. తల్లి గురించిచెప్పుతున్నప్పుడు అతని కళ్ళు కాంతితో మెరవటం ఆమె గమనించింది. దాన్ని బట్టి తన తల్లిని అతను ఎంతగా ప్రేమిస్తున్నాడో అర్ధమవుతుంది. అబ్బాస్ తల్లి షబ్నమ్ లాంటి వాళ్ళు చాల అరుదుగా ఉంటారు. అబ్బాస్ పని గట్టుకుని తన కధ ఎందుకు చెప్పాడో మిత్రవిందకు అర్ధమైంది. అతని ఉద్దేశం కూడా తెలిసింది.

“ఇప్పుడు మీ అమ్మగారు ఎలా ఉన్నారు”నిశబ్ధాన్ని ఛిద్రం చేస్తూ అడిగింది మిత్రవింద.

“బాగున్నారు. కాని ఎవరితోను ఎక్కువగా మాట్లాడదు. ఎప్పుడు తన గదిలో ఉంటుంది. సమయం దొరికినప్పుడల్లా నమాజ్ చేస్తూ ఉంటుంది. అన్ని పనులు చెయ్యటానికి ఇంట్లో నలుగురు ఆర్డర్లీలు ఉన్నారు. ఒకరు వంటచెయ్యటానికి, ఇంకోకరు ఇంటిపని చెయ్యటానికి ఇంకోకరు నా పర్సనల్ పని చెయ్యటానికి ఉన్నారు. మా అమ్మని ఒక్క పని చెయ్యనివ్వరు. అలా అని మా అమ్మచేతులు ముడుచుకుని ఊరికే కూర్చోదు. నాకు ఇష్టమైన వంటకం తనే స్వయంగా చేస్తుంది. అలా చెయ్యటం ఆవిడకు ఎంతో తృప్తి. కాని నాకు మాత్రం ఆమె ప్రవర్తన చూస్తే చాల బాధ కలుగుతుంది”అన్నాడు అబ్బాస్.

“ఎందుకని”ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద.


“నా హోదా కాని నా అధికారం కాని ఆవిడకు కొంచం కూడా సంతోషం కలిగించటంలేదు. ఎప్పుడు గదిలోనే ఉంటుంది. బయటకు రానేరాదు. అందరితోను కలవదు. మిలిట్రిలో పనిచేస్తున్న వాళ్ళు తరుచు పార్టీలు చేసుకుంటారు. అందకు ఒకచోట కలుసుకుని సరదాగా మాట్లాడుకుంటారు. ఇది ప్రతి దేశంలో ప్రతి మిలిట్రి డిపార్ట్ మెంట్ లో సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. నా స్నేహితలు ప్రతిసారితమ తల్లితండ్రులను తీసుకువస్తారు. వాళ్ళు కూడా మాతో సమానంగా ఎంజాయ్ చేస్తారు. వాళ్ళంతా మంచి బట్టలు కట్టుకుంటారు. ఖరీదైన నగలు అలంకరించుకుంటారు. కాని మా అమ్మ మాత్రం వాటికి పూర్తిగా విరుద్ధం. తను నాతో ఒక్కసారి కూడా పార్టీకి రాలేదు. కనీసం ఇంటినుంచి బయటకు రాలేదు. ఎప్పుడు తన గదిలో ఒంటరిగా గడుపుతుంది. వీలుఉన్నప్పుడల్లా నమాజ్ చేస్తుంది. లేకపోతే ఏదో పుస్తకం చదువుకుంటు ఉంటుంది. నాతో తప్ప ఇంకెవరితోను మాట్లాడదు. చాల సాధారణమైన బట్టలు కట్టుకుంటుంది. నగలు అసలు పెట్టుకోదు. ఆమె కోసం నేను ఎన్నో ఖరీదైన నగలు కొన్నాను. అవి ఎలా కొన్నానో అలాగే ఉన్నాయి. ఒక్కసారి కూడా వాటిని పెట్టుకోలేదు. బలవంతం చేస్తే నా కెందుకు బాబు రాబోయే కోడలకోసం ఆ నగలు దాచాను అంటుంది. నాకేం మాట్లాడాలో అర్ధం కాదు. ఏమైన అంటే నొచ్చుకుంటుందని నా భయం. అందుకే ఏం మాట్లాడలేకపోయేవాడిని.”

“నా చిన్నతనం నుంచి ఆవిడ ఎంతో కష్టపడింది. ఒక పూట తింటే ఇంకో పూట పస్తులు ఉండేది. నా చదువుకోసం ఆవిడ పడిన కష్టాలు ఇంకా నాకు గుర్తు ఉన్నాయి. జరిగింది ఏదో జరిగిపోయింది. ఇప్పటికైన ఆనందంగా ఉండమని చాల సార్లు చెప్పాను. జవాబు చెప్పకుండ నవ్వి ఊరుకునేది. ఒక్కొక్కసారి ఆమెను చూస్తుంటే నాకుఎంతో బాధ కలుగుతుంది. కాని నేను మాత్రం ఏం చెయ్యను. అవిడకు అలా ఉండటం ఇష్టం. నేను ఎవరిని దాన్ని కాదనటానికి”అన్నాడు అబ్బాస్.

“బాధపడకు అబ్బాస్. అంతా సర్దుకుంటుంది”అంది మిత్రవింద.గంట తరువాత మిత్రవింద ఇంటికిచేరుకుంది. ఆమె మనస్సంతా బాధతో నిండిపోయింది. అబ్బాస్ తల్లి షబ్నమ్ పడిన కష్టాలు ఆమె కళ్ళముందు కనిపిస్తున్నాయి. ఆమె కనుక ఆ కష్టాలను తట్టుకుంది. ఆమె స్థానంలో ఇంకేవరైన ఉంటే తట్టుకోలేకపోయేవారు. ఏది ఏమైన షబ్నమ్ ఒక విశిష్టమైన వ్యకిత్వం ఉన్న స్త్రీ. అలాంటి స్త్రీని కన్నతల్లిగా పొందిన అబ్బాస్ ఎంతో అదృష్టవంతుడు.

తల్లి భోజనానికి పిలిచేంతవరకు ఆలోచనలతో సతమతమైంది మిత్రవింద. భోజనం చేసిన తరువాత మిత్రవింద తన గదిలోకి వెళ్ళింది. ఆమె చెల్లెలు వసంత సేన ఏదో తెలుగు నవల చదువుతూ మంచం మీద ఉంది.

మెల్లగా పుస్తకం తెరిచింది. షబ్నమ్ ను తలుచకుంది. ఆమె తన కొడుకుతో చెప్పిన మాటలను గుర్తుకుచేసుకుంది. తరువాత చదవటం మొదలుపెట్టింది. దాదాపు మూడు గంటలు ఏకాగ్రతతో చదివింది. రాత్రి ఒంటిగంటవరకు ఆ గదిలో లైట్లు వెలుగుతునే ఉన్నాయి.




వారానికి రెండు రోజులు మిత్ర విందా అబ్బాస్ ను రహస్యంగా కలుస్తునే ఉంది. ఇద్దరు గంటల తరబడి మాట్లాడుకుంటారు. ఒకవేళ కలుసుకోవటానికి వీలు లేకపోతే ఫోన్ లో మాట్లాడుకునేవారు. రోజురోజుకు అబ్బాస్ మీద మిత్రవిందకు ఇష్టం ఎక్కువవుతోంది. ముఖ్యంగా అతని తల్లి షబ్నమ్ ను చూడాలనే ఆసక్తి కూడా పెరిగింది. ఇంత జరుగుతున్న మిత్రవింద తన చదువును నిర్లక్ష్యం చెయ్యలేదు. రోజు ఎనిమిది గంటల పాటు చదువుకునేది. తీరిక ఉన్నప్పుడల్లా తల్లికి ఇంటి పనిలో సహాయం చేసేది.

ఆ రోజు శనివారం. అబ్బాస్ ను కలుసుకునే రోజు. ఆటోలో కంచె దగ్గరకు చేరుకుంది. అప్పటికే అబ్బాస్ వచ్చేశాడు. బండమీద కూర్చుని పరధ్యానంగా కనిపించాడు.

"ఏమిటి అబ్బాస్ అలా ఉన్నావు" అంది మిత్రవింద.

"ఈ రోజు మా అమ్మ నా పెళ్ళి ప్రస్తావన తెచ్చింది. నేను ఆఫీసుకు బయలుదేరుతుంటే తన గది లోకి పిలిచింది. ముఖ్యమైన పనిఉంటే తప్ప అమ్మ నన్ను పిలవదు. విషయం తెలుసుకుందామని ఆవిడ దగ్గరకు వెళ్ళాను.

"ఇంకా ఎంత కాలం ఇలా ఉంటావు" అంది అమ్మ నవ్వుతూ.

ఆమె మాటలు నాకేం అర్ధంకాలేదు. అయోమయంగా చూశాను.

"నా ఉద్దేశం పెళ్ళి ఎప్పుడు చేసుకుంటావని" అంది తిరిగి.నా మనసులో ఉన్న మాట చాల

రోజులనుంచి ఆమెతో చెప్పాలని అనుకుంటున్నాను.    కాని సమయం సందర్భంరాలేదు. అందుకే చెప్పలేకపోయాను. ఇప్పుడు ఆ సమయం వచ్చింది.

"నేను ఒక అమ్మాయిని ఇష్టపడ్డాను. ఆమెనే పెళ్ళిచేసుకోవాలని అనుకుంటున్నాను"అన్నాను.

"ఎవరా అమ్మాయి ఎక్కడ ఉంటుంది"అంది ఆమె.

"ఆమె పాకిస్థాన్ దేశస్థురాలు కాదు. కనీసం మన మతం కూడా కాదు. ఆమె భారతీయురాలు. పేరు మిత్రవింద"అన్నాను. ఈ మాట వినగానే ఆమె విపరీతంగా స్పందిస్తుందని భావించాను. కాని అలాంటిది ఏం జరగలేదు. చల్లగా చిరునవ్వు నవ్వింది.

"ఆ అమ్మాయి ఎవరైతే ఏమిటి. ఏ దేశస్థురాలైన ఏమిటి. నీకు నచ్చింది ప్రేమించావు. పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నావు. నాకుఎలాంటి అభ్యంతరం లేదు. నిన్ను ఇంతగా ఆకర్షించిన అమ్మాయిని చూడాలని ఉంది. ఆమె ఫోటో ఉందా " అంది.

"ఫోటో లేదమ్మా. ఆమెను అడిగి తీసుకుంటాను. ఈ రోజు సాయంత్రం నీకు చూపిస్తాను"అన్నాను.

"సరే వెళ్ళి తీసుకురా. నా కోడలు పిల్ల ఫోటో చూడాలని నాకుఎంతో ఆత్రంగా ఉంది"అంది.

"ఇది జరిగింది. ఇప్పుడు అర్జంటుగా నీ ఫోటో కావాలి మిత్రవింద"అన్నాడు.ఉన్నట్టుండి అతను ప్రపోజ్ చేసేసరికి మిత్రవిందకు నోటమాట రాలేదు. ఈ పరిణామం ఆమె ఊహించిందే. ఈ రోజు కాకపోయిన రేపయిన తనే చెప్పాలనుకుంది. కాని అంతకంటే ముందే అబ్బాస్ నోరు విప్పాడు. ఇంతకంటే ఆమెకు కావల్సింది ఏముంది. ఆమె ఆశ్చర్యపోతుంది అందుకు కాదు. ఏ మాత్రం ఉపోద్ఘాతం లేకుండ అతను మరోరకంగా తన అభిప్రాయం చెప్పాడు. అది ఆమెకు విస్మయాన్ని కలగచేసింది.

మిత్రవింద పరిస్థితిని అతను గమనించాడు.

"సారీ మిత్రవింద నీ అభిప్రాయం తెలుసుకోకుండ ప్రపోజ్ చేశాను. కనీసం ఇప్పుడైన నీ అభిప్రాయం చెప్పు"అన్నాడు.

మిత్రవింద మాట్లాడలేదు. మెల్లగా అతని చేతిని తన చేతులలోకి తీసుకుని చెంపకు ఆనించుకుంది. అది చాలు అబ్బాస్ కు ఆమె తనని ఇష్టపడుతుందని తెలుసుకోవటానికి.

“అమ్మ నీ ఫోటో చూడాలని అంటుంది. ఒక ఫోటో తీసుకోనా”అడిగాడు అబ్బాస్.

“అలాగే తీసుకో అని సర్దుకుని కూర్చుంది.

అబ్బాస్ తన సెల్ ఫోన్ తో ఆమె ఫోటో తీసుకున్నాడు.

“నీ చదువు ఎలా సాగుతోంది”ఉన్నట్టుండి అడిగాడు అబ్బాస్.

“చక్కగా సాగుతుంది. తప్పకుండ విజయం సాధిస్తాననే నమ్మకం నాకుంది”అంది మిత్రవింద.

“నా వైపు నుంచి పెళ్ళికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఇక మిగిలింది మీ వాళ్ళు. మీ వాళ్ళను ఒప్పించే బాధ్యత నీ మీద ఉంది. సాధ్యమైనంత తొందరగా మన విషయం మీ వాళ్ళకు చెప్పు”అన్నాడు అబ్బాస్.

“ఈ రోజే నాన్నగారితో మాట్లాడతాను”అంది ఆత్మవిశ్వాసంతో మిత్రవింద.

అబ్బాస్ తో చెప్పింది కాని ప్రాక్టికల్ గా అది ఎంత కష్టమైనదో మిత్రవిందకు తెలిసివచ్చింది. ఇంటికి వెళ్ళిన తరువాత తండ్రి కోసం కాచుకుంది. రాత్రి ఏడుగుంటలకు తండ్రి వచ్చాడు. కాఫీ తాగి రిలాక్స్ గా ఆరుబయట కూర్చున్నాడు అతను. చుట్టు ఎవరు లేకపోవటం చూసి మెల్లగా తండ్రి దగ్గరకు నడిచింది. అబ్బాస్ విషయం చెప్పాలని నోరు తెరవబోయింది. అప్పుడే తల్లి అటువైపు వచ్చింది. తల్లిని చూడగానే మిత్రవింద నోరు మూతపడింది. వెనక్కి తిరిగి వచ్చేసింది.తల్లి తండ్రి ఏదో విషయం గురించి సీరియస్ గా మాట్లాడుకుంటున్నారు. ఈ సమయంలో తన ప్రేమ ప్రస్తావన తీసుకోస్తే బెడిసికొడుతుంది. అందుకే తండ్రి మూడ్ చూసి తరువాత తీరికగా చెప్పాలనుకుంది.

ఆ అవకాశం డైనింగ్ టేబుల్ దగ్గర వచ్చింది. తండ్రి చాల సంతోషంగా ఉండటం గమనించింది మిత్రవింద. భోజనం అయిన తరువాత తండ్రి తన గదిలోకి వెళ్ళిపోతాడు. ఏ పేపరో పుస్తకమో చదువుకుంటాడు. అప్పుడు అబ్బాస్ విషయం చెప్పాలి. ఆ సమయంలో ఆయన మూడ్ చాల బాగుంటుంది. తప్పకుండ ఒప్పుకుంటాడని భావించింది మిత్రవింద.

భోజనం అయిన తరువాత చక్రపాణి తన గదిలోకి వెళ్ళికూర్చున్నాడు. మిత్రవింద కూడా భోజనం చేసి తన గదిలోకి వెళ్ళింది. తండ్రి ముందు అబ్బాస్ ప్రస్తావన ఎలా తీసుకురావాలో అని ప్రాక్టీస్ చేసింది. అద్దం ముందు నిలబడి మరి ప్రాక్టీస్ చేసింది. దాంతో ఆమెకు ధైర్యం వచ్చింది. ఆ ధైర్యంతోనే తండ్రి గదివైపు నడిచింది.

ఆమె ఊహించినట్టుగానే జరిగింది. చక్రపాణి తీరికగా పేపర్ చదువుతూ కనిపించాడు. అతని మొహం చాల ప్రశాంతంగా ఉంది. ఇదే మంచి సమయం అనుకుని తడబడే అడుగులతో తండ్రి వైపు నడిచింది మిత్రవింద.ఇంతలో చక్రపాణి పేపర్ లోంచి తలఎత్తి చూశాడు.

"రామ్మా నీకో విషయం చెప్పాలి"అన్నాడు అతను.

"ఏమిటి నాన్న"అంది మిత్రవింద.

"నా కొలిగ్ ప్రసాద్ తెలుసుకదూ."


"ఎందుకు తెలియదు. బాగా తెలుసు. పోయిన సారి నా పుట్టినరోజుకు వచ్చాడు. మంచి గిఫ్ట్ కూడా ఇచ్చాడు. ఆయనే గా"అంది మిత్రవింద.

"అవునమ్మా అతనే. వాడి కూతురు ఎంత పని చేసిందో తెలుసా. ఒక ముస్లిం యువకుడితో ప్రేమలో పడింది. ఈ విషయం తండ్రికి తెలిస్తే చంపేస్తాడని భయపడి ప్రేమించినవాడితో లేచిపోయింది. ఈ సంఘటన జరిగి వారంరోజులైంది. కాని ప్రసాద్ ఈ చేదువిషయాన్ని నిన్ననే నాతో చెప్పాడు. కూతరు చేసిన పనితలుచుకుని వాడు ఎంతో బాధపడుతున్నాడు. బయట తలఎత్తుకోలేక సిగ్గుపడుతున్నాడు"అన్నాడు చక్రపాణి.

"అయ్యో ఎంత పని జరిగిది. ఇప్పుడు వాళ్ళిద్దరు ఎక్కడ ఉన్నారు"అడిగింది మిత్రవింద.

"తెలియదమ్మా. మేమంతా పోలీసులకు రిపోర్ట ఇవ్వమని ప్రసాద్ కు చెప్పాం. కాని అతను ఒప్పుకోవటం లేదు. ఈ విషయం నలుగురికి తెలిస్తే తన పరువు పోతుందని భయపడుతున్నాడు. నిజంగా వాడి కూతురుచేసింది చాల తప్పు. ప్రేమించటం తప్పుకాదు. కాని ఆ ప్రేమను పెద్దవాళ్ళకు చెప్పకపోవటం పెద్ద తప్పు. ఎంతో కష్టపడి కని పెంచిన తల్లితండ్రులను విడిచి పరాయివాడితో వెళ్ళిపోవటం ఇంకా పెద్ద తప్పు. అలాంటివాళ్ళను ఏం చేసిన పాపం లేదు" అన్నాడు చక్రపాణి. కోపతో అతని మొహం ఎర్రగా మారింది.

తండ్రి వాలకం చూసి వణికిపోయింది. తన కొలీగ్ కూతురు చేసిన పనికి ఆయన ఎంతో కోపంతో రియాక్ట్ అవుతున్నాడు. అదే కన్న కూతురు అలాంటి పనిచేసిందని తెలిస్తే ఇంకా భయంకరంగా రియాక్ట్ అవుతాడు. ఆ కోపంలో కొట్టిన కొడతాడు. ఈ ఆలోచన రాగానే మిత్రవింద ధైర్యం పూర్తిగా వీగిపోయింది. ఏం మాట్లాడకుండానే గదిలోంచి బయటకు వచ్చేసింది. ఆ ఒక్కరోజు మాత్రమే కాదు. వారంరోజులు గడిచిన అబ్బాస్ గురించి తండ్రికి చెప్పలేకపోయింది. నిజానికి తండ్రితో మిత్రవిందకు ఎంతో చనువు ఉంది. ఏ విషయమైన అరమరికలు లేకుండ ఆయనతో మాట్లాడుతుంది. తన అభిప్రాయాలను అభిరుచులను నిర్భయంగా చెప్పుతుంది. కాని ప్రేమ విషయం వచ్చేసరికి వెనక్కి అడుగు వేస్తుంది. తండ్రితో ఆ విషయం చెప్పకపోవటానికి కేవలం భయం ఒక్కటే కారణం కాదు. సిగ్గు కూడా. అప్పుడే తను పెళ్ళికి తొందరపడుతుందని అనుకుంటాడని ఆమెకు సిగ్గు. ఇంకో వారంరోజులు గడిచాయి. కాంపిటిటివ్ పరీక్ష రాసి ఇంటికి చేరుకుంది. పరీక్ష బాగా రాసింది. చాల తృప్తిగా ఉంది మిత్రవిందకు.




\పాకిస్థాన్ ఇస్లామాబాద్.

అది పాకిస్థాన్ రక్షణమంత్రి చాంబర్స్. ఆ గదిలో పాకిస్థాన్ రక్షణ మంత్రితో పాటు కౌంటర్ టెర్రరిజం డిపార్ట్ మెంట్ కు చెందిన బ్రిగేడియర్ కల్నల్ కూడా ఉన్నారు. రక్షణ మంత్రి ముందు ఒక ఎర్ర రంగు ఫైలు ఉంది. దాని మీద టాప్ సీక్రేట్ అని ఎర్ర రంగు పెన్సిల్ తో ఉంది. ఆ ఫైలు నిన్ననే భారత ప్రభుత్వం నుంచి వచ్చింది.

గడిచిన కొద్ది నెలల నుంచి ఉగ్రవాదం పెచ్చు మీరి పోయింది. ముఖ్యంగా క్రాస్ బార్డర్ టెర్రరిజం ఎక్కువైంది. ఎంతో మంది ఉగ్రవాదులు సరిహద్దు సెక్యురిటి కళ్ళు కప్పి భారత భూభాగంలోకి ప్రవేశిస్తున్నారు. మారణ హోమం సృష్టించటానికి ప్రయత్నిస్తున్నారు. కాని వాళ్ళ ఆటలు సాగలేదు. భారత మిలిట్రి ఇంటలిజెన్స్ డిపార్ట్ మెంట్ చాల తెలివిగా వాళ్ళ పధకాన్ని తెలుసుకుని వాళ్ళ మీద దాడి చేసింది. ఆ దాడిలో చాల మంది ఉగ్రవాదులు చనిపోయారు. కొంత మంది గాయపడి హాస్పటల్

పాలయ్యారు. అయినా ఉగ్రవాద చర్యలు ఆగలేదు. సరిహద్దు నుంచి ఉగ్రవాదులు వస్తునే ఉన్నారు. భారత్ ను వరుస బాంబు దాడులతో అతలాకుతలం చెయ్యాలనుకున్నారు. కాని ఇంత వరకు వాళ్ళ పథకం ఫలించ లేదు. కాని ఎప్పుడు పరిస్థితి ఇలాగే ఉంటుందని గ్యారంటి లేదు. ఎప్పుడో ఒకప్పుడు ఉగ్రవాదుల ప్లాన్ విజయవంతం అవుతుంది. అప్పుడు ఎంతో మంది భారతీయులు చని పోతారు. కొన్ని వందల మంది గాయపడతారు. ఇది భారత్ ఎంత మాత్రం సహించదు. ఉగ్రవాదలు ఆగడాలకు అమాయకులు బలి కావటం భారత్ ఎంత మాత్రం సహించదు. అందుకే ఒక పథకం ఆలోచించింది.

భారత్ పాకిస్థాన్ సరిహద్దు చుట్టూ పెద్ధ గోడ కట్టాలని తీర్మానించుకుంది. సరిహద్దు దూరం దాదాపు పాతిక కిలోమీటర్లు ఉంటుంది. అంత దూరం గోడ కట్టటం మాములు విషయం కాదు. దానికి ఎంతో డబ్బు కావాలి. భారత్ ఎస్టిమేషన్ ప్రకారం దానికి దాదాపు వంద కోట్లు ఖర్చువుతాయి. ఇంత ఖర్చును భారత్ వెచ్చించడానికి సిద్ధంగా లేదు. అందుకే ఈ ప్ రోజెక్ట్ లో పాకిస్థాన్ ను కూడా కలుపుకోవాలని భారత్ నిర్ణయించింది. అందుకే ఈ ప్రపోజన్ గురించిన పూర్తి వివరాలను పాకిస్థాన్ రక్షణ మంత్రికి పంపించింది. భారత్ పంపించిన ఫైలు నిన్న నే పాకిస్థాన్ రక్షణ మంత్రి ముందుకు వచ్చింది.

ఆ ఫైలును ఆయన కూలంకషంగా చదివాడు. భారత్ చేసిన ప్రపోజల్స్ ఆయనకు సబబుగానే తోచాయి. సరిహద్దు చుట్టూ పెద్ధ గోడ నిర్మిస్తే అంతో ఇంతో ఉగ్రవాదులను అరికట్టవచ్చు. వాళ్ళు అవతల వైపుకు వెళ్ళకుండా నిరోధించవచ్చు. చుట్టు వాచ్ టవర్స్ కూడా ఉంటాయి. అవి ఇరవై నాలుగు గంటలు పనిచేస్తాయి. ఎవరైన దొంగతనంగా సరిహద్దు దాటటానికి ప్రయత్నిస్తే తెలుస్తుంది. అప్పుడు సెక్యురిటి వెంటనే చర్య తీసుకోవటానికి అవకాశం ఉంటుంది.

అందుకే రక్షణ మంత్రి కూడా భారత్ పంపిన ప్రపోజల్ కు సుముఖుం గానే ఉన్నాడు. అయిన ఒకసారి మిలిట్రి అధికారుల సలహ కూడా తీసుకోవటం మంచిదని తోచింది ఆయనకు. అందుకే కల్నల్ బ్రిగేడియర్ ను కూడా పిలిపించాడు.

“మీరిద్దరు ఫైలు చదివారు కదా. మీ అభిప్రాయం ఏమిటి” నిశబ్దాన్ని ఛిద్రం చేస్తూ అడిగాడు రక్షణ మంత్రి.

“ప్రపోజల్ సబబుగానే ఉంది. ఎందుకైన మంచిది మన వైపు కూడా చెక్ చెయ్యాలి. వాచ్ టవర్స్ ఎక్కడెక్కడ పెట్టాలో భారత్ కు తెలియదు. ఆ విషయం మనకు మాత్రమే తెలుసు. అందుకే మనం ఒకసారి సరిహద్దు ప్రాంతం చుట్టూ సర్వే చెయ్యాలి. ఎక్కడెక్కడ వాచ్ టవర్స్ పెట్టాలో నిర్ణయించాలి. ఈ పని వెంటనే మొదలు పెడితే బాగుంటుంది. ఆలస్యం అమృతం విషం అన్నారు” అన్నాడు కల్నల్.

“మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఈ పనికి ఎవరిని నియమిద్ధాం” అడిగాడు మంత్రి.

“కెప్టన్ జహీర్ అబ్బాస్ కు ఈ పని అప్పగిద్దాం. అతను అయితే కరెక్టు ఎస్టిమేషన్ వేసి రిపోర్ట్ ఇస్తాడు” అన్నాడు బ్రిగేడియర్.

అది నిజమే అని కల్నల్ కూడా తలుపాడు.

“సరే మీరు వెళ్ళండి. నేను మరోసారి ఫైలు చదివి నా నిర్ణయం చెప్తాను” అన్నాడు మంత్రి.

ఇద్దరు అధికారులు ఆయనకు సెల్యూట్ చేసి గది లోంచి నిష్క్రమించారు.

*************

అదే రోజు అబ్బాస్ జీపులో కంచె  దగ్గర నుంచి బయలు దేరాడు. దాదాపు పాతిక కిలోమీటర్ల దూరం చుట్టు పటిష్టమైన కంచె నిర్మించారు. చాల చోట్ల సెక్యూరిటి గార్డ్స్ కాపలా కాస్తున్నారు. వాళ్ళు రాత్రి పగలు కళ్ళలో వత్తులు వేసుకుని పహారా కాస్తున్నారు. అయిన కొంత మంది ఉగ్రవాదులు వాళ్ళ కళ్ళు కప్పి కంచె దాటుతున్నారు. భారత భూభాగంలోకి ప్రవేశిస్తున్నారు. మారణ హోమం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు.

ఈ క్రాస్ బార్డర్ టెర్రరిజం అరికట్టాలంటే ఒక్కటే మార్గం. కంచెను తీసివేసి దాని స్థానంలో పట్టిష్టమైన గోడ కట్టటం. ఇది భారత్ కు వచ్చిన అద్భుతమైన ఆలోచన. గోడ కట్టిన తరువాత వాచ్ టవర్స్ కూడా నిర్మించాలని అనుకుంటున్నారు. దాని వల్ల రాత్రి వేళ ఎవరైన అటువైపు దొంగతనంగా వస్తే తప్పకుండా కనబడ్తారు. ఎక్కడెక్కడ వాచ్ టవర్స్  పెట్టాలో అబ్బాస్ చూసి నిర్ణయించాలి. ఈ తతంగం అంతా పూర్తి అయ్యే సరికి చాల సమయం పడుతుంది. సాయంత్రం కూడా దాటవచ్చు.

ఆ రోజు సాయంత్రం మిత్రవిందను కలుసుకుంటానని అబ్బాస్ మాట ఇచ్చాడు. ఎలాగూ అతను సమయానికి అక్కడికి వెళ్ళలేడు. అందుకే మిత్రవిందకు కాల్ చేశాడు.

“ఈ రోజు సాయంత్రం నువ్వు రావద్దు” అన్నాడు అబ్బాస్.

“ఎందుకు? ఏదైనా అర్జంట్ పని ఉందా” అడిగింది మిత్రవింద.

“అవును. చాల ముఖ్యమైన పనిలో ఉన్నాను. ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. వీలు పడితే రాత్రి ఒక సారి కాల్ చేస్తాను” అన్నాడు.

నిరుత్సాహంతో 'సరే' అంది మిత్రవింద.

అబ్బాస్ సెల్ ఆఫ్ చేసి తన పనిలో పడ్డాడు. ఒక పుస్తకం కలం తీసుకున్నాడు. మెల్లగా జీపులో బయలుదేరాడు. ఎక్కడ వాచ్ టవర్స్ పెట్టాలో అక్కన చాక్ పీస్ తో మార్కు చేశాడు. అది కాగితంలో నోట్ చేసుకున్నాడు. మొత్తం పాతిక కిలోమీటర్లు చుట్టి రావటానికి అతనికి నాలుగు గంటలు పట్టింది. అతను నిర్ణయించిన ప్రకారం అయిదు వాచ్ టవర్స్ ఏర్పాటు చెయ్యాలి. ఈ తతంగం అంతా పూర్తి అయ్యే సరికి సాయంత్రం అయిదు గంటలైంది. ఆ రోజు ఎండ చాల తీవ్రంగా ఉంది. వేడి గాల్పులు చెంపలను అదర గొడ్తున్నాయి. జీపులో వెళ్ళటం వల్ల అబ్బాస్ బాగా అలసి పోయాడు.

తను వేసిన ఎస్టిమేషన్ తీసుకుని కల్నల్ ఆఫీసుకు వెళ్ళాడు. ఆయనకు తన ఎస్టిమేషన్ రిపోర్ట్ ఇచ్చాడు. మిగత అఫీషియల్ వర్క్ పూర్తిచేసుకుని ఇంటికి చేరుకున్నాడు. కాళ్ళకు ఉన్న బూట్లు విప్పి తల్లి గదిలోకి వెళ్ళాడు. అవిడ ఎప్పటి లాగే నేలమీద కూర్చుని నమాజ్ చేస్తుంది. ఆమె నమాజ్ పూర్తి అయ్యేంత వరకు గది బయట ఉన్నాడు అబ్బాస్.

ఆమె నమాజ్ చేసి లేవగానే మెల్లగా గదిలోకి వెళ్ళాడు.

"ఎప్పుడు వచ్చావు బాబు" నవ్వుతూ అడిగింది షబ్నమ్.

"నువ్వు నమాజ్ చేస్తున్నప్పుడు వచ్చావు. అందుకే లోపలికి రాలేదు" అన్నాడు అబ్బాస్.

ఆమె కొడుకు చెయ్యి పట్టుకుని మంచం మీద కూర్చుంది. ఏమిటన్నట్టు ప్రశ్నార్ధకంగా చూసింది.

"ఆ రోజు నువ్వు కాబోయే కోడలు ఫోటో అడిగావు కదా" అన్నాడు.

"అవును. తెచ్చావా " ఆత్రంగా అడిగింది ఆమె.

"తెచ్చాను."

"నీకు కాబోయే భార్య ఫోటో తీసుకురావటానికి ఇన్ని రోజులు పట్టిందా" అంది చలోక్తిగా.

“అమ్మా ఇప్పుడు సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందింది. తలుచుకుంటే ఎవరి ఫోటో అయినా తీసుకోవచ్చు. అది వాళ్ళకు తెలియకుండ. నేను కూడా మిత్రవింద ఫోటో తియ్యవచ్చు. కాని నా మనస్సు ఒప్పుకోలేదమ్మా. నువ్వు చిన్నతనం నుంచి నేర్పిన సంస్కారం నన్ను ఆ పని చెయ్యనివ్వ లేదు. అందుకే మరునాడు ఆమె అనుమతితో ఫోటో తీశాను. ఆ రోజే నీకు చూపించాలని అనుకున్నాను. కాని అనుకోకుండ ఒక ముఖ్యమైన పని వచ్చింది. అందుకే చూపించ లేక పోయాను. ఈ రోజు అనుకోకుండా ఆ విషయం గుర్తుకు వచ్చింది. అందుకే అన్ని పనులూ మానేసి నీ గదిలోకి వచ్చాను” అన్నాడు అబ్బాస్.“ఏదీ అమ్మాయి ఫోటో చూపించు. నా కోడలు చాలా అందంగా ఉంటుందని నాకు తెలుసు. అయినా నాకు ఆత్రం ఆగటం లేదు” అంది షబ్నమ్.

అబ్బాస్ సెల్ తీసి మిత్రవింద ఫోటో చూపించాడు.

కొన్ని క్షణాల పాటు మిత్రవింద ఫోటోను తేరిపార చూసింది షబ్నమ్. ఆమె పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. తల్లి మొహంలో భావాలు అబ్బాస్ గమనిస్తునే ఉన్నాడు. తల్లికి మిత్రవింద బాగా నచ్చిందని అతనికి అర్ధమైంది.

“ఎలా ఉందమ్మా” తెలిసినా అడిగాడు అబ్బాస్.

“చాల బాగుందిరా. మీరిద్దరు జోడి చూడటానికి ముచ్చటగా ఉంది” అంది.

ఆ రోజు రాత్రి పదకొండు గంటలకు మిత్రవిందకు కాల్ చేశాడు అబ్బాస్. ఆ సమయంలో మిత్రవింద పాపిలాన్ అనే ఇంగ్లీష్ నవల చదువుతోంది. సెల్ రింగ్ వినగానే క్యాజువల్ గా చూసింది. డిస్ ప్లే మీద అబ్బాస్ నెంబర్ చూసి వెంటనే చేతిలోకి తీసుకుంది.

“ఈ రోజు చాల విచిత్రం జరిగింది మిత్రవింద. నీ ఫోటో అమ్మకు చూపించాను. చాల సంతోషపడింది. నీ ఫోటో చూపించాలని ఎన్నో రోజుల నుంచి ప్రయత్నిస్తున్నాను. ఇప్పుడు చూపించ గలిగాను”అన్నాడు.

“మీ అమ్మ గారికి నేను బాగా నచ్చినందుకు చాల సంతోషంగా ఉంది. సరే ఆ విషయం పక్కన పెట్టు. నేను పరీక్షలు బాగా రాశాను. తప్పకుండ సెలక్ట్ అవుతాను” అంది మిత్రవింద.

“నువ్వు కాకపోతే ఇంకెవరు సెలక్ట్ అవుతారు. నా అడ్వాన్స్ అభినందనలు అందుకో” అన్నాడు అబ్బాస్.

మిత్రవింద నవ్వింది.

“సరే ఇంతకి మన విషయం మీ నాన్న గారితో చెప్పావా లేదా.?

“ఇంకా లేదు అబ్బాస్. ప్రతి సారి ఆయన ఎదురుపడినప్పుడు చెప్పాలనే అనుకుంటున్నాను. కాని ఏదో తెలియని ఇబ్బంది కలుగుతుంది. దాన్ని భయం అని చెప్పను. సిగ్గు అనుకుంటాను. నా గురించి ఆయన తప్పుగా అనుకుంటాడేమో అని కలవర పడుతున్నాను. అందుకే చెప్ప లేక పోతున్నాను. నువ్వేం కంగారు పడకు. ఒక వారం రోజులు నాకు గుడువు ఇవ్వు. ఈ లోగా చెప్తాను.”

“ఇంకా ఎంత కాలం దాస్తావు. ఈ రోజు కాక పోయినా రేపయినా చెప్పక తప్పదు. ఆయనకు తెలియక తప్పదు. ఆ విషయం మనం స్వయంగా చెబితే బాగుంటుంది. మూడో మనిషి మూలంగా తెలుసుకోకూడదు. అది మనకు చాల పరువు తక్కువ. అందుకే చెప్పుతున్నాను. ఇంకో వారం రోజులు గడువు ఇస్తున్నాను. ఈ లోగా మీ నాన్న గారితో మన విషయం చెప్పు. మన పెళ్ళికి అయన మనసారా ఒప్పుకోవాలి. అలాగే మీ అమ్మగారు కూడా ఒప్పుకోవాలి. వీళ్ళలో ఎవరు ఒకరు ఒప్పుకోక పోయినా మన పెళ్ళి జరగదు.”

అలాగే అంది మిత్రవింద.

ఆ తరువాత అబ్బాస్ ఏం మాట్లాడలేదు. బై చెప్పి లైన్ కట్ చేశాడు. మిత్రవింద కూడా సెల్ ఆఫ్ చేసి పక్కకు తిరిగి చూసింది. వసంత సేన గాఢంగా నిద్రపోతుంది. ఆమె వేసుకున్న మాక్సీ మోకాళ్ళ వరకు లేచి పోయింది. ఆమె మాక్సి సరి చేసి గది లోంచి బయటకు వచ్చింది మిత్రవింద. మెల్లగా తండ్రి గదిలోకి వెళ్ళింది.

చక్రపాణి విశాలాక్షి గాఢంగా నిద్ర పోతున్నారు. ఇద్దరి మొహాలు చాల ప్రశాంతంగా ఉన్నాయి. కొన్ని క్షణాల పాటు తల్లి తండ్రిని చూసి గదిలోంచి బయటకు వచ్చింది. గదిలోకి వెళ్ళి టేబుల్ ముందు కూర్చుంది. ఆమెకు ఏం చెయ్యాలో అర్థం కావటం లేదు. అబ్బాస్ ను ఇష్ట పడుతున్నప్పుడు ఇలాంటి సమస్య వస్తుందని ఆమెకు తెలుసు. కాని ఏమాత్రం భయ పడ లేదు. సమయం వచ్చినప్పుడు తల్లి తండ్రితో ధైర్యంగా చెప్పవచ్చని అనుకుంది. కాని అది అంత సులభం కాదని ఆమెకు అనుభవ పూర్వకంగా తెలిసివచ్చింది. చెప్పటం వేరు ప్రాక్టికల్ గా ఆచరించటం వేరు. రెండిటికి చాల తేడా ఉంది.

అలాగని తండ్రి అంటే భయం లేదు మిత్రవిందకు. ఆమెకు ఎంతో స్వేచ్ఛ ఇచ్చాడు చక్రపాణి. ఏ నిర్ణయం తీసుకున్నా ముందు మిత్రవిందను అడుగుతాడు. ఆమె మనసారా ఒప్పుకుంటేనే దాన్ని అమలు చేస్తాడు. అదే విధంగా మిత్రవింద కూడా తండ్రితో ఎంతో ఫ్రీగా ఉంటుంది. అన్ని విషయాలు తండ్రితో చర్చిస్తుంది. చాల విషయాలలో తన నిర్ణయాన్ని నిర్భయంగా చెపుతుంది. కాని తన ప్రేమ విషయంలో మాత్రం ఒక్క అడుగు ముందుకు వెయ్య లేక పోతుంది. దానికి కారణం లేక పోలేదు.

ఆ రోజు తండ్రి ప్రసాద్ కూతురి గురించి చెప్పాడు. ఆ అమ్మాయి ఒక ముస్లిం కుర్రవాడితో లేచి పోయింది. ఆ సంఘటన ప్రసాద్ ను చలింప చేసింది. అతనితో పాటు చక్రపాణి కూడా విపరీతంగా స్పందించాడు. ఆ సంఘటన చెపుతున్నప్పుడు తండ్రి మొహంలో కోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. అది ఇంకా మిత్రవిందకు గుర్తుంది. దాంతో పాటు ఆయన మొహంలో కనిపించిన కోపచ్చాయలు కూడా కళ్ళముందు కదలాడుతున్నాయి.

ఈ పరిస్థితిలో మిత్రవింద అబ్బాస్ విషయం చెపితే చక్రపాణి ఖచ్చితంగా ఊరుకోడు. అబ్బాస్ గురించి వినగానే ఆయన ఎలా రియాక్ట్ అవుతాడో మిత్రవింద ఊహకు అందటంలేదు. అందుకే వెనుకాడుతోంది.

ఆమె ఆలోచనలకు భగ్నం కలిగిస్తూ ట్రింగ్ మంటు సెల్ ఫోన్ చప్పుడు చేసింది. ఎవరో మెసెజ్ చేసినట్టుగా ఉంది. సెల్ ఆన్ చేసి మెసెజ్ చూసింది. అది జహీర్ అబ్బాస్ పంపించిన మెసెజ్. ఆమె కళ్ళు మెసెజ్ వెంట పరుగులు తీశాయి.

“నీకు వారం రోజులు టైం ఇస్తున్నాను. ఈ లోగా మన విషయం మీ నాన్న గారికి చెప్పాలి. లేక పోతే నేను వచ్చి చెప్పాల్సి ఉంటుంది. వచ్చేశనివారం వరకు నీకు గడువు ఇస్తున్నాను.”

మెసెజ్ చదివిన మిత్రవింద మొహం సున్నం కొట్టినట్టు తెల్లగా పాలిపోయింది.



అమ్మ నీకో శుభవార్త"అన్నాడు అబ్బాస్.

అప్పుడే షబ్నమ్ నమాజ్ పూర్తిచేసింది. అర్డర్లీ ఇచ్చిన టీ తాగబోతుంటే అప్పుడే అబ్బాస్ గదిలోకి వచ్చాడు.అతని మొహం ఆనందంతో వెలిగిపోతుంది. ఒక అనుహ్యమైన విజయం సాధించినట్టు అతని కళ్ళు సెర్చిలైట్లలా వెలిగిపోతున్నాయి.

"ఏమిటి బాబు అంత సంతోషంగా ఉన్నావు. ఏమిటి విషయం"చిరునవ్వుతో అడిగింది షబ్నమ్.

"నేను చెప్పబోయే వార్త వింటే నువ్వు ఆనందంతో ఎగిరి గంతేస్తావు"అన్నాడు అబ్బాస్.

"అంత సంతోషం కలిగించే వార్త ఏమిటి బాబు.?

"నేను ఎల్లుండి ఇండియా వెళుతున్నాను"అన్నాడు అబ్బాస్.

"నిజంగానా.

"అవును. క్యాప్టన్ జహీర్ అబ్బాస్ గా కాదు. రక్షణమంత్రి బృందానికి చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ గా. "అంటు అంతా వివిరంగా చెప్పాడు.

"చాల సంతోషం బాబు. మీ నాన్నగారి కోరిక తీరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ విషయం కోడలు పిల్లకు చెప్పావా"అడిగింది షబ్నమ్.

"ఇంకా లేదు. రాత్రి కాల్ చేసి చెప్తాను"అన్నాడు అబ్బాస్.

"అంతా కోడలు పిల్ల వేళా విశేషం"అంది షబ్నమ్.

అదే రోజు రాత్రి అబ్బాస్ మిత్రవిందకు కాల్ చేసి ఈ వార్త చెప్పాడు.

"ఎక్స్ లెంట్ అబ్బాస్. చాల సంతోషంగా ఉంది"అంది మిత్రవింద.

“నాకు మాత్రం సంతోషంగా లేదు”అన్నాడు అబ్బాస్.

“ఎందుకని.”

“నువ్వు ఇంకా మన విషయం మీ నాన్నగారికి చెప్పలేదు. నీకు ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. నేను ఎల్లుండి ఢిల్లీ వెళుతున్నాను. ఎందుకు ఏమిటి అని అడగవద్దు. ఆది చెప్పను. చాల రహస్యం. పైగా నేను అఫీషియల్ సీక్రెట్ యాక్ట్ కు కట్టుబడి ఉన్నాను. అదివారం పదిగంటల లోగా నీ దగ్గర నుంచి నాకు కాల్ రావాలి. మన విషయం మీ నాన్నగారితో చెప్పావో లేదో నాకు తెలియాలి. ఒక వేళ కాల్ రాకపోతే నువ్వు చెప్పలేదని నాకు తెలుస్తుంది. అదే సైంకు నేను మీ ఇంటికి వస్తాను. మీ నాన్నగారితో మన విషయం మాట్లాడతాను. ఎలాగైన కష్టపడి ఆయనను ఒప్పిస్తాను. ఇది మాత్రం నిజం.

“ప్లీజ్ అబ్బాస్ దయచేసి నువ్వు మాత్రం రాకు. నేనే ఎలోగో నాన్నగారితో మాట్లాడతాను”అంది మిత్రవింద భయంగా.

“అందుకేగా నీకు గడవు ఇచ్చాను. ఉంటాను. ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోవాలి బై”అని లైన్ కట్ చేశాడు అబ్బాస్.

XXXX

అబ్బాస్ హెచ్చరిక విని మరింత డీలాపడిపోయింది మిత్రవింద. ఏం చెయ్యాలో ఆమెకు అర్థం కావటంలేదు. తండ్రితో తన ప్రేమ విషయం చెప్పటానికి ఆమెకు ధైర్యం చాలటంలేదు. అలాగని అబ్బాస్ ఇంటికి రావటం ఆమెకు ఇష్టంలేదు. ఎలా చూసిన ఏది జరిగిన ఇంట్లో దుమారం తప్పకుండ లేస్తుంది. దాని పర్యవసానం ఎలా ఉంటుందో ఆమె ఊహించలేకపోతుంది.

ఆ రోజు శనివారం. ఈ రోజే అబ్బాస్ సెక్యురిటి ఏర్పాట్లు చూడటానికి ఢిల్లీ వెళుతున్నాడు. ఆ రోజంతా ఆ పనిలో బిజీగా ఉంటాడు. తరువాత ఆదివారం తిరిగి ఇస్లామాబాద్ బయలుదేరుతాడు.మద్యలో శ్రీనగర్ లో దిగి ఆమె ఇంటికి వస్తాడు. చక్రపాణితో తన పెళ్ళి విషయం మాట్లాడతాడు. తరువాత ఏం జరుగుతుందో మిత్రవింద ఊహకు అందటం లేదు.

ఈ రోజు రెండో శనివారం. చక్రపాణికి ఆఫీసు సెలవు. ఈ రోజు పూర్తి అయ్యేలోగా ఆమె అబ్బాస్ విషయం అతనికి చెప్పాలి. తరువాత ఆ అవకాశం ఉండదు. ఏకంగా అబ్బాస్ ఇంటికి వస్తాడు. తమ ప్రేమ విషయం చెప్తాడు. తరువాత ఇంట్లో పెద్ద విస్పోటనం జరుగుతుంది. ఇదే విషయం ఆమె చెప్పిన పర్యావసానం ఒక్కటే.

ఏం చెయ్యాలో మిత్రవిందకు భోదపడటంలేదు. ఆమె చెప్పకపోతే అబ్బాస్ చెప్తాడు. ఎవరు చెప్పిన ఇంట్లో దుమారం లేవటం ఖాయం. అందుకే చాల అన్యమనస్కంగా ఉంది మిత్రవింద. ఏదో అద్భుతం జరిగితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం రాదని ఆమెకు అర్ధమైంది.

“ఏమిటమ్మా అలా ఉన్నావు”కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్న మిత్రవిందను అడిగింది తల్లి.

తల్లి ఆప్యాయంగా అడిగేసరికి బాగా కదిలిపోయింది మిత్రవింద. తన బాధ తల్లితో చెప్పుకోవాలని అనిపించింది. కాని దానివల్ల లాభం ఉండదు నష్టం తప్ప. తన విషయంలో తల్లి ఏ రకంగాను సహాయం చెయ్యలేదు. ఆ విషయం మిత్రవిందకు తెలుసు. అందుకే అసలు విషయం చెప్పలేదు.

“ఏం లేదమ్మా. తోచక అలా తిరుగుతున్నాను”అంది మిత్రవింద.

తల్లి నమ్మిందో లేదో తెలియదు. కాని ఇంకేం మాట్లాడకుండ అవతలకు వెళ్ళిపోయింది.

తల్లి వెళ్ళిపోయిన తరువాత గదిలోంచి బయటకు వచ్చింది మిత్రవింద. తండ్రి ఏం చేస్తున్నాడో చూద్దామని ఆయన గదిలోకి వెళ్ళింది. మంచంమీద పడుకుని పేపర్ చదువుతున్నాడు చక్రపాణి. మొహం వైపు చూసింది. ప్రశాంతంగానే ఉంది. అంటే ఆయన మంచి మూడ్ లో ఉన్నాడని మిత్రవిందకు అర్ధమైంది. మెల్లగా లోపలికి వెళ్ళబోయింది. కాని ఎందుకో ఆమె కాళ్ళు ముందుకు కదలనని మొరాయించాయి. కాళ్ళు నేలకు అతుక్కుపోయినట్టు ఒక్క అడుగుకూడా ముందుకు కదలలేదు. పైగా గుండెలు విపరీతమైన వేగంతో కొట్టుకుంటున్నాయి. ఈ పరిస్థితిలో తను ఏం చెప్పలేనని మిత్రవిందకు అర్ధమైంది. మెల్లగా వెనక్కి తిరిగి వచ్చేసింది. ఇలాంటి ప్రయత్నం ఆ రోజు చాల సార్లు చేసింది మిత్రవింద. కాని ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. తండ్రి దగ్గరకు వెళ్ళి ఒక ముక్కకూడా మాట్లాడలేకపోయింది.




పాకిస్థాన్ కు చెందిన ఏయిర్ లైన్స్ విమానం న్యూఢిల్లీ ఏయిర్ పోర్ట్ లో ఆగింది. అది స్పెషల్ విమానం. అందులో జహీర్ అబ్బాస్ మాత్రమే ప్రయాణం చేస్తున్నాడు. అతను ఒక చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ గా ఇండియాకు వస్తున్నాడు. అతనితో మరో ఇద్దరు ఏజంట్లు మాత్రం ఉన్నారు. అతన్ని ఏయిర్ పోర్ట్ లో ఇండియన్ చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ రిసివ్ చేసుకున్నాడు. అబ్బాస్ ను చూసి అతను ఆశ్చర్యపోయాడు. ఇంత చిన్న వయస్సులో చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ కావటం మాములు విషయం కాదు. దానికి ఎంతో తెలివితేటలు అనుభవం ఉండాలి. కాని అబ్బాస్ కు అంత అనుభవం ఉన్నట్టుగా కనిపించటంలేదు. పాతిక సంవత్సరాలు కంటే ఎక్కువ ఉండవు. ఆ వయస్సులో చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ కావటం చాల కష్టం. ఆ మనిషి ఎంతో తెలివైనవాడు కార్యదక్షుడు అయితే తప్ప.

"వెల్ కం టూ ఇండియా" చేతిని ముందుకు చాస్తూ అన్నాడు ఇండియన్ చీఫ్ సెక్యురిటి ఆఫీసర్.

"ధ్యాంక్యు" అన్నాడు అబ్బాస్. తరువాత అబ్బాస్ తన చేతిలో ఉన్న కవరును అతనికి ఇచ్చాడు. ఇండియన్ సెక్యురిటి ఆఫీసర్ దాన్ని తీసి చదివాడు. అందులో పాకిస్థాన్ ప్రభుత్వం అబ్బాస్ ను చీఫ్ సెక్యురిటి ఆఫీసర్ గా నియమిస్తున్నట్టుగా ఆర్డర్స్ ఉన్నాయి. దాన్ని పూర్తిగా చదివి తిరిగి అబ్బాస్ కు ఇచ్చేశాడు ఇండియన్ చీఫ్ సెక్యురిటి ఆఫీసర్.

మాములు ఫార్మాలిటిస్ పూర్తయిన తరువాత ఇద్దరు కారులో బయలుదేరారు. సెక్యురిటి కారు వేగంగా ఢిల్లీ రోడ్డు మీద దూసుకుపోతుంది. "మిస్టర్ మా ప్రభుత్వం సమావేశాన్ని రెండు చోట్ల ఏర్పాటు చెయ్యటానికి నిర్ణయించింది. రెండు చోట్ల ఒకే రకమైన సెక్యురిటిని ఏర్పాటుచేశాం. కాని సమావేశం ఎక్కడ ఏర్పాటుచేస్తామో ఇంకా నిర్ణయించలేదు. ఆ విషయం నిర్ణయించిన తరువాత మీ ప్రభుత్వానికి తెలియచేస్తాం. మనం రెండు చోట్లకు వెళదాం. మేము ఏర్పాటుచేసిన సెక్యురిటి ఏర్పాట్లు చూడండి.

మీకు ఏదైన అనుమానాలు ఉంటే చెప్పండి. సరిచేసుకుంటాం"అన్నాడు ఇండియన్ చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్.

అలాగే అని తలూపాడు అబ్బాస్.అతనికి ఈ ప్రయాణం కొత్త. భారత్ గురించి విన్నాడు కాని ఎప్పుడు ఇక్కడికి రాలేదు. ఇప్పుడు మొదటి సారిగా వచ్చాడు. అది ఒక చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ హోదాలో. ఎంతో థ్రిల్లింగ్ గా ఫీలవుతున్నాడు. కారు రెండు గంటలు ప్రయాణం చేసిన తరువాత నేషనల్ హైవే మీద పరుగులు తీసింది. ఇంకో అరగంట ప్రయాణం చేసిన తరువాత ఒక పెద్ద బిల్డింగ్ ముందు ఆగింది.

అది భారత్ ఇటీవలే కొత్తగా సమావేశాలకు కట్టిన బిల్డింగ్. అందులో అధునాతనమైన సెక్యూరిటి ఏర్పాట్లు ఉన్నాయి. బిల్డింగ్ పైన రెండు వాచ్ టవర్స్ ఉన్నాయి. లోపల ప్రతి అడుగుకు ఒక సీసీ కెమెరా ఉంది. తలుపులు అన్ని రిమోట్ కంట్రోల్ తో నడుస్తాయి. మెయిన్ గేటు దగ్గర గోడ చుట్టు ఇరవై నాలుగుగంటలు కరెంటు ప్రవహిస్తూ ఉంటుంది. ఎవరైన అపరిచితులు వస్తే కరెంట్ షాక్ తగిలి చనిపోతారు. అంతే కాకుండ రోడ్డుమీద కూడా చాల సీసీ కెమెరాలు ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అధికారుల అనుమతి లేకుండ చిన్న చీమ కూడా లోపలికి రావటానికి వీలులేదు.

కారు చప్పుడు వినగానే మెయిన్ గేటు తెరుచుకుంది. అందరు లోపలికి వెళ్ళారు. ఇండియన్ చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ దగ్గర ఉండి అబ్బాస్ కు అన్ని చూపించాడు. ఏ వస్తువు ఎలా పనిచేస్తుందో వివరంగా వివరించాడు. ప్రతి గాడ్జెట్ ను క్షుణ్ణంగా పరిశీలించాడు అబ్బాస్. బిల్డింగ్ అంతా చూసి రావటానికి అబ్బాస్ కు దాదాపు రెండు గంటలు పట్టింది.

అన్ని సంతృప్తికరంగానే ఉన్నాయి. సెక్యూరిటి విషయంలో భారత ప్రభుత్వం చాల శ్రద్ధ తీసుకుంది. అందులో సందేహం లేదు. ఇక్కడ సమావేశం ఏర్పాటుచేస్తే ఎటువంటి సమస్య రాదు. ఒక వేళ వచ్చిన తేలికగా టాకిల్ చెయ్యవచ్చు.


"రండి మరో చోటుకు వెళదాం"అన్నాడు ఇండియన్ చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్. ఆ మరోచోటు ఢిల్లీ నగరంలో లేదు. సిమ్లాలో ఉంది. గంట తరువాత అబ్బాస్ తన సహచరులతో సిమ్లా వెళ్ళుతున్న విమానంలో ఉన్నాడు. అక్కడ కూడా భారత్ ఇలాంటి భవనం ఇంకొకటి నిర్మించింది. అందులో కూడా సెక్యూరిటి సిస్టమ్స్ దాదాపు ఇలాగే ఉంటుంది. రెండు గంటల తరువాత సిమ్లా చేరుకున్నారు. ఆ బిల్డింగ్ ను కూడా పూర్తిగా చెక్ చేశాడు అబ్బాస్. అతనికి అంతా తృప్తి గానే ఉంది.

ఈ తతంగం అంతా ముగిసిన తరువాత అందరు మళ్ళి ఢిల్లీ చేరుకున్నారు. అబ్బాస్ కు ఒక ఫైవ్ స్టార్ హోటల్ లో రూమ్ ఏర్పాటుచేశారు. అతనికి ప్రత్యేకంగా ఒక గది, అతని ఇద్దరు సహచరులకు కలిపి ఒక గది ఏర్పాటు చేశారు. తరువాత ఇండియన్ సెక్యూరిటి టీమ్ వెళ్ళిపోయింది. జహీర్ అబ్బాస్ రిఫ్రెష్ అయి టేబుల్ ముందు కూర్చున్నాడు. ఒక ఫైలులో తన రిపోర్ట్ రాశాడు. చివరగా రిపోర్ట్ కింద తన సంతకం చేశాడు.

తరువాత అలసటతో మంచంమీద వాలిపోయాడు. అప్రయత్నంగా అతనికి మిత్రవింద గుర్తుకువచ్చింది. ఆమె గుర్తుకురావటంతో తన ప్రోగ్రాం కూడా గుర్తుకువచ్చింది. శనివారం రాత్రి పన్నెండు గంటలలోగా మిత్రవిందను కాల్ చెయ్యమని మరిమరి చెప్పాడు. ఈ లోగా ఆమె కాల్ చెయ్యకపోతే అబ్బాస్ ప్రోగ్రాం మారిపోతుంది. అతను తిన్నగా ఇస్లామాబాద్ వెళ్ళడు. శ్రీనగర్ వెళతాడు. అక్కడ నుంచి టాక్సిలో బారముల్లా వెళ్ళి మిత్రవింద ఇంటికి వెళతాడు. ఆమె తండ్రిని కలుసుకుని పెళ్ళి విషయం మాట్లాడతాడు. ఇది అతని ప్రోగ్రాం.

భోజనం చేసిన తరువాత టాక్సిలో   బయలుదేరాడు. సిటి అంతా కొంచం సేపుచూశాడు. తరువాత జేబులోంచి ఒక చిన్న కాగితం తీశాడు. అందులో అతను కొనవలసిన లిస్ట్ ఉంది. ఆ లిస్ట్ ప్రకారం ఆ వస్తువులన్ని కొన్నాడు. వాటిని జాగ్రర్తగా ప్యాక్ చేసి తిరిగి హొటల్ రూమ్ కు చేరుకున్నాడు.

ఆ తరువాత మంచంమీద పడుకున్నాడు. పడుకున్నాడు కాని నిద్రపోలేదు అబ్బాస్. మిత్రవింత కాల్ కోసం కాచుకున్నాడు. పన్నెండు దాటింది ఒంటి గంట దాటింది. కాని మిత్రవింద నుంచి కాల్ రాలేదు. అంటే ఆమె తమ విషయం చక్రపాణికి చెప్పలేదని అతనికి అర్థమైంది.




ఆ రోజు ఆదివారం. అబ్బాస్ ఇచ్చిన డెడ్ లైన్ నిన్నటితో ముగిసింది. అతను ఇచ్చిన వారం రోజుల గడువు మిత్రవింద ఏమాత్రం ఉపయోగించుకోలేకపోయింది. ధైర్యంగా తండ్రితో తన ప్రేమ విషయం చెప్పలేకపోయింది. ఈ రోజు పదిగంటలకు అబ్బాస్ ఇంటికి వస్తానని చెప్పాడు. అబ్బాస్ చెప్పాడంటే ఖచ్చితంగా వచ్చి తీరుతాడు. అతన్ని ఎలా ఆపాలో మిత్రవిందకు అర్థం కాలేదు.

ఉదయం నుంచి కాలుగాలిన పిల్లిలా తిరుగుతోంది కాని ఎలాంటి ఆలోచన తట్టలేదు.

కిచెన్ లో విశాలాక్షి వంటతో కుస్తీ పడుతోంది. వసంత సేన ఎప్పటిలాగే ఎవరితోనో చాటింగ్ చేస్తుంది. చక్రపాణి ఆరుబయట కూర్చుని పేపర్ చదువుతున్నాడు. అందరు హాయిగా తమ తమ పనులను ఎంజాయ్ చేస్తున్నారు, ఒక మిత్రవింద తప్ప. ఆమె కిటికి దగ్గర నిలబడి మెయిన్ గేటు వైపు చూస్తుంది. గేటు దగ్గర చిన్న చప్పుడు విన్నా ఉలిక్కిపడుతోంది. అబ్బాస్ వచ్చాడేమో అనుకుని హడలిపోతుంది.

క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి.

మిత్రవింద నిరీక్షణ ఫలించింది. గేటు దగ్గర చప్పుడయింది. మిత్రవింద ఉలిక్కిపడి చూసింది. అప్పుడే గేటు తేరుచుకుని లోపలికి వస్తున్నాడు అబ్బాస్. ఆమె ఊహించినట్టుగా అతను సివిలియన్ డ్రస్సులో లేడు. పూర్తిగా డిపార్ట్ మెంట్ యూనిఫారమ్ లో ఉన్నాడు. మిత్రవింద గజగజ వణికిపోయింది. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. ఆమె ఊహ ప్రకారం ఇంకా కొంచం సేపట్లో అబ్బాస్ ఆమె ప్రేమ విషయం చెప్తాడు. దాంతో ఇంట్లో పెద్ద విస్పోటనం జరుగుతుంది. దాని పరిణామం ఆమె అనుభవించబోతుంది. అది తలుచుకుంటే ఆమెకు కాళ్ళు చేతులు ఆడటం లేదు.

లోపలికి వచ్చిన అబ్బాస్ గంభీరంగా నడుస్తూ చక్రపాణి దగ్గరకు వెళ్ళాడు. పూర్తి యూనిఫారమ్ తో ఠివిగా   తన వైపు వస్తున్న అబ్బాస్ ను ఆశ్చర్యంగా చూశాడు.

"నా పేరు జహీర్ అబ్బాస్"అన్నాడు అబ్బాస్.

"కూర్చోండి"అని కుర్చీ చూపించాడు చక్రపాణి.అబ్బాస్ కూర్చుని ఎదురుగా చూశాడు. కిటికి దగ్గర నిశ్చలంగా ఉంది మిత్రవింద. ఏం జరగబోతుందో అన్న భయంతో విలవిలలాడిపోతుంది ఆమె. ఒక్క క్షణం పాటు ఆమెను చూసి తరువాత చక్రపాణి వైపు చూశాడు.

"నా పేరు మీకు ఇంతకుముందే చెప్పాను. నేను పాకిస్తాన్ డిఫెన్స్ సర్వీసులో క్యాప్టన్ గా పనిచేస్తున్నాను"అన్నాడు అబ్బాస్.

"అలాగా చాల సంతోషం. నా వల్ల మీకేం సహాయం కావాలి"అడిగాడు చక్రపాణి.   ఒక పాకిస్తాన్ మిలిట్రి ఆఫీసర్ తనని వెతుక్కుంటు ఎందుకు వచ్చాడో చక్రపాణికి అర్ధం కాలేదు.

"ఏ విషయం అయిన ముక్కు సూటిగా చెప్పటం నాకు అలవాటు. అందుకే ఉపోద్ఘాతం లేకుండా అసలు విషయానికి వస్తాను. నేను మీ అమ్మాయి మిత్రవింద ప్రేమించుకున్నాం. ఆమెను పెళ్ళిచేసుకోవాలని అనుకుంటున్నాను. మీ అనుమతి కోసం వచ్చాను"అన్నాడు. ఒక సునామి అల

తాకినట్టు ఒక్కసారిగా అదిరిపడ్డాడు చక్రపాణి. పిచ్చివాడిలా అబ్బాస్ వైపు చూశాడు.

"మీరు చెప్పేది నిజమా"అన్నాడు తేరుకుంటు.

"అవును. మా పరిచయం అయి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఈ విషయం మీకు చెప్పమని మిత్రవిందకు ఎన్నో సార్లు చెప్పాను. కాని ఆమె ఎందుకో చెప్పలేకపోయింది. దానికి కారణం అధైర్యం కాదు. మీరు ఆమె గురించి చీప్ గా అనుకుంటారని భావించింది. తను పెళ్ళికి తొందరపడతుందని మీరు అపార్ధం చేసుకుంటారని భావించింది. అందుకే చెప్పలేకపోయింది. అది ఆమె సంస్కారం కాని భయం కాదు. మా ప్రేమ విషయం మీ దగ్గర నుంచి దాచాలని మాకు ఎప్పుడులేదు. ఈ రోజు కాకపోయిన రేపయిన మా విషయం మీకు తెలుస్తుంది. ఎవరో ఒకరు చూసి మా గురించి మీకు చెప్పవచ్చు. ఇలా జరగటం మాకు ఇష్టంలేదు. అందుకే నేను రావలసివచ్చింది.ఇది జరిగింది. మీకు ఇష్టమైతే మా పెళ్ళి జరుగుతుంది. లేకపోతే లేదు. కాని మా స్నేహం మాత్రం ఆగదు. మేమిద్దరం ఎప్పటిలాగే స్నేహంగా ఉంటాం. మీరు మనసారా ఒప్పుకుంటేకాని ఈ పెళ్ళి జరగదు."అంటు ముగించాడు.

కిటికి దగ్గర నిలబడిఉన్న మిత్రవింద అంతా గమనిస్తోంది. ఆమెకు అబ్బాస్ ఏం మాట్లాడుతున్నాడో తెలియదు. కాని అది తన గురించే అని మాత్రం గ్రహించింది. తండ్రి రియాక్షన్ కోసం చూస్తోంది. కాని ఆమె ఊహించనిట్టుగా ఏం జరగలేదు. చక్రపాణి కొంచం కూడా స్పందించలేదు. కోపంతో ఊగిపోలేదు. అబ్బాస్ ను తిట్టలేదు. దానికి బదులుగా ఆయన లేచి నిలబడ్డాడు. ఒకసారి అబ్బాస్ వైపు చూసి ఇప్పుడే వస్తాను"అని చెప్పి లోపలికి వెళ్ళాడు.

అంతకుముందే విశాలాక్షి తలుపు దగ్గర నిలబడిఉంది. జరుగుతున్న డ్రామాను గమనిస్తోంది. ఆమెకు విషయం అర్ధం కాలేదు. కాని అబ్బాస్ మాత్రం ఆమెకు తెగనచ్చాడు. లోపలికి వచ్చిన చక్రపాణి భార్య చెయ్యిపట్టుకుని లోపలికి తీసుకువెళ్ళాడు. అతను మిత్రవిందను గమనించలేదు. కనీసం ఆమె వైపు చూడను కూడా లేదు.

మిత్రవిందకు మాత్రం గుండెలు దడదడలాడుతున్నాయి.క్షణాలు నిమిషాలు భారంగా గడుస్తున్నాయి. బయట అబ్బాస్ కాచుకుని ఉన్నాడు. కిటికి దగ్గర మిత్రవింద బొమ్మలా నిలబడిఉంది. వసంతసేన   తన అక్క పక్కన వచ్చి నిల్చుంది.

అయిదు నిమిషాలు గడిచాయి. గదిలోంచి చక్రపాణి విశాలాక్షి బయటకు వచ్చారు. చక్రపాణి మొహం ఇప్పుడు చాల ప్రశాంతంగా ఉంది. అతని మొహంలో సంతోషంతో కూడిన చిరునవ్వు కదులుతోంది. విశాలాక్షి కూడా చాల ఆనందంగా ఉంది.

మిత్రవింద ఆశ్చర్యంగా చూసింది. కూతురివైపు ఒక సారి చూసి అబ్బాస్ దగ్గరకు వెళ్ళాడు చక్రపాణి.

“మీ అమ్మగారికి చెప్పారా”అడిగాడు కూర్చుని.

“ఎప్పుడో చెప్పాను. ఆవిడ సంతోషంగా ఒప్పుకుంది. కాని ఒక షరతు పెట్టింది”అన్నాడు అబ్బాస్. షరతు అన్న మాట వినేసరికి కొంచం కంగారుపడ్డాడు చక్రపాణి

“ఏమిటా షరతు”అన్నాడు మెల్లగా.

“మీరు మనసారా ఈ పెళ్ళికి ఒప్పుకుంటేనే పెళ్ళి జరుగుతందని చెప్పింది ఆవిడ. లేకపోతే జరగదని ఖచ్చితంగా చెప్పింది” అన్నాడు అబ్బాస్. చక్రపాణి చల్లగా నవ్వాడు.

“నేను మనసారా ఈ పెళ్ళికి ఒప్పుకుంటున్నాను. ఈ విషయం మీ అమ్మగారికి చెప్పండి.ఈ రోజే పంతులుగారిని కలిసి ముహుర్తం నిర్ణయిస్తాను”అన్నాడు చక్రపాణి.

“ఇంకో విషయం”అన్నాడు అబ్బాస్.

“చెప్పండి.”

“మాకు ఒక్క రుపాయి కూడా కట్నం వద్దు. పెళ్ళి మీ తాహతుకు తగినట్టు చెయ్యండి. అనవసరమైన ఆర్భాటం హంగు వద్దు.” అన్నాడు.        ఆ మాటల పన్నీటి జల్లులా తోచాయి చక్రపాణికి. కట్నంతో మామను పీడించుకుతినే అల్లుళ్ళు ఉన్న ఈ రోజులలో కట్నం వద్దని చెప్పటం నిజంగా గొప్ప విషయం. అది అబ్బాస్ సంస్కారాం మానవత్వం తెలియచేస్తున్నాయి.

“అలాగే మీ ఇష్టం”అన్నాడు చక్రపాణి.

“ఇంకో విషయం. పెళ్ళయిన తరువాత మీరు ఇక్కడ ఒంటరిగా ఉండనవసరంలేదు. మీరు రిటైర్ అయిన తరువాత మా దగ్గర వచ్చి ఉండండి. మీ రెండో అమ్మాయి గురించి మీరు బాధపడవలసిన అవసరం లేదు. ఆమె పూర్తి బాధ్యత నాది. ఆమెను బాగా చదివించి మంచి అబ్బాయిని చూసి పెళ్ళిచేస్తాను. నాకు మా అమ్మ తప్ప ఎవరులేరు. బందువులు చుట్టాలు ఉన్నారో లేరో కూడా తెలియదు. వాళ్ళు ఒక్కసారి కూడా మా ఇంటికి రాలేదు. మీరే మాకు ఆత్మీయులు. మీరు మాతో కలిసి ఉంటే మా అమ్మ కూడా ఎంతో సంతోషపడుతుంది. నిజానికి ఇది నా ఆలోచన మాత్రమే కాదు మా అమ్మ అభిప్రాయం కూడా”అన్నాడు అబ్బాస్.

చక్రపాణికి సంతోషంతో నోట్లోంచి మాట రాలేదు. విపరీతమైన ఆనందం కలిగినప్పుడు విపరీతమైన బాధ కలిగినప్పుడు మాట పెగిలి రాదు. గొంతుకు ఏదో అడ్డం పడినట్టుగా ఉంటుంది. ప్రస్తుతం చక్రపాణి పరిస్థితి ఇంచుమించు అలాగే ఉంది. ఒకదాని వెనుక ఒకటి     సంతోషం కలిగించే వార్తలు వింటున్నాడు అతను. వాటి ఉదృతిని తట్టుకోవటం అతనికి కష్టంగా ఉంది.

“ఇక నేను బయలుదేరుతాను”అంటు లేచాడు అబ్బాస్.

“ఉండు బాబు, భోజనం చేసి వెళుదువు కాని”అన్నాడు చక్రపాణి.

“వద్దండి. కతికితే అతకదని అంటారు. పైగా నాకు చాల అర్జంట్ పనుంది. మరోసారి వచ్చినప్పుడు తప్పకుండ భోజనం చేస్తాను. వస్తాను”అని వెళ్ళిపోయాడు అబ్బాస్. అప్పుడుకాని మిత్రవింద తేరుకోలేదు. జరిగినదంతా ఆమెకు ఒక కలగా ఉంది. తండ్రి ఇంత సామ్యంగా ఒప్పుకుంటాడని ఆమె ఊహించలేదు. ఏది ఏమైన తండ్రి తన ప్రేమ విషయంలో సానుకూలంగా స్పందించాడు. అది చాలు ఆమెకు. అంతకంటే ఆమె కోరుకునేది ఏం లేదు. మిత్రవింద ఈ రకమైన ఆలోచనలతో ఉంటే అప్పుడే చక్రపాణి లోపలికి వచ్చాడు.మిత్రవింద అమాంతం అతని కాళ్ళమీద పడిపోయింది.

“ఏమిటమ్మా ఇది. లే”అంటు మెల్లగా కూతరిని లేననెత్తాడు.

“నన్ను క్షమించండి నాన్న”అంది మిత్రవింద కళ్ళనీళ్ళు పెట్టుకుంటు.

“ఎందుకు క్షమించటం. నువ్వేం తప్పుచేశావని”లాలనగా అడిగాడు.

“మా ప్రేమ విషయం మీకు వెంటనే చెప్పలేదు.చెప్పకూడదని కాదు. సిగ్గుపడి చెప్పలేదు. నువ్వు నన్ను తిడతావని కొడతావని నేను భయపడలేదు. నా గురించి చాల తేలికగా అనుకుంటావని సిగ్గుపడ్డాను అంతే”అంది మిత్రవింద.

“ఇందులో నీ తప్పేం లేదు. నీ పరిస్థితిలో ఎవరున్నా అలాగే ప్రవర్తిస్తారు. అబ్బాస్ చాల మంచివాడు. సంస్కారవంతుడు. అతనిలాంటి అల్లుడు దొరకటం నా అదృష్టం. ఒక మంచి భర్తను మాత్రమే కాకుండ మానవత్వం ఉన్న గొప్ప మనిషిని ఎన్నుకున్నావు. నాకు చాల సంతోషంగా ఉందమ్మా”అన్నాడు చక్రపాణి.

“కాని అతను మతస్థుడు కాడు నాన్న. కనీసం మన దేశస్థుడు కూడా కాడు.”“అయితే ఏం. కాని మంచి మంచివాడు. మంచి ఉన్నతమైన ఉద్యోగం చేస్తున్నాడు.”

“కాని మీరు ఆ రోజు ప్రసాద్ అంకుల్ కూతరి విషయంలో చాల కోపంగా స్పందించారు. కాని ఇప్పుడేమో”అని సందిగ్ధంతో ఆగిపోయింది మిత్రవింద.

“నీ అనుమానం అదా. అది వేరు ఇదివేరు. నేను అతను ముస్లిం అని కోపగించుకోలేదు. అతని పిరికితనం చూసి అసహ్యించుకున్నాను. నిజంగా అతను అమ్మాయిని ప్రేమించిఉంటే ధైర్యంగా పెద్దవాళ్ళకు చెప్పేవాడు. ఒకవేళ వాళ్ళు ఒప్పుకోకపోతే మంచి మాటలతో ఒప్పించటానికి ప్రయత్నించేవాడు. అది కూడా వీలికానప్పుడు అప్పుడు రహస్యంగా పెళ్ళి చేసుకోవటం తప్పు కాదు. కాని ఆ అబ్బాయి అలాంటి ప్రయత్నం కొంచం కూడా చెయ్యలేదు. కనీసం ప్రసాద్ తో మాట్లాడలేదు. ఏకంగా ప్రసాద్ కూతురిని లేవదీసుకుపోయాడు. ఎవరికి తెలియకుండ రహస్యంగా పెళ్ళిచేసుకున్నాడు.

కాని అబ్బాస్ అలా ప్రవర్తించలేదు. నా అనుమతి కోసం తిన్నగా నా దగ్గరకు వచ్చాడు. నిజానికి అతను తలుచుకుంటే నీకు మాయమాటలు చెప్పి లొంగదీసుకునేవాడు. లేదా రహస్యంగా పెళ్ళిచేసుకునేవాడు. కాని అతను రెండు చెయ్యలేదు. చాల హుందాగా నా దగ్గరకు వచ్చి తన ప్రేమ విషయం చెప్పాడు. పైగా నేను మనసారా ఈ పెళ్ళికి ఒప్పుకుంటేనే శుభకార్యం జరుగుతుందని చెప్పాడు. లేకపోతే తను నువ్వు మంచి స్నేహితులుగా ఉండిపోతామని అన్నాడు. అతని గొప్ప మనస్సుకు ఇంత కంటే వేరే ఉదాహరణ ఏముంటుంది. నిన్ను నిజాయితిగా ఇష్టపడ్డాడు కనుకనే ధైర్యంగా నా ఎదుటికి రాగలిగాడు. ఇదంతా ఆలోచించే నేను వెంటనే పెళ్ళికి ఒప్పుకున్నాను”అని పూర్తిచేశాడు మిత్రవింద.

“కాని ఈ పెళ్ళికి మన బందువులు స్నేహితులు వస్తారా నాన్న”అంది మెల్లగా మిత్రవింద.

“రాకపోవచ్చు. అంతే కాదు నన్ను వెలివేసిన వెయ్యవచ్చు. అయిన నేను పట్టించుకోను బాధపడను. ఈ విషయం తెలిసి వసంతకు మంచి సంబంధాలు రాకపోవచ్చు. అయిన నేను భయపడను. వసంత బాధ్యత పూర్తిగా అబ్బాస్ తీసుకుంటానని చెప్పాడు. కొడుకైన అల్లుడైన నాకు అతనే కదా. అందుకే అన్ని బాధ్యతలు అతని మీద పెట్టాను”అన్నాడు చక్రపాణి.

ఆ మాటలతో కొంచం స్వాంతన కలిగింది మిత్రవిందకు.

అబ్బాస్ అందరికి తెగ నచ్చేశాడు. ముఖ్యంగా వసంత సేనకు మరింత నచ్చాడు.


“అక్కా బావచాల బాగున్నాడు. లైన్ వెయ్యమంటావా”అంది నవ్వుతూ.

“ప్రయత్నించు నువ్వే ఓడిపోతావు. అబ్బాస్ నన్ను తప్ప ఇంకో అమ్మాయిని కన్నెత్తి కూడా చూడడు”అంది నవ్వుతూ.

ఆ రోజు ఇంటిల్లిపాది సంతోషంతో ఊగిపోయారు. ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. అదే రోజు చక్రపాణి వెళ్ళి పంతులుగారిని కలుసుకున్నాడు. అతను మిత్రవింద జాతకం జాగ్రర్తగా చూసి అన్నాడు.

“వచ్చేనెల పదిహేను తారీఖున మంచి ముహుర్తం ఉంది. చాల దివ్యంగా ఉంది”అన్నాడు.

అదే తేదికి ఖాయం చేశాడు చక్రపాణి.




మిత్రవింద ఇంటి నుంచి బయటకు వచ్చిన అబ్బాస్ వెంటనే శ్రీనగర్ బయలుదేరాడు. అతను క్యాబ్ లో శ్రీనగర్ చేరుకునే సరికి మద్యాహ్నం నాలుగు గంటలైంది. నిజానికి అతను స్పెషల్ ఫ్లైట్ లో ఢిల్లీ వచ్చాడు. అఫీషియల్ పని పూర్తయిన తరువాత ఆ విమానాన్ని వెనక్కి పంపించేశాడు. పర్సనల్ పనికి స్పెషల్ విమానం ఉపయోగించటం అతనికి ఇష్టం లేదు. అందుకే తన సిబ్బందిని ఆ విమానంలో ఇస్లామాబాద్ పంపించేశాడు.

తను రెండు రోజుల తరువాత వస్తానని తన సూపీరియర్ ఆఫీసర్స్ కు మెసెజ్ చేశాడు. క్యాబ్ ఫేర్ చెల్లించి లోపలికి నడిచాడు. అక్కడ నుంచి అతను తిన్నగా ఇస్లామాబాద్ వెళ్ళటం కుదరదు. ఇండియా నుంచి పాకిస్తాన్ కు డైరక్టు ఫ్లయిట్ లేదు. సౌది అరేబియా వెళ్ళి అక్కడ కనెక్టింగ్ ఫ్లైట్ లో వెళ్ళాలి. ఇది రెండు దేశాలకు చాల అసౌకర్యంగా ఉంది. ఈ విషయం గురించి ప్రాక్టికల్ గా తెలుసుకోవాలని అబ్బాస్ ఎప్పటి నుంచో అనుకుంటున్నాడు. ఆ అవకాశం ఇప్పుడు కలిగింది. షెడ్యూల్ టైం ప్రకారం ఫ్లైట్ టేకాఫ్ తీసుకుంది. అదే రోజు అతను సౌది అరేబియా రియాద్ నుంచి ఇస్లామాబాద్ చేరుకున్నాడు. ఏయిర్ పోర్ట్ నుంచి అతను ఇంటికి వెళ్ళలేదు. తిన్నగా కల్నల్ ఆఫీసుకు వెళ్ళాడు. సెక్యూరిటీ గురించి తను రాసుకున్న రిపోర్ట్ ను ఆయనకు ఇచ్చాడు. ఆ తతంగం అంతా పూర్తి అయ్యేసరికి సాయంత్రం అయింది. అప్పటికే బాగా అలసిపోయాడు అబ్బాస్. రెండు రోజుల నుంచి విశ్రాంతి లేకుండా ప్రయాణం చేశాడు.

అతని శరీరం మనస్సు బాగా డస్సిపోయింది. అతను ఇంటికి చేరుకనే సరికి బాగా పొద్దుపోయింది. పెళ్ళి శుభవార్త చెప్పాలని తల్లి గదిలోకి వెళ్ళాడు. ఆమె హాయిగా మంచం మీద నిద్రపోతుంది. గాఢంగా నిద్రపోతున్న తల్లిని లేపాలా వద్దా అని క్షణం కాలం సందిగ్ధంలో పడ్డాడు అబ్బాస్. చివరకు లేపటానికే నిశ్చయించుకున్నాడు. మంచం దగ్గరకు వెళ్ళి మెల్లగా తట్టాడు. రెండు సార్లు తట్టేసరికి మెల్లగా కళ్ళు తెరిచింది షబ్నమ్. ఎదురుగా అబ్బాస్ ను చూసి లేచి కూర్చుంది. "ఏమిటి బాబూ, ఎప్పుడు వచ్చావు" అంది. "ఇప్పుడే వచ్చానమ్మా. అంతా పూర్తయ్యే సరికి ఈ వేళ అయింది. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని నిద్ర లేపాను" అన్నాడు అబ్బాస్. "ఏమిటి" ఆశ్చర్యంగా అడిగింది. "మిత్రవింద తండ్రి గారిని కలుసుకున్నాను. అన్ని విషయాలు కూలంకషంగా మాట్లాడాను. మా పెళ్ళికి ఆయన మనసారా ఒప్పుకున్నారు. పంతులు గారితో మాట్లాడి ముహుర్తం నిర్ణయించి చెప్తానని అన్నారు" అన్నాడు అబ్బాస్. షబ్నమ్ చల్లగా నవ్వింది.

శుభం. త్వరలోనే కోడలు పిల్ల మన ఇంటికి వస్తుందన్న మాట" అంది ఆవిడ నవ్వుతూ. "అవునమ్మా. నా గురించి మిత్రవింద గురించి చెప్పిన తరువాత ఆయన ఒక్క మాట కూడా అనలేదు. సంతోషంతో మా పెళ్ళికి ఒప్పుకున్నాడు" అని జరిగినదంతా చెప్పాడు. "చాలా సంతోషం బాబూ. ఎంత త్వరగా మీ పెళ్ళి జరిగితే అంత మంచిది. మిత్రవిందది గొప్ప జాతకం. నువ్వు ఆమెను పరిచయం చేసుకున్న వెంటనే నీకు ప్రమోషన్ లాంటిది వచ్చింది. అదే ఆమె ఇంట్లో కాలు పెడితే అన్ని శుభాలే జరుగుతాయి. ఆ నమ్మకం నాకుంది. మీరిద్దరు కలకాలం సుఖంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను" అంది కొడుకు చెయ్యి పట్టుకుని. "నీ కోరిక తప్పకుండా తీరుతుంది అమ్మా" అన్నాడు అబ్బాస్. తల్లితో మాట్లాడి తన గదిలోకి వచ్చాడు అబ్బాస్. వేసుకున్న బట్టలు విప్పి నైట్ డ్రస్సు వేసుకున్నాడు. టైం అర్ధరాత్రి దాటి పది నిమిషాలైంది. ఈ టైంలో మిత్రవింద మేలుకుని ఉందో నిద్ర పోతుందో తెలియదు. అయిన ఆమెతో మాట్లాడాలనిపించింది అబ్బాస్ కు. అందుకే కాల్ చేశాడు. ఆశ్చర్యంగా మిత్రవింద నిద్ర పోలేదు.

అతని కాల్ కోసమే ఎదురు చూస్తున్నట్టు మేలుకునే ఉంది. మొదటి రింగ్ పూర్తి కాకుండానే రెస్పాండ్ అయింది. " నీ కాల్ కోసమే కాచుకుని ఉన్నాను " అంది మిత్రవింద మెల్లగా. " ఇప్పుడే అమ్మకు శుభవార్త చెప్పాను. చాల సంతోష పడింది " అన్నాడు అబ్బాస్. "ఈ రోజు నాకు ఎంతో హాయిగా ఉంది అబ్బాస్. మనస్సులో భారం అంతా దిగి పోయిన ఫీలింగ్ కలుగుతోంది. ఇన్ని రోజులు పడిన టెన్షన్ చేత్తో తీసి

వేసినట్టుగా ఉంది. నాన్న గారు ఇంత తొందరగా మన పెళ్ళికి ఒప్పుకుంటారని భావించలేదు " అంది మిత్రవింద. " నాకు అలాగే ఉంది " అన్నాడు అబ్బాస్. ఆ తరువాత వాళ్ళ సంభాషణ భవిష్యత్తు గురించి సాగింది.




ఆ రోజు ఆదివారం. చక్రపాణికి ఆఫీసు సెలవు. వసంత సేనకు కాలేజి సెలవు. ఆ రోజు అందరు కలిసి భోజనం చేశారు. తరువాత ఎవరి గదిలోకి వాళ్ళు వెళ్ళిపోయారు. వసంత సేన మంచం మీద పడుకుని ఏదో తెలుగు నవల చదువుతోంది. చక్రపాణి తన గదిలో పడుకుని పేపర్ చదువుతున్నాడు. యధా ప్రకారం విశాలాక్షి వంటింట్లో ఏదో పనిచేసుకుంటుంది.

మిత్రవింద కిటికి దగ్గర నిల్చుని ఉంది. ఆమె ఫలితాల గురించి ఆలోచిస్తోంది. పరీక్ష బాగానే రాసింది. ఖచ్చితంగా తను సెలక్ట్ అవుతానని ఆమెకు పూర్తి నమ్మకం ఉంది. అయిన ఏదో తెలియని భయం ఆమెను ఇబ్బంది పెడుతోంది. అందుకే చాల అసహనంగా ఉంది.

అప్పుడే పోస్ట్ అన్న కేక వినిపించింది. మిత్రవింద ఆలోచనల నుంచి తెప్పిరిల్లి బయటకు వచ్చింది. గుమ్మం ముందు కొరియర్ బాయ్ కనిపించాడు. అతని చేతిలో ఏదో కవరు ఉంది.

"మిత్రవింద అంటే ఎవరు"అడిగాడు అతను.

"నేనే "అంది మిత్రవింద.

“మీకో రిజిస్టర్ కవరు వచ్చింది. ఈ కాగితంలో సంతకం చేసి తీసుకోండి”అంటు కాగితంలో ఎక్కడ సంతకం చెయ్యాలో చూపించాడు. అతను చెప్పిన చోట సంతకం చేసి కవరు తీసుకుంది. కొరియర్ బాయ్ వెళ్ళిన తరువాత నింపాదిగా కవరు విప్పి చూసింది.

అది విదేశాంగశాఖ నుంచి వచ్చిన ఆర్డర్. మిత్రవిందను పొలిటికల్ అటాచిగా అపాయింట్ చేస్తూ పంపిన ఆర్డర్ అది. వారం రోజుల పాటు ఆమెకు ఢిల్లీలో ట్రయినింగ్ ఉంటుంది. ఆ తరువాత పోస్టింగ్స్ ఆర్డర్స్ వస్తాయి. విషయం తెలుసుకున్న మిత్రవింద ఆనందంతో ఊగిపోయింది. తన కష్టం వృధా కానందకు ఎంతో థ్రిల్ ఫీలయింది. ఇంట్లో వాళ్ళందరిని లేపి తన అపాయింట్ మెంట్ ఆర్డర్ చూపింది. అందరు ఆమెను అభినందనలతో ముంచేత్తారు.

“అనుకున్నది తప్పకుండ సాధిస్తావని నాకు తెలుసు తల్లి”అన్నాడు చక్రపాణి.

అతని కళ్ళలో కించిత్ గర్వం కనిపించింది. కూతరు సాధించిన విజయం అతన్ని ఎంతో ఆనందానికి గురిచేసింది.

ఆ రోజు సాయంత్రం అందరు ఒక మంచి హొటల్ కు వెళ్ళారు. అక్కడ భోజనం చేసి కొంచం సేపు తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఈ శుభవార్త వెంటనే అబ్బాస్ కు చెప్పాలని మిత్రవింద అనుకుంది. కాని హడావిడిలో మరిచిపోయింది. పైగా అందరిముందు అబ్బాస్ తో మాట్లాడటానికి ఆమెకు ఎంతో సిగ్గువేసింది.

అందుకే ఓపికతో అందరు నిద్రపోయేంత వరకు కాచుకుంది. అ సమయం పన్నెండు గంటలకు వచ్చింది. చివరగా చక్రపాణి పడుకున్నాడు. అతను అంత వరకు ఏదో పుస్తకం చదువుతున్నాడు. తండ్రి పడుకున్నాడని నమ్మకం కలిగిన తరువాత గది లోంచి బయటకు వచ్చింది మిత్రవింద. అబ్బాస్ కు కాల్ చేసింది. ఆమె కాల్ కోసమే అతను ఎదురుచూస్తున్నాడు. అందుకే వెంటనే రెస్పాండ్ అయ్యాడు.

“నాకు ఉద్యోగం వచ్చింది అబ్బాస్. ఇంకో రెండు రోజులలో నేను ట్రయినింగ్ కోసం ఢిల్లీ వెళ్ళాలి”అంది మిత్రవింద.

“కంగ్రాట్స్. నువ్వు సాధిస్తావని నాకు తెలుసు మిత్రవింద”అన్నాడు అబ్బాస్.

“ట్రయినింగ్ అయిన తరువాత నాకు పోస్టింగ్ ఇస్తారు. కాని ఎక్కడ వేస్తారో తెలియదు. కాని నాకు

మాత్రం ఇస్లామాబాద్ లో పోస్టింగ్ ఉండాలని ఆశపడుతున్నాను"అంది మిత్రవింద.

"తప్పకుండ నీకు ఇస్లామాబాద్ లో పోస్టింగ్ ఇస్తారు. అందులో సందేహం లేదు."

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?"

"నా సిక్స్త్ సెన్స్ చెప్పుతోంది."

"నీకు అలాంటి వాటిమీద నమ్మకం లేదు కదా. ఇప్పుడు ఎలా నమ్మావు?

"నా విషయంలో నమ్మకం లేదు. కాని నీ విషయంలో నమ్ముతున్నాను

"సమయానికి తగినట్టు మాటలు మార్చటంలో నీకంటే గొప్పవాడు ఇంకేవరు లేరు. సరే ఆ విషయం పక్కన పెట్టు. ఏంచేస్తున్నావు? అడిగింది మిత్రవింద.

"నిద్రరాక సతమతమవుతున్నాను"అన్నాడు అబ్బాస్.

"నిద్ర రాకపోతే నిద్రమాత్రలు వేసుకుని పడుకో. హాయిగా నిద్రపడుతుంది"అంది చలోక్తిగా మిత్రవింద.

"నువ్వు నా పక్కన ఉంటే వేరే నిద్రమాత్ర ఎందుకు."

"నీ ఉద్దేశం అర్థమైంది. నీ కోరిక తీరాలంటే ఇంకా కొన్ని రోజులు ఆగాలి."

"ఇంకా ఎన్ని రోజులు ఆగాలి. నేను చెప్పినట్టు చేసి ఉంటే నాకు ఇంత కష్టం వచ్చేది కాదు"అన్నాడు అబ్బాస్.

"నేనేం చేశాను"అంది చిరుకోపంతో మిత్రవింద.

“మన విషయం నువ్వు వెంటనే మీ నాన్నగారితో చెప్పలేదు. చెప్పిఉంటే మన పెళ్ళి ఎప్పుడో జరిగిపోయేది. ఈ టైంలో నువ్వు నా పక్కన ఉండేదానివి”అన్నాడు.

“నీకు పిచ్చిపట్టినట్టుంది. నాకు నిద్రవస్తుంది. బై మళ్ళీ రేపు కంటిన్యూ చేద్దాం”అతని మాటకు అవకాశం ఇవ్వకుండ లైన్ కట్ చేసింది మిత్రవింద. అబ్బాస్ నవ్వుతూ తన సెల్ ఆఫ్ చేశాడు.తల్లి గదిలోకి వెళ్ళి చూశాడు. ఆవిడ ఒళ్ళు మరిచి నిద్రపోతుంది. మెల్లగా తలుపులు దగ్గరగా వేసి తన గదిలోకి వెళ్ళాడు. ర్యాక్ దగ్గరకు వెళ్ళి అందులోంచి ఒక పుస్తకం తీసుకున్నాడు. దాన్ని తీసుకుని మంచం మీద పడుకున్నాడు. అది ప్రఖ్యాత ఇంగ్లీష్ నవల పాపిలాన్. ఈ నవల ఇంతకుముందే నాలుగుసార్లు చదివాడు అబ్బాస్. అయిన అతనికి ఏమాత్రం బోర్ కొట్టలేదు. ఇప్పటికి ఆ నవలను చాలసార్లు చదివాడు. కాని ఒక్కసారి కూడా విసుగు కలగలేదు. దీక్షగా చదవసాగాడు. ఇరవై పేజిలు పూర్తి చేసేసరికి విపరీతమైన ఆవలింతలు వచ్చాయి. పుస్తకం పక్కన పెట్టి లైట్ స్విచ్ ఆఫ్ చేశాడు. ఒక్కసారిగా గదంతా చీకటితో నిండిపోయింది. ఒక చిన్న జీరోవాట్ బల్బ్ మాత్రం గుడ్డిగా వెలుగుతోంది. అప్పుడే అతని సెల్ చప్పుడు చేసింది. అది రింగ్ టోన్ కాదు. మెసెజ్ చెప్పుడు. ఇంత రాత్రి వేళ ఎవరు మెసెజ్ చేశారా అనుకుంటు సెల్ తీసి చూశాడు. కింద ఒకే ఒక లైన్ మెసెజ్ కనిపించింది.

“రేపు మీరు రక్షణమంత్రిని ఆయన చాంబర్స్ లో కలవండి”అని ఉంది.

అబ్బాస్ నిద్రమత్తు పూర్తిగా వదిలిపోయింది. ఒక్కసారిగా నిటారు అయ్యాడు. రక్షణమంత్రిని కలుసుకోమని మెసెజ్ వచ్చింది అంటే చాల అర్జంట్ అని  అతనికి అర్ధమైంది. అది బ్రిగేడియర్ పంపించాడని అతనికి అర్ధమైంది. సెల్ ఆన్ చేసి బ్రిగేడియర్ కు కాల్ చేశాడు. అబ్బాస్ దగ్గరనుంచి కాల్ వస్తుందని ఆయనకు తెలుసు. అందుకే సిద్ధంగా ఉన్నాడు. వెంటనే రెస్పాండ్ అయ్యాడు.

“బ్రిగేడియర్ సార్ నాకు ఇప్పుడే మెసెజ్ వచ్చింది. కాని ఎన్ని గంటలకు వెళ్ళి కలుసుకోవాలో మెసెజ్ లో లేదు. అందుకే మీకు కాల్ చేశాను”అన్నాడు.

“సారీ క్యాప్టన్. ఆ మెసెజ్ నేనే పంపించాను. టైం చెప్పటం మరిచిపోయాను. రేపు పదకొండుగంటలకు నీకు అపాయింట్ మెంట్ ఉంది”అన్నాడు బ్రిగేడియర్.

“ఒకే సార్”అన్నాడు అబ్బాస్.

“గుడ్ నైట్”అని లైన్ కట్ చేశాడు బ్రిగేడియర్.

అబ్బాస్ కూడా సెల్ ఆఫ్ చేసి పడుకున్నాడు. కాని ఎంత ప్రయత్నించిన అతని కళ్ళు మూతలుపడటం లేదు. రక్షణమంత్రిని కలుసుకోమని బ్రిగేడియర్ మెసెజ్ పంపించాడు. అంతవరకు బాగానే ఉంది. కాని ఎందుకు కలుసుకోవాలో చెప్పలేదు. కనీసం చూచాయిగా హింట్

అయిన ఇవ్వలేదు.

అబ్బాస్ మిలిట్రిలో ఒక చిన్న ఆఫీసర్. అలాంటిది రక్షణమంత్రి    ఎందుకు తనని కలుసుకోవాలనుకుంటున్నాడో అతనికి అర్ధం కాలేదు. కాని ఒక విషయం మాత్రం స్పష్టంగా అర్ధమైంది. బహుశా చాల ముఖ్యమైన పని అయిఉంటుంది. అందుకే రమ్మని చెప్పి ఉంటాడు అని సరిపెట్టుకున్నాడు అబ్బాస్.

ఆ రాత్రి అబ్బాస్ కు నిద్రపట్టలేదు. రక్షణమంత్రి గురించే ఆలోచిస్తూ గడిపాడు. మరునాడు పెందళాడే లేచి తయారయ్యాడు. యూనిఫారమ్ వేసుకుని తల్లి గదిలోకి వెళ్ళాడు. ఆవిడ అప్పుడే టీ నాష్టా చేసి వచ్చి గదిలో కూర్చుంది.

“అమ్మా నేను ఆఫీసుకు బయలుదేరుతున్నాను”అన్నాడు.

“అలాగే వెళ్ళిరా”అంది నవ్వుతూ.

తల్లికి బై చెప్పి వచ్చి జీపులో కూర్చున్నాడు. గంట తరువాత జీపు అతని అఫీసు ముందు ఆగింది. జీపు దిగి తన చాంబర్స్ లోకి వెళ్ళాడు. అతని టేబుల్ మీద కొంతమంది ఉగ్రవాదులకు సంబంధించిన ఫైల్స్ ఉన్నాయి. ఆ ఫైల్స్ లో ఉన్న వాళ్ళంతా కరుడుగట్టిన ఉగ్రవాదులు. ఏమాత్రం దయాదాక్షిణ్యాలు లేని కర్కోటకులు.

ఇటివల వాళ్ళ మూమెంట్స్ మీద దృష్టి పెట్టింది పాకిస్థాన్ ప్రభుత్వం. ఆ నేపధ్యంలో కొన్ని విషయాలు తెలిశాయి. రాబోయే వారం రోజులలో భారత్ భూభాగం మీద వరుస బాంబ్ బ్లాస్ట్ లు చెయ్యాలని ఆ ఉగ్రవాదులు భావిస్తున్నారు.ఈ విషయం పాకిస్థాన్ ఇంటలిజెన్స్ డిపార్ట్ మెంట్ తెలుసుకుంది. ఎలాగైన ఆ దాడులను అరికట్టాలని అబ్బాస్ డిపార్ట్ మెంట్ నిర్ణయించుకుంది. ఆ బాధ్యతను అబ్బాస్ కు అప్పగించింది.

గంటపాటు ఆ ఫైల్స్ ను క్షణ్ణంగా చదివాడు అబ్బాస్. తరువాత టైం చూశాడు. దాదాపు పదిన్నర కావస్తోంది. రక్షణమంత్రిని కలుసుకునే టైం దగ్గర పడింది. ఫైల్స్ తీసి జాగ్రత్తగా బీరువాలో పెట్టి తాళం వేశాడు. చాంబర్స్ తలుపులు దగ్గరగా వేసి వచ్చి జీపులో కూర్చున్నాడు. డ్రైవర్ జీపు స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు. పావు తక్కువ పదకొండుగంటలకు అతను రక్షణమంత్రి చాంబర్స్ చేరుకున్నాడు.

సెక్యరిటికి అబ్బాస్ గురించి ముందే చెప్పారు. అందుకే వాళ్ళు అతన్ని చెక్ చెయ్యకుండ లోపలికి వంపించారు. లోపల చాంబర్స్ లో రక్షణమంత్రి దీక్షగా తన ముందు ఉన్న ఫైల్స్ చదువుతున్నాడు. అబ్బాస్ అయన ముందు నిలబడి సెల్యూట్ చేశాడు.

"కూర్చో అబ్బాస్ నీతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి. అందుకే పిలిపించాను"అన్నాడు ఫైలుమూసి రక్షణమంత్రి. "చెప్పండి హానరబుల్ మినిస్టర్"అన్నాడు అబ్బాస్.

"ఎల్లుండి నేను ఇండియా వెళుతున్నాను"అన్నాడు మంత్రి. ఉలిక్కిపడ్డాడు అబ్బాస్. ఆశ్చర్యంగా మంత్రి వైపు చూశాడు.

"నువ్వు విన్నది నిజమే అబ్బాస్. ఎల్లుండి స్పెషల్ విమానంలో నేను కొంతమంది అధికారులు ఢిల్లీ వెళుతున్నాం. భారతప్రభుత్వం మమ్మల్ని ఆహ్వానించింది. రెండు దేశాలు కొన్ని విషయాలను చర్చించటానికి సమావేశం అవుతున్నాయి. ఆ సమావేశంలో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబోతున్నాం. వాటిలో ముఖ్యమైంది సరిహద్దు గోడ గురించి. ఆ విషయం నీకు ముందే తెలుసు. నువ్వు తయారుచేసిన ఎస్టిమేషన్ రిపోర్ట్ ను ప్రభుత్వం అంగీకరించింది. దాన్ని భారత ప్రభుత్వానికి పంపించింది. వాళ్ళు కూడా ఒప్పుకున్నారు. నాతో పాటు మరో ఇరవైమంది ఈ సమావేశంలో పాల్గొంటున్నాం. నువ్వు మాకు చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ గా వ్యవహరించాలి. ఈ విషయం చెప్పటానికే పిలిచాను"అన్నాడు మంత్రి.

ఆశ్చర్యంగా చూశాడు అబ్బాస్. ఈ పరిణామం అతను ఊహించిందే. కొన్ని రోజులకు ముందే అతను ఢిల్లీ వెళ్ళాడు. సెక్యూరిటి ఏర్పాట్లు చూసి వచ్చాడు. సెక్యూరిటి ఏర్పాట్లు చాల పకడ్బందీగా ఉన్నాయని తన రిపోర్ట్ లో రాశాడు. ఇంకో నెల రోజుల తరువాత సమావేశం జరుగుతుందని అనుకున్నాడు. కాని అతను అనుకున్నది ఒకటి జరిగింది ఇంకోకటి. భారత్ ప్రభుత్వం చాల తొందరగా సమావేశం ఏర్పాటుచేసింది. కారణం ఏమిటో అతనికి చూచాయిగా తెలుసు. బహుశా ఉగ్రవాదల దాడికి భయపడి ఈ నిర్ణయం తీసుకుని ఉంటుంది. తమ ప్రభుత్వానికి సమాచారం అందినట్టుగానే భారత్ కు కూడా ఇలాంటి సమాచారం వచ్చి ఉంటుంది.

నిజానికి ఈ వార్త అబ్బాస్ కు ఆశ్చర్యం మాత్రమే కాదు. ఆనందం కూడా కలగచేసింది. ఆశ్చర్యం ఇంత తొందరగా మళ్ళీ ఢిల్లీ వెళుతున్నందుకు. అది ఒక చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ హోదాలో. ఆనందం ఇంకో రెండు రోజులలో మిత్రవింద ఢిల్లీ వెళుతోంది. అతను కూడా అదే టైంకు ఢిల్లీ చేరుకోబోతున్నాడు. దాదాపు వారంరోజులు మిత్రవింద ఢిల్లీలో ఉంటుంది. ఆమెతో మాట్లాడటానికి అతనికి చాల టైం దొరుకుతుంది.


"ఎల్లుండి మన ప్రయాణం. నీ టీమ్ ను నువ్వే సెలక్ట్ చేసుకోవాలి"అన్నాడు అతని ఆలోచనలకు బ్రేక్ వేస్తూ రక్షణమంత్రి.

" యస్ సార్ "అన్నాడు అబ్బాస్.

"ఈ రోజు సాయంత్రం ఆరుగంటలకల్లా నీ టీమ్ సిద్ధం కావాలి. వాళ్ళ పేర్లు రెండు కాపీలు

తయారుచేయి. ఒక కాపీ నాకు ఇంకో కాపీ డిఫెన్స్ సెక్రటరికి పంపించు. ఇంతకంటే చెప్పవలసింది ఏం లేదు. ఇక నువ్వు వెళ్ళవచ్చు"అన్నాడు రక్షణమంత్రి. తిరిగి ఆయన ఫైల్స్ స్టడి చెయ్యటంలో మునిగిపోయాడు.

అబ్బాస్ ఆయనకు మరోసారి సెల్యూట్ చేశాడు. తరువాత బయటకు వచ్చాడు. ఒక నిమిషం పాటు ఉన్న చోటునే ఉండిపోయాడు. ఏదో ఆలోచిస్తున్నట్టుగా ఉండిపోయాడు. తరువాత ఏదో తట్టినట్టు తలపంకించి తన జీపు వైపు నడిచాడు. డ్రైవర్ డ్రైవింగ్ సీటులో కూర్చుని జీపు స్టార్ట్ చేశాడు.




"నేను బయలుదేరుతున్నాను అమ్మ. వెళ్ళోస్తాను"అంది మిత్రవింద.

"జాగ్రత్తగా వెళ్ళిరా. రాత్రి వేళ బయట తిరగకు. ఎక్కడికి వెళ్ళిన పెందళాడే ఇంటికి చేరుకో"అంది విశాలాక్షి. ఆమెకు ఏడుపు వస్తోంది. కాని బలవంతంగా ఆపుకుంటోంది. కూతరిని విడిచి ఆమె ఎప్పుడు ఉండలేదు. మొదటి సారిగా ఆమెను విడిచి వెళుతోంది మిత్రవింద. అది ఒక రోజు కాదు. ఏకంగా వారం రోజులు. అందుకే కొంచం ఆందోళనపడుతుంది ఆమె.

తల్లి పరిస్థితి గ్రహించింది మిత్రవింద. ఆమెకు కొంచం బాధ గానే ఉంది. కాని తప్పదు. ఏరికోరి ఈ ఉద్యోగం ఎంచుకుంది. ఇప్పుడు భయపడితే దానికి అర్ధమై ఉండదు. అందుకే తల్లి ముందు ధైర్యంగా ఉంటోంది మిత్రవింద.

“నువ్వేం భయపడకమ్మా. నేను జాగ్త్రగానే ఉంటాను. నువ్వు చెప్పినట్టు రాత్రి వేళ బయట తిరగను. ప్రతి రోజు రాత్రి ఎనిమిది గంటలకు నీకు కాల్ చేస్తాను. అక్కడ ఏం జరుగుతుందో నా ట్రయినింగ్ ఎలా సాగుతుందో అంతా వివరంగా చెప్తాను సరేనా”అంది మిత్రవింద.

విశాలాక్షి కళ్ళు తుడుచుకుని సరే అంది. వసంత సేనకు కూడా అక్కా వెళుతుంటే బాధగానే ఉంది.

“అక్కా నీకు మొదటి జీతం రాగానే నాకు ఒక మంచి స్మార్ట్ ఫోన్ కొనివ్వాలి”అంది వసంత సేన.

తప్పకుండ కొనిస్తాను. నువ్వు మాత్రం అమ్మ నాన్న మాటలు వినాలి. కాలేజి అయిన తరువాత ఎక్కడికి వెళ్ళకు. ఇంటికి వచ్చేయ్. సినిమాలు చూడటం తగ్గించు. నీ దృష్టి అంతా చదువు మీద కేంద్రికరించు. ఏ విషయంలోను అమ్మ నాన్నను ఇబ్బంది పెట్టకు”అంది మిత్రవింద. అలాగే అని తలూపింది వసంత సేన.తరువాత మిత్రవింద చక్రపాణి సామాను తీసుకుని క్యాబ్ దగ్గరకు చేరుకున్నారు. బారముల్లాలో ఏయిర్ పోర్ట్ లేదు. అందుకే మిత్రవింద క్యాబ్ లో శ్రీనగర్ వెళుతోంది. అక్కడ ఫ్లైట్ కాచ్ చేసి ఢిల్లీ చేరుకుంటుంది. షెడ్యుల్ టైం ప్రకారం విమానం  సరిగ్గా సాయంత్రం ఆరు గంటలకు శ్రీనగర్ నుంచి బయలుదేరుతుంది. ఈ లోగా వాళ్ళు శ్రీనగర్ చేరుకోవాలి.

బారముల్లా నుంచి శ్రీనగర్ దాదాపు 250 కిలోమీటర్లు ఉంటుంది. ఎంత వేగంగా ప్రయాణం చేసిన నాలుగు గంటలు పడుతుంది. ఇప్పుడు టైం దాదాపు పన్నెండు కావస్తోంది. ఏ ఆటంకం కలగకపోతే నాలుగు గంటలకు శ్రీనగర్ చేరుకుంటారు. ఎలాగు గంట ముందు ఏయిర్ పోర్ట్ లో రిపోర్ట్ చెయ్యవలసి ఉంటుంది. వాళ్ళు చేరే టైంకు రిపోర్ట్ చెయ్యటానికి టైం చక్కగా సరిపోతుంది.

“జాగ్రత్తమ్మా”అంది ఇంకోసారి విశాలాక్షి.

అలాగే అని తలూపింది మిత్రవింద. వెళ్ళి క్యాబ్ వెనుక సీటులో కూర్చుంది. పక్కన తన సామానులు పెట్టుకుంది. ఒక ఏయిర్ బ్యాగ్ సెల్ ఫోన్ తప్ప ఆమె వేరే సామానులు తీసుకువెళ్ళటం లేదు. చక్రపాణి ఫ్రంట్ సీటులో కూర్చున్నాడు.  కారు వెంటనే వేగంగా ముందుకు కదిలింది. విశాలాక్షి వసంత సేన గుమ్మం దగ్గరే నిలబడిపోయారు. కారు కనుమరుగై పోయేంతవరకు వాళ్ళు అక్కడే ఉన్నారు. తరువాత భారమైన మనుస్సుతో లోపలికి వెళ్ళారు.

కారు టవున్ లిమిట్స్ దాటి హైవే మీద ప్రవేశించింది. ఆశ్చర్యంగా ఎప్పుడు లేనిది రోడ్డు మీద పోలీసు పెట్రోలింగ్ వ్యాన్స్ కనిపించాయి. వాళ్ళతో పాటు మిలిట్రి జవాను కూడా ఉన్నారు. అందరి దగ్గర తుపాకులు ఉన్నాయి. ఇదంతా ఏదో సెక్యురిటి వ్యవహారమని మిత్రవింద గ్రహించింది. కాని ఎందుకో మాత్రం ఆమెకు తెలియలేదు.

“నాన్న రోడ్డు మీద సెక్యూరిటి చాల ఉంది. ఎందుకో తెలియటంలేదు”అంది మిత్రవింద.

“బహుశా ఎవరో విఐపి వస్తున్నట్టుగా ఉంది”అన్నాడు చక్రపాణి. దారి పొడుగున అక్కడక్కడ పోలీస్ వ్యాన్స్ మిలిటరీ జవాన్లు కనిపించారు. కొన్ని చోట్ల వాహనాలు ఆపి తనిఖీ కూడా చేశారు. మిత్రవింద ప్రయాణం చేస్తున్న క్యాబ్ ను కూడా ఆపి చెక్ చేశారు. అంతే కాకుండ మిత్రవింద చక్రపాణి ఐడింటి కూడా చెక్ చేశారు. చివరకు డ్రైవర్ లైసెన్స్ కూడా చెక్ చేశారు. మిత్రవిందకు ఏం అర్ధంకాలేదు. అడిగిన వాళ్ళు జవాబు చెప్పరని ఆమెకు తెలుసు. అందుకే నోరుమూసుకుని కూర్చుంది.

అలా అయిదుసార్లు చెకింగ్ జరిగింది. చివరకు ఏ సమస్య లేకుండ క్యాబ్ శ్రీనగర్ ఏయిర్ పోర్ట్ చేరుకుంది. సమయం నాలుగు పావు అయింది. క్యాబ్ వాడికి డబ్బు ఇచ్చి ఇద్దరు లోపలికి వెళ్ళారు. శ్రీనగర్ వెళ్ళే విమానం ఇంకా రన్ వే మీదకు రాలేదు. అనుకోకుండ విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడింది. దాన్ని సరిచెయ్యటానికి విమాన సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఇంకో పది నిమిషాలలో విమానం రన్ వే మీదకు వస్తుంది.

ఇద్దరు సెక్యూరిటి చెకింగ్ పిలుపు కోసం ఎదురుచూస్తూ లౌంజ్ లో కూర్చున్నారు. ఏయిర్ పోర్ట్ లోపల కూడా సెక్యూరిటి విపరీతంగా ఉంది. లోపలికి వస్తున్న వాళ్ళను సెక్యూరిటి నిశితంగా చెక్ చేస్తున్నారు. బయటకు వెళ్ళుతున్న వాళ్ళను కూడా విడిచి పెట్టటం లేదు.

ఈ విషయానికి మిత్రవింద పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. కాని చక్రపాణికి మాత్రం కొంచం ఇబ్బందిగా తోచింది. ఇది ఒక అపశుకునంలా భావిస్తున్నాడు అతను.

“ఇక మీరు బయలుదేరండి నాన్న”అంది మిత్రవింద.

“ఎందుకమ్మా. నువ్వు లోపలికి వెళ్ళిన తరువాత వెళ్తాను”అన్నాడు చక్రపాణి.

“నేను లోపలికి వెళ్ళేసరికి ఆలస్యం కావచ్చు. నువ్వు మళ్ళీ చాల దూరం వెళ్ళాలి. ఈ సెక్యూరిటి అంతా చూస్తుంటే నాకు ఎందుకో కొంచం భయంగా ఉంది. మీరు తొందరగా బయలుదేరితే మంచిదని తోస్తుంది”అంది మిత్రవింద.

“ఏం భయం లేదమ్మా. ఇంకో పావుగంట ఉంటాను. తరువాత బయలుదేరుతాను”అన్నాడు చక్రపాణి.

“ఇప్పటికే దాదాపు అయిదుగంటలు కావస్తోంది. మీరు ఇప్పుడు బయలుదేరితేనే పెందళాడే ఇంటికి

చేరుకోవచ్చు. లేకపోతే ఆలస్యమవుతుంది. పైగా రాత్రివేళ ప్రయాణం. కొంచం రిస్క్ తో కూడుకున్నది. పైగా అమ్మ వసు ఒంటరిగా ఉన్నారు. మీరు ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తూ ఉంటారు. నా మాట విని వెంటనే బయలుదేరండి. నా గురించి ఆలోచించవద్దు. నేను క్షేమంగా వెళ్ళగలను"అంది బ్రతిమాలుతున్నట్టు మిత్రవింద.

కూతరి మాటలు చక్రపాణికి సబబుగానే తోచాయి.

"అలాగే నమ్మా నేను వెంటనే బయలుదేరుతున్నాను. నువ్వు మాత్రం జాగ్రత్త. ప్రతిరోజు రాత్రి ఎనిమిది గంటలకు కాల్ చెయ్యటం మరిచిపోకు"అన్నాడు చక్రపాణి.

అలాగే అని తలూపింది మిత్రవింద.

కూతురికి టాటా చెప్పి చక్రపాణి వెళ్ళిపోయాడు. భారంగా నిటుర్చి కూర్చిలో కూర్చుంది మిత్రవింద. తరువాత అబ్బాస్ నెంబర్ కు కాల్ చేసింది. సెల్ రింగ్ అవుతుంది కాని అటువైపు నుంచి రెస్పాన్స్ లేదు. మిత్రవింద ఈ రోజు ఢిల్లీ వెళుతున్న విషయం అబ్బాస్ కు తెలుసు. నిన్న మిత్రవింద కాల్ చేసి ఈ విషయం చెప్పింది. ఏయిర్ పోర్ట్ చేరుకున్న తరువాత తనకు కాల్ చెయ్యమని మరిమరి అబ్బాస్ చెప్పాడు. అతను చెప్పినట్టుగానే చేసింది కాని అతని దగ్గర నుంచి రెస్పాన్స్ లేదు. పది నిమిషాల పాటు ప్రయత్నించింది. కాని ఏం లాభం లేకుండ పోయింది. విసుగ్గా సెల్ ఆఫ్ చేసి కళ్ళు మూసుకుంది. పావుగంట తరువాత అన్ని ఫార్మాలిటిస్ ముగించుకుని విమానంలో కూర్చుంది మిత్రవింద.

అబ్బాస్ తన గదిలోంచి బయటకు వచ్చాడు. చుట్టు చూశాడు. చుట్టు పక్కల అంతా నిశబ్దంగా నిస్తేజంగా ఉంది. ఎటుచూసిన కనుచూపుమేరలో ఒక్క మనిషి కూడా కనిపించటం లేదు. కాంపౌండ్ వాల్ చుట్టు జవాన్లు గస్తీ తిరుగుతున్నారు. వాళ్ళ బూట్ల చప్పుడు లయబద్ధంగా వినిపిస్తున్నాయి. అది పాకిస్తాన్ డెలిగేషన్ విడిది చేసిన భవనం. ఇంతకు ముందు అబ్బాస్ ఈ భవనాన్ని చూశాడు. అందులో ఏర్పాటు చేసిన సెక్యూరిటి హంగులను చూసి ఆశ్చర్యపోయాడు. చాల పటిష్టంగా పకడ్బందీగా ఉంది సెక్యూరిటి. ముఖ్యంగా ఆ భవనం లోపల బయట చాల సీసీ కమెరాలు ఉన్నాయి. అంతే కాకుండ మెయిన్ రోడ్డు మీద కూడా ఉన్నాయి.

ఎవరైన లోపలికి వస్తే సీసీ కెమేరాలో క్యాప్చర్ అవుతారు. అలాగే బయటకు వెళితే కూడా సీసీ కెమేరా దృష్టిని దాటిపోలేరు. ఒక మాటలో చెప్పాలంటే పాలాక్షుడు కూడా సెక్యూరిటి సిబ్బందికి తెలియకుండ లోపలికి వెళ్ళలేరు. అయిన అబ్బాస్ రిస్క్ తీసుకోదలుచుకోలేదు. చాల చిన్న వయస్సులోనే అతనికి గొప్ప పోస్ట్ వచ్చింది. ఎంతో అనుభవం తెలివితేటలు ఉంటే కాని ఇంత పెద్ద పోస్ట్ వరించదు. కాని అనుకోకుండ అబ్బాస్ కు వచ్చింది. దీన్ని అతను చక్కగా ఉపయోగించుకోదలుచుకున్నాడు. సమర్ధవంతంగా డ్యూటి చేసి అందరు మన్నలను పొందాలనుకుంటున్నాడు. ఈ రెండు రోజులు నిజానికి అతనికి అగ్నిపరీక్ష. ఈ పరీక్షలో విజయం

సాధిస్తే అతని కెరీర్ కు తిరిగు ఉండదు. ఇంకా చాల తొందరగా పైకి ఎదగటానికి గొప్ప అవకాశం ఏర్పడుతుంది. అందుకే నిద్రపోకుండ కాపలా కాస్తున్నాడు.

అబ్బాస్ జాగ్రత్తకు ఇంకో కారణం కూడా ఉంది. ఈ సమావేశాన్ని భగ్నం చెయ్యాలని కొన్ని తీవ్రవాధ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. సమావేశం జరుగుతున్న భవనాన్ని బాంబులతో పేల్చటానికి సన్నహాలు చేస్తున్నాయి. ఈ విషయం భారత్ ఇంటలిజెన్స్ డిపార్ట్ మెంట్ కు తెలిసింది. వాళ్ళు వెంటనే ఈ సమాచారాన్ని పాకిస్థాన్ ప్రభుత్వానికి చేరవేశారు.

దాంతో అబ్బాస్ తన సెక్యురిటిని ఇంకా పటిష్ఠం చేశాడు. ఇది నిజంగా అతనికి కత్తిమీద సాములాంటిది. ప్రతి క్షణం మంత్రిని ఆయన సహచరులను జాగ్రత్తగా చూసుకోవాలి. వాళ్ళ మీద ఈగవాలనివ్వకుండ కాపాడుకోవాలి. ఒక్క చిన్న పొరపాటు జరగటానికి వీలులేదు. దురదృషవశత్తు జరిగితే అబ్బాస్ కెరీర్ పూర్తిగా నాశనం అవుతుంది. అతన పర్సనల్ ఫైలులో బ్లాక్ రిమార్క్ పడుతుంది. అందరు అతన్ని ఇష్టంవచ్చినట్టు విమర్శిస్తారు. ఆ మాటలు వింటు అబ్బాస్ బతకలేడు. అంతకంటే చచ్చిపోవటం నయం అనిపించుకుంటుంది. ఆ అవమానం అతనికి మాత్రమే కాదు. అతని తల్లిని అతని కుటుంబానికి కూడా. జరిగింది విని అతని తల్లి విపరీతంగా బాధపడుతుంది. అవమానంతో రగిలి పోతుంది. ఏ లక్ష్యం ఆశయం కోసం కొడుకును పెంచిందో అది నెరవేరదు. పైగా సూటిపోటి మాటలు వినాలి. అది ఆవిడ ఎంత మాత్రం భరించదు. దానికంటే చనిపోవటం మంచిదని భావిస్తుంది.

అప్పుడే రక్షణ మంత్రి   గది లోంచి టప్ మన్న చప్పుడు వినిపించింది. ఒక్కసారిగా అలర్ట్ అయ్యాడు అబ్బాస్. వేగంగా తలుపు తెరుచుకుని రక్షణ మంత్రి గది లోకి వెళ్ళాడు. అతను ఊహించింది ఒకటి. జరిగింది ఇంకోకటి. రక్షణమంత్రికి ఏం కాలేదు. ఆయన సురక్షితంగానే ఉన్నాడు. రేపు జరగబోయే సమావేశానికి నోట్స్ తయారుచేసుకుంటున్నాడు.   ఆయన టేబుల్ మీద ఏవో కొన్ని ఫైల్స్ పుస్తకాలు ఉన్నాయి. అందులో ఒక పెద్దబౌండ్ పుస్తకం కూడా ఉంది. నోట్స్ రాస్తూ ఉంటే అప్రయత్నంగా ఆయన ఎడం చెయ్యి టేబుల్ మీద ఉన్న పుస్తకాన్ని కొంచం నెట్టింది. అది కాస్తా టేబుల్ మీద నుంచి కిందపడి టప్ మంటు చప్పుడు చేసింది. ఆ చప్పుడే అబ్బాస్ విన్నది.

కంగారుగా లోపలికి వచ్చిన అబ్బాస్ ను చిరునవ్వు నవ్వాడు మంత్రి. అప్పటికే అబ్బాస్ చేతిలో తుపాకి మెరుస్తోంది.

“సారీ ఏం జరగలేదు అబ్బాస్. నా చెయ్యి తగిలి పుస్తకం కింద పడింది”అన్నాడు ఆయన.


“సారీ సర్ అన్నాడు అబ్బాస్.

తరువాత నేల మీద పడిన పుస్తకాన్ని తీసి మళ్ళి టేబుల్ మీద పెట్టాడు. తరువాత గది లోంచి

బయటపడ్డాడు. తలుపులు మళ్ళీ బయట నుంచి లాక్ చేశాడు. తాళం చెవిని తన జేబులో వేసుకుని ముందుకు నడిచాడు అబ్బాస్. కాంపౌండ్ దగ్గరకు వెళ్ళి చూశాడు. బయట ఆరుగురు లోపల ఆరుగురు కమెండోస్ కాపలా కాస్తున్నారు. వాళ్ళందరి దగ్గర సబ్ మెషిన్ గన్స్ ఉన్నాయి. అబ్బాస్ ను చూసి సెల్యూట్ చేశారు.

"ఎనీ ప్రాబ్లం "అడిగాడు అబ్బాస్ క్యాజువల్ గా.

"నో సార్. అంతా ప్రశాంతంగా ఉంది"అన్నాడు కమెండోలో ఒకడు.




గంట సేపు సెక్యూరిటి ఏర్పాట్లు చూసి తన గది లోకి వచ్చాడు అబ్బాస్. సెల్ తీసి మిత్రవింద నెంబర్ కు కాల్ చేశాడు. రెండు రింగ్ లు అయిన తరువాత రెస్పాన్స్ వచ్చింది.

"యస్ ఎవరు కావాలండి"అవతల నుంచి ఒక అమ్మాయి గొంతు వినిపించింది.

"ట్రయినీ మిత్రవింద గారు ఉన్నారా"అడిగాడు అబ్బాస్.

"ఉన్నారు మీరు ఎవరు"?

“నా పేరు జహీర్ అబ్బాస్. చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ ను. పాకిస్తాన్ డెలిగేషన్ తో వచ్చాను”అని ఇంకా ఏదో చెప్పబోయాడు అబ్బాస్.

అంతే వెంటనే లైన్ కట్ అయింది.

ఒక వేళ లైన్ సరిగ్గా లేదని అనుకున్నాడు అబ్బాస్. అందుకే ఇంకో సారి రింగ్ చేశాడు. అవతల నుంచి ఫోన్ స్విచ్డ్ ఆఫ్ అని వచ్చింది. పది సార్లు ట్రై చేశాడు. అదే జవాబు మళ్ళీ మళ్ళీ వచ్చింది. మరోసారి కాల్ చెయ్యబోయి ఏదో తట్టినట్టు ఆగిపోయాడు అబ్బాస్. జరిగింది ఏమిటో అతనికి ఇప్పుడు అర్ధమైంది. మిత్రవింద విదేశాంగ శాఖలో ట్రయినింగ్ అవుతుంది. అబ్బాస్ పాకిస్తాన్ డెలిగేషన్ కు చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ గా ఉంటున్నాడు. మామూలుగా అయితే ఫర్వాలేదు. కాని ఇప్పుడు రెండు దేశాలు ఒక ముఖ్యమైన సమావేశంలో ఉన్నాయి. ఈ పరిస్తితిలో ఒక పాకిస్తాన్ చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ భారత్ విదేశాంగ శాఖలో పనిచేస్తున్న అమ్మాయితో మాట్లాడటానికి ప్రయత్నించకూడదు. ప్రోటోకోల్ అందుకు ఒప్పుకోదు. ఈ చిన్న విషయం అబ్బాస్ కు తెలుసు. కాని ఆ సమయంలో అతను ఆ విషయం పూర్తిగా మరిచిపోయాడు. మిత్రవిందతో మాట్లాడాలనే తపనతో ఈ చిన్న విషయాన్ని విస్మరించాడు.

తను చేసిన తప్పు ఏమిటో అబ్బాస్ కు తెలిసి వచ్చింది. దాంతో సిగ్గు కూడా వచ్చింది. ఈ చిన్న పొరపాటు వల్ల మిత్రవిందకు ఎలాంటి ఇబ్బంది వస్తుందో కదా అని భయపడ్డాడు. ఆ తరువాత అతను మిత్రవిందకు కాల్ చెయ్యలేదు. తన దృష్టిని పూర్తిగా సెక్యూరిటి ఏర్పాట్ల మీద పెట్టాడు.

మరునాడు రెండు దేశాలు సమావేశం అయ్యాయి. ఆ సమావేశం చాల స్నేహపూరిత వాతావరణంలో జరిగింది. రెండు దేశాల అధికారులు పరస్పరం పలకరించుకున్నారు. కుశలం మాట్లాడుకున్నారు. ఇద్దరు రక్షణమంత్రులు కూడా తమ ఈగోను పక్కన పెట్టారు. సమస్యల గురించి విపులంగా చర్చించారు. ముఖ్యంగా సరిహద్దు సమస్య రెండు దేశాలను అతలాకుతలం చేస్తోంది. దాని వల్ల రెండు దేశాలు చాల ఇబ్బందులు పడుతున్నాయి. అందుకే అజెండాలో దాన్ని ముందుగా తీసుకున్నారు.

సరిహద్దు చుట్టు దాదాపు ఎనిమిది అడుగల గోడ నిర్మించాలని నిర్ణయించుకన్నారు. దాంతో పాటు కొన్ని ముఖ్యమైన ప్రదేశాలలో వాచ్ టవర్స్ పెట్టాలని కూడా తీర్మానించారు. అబ్బాస్ సూచించిన చోట వాట్ టవర్స్ ఏర్పాటు అవుతాయి. మొత్తం ఖర్చు వందకోట్లు అవుతుందని అంచనా. ఆ ఖర్చుని రెండు దేశాలు సరిసమానంగా పంచుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఆ మేరకు అగ్రిమెంట్ మీద సంతకాలు కూడా చేశాయి.

దాంతో పాటు మరికొన్ని ఒడంబడికల మీద సంతకాలు చేశాయి. మొదటి రోజు సమావేశం చాల ప్రశాంతంగా ముగిసింది. రెండు దేశాలు సంతృప్తిని వెల్లడించాయి. అందరు భయపడినట్టు ఉగ్రవాదుల వైపు నుంచి దాడి జరగలేదు. ఎలాంటి ఇబ్బంది రాలేదు. సాయంత్రం దాదాపు అయిదుగంటలకు సమావేశం ముగిసింది. రేపు సమావేశంలో ఇంకో ముఖ్యమైన నిర్ణయం

తీసుకోబోతున్నారు. జాయింట్ యాంటి టెర్రరిజం సెల్ ఏర్పాటుచెయ్యాలని అనుకుంటున్నారు. ఈ సంస్థలో రెండు దేశాల ప్రతినిధులు సరిసమానంగా ఉంటారు. అధికారులే కాకుండ కమెండోలు కూడా సరిసమానంగా ఉంటారు. దీని వల్ల ఉగ్రవాదులను పూర్తిగా అరికట్టవచ్చని రెండు దేశాలు భావిస్తున్నాయి. దానికి పేపర్ వర్క్ అంతా అయిపోయింది. కాకపోతే దాన్ని సమావేశంలో బాగా చర్చించి నిర్ణయం తీసుకోవలసి ఉంది.

ఆ రోజు రాత్రి డెలిగెట్స్ అందరు నిద్రపోయారు. పాకిస్థాన్ రక్షణమంత్రి, అబ్బాస్, అతని సహచరులు తప్ప. రక్షణమంత్రి తన గదిలో కూర్చున్నాడు. రేపు సమావేశం ఆఖరి రోజు. రెండు ముఖ్యమైన విషయాలు చర్చించాలి. దానికి సంబంధించిన నోట్స్ ఆయన తయారుచేసుకుంటున్నాడు. అబ్బాస్ తన డ్యూటి ప్రకారం బయట గస్తీ తిరుగుతున్నాడు. అతనితో పాటు అతని కమెండోలు కూడా ఉన్నారు. వాళ్ళంతా కళ్ళలో వత్తులు వేసుకుని మరి కాపలా కాస్తున్నారు.

రేపటితో సమావేశం ముగుస్తుంది. అందరు ఎవరి దేశాలకు వాళ్ళు వెళ్ళిపోతారు. ఉగ్రవాదులు పెట్టిన డెడ్ లైన్ ఈ రోజు. రేపు సమావేశం జరిగే లోగా వాళ్ళు ఏదైన అఘాయిత్యం తలపెట్టవచ్చు. ఒక్కుమ్మడిగా ఈ సేఫ్ హౌజ్ మీద దాడిచెయ్యవచ్చు. అందుకే అబ్బాస్ చాల ఉద్వేకంగా ఉన్నాడు. దేవుడి దయవల్ల ఈ రోజు రాత్రి క్షేమంగా గడిచిపోవాలి. రేపు జరగబోయే సమావేశం ప్రశాంతంగా పూర్తికావాలి. ఇది అతను కోరుకుంటున్నాడు. అందుకే కళ్ళలో వత్తులు వేసుకుని కాపలా కాస్తున్నాడు.

చుట్టు ప్రశాంతంగా ఉంది. చావు నిశబ్ధం అలుముకుంది. ఎక్కడ చిటుక్కుమని చప్పుడు విన్నా వెంటనే రియాక్ట్ అవుతున్నాడు అబ్బాస్. అతనితో పాటు కమెండోలు కూడా అప్రమత్తంగానే ఉన్నారు. ఏ అటంకం లేకుండ తెల్లవారింది. అందరు సమావేశం జరిగే చోటుకు చేరుకున్నారు. రెండు దేశాల అధికారులు లోపలికి వెళ్ళగానే తలుపులు లాక్ చేశారు. చుట్టు అబ్బాస్ అతని అనుచరులు నిలబడ్డారు. బయట భారత సెక్యూరిటి కాపలా ఉంది.

ఒక వేళ ఉగ్రవాదులు రావాలని అనుకున్నా ముందు భారత్ సెక్యూరిటిని ఎదురుకోవాలి. వాళ్ళను నిర్వీర్యం చేసిన తరువాత లోపలికి రావాలి. లోపల అబ్బాస్ అతని కమెండో యూనిట్ ఉంది. వాళ్ళను చంపిన తరువాత సమావేశం జరుగుతున్న గదిలోకి వెళ్ళాలి. క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి.

సమావేశం మొదలైంది. అజండాలో ఉన్న విషయాలన్ని రెండు దేశాలు చర్చించుకున్నాయి. వాటిలో లాభనష్టాలను బేరీజు వేసుకున్నాయి. తరువాత కొన్ని తేడాలతో వాడికి ఆమెదం పలికాయి. జాయింట్ యాంటి టెర్రరిజం యూనిట్ సంస్థ ఏర్పాటుచెయ్యటానికి రెండు దేశాలు ఒప్పుకున్నాయి. ఆ సంస్థ విధివిధానాలు ఇంకా తేల్చవలసిఉంది. రెండు నెలలలోగా వాటిని కూడా పూర్తిచేసి సంస్థ ఏర్పాటు చెయ్యాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

రెండో రోజు సమావేశం కూడా విజయవంతంగా పూర్తయింది. అందరు భయపడినట్టుగా ఏం జరగలేదు.

అసలు ఉగ్రవాదుల అటువైపు రానేలేదు. బహుశా సెక్యూరిటి పటిష్టంగా ఉందని వాళ్ళకు చూచాయిగా తెలిసి ఉంటుంది. రిస్క్ తీసుకోవటం ఎందుకుని భావించిఉంటాయి. అందుకే తమ నిర్ణయాన్ని మార్చుకుని ఉంటాయి.

అందరు తలా ఒక విధంగా అనుకున్నారు. ఏది ఏమైన ఉగ్రవాదల దాడి జరగలేదు. ఎలాంటి ఉపద్రవం ఎదురుకాలేదు. భారత్ సెక్యూరిటితో పాటు అబ్బాస్ కూడా తేలికగా నిటుర్చారు. అయిన అబ్బాస్ రిలాక్స్ కాలేదు. విమానం క్షేమంగా ఇస్లామాబాద్ లో లాండ్ అయ్యేంతవరకు అతను అప్రమత్తంగానే ఉండాలి.

సమావేశం ముగిసిన తరువాత పాకిస్థాన్ డెలిగేషన్ గౌరవార్ధం విందు జరిగింది. విందు తరువాత వినోదం ఏర్పాటయింది. ఆటపాటలతో ఆ రోజు చాల ఆనందంగా గడిచిపోయింది. అదే రోజు సాయంత్రం పాకిస్థాన్ డెలిగేషన్ పాకిస్థాన్ వెళ్ళిపోయింది. భారత రక్షణమంత్ిరి తన సహచరులతో ఏయిర్ పోర్ట్ కు వెళ్ళాడు. వాళ్ళకు స్నేహపూర్వకంగా సెండాఫ్ ఇచ్చాడు.

“ఈ రోజుతో మీ ట్రయినింగ్ ముగిసింది. రెండు మూడు రోజులలో మీకు పోస్టింగ్ ఆర్డర్స్ వస్తాయి. పక్క గదిలో మీ సెల్ ఫోన్స్ ఉన్నాయి. వెళ్ళి తీసుకోండి”అంది లేడి ఇన్ స్ట్రక్టర్.

అందరు వేగంగా పక్క గదిలోకి వెళ్ళారు. మిత్రవింద కూడా వెళ్ళి తన సెల్ ఫోన్ తీసుకుంది. ఆన్ చేసి చూసింది. మిస్డ్ కాల్స్ లిస్ట్ లో జహీర్ అబ్బాస్ పేరు తండ్ిరి పేరు కనిపించాయి. అబ్బాస్ నుంచి మూడు కాల్స్ వచ్చాయి. తండ్ిరి దగ్గర నుంచి నాలుగు కాల్స్ వచ్చాయి. ట్రయినింగ్ స్పాట్ కు వచ్చినవెంటనే లేడి ఇన్ స్ట్రక్టర్ అందరి దగ్గర నుంచి సెల్ ఫోన్స్ తీసుకుంది. వాటిని పక్క గదిలో పెట్టింది. అందువల్ల మిత్రవింద ఎవరికి కాల్ చెయ్యలేకపోయింది.

సెల్ తీసుకుని తన గది లోకి వెళ్ళింది మిత్రవింద. గబగబ సామాను సర్దుకుని ఏయిర్ పోర్ట్ కు బయలుదేరింది. రెండు రోజులకు ముందే మిత్రవింద ఫ్లైట్ టిక్కెట్టు బుక్ చేసుకుంది. ఉదయం పదకొండు గంటలకు ఫ్లైట్ టైం. క్యాబ్ లో వెళుతూ ముందు తండ్ిరికి కాల్ చేసింది. రింగ్ పోతుంది కాని తండ్ిరివైపు నుంచి రెస్పాన్స్ లేదు. నాలుగు సార్లు ప్రయత్నించింది. ఏం లాభం లేకుండ పోయింది. ఇక లాభం లేదనుకుని తల్లికి కాల్ చేసింది. ఆమె దగ్గర కూడా సెల్ ఉంది. ఆమె వైపు నుంచి కూడా రెస్పాన్స్ లేదు. చివరగా వసంత సేనకు కాల్ చేసింది. అయిన ఏం లాభం లేకుండ పోయింది. రింగ్ పోతుంది కాని వసంత సేన కూడా రెస్పాన్స్ ఇవ్వలేదు.

ఇంట్లో వాళ్ళు ఒక్కరు కూడా రెస్పాండ్ కాలేదు. కారణం ఏమిటో మిత్రవిందకు బోధపడలేదు. టాక్సి ఏయిర్ పోర్ట్ చేరుకునేంత వరకు ఆమె అన్యమనస్కంగానే ఉంది. ఏదో తెలియని భయం ఆమెను ఇబ్బంది పెడుతోంది. గంట సేపు తరువాత క్యాబ్ ఏయిర్ పోర్ట్ చేరుకుంది. తన బ్యాగ్ తీసుకుని దిగింది మిత్రవింద. క్యాబ్ వాడికి ఫేర్ ఇచ్చి ఏయిర్ పోర్ట్ లోపలికి నడిచింది.

లోపల చాల మంది ప్రయాణికులు ఉన్నారు. కాని వాళ్ళకంటే పోలీసులు ఎక్కువమంది కనిపించారు. లోపలికి వస్తున్న ప్రతి ప్రయాణికుడిని ఆపుతున్నారు. అతని ఐడింటిని చెక్ చేస్తున్నారు. ఒక పోలీస్ ఆఫీసర్ మిత్రవిందను కూడా ఆపాడు.

“మీ ఐడింటి చూపించండి”అన్నాడు కరుకుగా.

మిత్రవింద ఏం మాట్లాడకుండ తన ఐడింటిని తీసి చూపించింది. దాన్ని జాగ్రర్తగా ఒక నిమిషం పాటు చూశాడు. తరువాత తిరిగి ఇచ్చేశాడు.

“ఏమైంది ఆఫీసర్ ఇంతమంది ఉన్నారు. ఎనీ ప్రాబ్లమ్” అడిగింది కార్డు తీసుకుంటు మిత్రవింద.

అతను ఏం జవాబు చెప్పకుండ అవతలకు వెళ్ళిపోయాడు. అతను చెప్పకపోయిన ఏం అయిందని మాత్రం మిత్రవిందకు అర్ధమైంది. కాని ఏం జరిగిందో మాత్రం ఆమె ఊహించలేకపోయింది. బ్యాగ్ తీసుకుని వెళ్ళి కుర్చిలో కూర్చుంది. ఎప్పుడు మాటలతో సందడిగే ఉండే ఏయిర్ పోర్ట్ ఆరోజు ఎందుకో నిశబ్ధంగా ఉంది. అందరి మొహంలో ఆందోళన భయం కనిపిస్తున్నాయి. ఏం జరిగిందో మాత్రం ఎవరు చెప్పటం లేదు. కనీసం ఒకరితో ఒకరు మాట్లాడటం లేదు.

మిత్రవింద ఇంకో సారి తండ్రికి కాల్ చేసింది. షరా మాములే. రింగ్ పోతుంది కాని రెస్పాన్స్ లేదు. అబ్బాస్ కు కూడా రింగ్ చేద్దామని అనుకుంది ముందు కాని తరువాత చెయ్యవచ్చులే అనుకుంది. అరగంట తరువాత ఏయిర్ పోర్ట్ ఫార్మాలిటిస్ ముగించుకుంది మిత్రవింద. వెళ్ళి విమానంలో కూర్చుంది.

సరిగ్గా షెడ్యుల్ టైం ప్రకారం విమానం టేకాఫ్ అందుకుంది. విమానం గమ్యస్థానం చేరుకునేంత వరకు మిత్రవింద అన్యమనస్కంగానే ఉంది. ఏదో తెలియని భయం ఆందోళన ఆమెను అతలాకుతలం చేస్తోంది. భయానికి ఇది అని ఖచ్చితమైన కారణం తెలియటం లేదు. అదే సమయంలో ఆమె కుడికన్ను అదిరింది. ఆడవాళ్ళకు కుడికన్ను అదిరితే అరిష్టమని అంటారు. ఏదో చెడు జరుగుతుందని అంటారు. కాని అలాంటి మూఢనమ్మకాల మీద మిత్రవిందకు కొంచం కూడా నమ్మకం లేదు.

కాని ఈ రోజు మాత్రం నమ్మక తప్పటం లేదు. పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయి. పైగా లెక్కలేనంత మంది పోలీసులు కూడా కనిపిస్తున్నారు. ఇదంతా దేనికి సాంకేతమో అర్ధంకావటం లేదు. ఇంకో గంట తరువాత విమానం శ్రీనగర్ ఏయిర్ పోర్ట్ లో లాండ్ అయింది. ఫార్మాలిటిస్ ముగించుకుని ఏయిర్ పోర్ట్ నుంచి బయటకు వచ్చింది.

రోడ్డు మీద లేకలేనంత మంది పోలీసులు కనిపించారు. అడుగు అడుక్కి పోలీసులు నిలబడి వచ్చే

పోయే వాళ్ళను గమనిస్తున్నారు. మిత్రవింద బ్యాగ్ భుజం మీద వేసుకుని క్యాబ్ స్టాండ్ వైపు నడిచింది.

వాళ్ళలో ఒకడిని బారముల్లా వస్తావా “అని అడిగింది.

ఆ మాట వినగానే డ్రైవర్ ఉలిక్కిపడ్డాడు. ఆమె వైపు పిచ్చివాడిలా చూశాడు.

“సారీ మేడం నేను రాలేను”అన్నాడు ఖచ్చితంగా.

మిత్రవింద ఆశ్చర్యంగా అతని వైపు చూస్తూ ఇంకో డ్రైవర్ దగ్గరకు వెళ్ళింది. అతను కూడా రానని చెప్పాడు. ఎందుకని అడిగింది మిత్రవింద. కాని అతను జవాబు చెప్పలేదు. ఇలా నాలుగురిని అడిగింది. ఎవరు బారముల్లాకు వస్తామని అనలేదు. అందరు అదేదో కాని పదం అన్నట్టు దూరంగా వెళ్ళిపోయారు. వాళ్ళ ప్రవర్తన మిత్రవిందకు కొంచం కూడా అర్ధంకాలేదు.

అరగంట ప్రయత్నించిన తరువాత ఒక క్యాబ్ వాడు వస్తాననిచెప్పాడు. కాని మాములు రేటు కంటే ఎక్కువ అడిగాడు గత్యంతరం లేకు వెళ్ళి క్యాబ్ లో కూర్చుంది మిత్రవింద. క్యాబ్ వేగంగా హైవే మీద దూసుకుపోతుంది. ప్రతి వంద గజాలకు పోలీస్ పటాలం కనిపించింది. బారముల్లా వైపు వెళుతున్న ప్రతి వాహనాన్ని ఆపుతున్నారు. చెక్ చేస్తున్నారు. అందులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను కూడా ఏవో కొన్ని ప్రశ్నలు వేస్తున్నారు. బాగా నమ్మకం కలిగిన తరువాత విడిచి పెడుతున్నారు.

మిత్రవింద ప్రయాణం చేస్తున్న కారును కూడా వాళ్ళు ఆపారు. ఒకసారి కాదు. మూడుసార్లు ఆపారు. ప్రతిసారి పది నిమిషాలపాటు కారుడ్రైవర్ ను ప్రశ్నలతో తికమకపెట్టారు. ఒకసారి మిత్రవిందను కూడా ప్రశ్నించారు. పూర్తిగా అనుమానం తీరిన తరువాత వెళ్ళనిచ్చారు. ఈ తతంగం అంతా మూడు సార్లు జరిగింది. నాలుగు గంటలలో బారముల్లా చేరవలసింది అయిదుగంటలు పట్టింది. ఆమె ఇంటికి చేరుకునే సరికి సరిగ్గా అయిదుగంటలైంది.

టాక్సి దిగింది మిత్రవింద. డ్రైవర్ కు డబ్బు ఇచ్చి గేటు తెరుచుకుని లోపలికి వెళ్ళింది. ఇల్లు బార్లా తెరిచి ఉంది. అప్పుడే లోపల నుంచి ఒక పోలీస్ ఆఫీసర్ బయటకు వస్తున్నాడు.

“ఎవరు మీరు “మిత్రవిందను మద్యలో ఆపి అడిగాడు.

“నా పేరు మిత్రవింద. ఈ ఇల్లు నాదే”అంది మిత్రవింద.

అతను మాట్లాడకుండ సానుభూతిగా చూశాడు.

"ఏం జరిగింది ఆఫీసర్. మీరందరు మా ఇంట్లో ఎందుకు ఉన్నారు"అడిగింది కంగారుగా మిత్రవింద.

"వెరీ సారీ మేడం. జరగకూడని దారుణం జరిగిపోయింది. మీ వాళ్ళంతా చనిపోయారు"అన్నాడు ఆఫీసర్. తలమీద పిడుగుపడినట్టుగా అదిరిపడింది మిత్రవింద.

"మీరేం మాట్లాడుతున్నారో అర్ధం కావటం లేదు"అంది గట్టిగా మిత్రవింద.

"ఈ రోజు తెల్లవారుజామున కొంతమంది ఉగ్రవాదులు పాకిస్థాన్ భూభాగం నుంచి రహస్యంగా బారముల్లా వచ్చారు. దాదాపు పదిమంది వరకు ఉండవచ్చు. అందరి దగ్గర సబ్ మెషిన్ గన్స్ ఉన్నాయి. టౌన్ లోకి రాగానే విచక్షణరహితంగా కాల్పులు మొదలుపెట్టారు. కనిపించిన వాళ్ళందరిని కాల్చి చంపారు. చిన్న పిల్లలు పెద్దవాళ్ళు. ఆడవాళ్ళు పసివాళ్ళు అని తేడా లేకుండ కనిపించిన వాళ్ళందరిని కుక్కలను కాల్చినట్టు కాల్చి చంపారు. బలవంతంగా ఇళ్ళలోకి వెళ్ళి మరి కాల్చారు. ఆ సమయంలో అందరు నిద్రావస్థలో ఉన్నారు. అందుకే వాళ్ళను ఎదురుకునే అవకాశం కాని వాళ్ళకు దొరకలేదు. కనీసం పారిపోవటానికి కూడా వీలుకలగలేదు. దాదాపు గంటపాటు రక్తపుటేరులు పారించారు. ఈ విషయం ఆలస్యంగా తెలిసిన పోలీసులు స్పాట్ కు వచ్చారు. కాని అప్పటికే జరగవలసిన దారుణం జరిగిపోయింది. ఉగ్రవాదులు తప్పించుకుని మళ్ళి పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్ళిపోయారు. సరిగ్గా లెక్క తేలలేదు. నా ఉద్దేశం ప్రకారం మూడువందల మంది మరణించారు. ఇంకా దర్యాప్తు సాగుతోంది"అని చెప్పి పోలీస్ ఆఫీసర్ వెళ్ళిపోయాడు.


ఒక సునామి అల తాకినట్టుగా కదిలిపోయింది మిత్రవింద. ఆమె చేతిలో ఉన్న బ్యాగ్ అప్రయత్నంగా నేలమీద పడిపోయింది. నిద్రలో నడుస్తున్నదానిలా లోపలికి వెళ్ళింది. హాలులో ఆమె మొదటగా తల్లి శవం దర్శనం ఇచ్చింది. ఆమె గుండెలు రక్తంతో స్నానం చేసినట్టుగా ఉంది. వేసుకున్న బట్టలు పూర్తిగా రక్తంతో తడిసిపోయింది.

మెల్లగా తండ్రి గదిలోకి వెళ్ళింది. ఆయన కూడా తల్లి చనిపోయిన విధంగానే  చనిపోయాడు. పాయింట్ బ్లాంక్ రేంజిలో మిషన్ గన్ తో కాల్చారు. ఆయన బట్టలు కూడా పూర్తిగా రక్తంతో నిండిపోయింది. చివరగా తన గదిలోకి వెళ్ళింది మిత్రవింద.

మంచంమీద నిర్జీవంగా కనిపించింది వసంత సేన. ఆమెను కూడా పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చారు.

ఇక తట్టుకోలేకపోయింది మిత్రవింద. ఆమె నవనాడులు కృంగిపోయాయి. ఇక శక్తిలేనట్టు నీరసంగా నేలమీద కూలిపోయింది. మెల్లగా ఆమె శరీరం పక్కకు ఒరిగిపోయింది. అంతవరకే ఆమెకు తెలుసు.

తరువాత ఏమైందో తెలియదు. పూర్తిగా స్పృహకోల్పోయింది.




ఎంత సేపు అలా పడుకుందో మిత్రవిందకు తెలియదు. తిరిగి ఆమె కళ్ళు తెరిచే సరికి బాగా తెల్లవారి పోయింది. కాంపౌండ్ లో ఏదో హడావిడి కనిపించింది. ముందు ఏదో వాహనం ఆగిన చప్పుడు వినిపించింది. తరువాత బూట్లు టకటక మంటు శబ్దం చేశాయి. ఎవరో లోపలికి వస్తున్నారని ఆమెకు అర్ధమైంది. మెల్లగా శక్తిని కూడదీసుకుని లేచి నిలబడింది. తడబడుతున్న అడుగులతో తలుపు దగ్గరకు వెళ్ళబోయింది.

అప్పుడే లోపలికి వచ్చాడు ఒక పోలీస్ ఆఫీసర్. మిత్రవింద వైపు జాలిగా చూసి అన్నాడు.

“శవాలను పోస్ట్ మార్టం చెయ్యాలి. అన్ని పనులు పూర్తయిన తరువాత శవాలను మీకు అప్పగిస్తాం”అన్నాడు.

అలాగే అని మౌనంగా తలూపింది మిత్రవింద. కనీసం సరే అని చెప్పటానికి కూడా ఆమెకు శక్తి లేదు. అంత నీరసంగా ఉంది.

పోలీస్ ఆఫీసర్ బయటకు చూసి సైగ చేశాడు. బయట ఒక అంబులెన్స్ వ్యాన్ పార్క్ చేసి ఉంది. అందు లోంచి నలుగురు అటెండర్స్ దిగారు. వాళ్ళ దగ్గర రెండు స్ట్రెచర్స్ ఉన్నాయి. ముందు చక్రపాణిని , విశాలాక్షిని తీసుకువెళ్ళారు. తరువాత వసంత సేనను తీసుకు వెళ్ళారు. తరువాత అందరు వెళ్ళిపోయారు. ఒక్క మిత్రవింద మాత్రం ఒంటరిగా మిగిలి పోయింది.

కొన్ని గంటలకు ముందు ఈ ఇల్లు ఎంతో కళకళ లాడింది. సంతోషాలకు ఆనందాలకు పుట్టినిల్లుగా ఉంది. కాని ఇప్పుడు కళా విహీనంగా ఉంది. విచారంతో గూడుకట్టుకున్న స్మశానంలా ఉంది. నిలబడటానికి ఆమెలో పూర్తిగా ఓపిక నశించింది. వెళ్ళి సోఫాలో కూర్చోబోతూ ఏదో ఆలోచన తట్టినట్టు లోపలికి వెళ్ళింది. సెల్ తీసి అబ్బాస్ కు కాల్ చేసింది. రింగ్ పోతుంది కాని అటు వైపు నుంచి రెస్పాన్స్ లేదు.

సెల్ ఆఫ్ చేసి తిరిగి సోఫాలో కూర్చుంది. దాదాపు అరగంట సేపు నిశ్చలంగా కూర్చుంది. తరువాత లేచి ఇంటిని శుభ్రం చేసింది. లైజాల్ తో మొత్తం ఇంటిని కడిగింది. తరువాత పక్కబట్టలు మార్చింది. ఈ తతంగం అంతా ముగిసేసరికి మద్యాహ్నం అయింది. విచిత్రంగా ఆమెకు ఆకలి వెయ్యటం లేదు. నిన్న ఉదయం కొంచం  టిఫిన్ తిని బయలుదేరింది. మద్య దారిలో ఏం తీసుకోలేదు. ఒక కప్పు కాఫీ మాత్రం తాగింది.

ఆ తరువాత జరిగిన దారుణం చూసి సతమతమైంది. రాత్రి పూర్తిగా ఆకలి చచ్చిపోయింది. అలాగే ఖాళీ కడుపుతో స్పృహ తప్పి పడిపోయింది. తరువాత కొన్ని గంటల ముందు స్పృహ వచ్చింది. ఇన్ని గంటలు గడిచిన ఆకలి మాత్రం వెయ్యలేదు. అందుకే భోజనం ఒండు కోలేదు. ఒక కప్పు కాఫీ మాత్రం తాగి సరిపెట్టుకుంది.

శుభ్రంగా స్నానం చేసి బెడ్ రూంలోకి వెళ్ళింది. మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంది. జరిగినదంతా ఒకసారి బేరీజు వేసుకుంది. తన వాళ్ళందరు ఉగ్రవాదుల ఘాతుకానికి బలి అయ్యారు. తను మాత్రం మిగిలి పోయింది. తనతో పాటు ఈ ఇల్లు కూడా ఒంటరిదైపోయింది. ఇంకో నాలుగైదు రోజులలో ఆమెకు పోస్టింగ్ ఆర్డర్స్ వస్తాయి. ఖచ్చితంగా ఇండియాలో మాత్రం పోస్ట్ చెయ్యరు. విదేశాలలో పోస్ట్ చేస్తారు.  అలాంటప్పుడు ఈ ఇల్లు ఉంచుకోనవసరం లేదు. ఆమె ఎలాగు విదేశాలలో ఉంటుంది. ఈ ఇంట్లో ఎవరు ఉండరు. ఖాళీగా ఉంచటం కంటే అమ్మేస్తే మంచిదని మిత్రవిందకు తోస్తుంది.

తాతల కాలం నుంచి ఈ ఇల్లు వారసత్వంగా ఈ ఇల్లు వస్తోంది. అలాంటి ఇంటిని అమ్మటం ఆమెకు కష్టంగానే ఉంది. కాని ఆమె మాత్రం ఏం చెయ్యగలదు. ముందు ఎవరికైన బాగా తెలిసినవాళ్ళకు అద్దెకు ఇవ్వాలని భావించింది. కాని తెలిసి తెలిసి ఎవరు ఈ ప్రాంతానికి రారు. భయంతో హడలిపోతారు. అది ఒక వైపు. ఇంకో వైపు అద్దెకు ఉన్న వాళ్ళు సరిగ్గా బాడుగ చెల్లిస్తారో లేదో తెలియదు. ప్రతిరోజు అది తలుచుకుని టెన్షన్ పడాలి. ఇన్ని బాధలు పడేకంటే ఇంటిని అమ్మటమే మంచిదన్న నిర్ణయానికి వచ్చింది మిత్రవింద.

వెంటనే ఒక పెద్ద అట్టమీద ఇల్లు అమ్మబడును. సంప్రదించండి అని పెద్దపెద్ద అక్షరాలతో రాసింది. కింద తన ఫోన్ నెంబర్ ఇచ్చింది.

రెండు రోజులు గడిచాయి. ఎవరు ఆమెను కాంటాక్ట్ చెయ్యలేదు. మిత్రవిందలో ఉద్వేకం మొదలైంది. ఇల్లు ఎలాగైన వారంరోజులలో అమ్ముడుపోవాలి. లేకపోతే చాల సమస్యలు ఎదురుకోవలసివస్తుంది. ఇంకో నాలుగురోజులలో ఆమెకు పోస్టింగ్ ఆర్డర్స్ వస్తాయి. ఈ లోగా ఇంటికి సంబంధించిన రాతకోతలు

పూర్తికావాలని ఆమె భావిస్తోంది.

ఆ రోజు మధ్యాహ్నం తీరికగా పడుకంది. ఈ మధ్యలో రెండుసార్లు అబ్బాస్ కు కాల్ చేసింది. కాని అతని వైపు నుంచి రెస్పాన్స్ రాలేదు. అప్పుడే తలుపు మీద చప్పుడు వినిపించింది. ఈ సమయంలో ఎవరు వచ్చారా అనుకుంటు ముందు భయపడిపోయింది మిత్రవింద. ఒక వేళ ఉగ్రవాదులు కాదుకదా. ఈఆలోచన రాగానే ఆమె శరీరం సన్నగా జలధరించింది.

మళ్ళీ తలుపుమీద చప్పుడయింది. ఈ సారి గట్టిగా చప్పుడయింది. మెల్లగా సడలిపోతున్న ధైర్యాన్ని కూడదీసుకుని వెళ్ళి తలుపు తీసింది. బయట ఒక మధ్యవయస్కుడు నిలబడిఉన్నాడు. అతని వేషం చూస్తుంటే అచ్చు రాజస్థాన్ మార్వాడిలా ఉన్నాడు. మనిషి చాల ఖరీదుగా హుందాగా ఉన్నాడు.

“నా పేరు అగర్వాల్. ఇల్లు చూడటానికి వచ్చాను”అన్నాడు అతను వచ్చిరాని తెలుగులో.

మిత్రవింద తేలికగా నిటుర్చింది.

“రండి లోపలికి”అంటు మర్యాదగా ఆహ్వానించింది. అతన్ని వెంటపెట్టుకుని ప్రతి గది చూపించింది. అతని వాలకం చూస్తే ఇల్లు నచ్చినట్టుగా ఉంది. ఇల్లు చూసిన తరువాత ఇద్దరు హాలులో కూర్చున్నారు. మిత్రవింద అతనికి టీ ఆఫర్ చేసింది. అతను తాగుతుంటే లోపలికి వెళ్ళింది మిత్రవింద. బీరువాలోంచి ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకువచ్చి అతనికి చూపించింది.

పది నిమిషాలపాటు అగర్వాల్ ఆ డాక్కుమెంట్స్ ను నిశితంగా చూశాడు. తరువాత తృప్తిగా తల పంకించి అన్నాడు.

“ఇల్లు నాకు నచ్చింది. కాగితాలు కూడా సరిగ్గానే ఉన్నాయి. నేను మీకు తెలియకపోవచ్చు. కాని మీ నాన్నగారు చక్రపాణి గారు నాకు బాగా తెలుసు”అన్నాడు అగర్వాల్.

“మా నాన్నగారు మీకు తెలుసా ఎలా”అంది మిత్రవింద.

“ఒకసారి టెండర్ పని మీద మీ నాన్నగారి ఆఫీసుకు వెళ్ళాను. అప్పుడు మీ నాన్నగారు పరిచయం అయ్యారు. ఆయన చాల మంచివాడు. యాభై వేలు లంచం ఇచ్చిన తీసుకోలేదు. సున్నితంగా తిరస్కరించారు. లంచం ఇచ్చి పనులు చేసుకోవటం తప్పని నాకు బుద్ధిచెప్పారు. అంతేకాదు

ఇంకేప్పుడు లంచం ఇవ్వనని నా చేత ప్రమాణం చేయించుకున్నారు. ఆ రోజు నేను ఎప్పటికి మరిచిపోలేను బేటీ. జరిగింది తలుచుకుని చాల బాధపడ్డాను. ఒకసారి ఇక్కడికి వచ్చి నిన్ను ఓదార్చాలని అనుకున్నాను. అప్పుడే నా స్నేహితుడు వచ్చి మీ ఇంటి గురించి చెప్పాడు. అంతకుముందు నాకు ఒక ఇల్లు కావాలని వాడితో చెప్పాను. ఇల్లు కొన్నట్టుగా ఉంటుంది నిన్ను చూసినట్టు ఉంటుందని ఇలా వచ్చాను"అన్నాడు అగర్వాల్.

తన కుటుంబాన్ని గుర్తు చేసే సరికి మిత్రవింద దుఖ్ఖం ఆపుకోలేకపోయింది. సిగ్గు విడిచి గట్టిగా ఏడ్చేసింది. అగర్వాల్ ఇబ్బందిగా చూశాడు.

"సారీ అమ్మాయి. మరిచిపోయిన గాయాన్ని మళ్ళీ కెలికినట్టు ఉన్నాను. ఏం అనుకోకు"అన్నాడు అపాలజటిక్ గా.మిత్రవింద వెంటనే కళ్ళు తుడుచుకుని అయనను చూసి నవ్వింది.

"ఉన్నట్టుండి మీరు నాన్నను గుర్తుచేశారు. తట్టుకోలేకపోయాను. సరే అసలు విషయానికి వస్తాను. ఈ ఇంటిని అమ్మటానికి నేను ఒక రేటు పెట్టుకున్నాను. ఆ రేటు మీరు ఇవ్వగలిగితే మీకు ఇల్లు అమ్మటానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు"అంది మిత్రవింద.

"ఎంత"అడిగాడు అగర్వాల్. మిత్రవింద చెప్పింది.అగర్వాల్ ఇంకేం ఆలోచించకుండ సరే అన్నాడు.

ఒక్కసారిగా సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయింది మిత్రవింద. డీల్ ఇంత తొందరగా పూర్తవుతుంది ఆమె కలలో కూడా అనుకోలేదు. ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు మిత్రవింద. అదే రోజు రాతకోతలు పూర్తిచేసింది. పూర్తి డబ్బు తీసుకుని ఇంటిని అగర్వాల్ పేరు మీద టాన్స్ ఫర్ చేసింది. కాని మిత్రవింద వెంటనే ఇంటిని అగర్వాల్ కు స్వాధీనం చెయ్యలేకపోయింది. ఇంకో వారం రోజులు టైం కావాలని అడిగింది.

అగర్వాల్ కు మిత్రవింద పరిస్థితి తెలుసు. ఆమె ఎందుకు టైం అడిగిందో కూడా తెలుసు. అందుకే సరే అని అన్నాడు. అగర్వాల్ వెళ్ళిపోయిన తరువాత డబ్బును జాగ్రత్తగా బీరువాలో పెట్టి తాళం వేసింది. ఒక సమస్య తీరిపోయింది. ఇంకా పోస్టింగ్ ఆర్డర్స్ రావటమే మిగిలింది. కాని ఈ లోగా ఆమె ఇంకో పని చెయ్యవలసి ఉంది. ఇంటిలో చాల చెత్త సామానులు పేరుకుని ఉన్నాయి. వాటిలో ఆమెకు ఏ మాత్రం ఉపయోగపడని బట్టలు డ్రస్ మెటీరియల్స్ కూడా ఉన్నాయి. వాటిని మూటకట్టి ఏ అనాధ ఆశ్రమానికి అయిన ఇవ్వాలి. కనీసం వాళ్ళకైన అవి ఉపయోగపడతాయి.

ముందు తల్లి తండ్రి బీరువా తెరిచింది. తల్లి చీరలు రెండు మాత్రం తీసుకుంది. మిగతావన్ని నేలమీద కుప్పలా పోసింది. వాటిని మూటకట్టి తన గదిలోకి వచ్చింది. ముందు వసంతసేన బీరువా శుభ్రం చెయ్యటం మొదలుపెట్టింది. కొన్ని చీరలు తీసి నేలమీద పడేసింది. అప్పుడే ఒక కాగితం ఎగిరి నేలమీద పడింది.

ఆసక్తితో తీసి చూసింది. అది వసంత సేన మిత్రవిందకు రాసిన ఉత్తరం. ఆఖరి ఉత్తరం . ఈ ఉత్తరం రాసే సమయానికి మిత్రవింద ఢిల్లీలో ట్రయినింగ్ లో ఉంది. ఆసక్తిగా చదవటం మొదలుపెట్టింది.

అక్కా ఈ ఇలాంటి ఉత్తరం నీకు రాయవలసివస్తుందని నేను కలలో కూడా అనుకోలేదు. కాని రాయక తప్పలేదు. ముందు నీకు కూడా ఈ విషయం చెప్పకూడదనే అనుకున్నాను. కాని నా మనసాక్షి దానికి ఒప్పుకోలేదు. చిన్నతనం నుంచి నేను ఏ విషయం నీ దగ్గర దాచలేదు. అలాగే పెద్దయిన తరువాత కూడా అదే పద్ధతి ఫాలో అయ్యాను. కాని ఈ మద్యకాలంలో ఒక విషయం నీ దగ్గర దాచాను. అది నా ప్రేమ విషయం. నేను ఒక అబ్బాయిని ఇష్టపడ్డాను. అతను కూడా నన్ను ఇష్టపడ్డాడు. అతను నా క్లాస్ మెట్ కాదు. కనీసం నా కాలేజి కూడా కాదు. అతని గురించి నాకు కొంచం కూడా తెలియదు. అనుకోకుండ ఒక రోజు నాకు మాల్ లో పరిచయం అయ్యాడు. ఒక రోజు నేను నా స్నేహితురాలు మాల్ కు వెళ్ళాం. నా స్నేహితురాలు ఏవో కొన్ని డ్రస్ మెటీరియల్ కొనుక్కుంది. డబ్బు ఇవ్వటానికి పర్స్ తెరిస్తే అందులో డబ్బులేదు. డబ్బు ఎలా పోయిందో మాకు తెలియలేదు. తను పర్సులో డబ్బు పెట్టుకునే వచ్చానని నా స్నేహితురాలు చెప్పింది. కాని తీరా మాల్ లో చూస్తే డబ్బు లేదు. మాకేం చెయ్యాలో తోచలేదు. కార్డ్ ద్వార పే చెయ్యాలనుకుంది. కాని ఆ రోజు ఆమె కార్డ్ తీసుకురాలేదు. నా దగ్గర కూడా ఇవ్వటానికి అంత డబ్బులేదు."

"ఏం చెయ్యాలో మాకు తోచలేదు. మాల్ కు వచ్చిన వాళ్ళంతా మా వైపు వింతగా చూస్తున్నారు. చుట్టు ఉన్న సేల్స్ మెన్ కూడా మా వైపు అదోరకంగా చూస్తున్నారు. తల కొట్టేసినట్టు అయింది. అప్పుడే దేవుడు పంపించినట్టు ఒక యువకుడు మా దగ్గరకు వచ్చాడు. అతను చాల అందంగా ఆకర్షణీయంగా ఉన్నాడు. ఖరీదైన బట్టలు వేసుకున్నాడు. మా పరిస్థితి గురించి తెలుసుకున్నాడు. మాకు సహాయం చెయ్యటానికి ఒప్పుకున్నాడు. చెప్పినట్టుగానే బిల్ పే చేశాడు. సమస్య తీరిపోయినందుకు నేను నా స్నేహితురాలు ఎంతో రిలీఫ్ ఫీలయ్యాం."

"ఇద్దరం అతనికి ధ్యాంక్స్ చెప్పాం. తన అడ్రస్సు చెప్పమని అడిగాం. రేపు అతనికి ఇంటికి వచ్చి డబ్బు తిరిగి ఇచ్చేస్తామని చెప్పాం. కాని అతను ఆ విషయాన్ని పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. మా వైపు చూసి నవ్వాడు. ఆ నవ్వు నాకు ఎంతో మనోహరంగా కనిపించింది. చాల కొద్ది మంది మగవాళ్ళు మాత్రమే అంత అందంగా నవ్వగలరు.

ఆ నవ్వుకు నేను పూర్తిగా మెస్మరైజ్ అయిపోయాను. కనీసం తన ఫోన్ నెంబర్ అయిన ఇవ్వమని అడిగాను. ఇచ్చాడు. దాన్ని జాగ్రర్తగా నా సెల్ లో లోడ్ చేసుకున్నాను. తరువాత ముగ్గురం పిచ్చాపాటి మాట్లాడుకుంటు మాల్ లోంచి బయటకు వచ్చాం. కలిసి కాఫీ తాగుదామని అతను ప్రపోజ్ చేశాడు. మేము సరే అన్నాం"అలా అతనితో నాకు మొదటిసారి పరిచయం కలిగింది.

"ఒకరోజు అతనే నాకు కాల్ చేశాడు. సినిమాకు వస్తావా అని అడిగాడు. అంతకు ముందే అతని గురించి ఒక స్థిరమైన అభిప్రాయం ఏర్పరుచుకుని ఉన్నాను. అందుకే ఏ మాత్రం సందేహించకుండ సరే అన్నాను. అది ఒక ఇంగ్లీష్ సినిమా. అందులో కధ కంటే సెక్స్ ఎక్కువగా ఉంది. ఆ సినిమాకు వచ్చిన వాళ్ళంతా యువజంటలు. పైగా సెక్స్ సినిమా కావటంతో హాలంతా పూర్తిగా నిండిపోయింది. ఇద్దరం మూలగా ఉన్న సీటులో కూర్చున్నాం. సెక్స్ దృశ్యాలు చూసి నేను కొంచం స్పందించాను. కాని అమ్మాయిని కనుక ప్రొసిడ్ కాలేకపోయాను. అతనే ముందు ప్రొసిడ్ అవుతాడని అనుకున్నాను. కాని

అతనిలో కొంచం కూడా చలనం కలగలేదు. రాయిలా స్థిరంగా కూర్చున్నాడు."

"అతని ప్రవర్తన చూసి నాకు చాల ఆశ్చర్యం వేసింది. అతని స్థానంలో ఇంకేవరైన ఉంటే ఆ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకునేవారు. కాని అతనిలో కొంచం కూడా స్పందన కలగలేదు. చాల హుందాగా పెద్ద మనిషిలా ప్రవర్తించాడు. ఈ నాటి యువకులు అలా ఉండటం చాల అరుదుగా చూస్తుంటాం. ఈ సంఘటన అతని మీద మరింత గౌరవం పెంచింది. అంతకుముందు అంతో ఇంతో అతని గురించి కొంచం భయం ఉండేది. కాని ఆ సంఘటనతో ఆ భయం పూర్తిగా పోయింది. దానిస్థానంలో అతని మీద విపరీతమైన నమ్మకం ఏర్పడింది."

"ఆ తరువాత ఇద్దరం తరుచు కలుసుకునేవాళ్ళం. ప్రతి సారి వచ్చినప్పుడల్లా కొత్త కారు తీసుకుని వచ్చేవాడు. వాళ్ళకు ఎన్ని కార్లు ఉన్నాయో నాకు తెలియదు. కాని అతను చాల డబ్బున్నవాడని మాత్రం తెలిసింది. నా నమ్మకాన్ని నిజం చేస్తున్నట్టుగా విచ్చలవిడిగా ఖర్చు పెట్టేవాడు. జేబులో ఎప్పుడు రెండువేల రుపాయల నోట్ల కట్టలు కనిపించేవి."

"నా మీద అతనికి ఎలాంటి అభిప్రాయం ఉందో నాకు తెలియదు. నాకు మాత్రం అతని మీద పిచ్చి ప్రేమ కలిగింది. పెళ్ళి చేసుకుంటే అతనినే పెళ్ళిచేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. కాని బయటపడలేదు. ఒక అమ్మాయిగా నాకు బయటపడటం ఇష్టంలేదు. అతనికి కూడా నా మీద అలాంటి అభిప్రాయం ఉంటే అతనే ప్రపోజ్ చేస్తాడు. ఈ లోగా నేను తొందరపడటం మంచిది కాదని తోచింది.
"

"ఆ సమయం రానే వచ్చింది. ఒక రోజు అతను నాకు కాల్ చేశాడు.ఆ సమయంలో నేను కాలేజిలో ఉన్నాను.

"వసు ఈ రోజు కాలేజి అయిన తరువాత ఇంటికి వెళ్ళకు. మెయిన్ గేటు దగ్గర కాచుకో. నేను వచ్చి పికప్ చేసుకుంటాను"అన్నాడు.

"ఎక్కడికి వెళుతున్నాం"ఆశ్చర్యంగా అడిగాను.

"మా ఇంటికి. మా అమ్మ నాన్న నిన్ను చూడాలని తహతహలాడుతున్నారు. అందుకే నిన్ను తీసుకువెళ్ళి పరిచయం చెయ్యాలని అనుకుంటున్నాను. ఈ రోజు మిస్ అయితే ఇంకో నెల వరకు కుదరదు. మా వాళ్ళు సింగపూర్ వెళుతున్నారు. ఆ తరువాత కాని నువ్వు వాళ్ళను కలుసుకోవటం కుదరదు. అందుకే ఈ రోజు మనం ఖచ్చితంగా మా ఇంటికి వెళ్ళితీరాలి"అన్నాడు.

"నాకు సంతోషంతో నోట్లోంచి మాటరాలేదు. ఈ రోజు కోసమే నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఒక రకమైన మత్తు నన్ను ఆవహించింది. ఏదో ట్రాన్స్ లో ఉన్నట్టు సరే అన్నాను.

“బై అంటు లైన్ కట్ చేశాడు అతను.

కాలేజి అయిన తరువాత మెయిన్ గేటు దగ్గర నిలబడ్డాను. సరిగ్గా పదినిమిషాల తరువాత కారు తీసుకుని అతను వచ్చాడు. వెళ్ళి అతని పక్కన డ్రైవింగ్ సీటులో కూర్చున్నాను. కారు వేగంగా అతని ఇంటి వైపు సాగిపోయింది. అరగంటతరువాత కారు అతని బంగళా ముందు ఆగింది.రెండంతస్థుల పెద్ద ఖరీదైన భవనం అది. భవనం ముందు పెద్ద ఇనుపగేటు ఉంది. దాని దగ్గర యూనిఫారమ్ వేసుకున్న గేట్ కీపర్ ఉన్నాడు.”

“కారును చూడగానే గేట్ కీపర్ గేటు బార్లా తెరిచాడు. కారు వేగంగా వెళ్ళి పోర్టికోలో అగింది.

“రా వసూ ఇదే మా ఇల్లు”అన్నాడు అతను చెయ్యి అందిస్తూ.

“నేను ఆ చెయ్యి పట్టుకుని కారులోంచి దిగాను. ఇద్దరం చెట్టాపట్టాలు వేసుకుని లోపలికి వెళ్ళాం.”

“హాలులోకి అడుగుపెడుతూ అప్రయత్నంగా ఆగిపోయాను. లోపల కనిపించిన వైభోగం నన్ను ఒకక్షణం పాటు ఆశ్చర్యానికి గురిచేసింది. హాలులో గోడలకు నిలువెత్తి ఖరీదైన అయిల్ పేయింటింగ్స్ వేలాడుతున్నాయి. ఒక్కొక్కో పెయిటింగ్ ఖరీదు కొన్ని లక్షలు ఉంటుంది. అలాంటివి దాదాపు పది పేయింటింగ్స్ ఉన్నాయి. హాలు మధ్యలో ఉన్న ఫర్నిచర్ కూడా ఎంతో ఖరీదనవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ ఇంట్లో ప్రతి వస్తువు ఆ ఇంట్లో వాళ్ళు ఎంత ధనవంతులో చెప్పకనే చెప్పుతున్నాయి. హాలు కూ కుడిపక్కన మేడమెట్లు కనిపించాయి. హాలు హంగు ఆర్భాటం చూసి నేను వచ్చిన పని పూర్తిగా మరచిపోయాను. వాళ్ళ తల్లి తండ్రిని గురించి అడగటం విస్మరించాను. మేడమెట్లు ఎక్కుతుంటే అప్పుడు ఆ విషయం గుర్తుకువచ్చింది. అదే విషయం అడిగాను.

“అతను నవ్వి అమ్మ నాన్న పైన గదిలో ఉన్నారని చెప్పాడు. నేను నిజమనే నమ్మాను. అప్పుడు కూడా నాకు అతని మీద కొంచం కూడా అనుమానం రాలేదు. అందుకే ధైర్యంతో వెళ్ళాను. పైన పొడుగాటి నడవ కనిపించింది. నడవకు రెండువైపుల వరుసగా గదులు కనిపించాయి. అన్ని గదులు ఒకేలా ఉన్నాయి. చాల ఖరీదుగా ఫైవ్ స్టార్ హొటల్ గదిలా ఉన్నాయి. అతను నన్ను ఒక గదిలోకి తీసుకువెళ్ళాడు. ఆ గది అందం నేను వర్ణించలేను. అంత బాగుంది. “

“మీ అమ్మా నాన్న ఏరి”అన్నాను అనుమానంగా.

అతను చిరునవ్వు నవ్వాడు. నాకు జవాబు చెప్పకుండ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు. మా

పరిచయం అయి చాల రోజులైంది. మేమిద్దరం ఎన్నోసార్లు రాత్రి వేళ ఏకాంతంగా గడిపాం. చుట్టుపక్కల ఎవరులేని ప్రదేశంలో గంటల తరబడి ఉన్నాం. కాని ఎప్పుడు అతను నన్ను ముట్టుకోలేదు. కనీసం తాకనైన లేదు. కాని ఈ రోజు అతనికి ఏమైందో ఏమో అమాంతంగా దగ్గరకు లాక్కున్నాడు. ఈ పరిణామం నాకు ఒక వైపు ఆనందంగానే ఉంది. అయిన లోపల ఏదో అనుమానం నన్ను పీడిస్తోంది. అందుకే బలవంతంగా జరిగాను. అతను ఆశ్చర్యంగా నా వైపు చూశాడు.

"మీ వాళ్ళు నన్ను చూడాలని అన్నావు. కాని వాళ్ళు ఎక్కడ కనిపించటం లేదు "అన్నాను సీరియస్ గా. "ఇప్పుడే వస్తారు. కంగారుపడవద్దు. అనుకోకుండ నాన్నగారి బిజినెస్ అసోసియేట్ వచ్చాడు. ఆయనతో మాట్లాడుతున్నారు. పది నిమిషాలలో వస్తారు. ఈ లోగా నీకు కూల్ డ్రింక్ ఇస్తాను. తాగు "అని గదిలో ఉన్న మిని బార్ దగ్గరకు వెళ్ళాడు. అందులో ఖరీదైన రకరకాల డ్రింక్స్ ఉన్నాయి. వాటిలో కూల్ డ్రింక్స్ కూడా ఉన్నాయి. అందులోంచి ఒక బాటిల్ తీసి ఓపనర్ తో ఓపన్ చేశాడు. తను మాత్రం గ్లాసులో ఒక లార్జ్ పెగ్ విస్కీ పోసుకున్నాడు. అతను తాగుతాడని అప్పటివరకు నాకు తెలియదు."

"ఇదిగో సాఫ్ట్ డ్రింక్"అని నాకు బాటిల్ ఇచ్చాడు.

"తను విస్కీ ఉన్న గ్లాసు అందుకుని చీర్స్ అంటు నా బాటిల్ కు తగిలించాడు.

"నేను ఏ మాత్రం అనుమానించకుండ కూల్ డ్రింక్ తాగాను. ఈ లోగా అతను మొదటి పెగ్ పూర్తిచేశాడు.

రెండు క్షణాలు గడిచాయి. అప్పుడే ఊహించని పరిణామం ఎదురైంది."నా తల గిర్రున తిరగటం మొదలుపెట్టింది. పైగా విపరీతమైన తలనొప్పి. శరీరం అదుపు తప్పినట్టు తూలిపోసాగింది. ఏం జరుగుతుందో నాకు అర్థం కాలేదు. భయంతో అతని వైపు చూశాను. అతను ఎగతాళిగా నవ్వుతున్నాడు. ఒక గొప్ప విజయం సాధించినట్టు నవ్వుతున్నాడు. అంత మత్తులోను నాకు జరిగింది అర్థమైంది. అతని మీద ఎంతో నమ్మకంతో ఇక్కడికి వచ్చాను. కాని అతను నాకు ద్రోహం చేశాడు. నాకు ఇచ్చిన సాఫ్ట్ డ్రింకులో మత్తుమందు కలిపాడు. "

"జరిగింది అర్థమవ్వటంతో నాకు కోపం ఆగలేదు. కోపంగా అతని మీదకు దూసుకుపోయాను. కాని వాడు కొంచం కూడా బెదరలేదు. నన్ను దగ్గరకు రానిచ్చి బలంగా నన్ను వెనక్కి తోశాడు. నేను విసురుగా వెళ్ళి మంచంమీద పడ్డాను. అప్పటికే మత్తు పూర్తిగా నా శరీరాన్ని అక్రమించుకుంది. కళ్ళు మూతలుపడుతున్నాయి. బలవంతంగా కళ్ళు తెరవాలని ప్రయత్నించాను. కాని వీలుకాలేదు. నా కళ్ళు పూర్తిగా మూసుకుపోయాయి. తరువాత ఏమైందో నాకు తెలియదు."

"తిరిగి నేను కళ్ళు తెరిచేసరిగి ఎదురుగా అతను కనిపించాడు. ఆశ్చర్యంగా వాడి శరీరం మీద కొంచం

కూడా బట్టలు లేవు. అప్పుడే పుట్టిన పసిపిల్లవాడిలా ఉన్నాడు. సిగ్గుతో నా తలకిందికి వాలిపోయింది. అప్పుడే నా పరిస్థితి నాకు తెలిసింది. అతనిలాగే నా శరీరం మీద కూడా బట్టలు లేవు. పూర్తిగా నగ్నంగా ఉన్నాను. నేను వేసుకున్న బట్టలు మంచంమీద ఒక మూలగా ఉన్నాయి. "

"జరిగిన దారుణం నాకు పూర్తిగా అర్ధమైంది. ఆ నీచుడు నన్ను నమ్మించి నా గొంతు కోశాడు. నన్ను మానభంగం చేశాడు. నా జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరిని చేశాడు. కోపం బాధ నన్ను కలిసికట్టుగా కుదిపేశాయి. ఒక్కసారిగా ఏడుపు ముంచుకు వచ్చింది. అమాంతం అతని కాళ్ళ మీద పడ్డాను. సిగ్గు విడిచి నన్ను పెళ్ళిచేసుకోమని బ్రతిమాలాను. కాని ఆ నీచుడు నా మాటలు వినిపించుకోలేదు. కనీసం జాలి చూపించలేదు. పైగా పిశాచంలా నవ్వాడు.

"ఈ క్షణం కోసమే ఇన్ని రోజులు ఎదురుచూశాను. ఇప్పుడు నా కోరిక నెరవేరింది. నా పగ చల్లారింది"అన్నాడు నా వైపు అసహ్యంగా చూస్తూ.

అతని మాటలు నాకేం అర్ధం కాలేదు. అయోమయంగా చూశాను. అతను నా ఉద్దేశం గ్రహించినట్టు చిన్నగా నవ్వి మళ్ళీ అన్నాడు.

"అందరి ముందు మీ అక్క మిత్రవింద నన్ను అవమానపరిచింది. నా ప్రేమను ఎగతాళి చేసింది. అడుగుఅడుగున నన్ను కించపరిచింది. ఇంతవరకు ఏ అమ్మాయి నన్ను కాదనలేదు. నా కోరిక తీర్చకుండ ఉండలేదు. కాని మీ అక్క మాత్రం నాకు లొంగలేదు. పైగా నన్ను ప్రిన్స్ పాల్ దగ్గరకు తీసుకువెళ్ళి నిలబెట్టింది. ఆయన నన్ను అనరాని మాటలు అన్నాడు. పదిమంది ముందు నన్ను ఘోరంగా అవమానించాడు. అది తట్టుకోలేకపోయాను. నన్ను ఇంత బాధకు గురిచేసిన మీ అక్కను వదలకూడదని గట్టిగా తీర్మానించుకున్నాను. నాకు దక్కని అందం ఇంకేవరికి దక్కకూడదని భావించాను. అందుకే ఆమె మొహం నాశనం చెయ్యటానికి యాసిడ్ తో కాలేజికి వచ్చాను. కాని అదృష్టవశతు మీ అక్క ఆ రోజు తప్పించుకుంది."

"నా మీద పోలీస్ రిపోర్ట్ ఇస్తుందమో అని భయం వేసింది. అందుకే ఊరువదిలి మా బంధువుల ఇంటికి వెళ్ళాను. అక్కడే చాల రోజులు దాక్కున్నాను. ఇంతవరకు నేను ఎవరికి భయపడలేదు. కాని మొదటిసారిగా భయపడి పిరికివాడిలా ఎక్కడో అనామకుడిలా దాక్కున్నాను. చాల రోజుల తరువాత నా మీద మీ అక్క పోలీస్ కంప్లయింట్ ఇవ్వలేదని తెలిసింది. సంతోషంతో తిరిగి వచ్చాను. కాని నా మనస్సులో పగమాత్రం తగ్గలేదు."

"అందుకే సమయం కోసం కాచుకున్నాను. ఆ సంఘటన సద్దుమణిగిన తరువాత మళ్ళీ ఈ ఊరువచ్చాను. అప్పుడే నాకో ఆలోచన వచ్చింది. మిత్రవిందను ప్రత్యేక్షంగా బాధపెట్టటం కంటే ఆమెను పరోక్షంగా ఇబ్బంది పెట్టటం మంచిదని తోచింది. అందుకే మీ కుటుంబం గురించి రహస్యాంగా తెలుసుకున్నాను. అప్పుడే నాకు ఒక విషయం తెలిసింది. నువ్వంటే మీ అక్కకు చాల ఇష్టం. నీకు ఏదైన జరిగితే తట్టుకోలేదు. అందుకే నిన్ను టార్గట్ చేశాను. మంచివాడిలా నటిస్తూ నీ మనస్సులో స్థానం సంపాదించుకున్నాను. ఆ నమ్మకంతోనే నేను పిలిచిన వెంటనే మా ఇంటికి వచ్చావు. నీకు సాఫ్ట్ డ్రింకులో మత్తుమందు కలిపి ఇచ్చాను. తరువాత నా కోరిక పగ తీర్చుకున్నాను."అన్నాడు.

అతను మరోవరో కాదు అక్కా. నీ క్లాస్ మెట్ రాహుల్.అతని మాటలు విని పూర్తిగా కదిలిపోయాను. నన్ను మోసం చెయ్యవద్దని బ్రతిమాలాను. కాళ్ళమీద పడ్డాను. కాని ఆ రాక్షసుడి మనస్సు కరగలేదు. నిర్దాక్షిణ్యంగా నన్ను తన్ని వెళ్ళిపోయాడు. ఆ రోజు ఎలా ఇంటికి చేరుకున్నానో నాకు అర్ధంకాలేదు. అమ్మ నాన్న మొహం చూడలేకపోయాను. ఆ పవిత్ర దంపతులను చూస్తుంటే నాకు ఎంతో బాధకలిగింది. ధైర్యంగా వాళ్ళ మొహం వైపు చూడలేకపోయాను. నా గురించి వాళ్ళు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నను గొప్పగా చదివించి మంచి సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలని అనుకున్నారు. పైగా బావ కూడా నా మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నాడు. అందుకే నా చదవు బాధ్యత పెళ్ళి బాధ్యత కూడా తనే తీసుకున్నాడు. నువ్వుకూడా నా మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నావు. ఇంతమంది నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నేనే వమ్ముచేశాను. కన్ను మిన్ను తెలుసుకోకుండ ఒక మగవాడికి లొంగిపోయాను. వాడు నన్ను మోసం చేసి లొంగదీసుకోవచ్చు. కాని నేనేందుకు అతన్ని నమ్మి అతన ఇంటికి వెళ్ళాలి. వెళ్ళకుండ ఉంటే ఇంత అనర్ధం జరిగేది కాదు. మన కుటుంబానికి తలవంపులు వచ్చేవి కావు."

"రహస్యాలను ఎవరి దగ్గర అయిన దాచుకోవచ్చు. తల్లి తండ్రుల దగ్గర నుంచి దాచవచ్చు. తోడబుట్టిన వాళ్ళ దగ్గర నుంచి దాచవచ్చు. స్నేహితుల దగ్గర నుంచి కూడా దాచవచ్చు. కాని మనసాక్షి దగ్గర నుంచి దాచలేము. మనం ఒకవేళ తప్పు చేస్తే అది పదేపదే గుర్తుచేస్తుంది. మనం చేసిన తప్పును ఎత్తి చూపిస్తుంది. ప్రతి క్షణం అదిచేసే హెచ్చరికను మనం తట్టుకోలేం. అంతకంటే ఆత్మహత్య చేసుకోవటం మేలు. అదే పని నేను చెయ్యబోతున్నాను. "

"ఈ చేదు నిజం అమ్మ నాన్నకు చెప్పలేను. ఒకవేళ చెప్పిన విని వాళ్ళు తట్టుకోలేరు. సిగ్గుతో చితికిపోతారు. తన చిన్న కూతురికి పెళ్ళి కాకుండానే శోభనం జరిగిందని తెలిసుకుని లోలోపల కుమిలిపోతారు. వాళ్ళ బాధ ను నేను చూడలేను. నువ్వు ట్రయినింగ్ వచ్చిన తరువాత ఆత్మహత్య చేసుకోవాలని ముందు అనుకున్నాను. కాని అన్ని రోజులు కాచుకునే ఓపిక నాకు లేదు. పైగా రోజు అమ్మ నాన్న మొహాలను చూస్తూ నేను మనశాంతితో ఉండలేను. అందుకే నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంటున్నాను.నా చావుకు కారకుడు ఆ రాహుల్. ఇంతకంటే ఇంకేం రాయలేను. ఉంటాను. ఇంకో జన్మలో కూడా నీ చెల్లెలిగా పుట్టాలని   దేవుడిని కోరుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

వసంత సేన"

ఉత్తరం పూర్తిగా చదివిన మిత్రవింద కట్రాయిలా బిగుసుకుపోయింది. ఆమె మెదడు పూర్తిగా స్తంబించిపోయింది. కొన్ని క్షణాలు ఉత్తరం పట్టుకుని అలాగే ఉండిపోయింది. తరువాత తేరుకుని మంచం మీద కూర్చుంది. జరిగింది మొత్తం ఇప్పుడు అర్ధమైంది. ఉగ్రవాదులు దాడిచెయ్యకముందే వసంత సేన నిద్రమాత్రలు మింగి మంచంమీద పడుకుంది. ఆమె చనిపోయిన తరువాత ఉగ్రవాదులు ఇంట్లోకి వచ్చారు. మంచంమీద నిశ్చలంగా ఉన్న వసంత సేనను చూసి నిద్రపోతుందని భావించారు. విచక్షణరహితంగా మిషన్ గన్ తో కాల్పులు జరిపారు.

రాహుల్ ఇంత పని చేస్తాడని మిత్రవింద ఊహించలేదు. ఆ రోజు యాసిడ్ సంఘటన తరువాత మళ్ళీ ఆమెకు రాహుల్ కనిపించలేదు. దాంతో అతను మారిపోయాడని భావించింది. ఇక జన్మలో తన జోలికి రాడని అనుకుంది. కాని అతను తెలివిగా తన చెల్లెలును టార్గట్ చేశాడు. తన అందం డబ్బుతో ఆమెను వశపరుచుకున్నాడు. మంచివాడిగా నటించి ఆమెను మోసం చేశాడు. పరోక్షంగా తన ఉన్న పగను తీర్చుకున్నాడు. తన వల్లే అతను వసంత సేనను మోసం చేశాడు. ఈ విషయం తలుచుకుంటే చేదు మాత్ర మింగినట్టుగా ఉంది ఆమెకు.

చాల సేపు ఆలోచిస్తూ నిశ్చలంగా కూర్చుంది మిత్రవింద. అప్పుడేతలుపు మీద చప్పుడు వినిపించింది. ఈ వేళప్పుడు ఎవరు వచ్చారా అనుకుంటు వెళ్ళి తలుపు తీసింది. గుమ్మం దగ్గర అబ్బాస్ కనిపించాడు.అతని వాలకం బాగా మారిపోయింది. గడ్డం బాగా పెరిగిపోయింది. తైలా సంస్కారం లేక జుట్టు చిందరవందరగా ఉంది. బట్టలు పూర్తిగా నలిగిపోయిఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పది లంకణాలు చేసినవాడిలా ఉన్నాడు.

"నువ్వా అంది మిత్రవింద అస్పష్టంగా.

"అవును మిత్రవింద నేనే"అన్నాడు అబ్బాస్.

"లోపలికి రా"అని పక్కకు తప్పుకుంది మిత్రవింద. అబ్బాస్ లోపలికి రాగానే తలుపు మూసింది. ఇంకా ఆమెచేతిలో వసంత సేన రాసిన ఉత్తరం ఉంది."సారీ మిత్రవింద జరిగిన దారుణం విని చాల బాధపడ్డాను"అన్నాడు అతను."ఇందులో నీ తప్పు ఏముంది. ఉగ్రవాదులు చేసిన పనికి నువ్వు ఎలా బాధ్యుడవుతావు?

"ఇరవైనాలుగు గంటలు రెండు దేశాల మధ్య సమావేశం గురించి మాత్రమే ఆలోచించాను. ఉగ్రవాదులు సమావేశాన్ని భగ్నం చేస్తారేమో అని భయపడ్డాను.అందుకే నా దృష్టి అంతా అక్కడే కేంద్రికరించాను. కాని ఒక్క క్షణం కూడా బారముల్లా గురించి ఆలోచించలేదు.ఆ రెండు రోజులు బారముల్లాలో కొంచం కూడా సెక్యూరిటి లేదు. మా సరిహద్దు దగ్గర కూడా ఎవరు లేరు. అందరు సమావేశం జరిగిన స్థలంలో ఉన్నారు. ఈ విషయం ఉగ్రవాదులు గమనించారు. సరిగ్గా మంచి సమయం చూసి దాడి చేశారు. ఒక రకంగా నీ కుటుంబాన్ని పొగోట్టుకోవటానికి పరోక్షంగా నేనే కారకుడిని. నా అసమర్ధత ముందు చూపు లేకపోవటం వల్ల ఇంత పెద్ద అనర్ధం జరిగింది" అన్నాడు అబ్బాస్.

అబ్బాస్ తన వాళ్ళను గుర్తుచెయ్యగానే పూర్తిగా కదిలిపోయింది మిత్రవింద. పెద్దగా ఏడుస్తూ అతన్ని చుట్టుకుపోయింది.

"ఈ ప్రపంచంలో నువ్వు తప్ప నాకు ఎవరు లేరు. నా ఆత్మీయులంతా నన్ను విడిచి వెళ్ళిపోయారు. మన పెళ్ళి చూడకుండానే అమ్మ నాన్న చనిపోయారు. నా అంత దురదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో ఇంకేవరు ఉండరు"అంది వాపోతూ మిత్రవింద.

అబ్బాస్ అనునయంగా ఆమె భుజం తట్టాడు.

“నీకు ఎవరులేరని ఎందుకుఅనుకుంటున్నావు. నేను ఉన్నాను. మా అమ్మగారు ఉన్నారు. నిన్ను కళ్ళలో పెట్టి చూసుకుంటాం. ఇంకేప్పుడు మా ముందు అలా అనకు”అన్నాడు. మిత్రవింద ఇంకేం మాట్లాడలేదు. అతని స్పర్శను అనుభవిస్తూ కొంచం సేపు కళ్ళు మూసుకుంది. అబ్బాస్ కూడా ఏం మాట్లాడలేదు. ఇద్దరు ఒకరి స్పర్శను ఒకరు అనుభవిస్తూ అలౌకికమైన ఆనందంలో ఉండిపోయారు. ముందుగా మిత్రవింద తేరుకుంది. మెల్లగా అతనికి దూరంగా జరిగింది.ఏదో మాట్లాడబోయాడు అబ్బాస్. అప్పుడే అతని చూపులు ఆమె చేతిలో ఉన్న కాగితం మీద పడింది.“ఏమిటా కాగితం “అడిగాడు అబ్బాస్.మిత్రవింద జవాబు చెప్పకుండ మౌనంగా కాగితాన్ని అందించింది.వసంత సేన రాసిన ఉత్తరాన్ని పూర్తిగా చదివాడు అబ్బాస్. అతని మొహం గంభీరంగా మారిపోయింది.

“రాహుల్ అంటే ఈ రోజు నీ మీద యాసిడ్ తో దాడిచెయ్యటానికి ప్రయత్నించినవాడు కదూ”అన్నాడు.

“అవును వాడే. నా మీద కోపంతో నా చెల్లెలును పాడుచేశాడు. ఆమె ఆత్మహత్యకు కారకుడయ్యాడు”అంది మిత్రవింద నిర్లిప్తంగా.


వెంటనే ఏం మాట్లాడలేదు అబ్బాస్. ఏదో ఆలోచిస్తున్నట్టుగా ఉండిపోయాడు.

“ఏమిటి ఆలోచిస్తున్నావు అబ్బాస్? అడిగింది మిత్రవింద.

“ఏం లేదు. రాహుల్ అడ్రస్సు తెలుసా”ఉన్నట్టుండి అడిగాడు అబ్బాస్.

“తెలుసు. ఎందుకు అడుగుతున్నావు” అడిగింది ఆశ్చర్యంగా మిత్రవింద.

“ఏంలేదు ఊరికే తెలుసుకుందామని”చెప్పు రాహుల్ ఎక్కడుంటాడు.? మిత్రవింద రాహుల్ ఇంటి అడ్రస్సు చెప్పింది. దాని బాగా గుర్తుపెట్టుకున్నాడు అబ్బాస్.




గంట తరువాత అబ్బాస్ మిత్రవింద ఇంట్లోంచి బయటపడ్డాడు. చుట్టు చూశాడు. అంతా నిశబ్దంగా ఉంది. ఎవరు బయట కనిపించ లేదు. ఉగ్రవాదుల దాడి తరువాత బారముల్లాలో జనం తిరిగటం తగ్గించేశారు. ఎంతో పని ఉంటే కాని ఎవరు బయటకు రావటం లేదు. కొంత మంది భయంతో ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. కొన్ని రోజులకు ముందు జరిగిన సంఘటన నుంచి ఇంకా జనం పూర్తిగా కోలుకోలేదు. జరిగిన దారుణం విని పాకిస్థాన్ ప్రభుత్వం కూడా నిర్ఘాంత పోయింది. ఈ పరిణామం వాళ్ళు ఎంత మాత్రం ఊహించలేదు. చివరి క్షణంలో ఉగ్రవాదులు ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని ఎవరు ఊహించ లేదు. అసలు బారముల్లాను టార్గెట్ చేస్తారని ఎవరు అనుకోలేదు. ఆ దాడిలో దాదాపు మూడు వందల మంది చనిపోయారు. ఇంకా చాల గాయపడ్డారు. వాళ్ళంతా హాస్పటల్ ల చికిత్స తీసుకుంటున్నారు.

ప్రపంచ దేశాలన్ని జరిగిన దారుణం విని చాల బాధపడ్డాయి. తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశాయి. పాకిస్థాన్ కూడా తన విచారాన్ని వ్యక్తం చేసింది. అంతేకాదు జహీర్ అబ్బాస్ బారముల్లా పంపించింది. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూసి రిపోర్ట్ చెయ్యమని చెప్పింది. అందుకే తన సిబ్బందితో బారముల్లా వచ్చాడు. ఈ సారు అతను చుట్టు తిరిగి రాలేదు. బార్డర్ క్రాస్ చేసి వచ్చాడు. అది ప్రభుత్వ అనుమతితో.

దారిలో చాల మందిని కలుసుకున్నాడు. జరిగిన సంఘటన గురించి అడిగాడు. వాళ్ళు చెప్పిన మాటలను నోట్ చేసుకున్నాడు. అదంతా ఒక రిపోర్ట్ గా తయారు చేశాడు. ఎలాగు ఇంత దూరం వచ్చాడు మిత్రవిందను కూడా కలుసుకున్నాడు. జరిగిన దాడిలో ఆమె కూడా తన వాళ్ళను పోగొట్టుకుంది. అది తెలిసి చాల బాధపడ్డాడు అబ్బాస్. కాని అంతకంటే వసంత సేన విషయం తెలుసుకుని ఇంకా రియాక్ట్ అయ్యాడు.

రాహుల్ ఆమెను మోసం చేశాడని తెలుసుకుని తట్టుకోలేకపోయాడు. అలాంటి నీచుడిని ఉరికే వదలకూడదు. తగిన శిక్ష వెయ్యాలి. లేకపోతే ఇంకో అమ్మాయి జీవితాన్ని నాశనం చేస్తాడు. ఫలాన నేరం ఖచ్చితంగా నేరస్థుడు చేశాడని రుఢీగా తెలిసినప్పుడు శిక్ష వెంటనే అక్కడికి అక్కడే వెయ్యాలి. అప్పుడే ప్రజలకు భయం వేస్తుంది. ఎవరు నేరం చెయ్యటానికి సాహసించరు. ఈ విధానాన్ని అబ్బాస్ పూర్తిగా నమ్ముతాడు. అందుకే పనిగట్టుకుని అబ్బాస్ దగ్గరకు వెళుతున్నాడు. భారత ప్రభుత్వం కాని చట్టం కాని అతనికి శిక్ష వెయ్యదు. వెయ్యలేదు. కారణం అతని తండ్రికి రాజకీయంగా గొప్ప పలుకుబడి ఉంది. పోలీసు డిపార్ట్ మెంట్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ పరిస్థితిలో వసంత సేనకు న్యాయం జరగదు. కోర్టులు కాని అధికారులు కాని రాహుల్ దరిదాపులకు వెళ్ళరు. అందుకే ఆ శిక్ష ఏదో తనే వెయ్యాలని అనుకున్నాడు అబ్బాస్. మిలిట్రిలో పెద్ద నేరం చేసినవాడికి ఒకటే శిక్ష. ఫైరింగ్ స్క్వాడ్ తో కాల్పించి చంపటం. ఇప్పుడే అదే చెయ్యబోతున్నాడు అబ్బాస్. కాకపోతే ఒక్కటే తేడా. ఇక్కడ ఫైరింగ్ స్క్వాడ్ లేదు. అబ్బాస్ మాత్రం ఉన్నాడు. అతనే ఫైరింగ్ స్క్వాడ్.

పావుగంట తరువాత రాహుల్ ఇంటికి చేరుకున్నాడు అబ్బాస్. మెయిన్ గేటు దగ్గర వాచ్ మెన్ కూర్చుని ఉన్నాడు. సిగరెట్ తాగుతూ సెల్ లో ఏదో బూతు విడియో చూస్తున్నాడు. తన దగ్గరకు వస్తున్న అబ్బాస్ ను అతను కొంచం కూడా గమనించలేదు. దీక్షగా విడియోను చూస్తూ అదో లోకంలో విహరిస్తున్నాడు.

"రాహుల్ ఉన్నాడా" అడిగాడు అబ్బాస్.

ఉన్నట్టుండి ఎవరిదో గొంతు వినిపించటంతో ఉలిక్కిపడ్డాడు వాచ్ మెన్. ఎవరా అన్నట్టు మెల్లగా తలఎత్తి చూశాడు. ఎదురుగా పూర్తి మిలిట్రి యూనిఫారమ్ లో అబ్బాస్ కనిపించాడు. ఆ యూనిఫారమ్ లో ఏదో తేడా కనిపించింది వాచ్ మెన్ కు. అయిన అతను ఏం మాట్లాడలేదు. సెల్ ఆఫ్ చేసి మర్యాదగా లేచి నిలబడ్డాడు.

"రాహుల్ ఉన్నాడా" మళ్ళీ అడిగాడు అబ్బాస్.

"ఉన్నారు సార్. తన గదిలో పడుకన్నాడు" అన్నాడు వాచ్ మెన్. పిలుచుకుని రమ్మంటరా.?

"అవసరం లేదు. నేనే వెళ్ళి కలుస్తాను" అని చెప్పి లోపలికి నడిచాడు అబ్బాస్. వాచ్ మెన్ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాడు. ఇంతకు ముందు అతను అబ్బాస్ ను ఎప్పుడు చూడలేదు. అతను మిలిట్రి అధికారి అని యూనిఫారమ్ బట్టి తెలుస్తోంది. కాని అబ్బాస్ వేసుకున్న యునిఫారమ్ కొంచం విచిత్రంగా కనిపించింది వాచ్ మెన్ కు. అయిన అతనికి కొంచం కూడా అనుమానం రాలేదు. అబ్బాస్ నడకలో ఠీవి దర్జా వాచ్ మెన్ ను పూర్తిగా మెస్మరైజ్ చేశాయి.

హాలులో కుడి వైపు పైకి వెళ్ళటానికి మెట్లు కనిపించాయి. అబ్బాస్ మెట్లు ఎక్కి పైకి చేరుకున్నాడు.

పాతకాలం లాగా పొడుగాటి నడవ కనిపించింది. నడవకు రెండు వైపుల వరుసగా గదులు ఉన్నాయి. ఎడం వైపు గది లోంచి పెద్దగా ఇంగ్లీష్ సంగీతం వినిపిస్తోంది. తరువాత దబ్ దబ్ మంటు చప్పుడు వినిపించింది. బహుశా అదే రాహుల్ గది అయిఉంటుంది. మెల్లగా ఆ   గది లోకి అడుగుపెట్టాడు అబ్బాస్. అతను ఊహించింది నిజమే. అది రాహుల్ గది.   లోపల పెద్ద పిచ్ లో ఇంగ్లీష్ సంగీతం వినిపిస్తోంది. దానికి అనుగుణంగా మంచంమీద నిలబడి నాట్యం చేస్తున్నాడు రాహుల్. చెప్పాపెట్టకుండ లోపలికి వచ్చిన అబ్బాస్ ను చూసి అప్రయత్నంగా డాన్స్ చెయ్యటం ఆపేశాడు.

"ఎవరు నువ్వు. ఇక్కడికి ఎందుకు వచ్చావు"అడిగాడు రాహుల్.

అతని గొంతులో కొంచం కూడా మర్యాద గౌరవం లేదు. ఇంటికి వచ్చిన వాళ్ళను ఎలా పలకరించాలో కూడా తెలియదు. నరనరాన్న డబ్బుతో జీర్ణించుకుపోయిన అహంకారం కనిపిస్తుంది.

"నా పేరు అబ్బాస్. సంగీతం సౌండ్ తగ్గిస్తే నేను వచ్చిన పని చెప్తాను"అన్నాడు అబ్బాస్.

రాహుల్ వెళ్ళి టేప్ రికార్డర్ వాల్యుమ్ తగ్గించాడు.

"నేను వసంత సేన మామయ్యను"అన్నాడు అబ్బాస్.

ఆ మాటలు వినగానే కొంచం కూడా భయపడలేదు రాహుల్. పైగా నిర్లక్ష్యంగా చూసి అన్నాడు.

"నా ఉద్దేశం ఆమెకు అప్పుడే చెప్పాను. అయిన ఇంకోసారి చెప్పుతున్నాను. నేను ఆమెను పెళ్ళిచేసుకోను. ఆమె అక్క మీద పగ తీర్చుకోవటానికే ఆమెతో స్నేహం చేశాను. ప్రేమించినట్టు నటించాను. మంచి వాడిలా నాటకం ఆడాను. నా కోరిక తీరంది. ఇక ఆమెతో నాకు పనిలేదు. ఈ విషయం వసంతకు ఆ రోజే చెప్పాను. మళ్ళి నువ్వు రావటంలో అర్ధంలేదు"అంటు ఏకవచన ప్రయోగం చేశాడు.

ఆ విషయం అబ్బాస్ గ్రహించాడు.

"నువ్వు చేసిన మోసం భరించలేక తను నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యచేసుకుంది.ఒక రకంగా ఆమె చావుకు పరోక్షంగా నువ్వే కారకుడివి. నువ్వు చాల పెద్ద తప్పుచేశావు. దానికి నీకు ఖచ్చితంగా శిక్షపడి తీరాలి"అన్నాడు అబ్బాస్.

"శిక్ష ఎవరు వేస్తారు. ఈ పోలీసులా లేక కోర్టులా. ఇద్దరి వల్ల కాదు. నా వెనుక కొండంత మా నాన్నగారు ఉన్నారు. అయనకు తెలియకుండ పోలీసులు మా ఇంటి చుట్టు పక్కల కూడా రారు. ఇక కోర్టుల

సంగతి. ఆ కోర్టులలో పనిచేసే జడ్జిలు అందరు మాకు తెలుసు. అయిన పోలీసులు కేసు ఫైలుచేస్తే కాని కేసు కోర్టుకురాదు. కాని పోలీసులు కేసు ఫైలు చెయ్యరు. కేసు కోర్టు కు రాదు. నాకు శిక్షపడదు. అలాంటప్పుడు నాకు శిక్ష వేసేది ఎవరు"అన్నాడు రాహుల్ ఎగతాళిగా. అతని కళ్ళు అల్లరిగా నవ్వుతున్నాయి. తనని ఎవరు ఏం చెయ్యలేరన్న ధీమా అహంకారం అతని కళ్ళలో కనిపిస్తోంది.

"వాళ్ళు ఎవరు నీకు శిక్ష వెయ్యకపోవచ్చు. కాని నేను వేస్తాను"అంటు మెరుపు వేగంతో తన సర్వీస్ తుపాకి తీశాడు అబ్బాస్. దాన్ని సూటిగా అబ్బాస్ వైపు గురిపెట్టాడు.

రాహుల్ షాక్ తగిలినట్టు చూశాడు. అబ్బాస్ ఇంత సాహసం చేస్తాడని అతను అనుకోలేదు. లేకపోతే అతనితో సామ్యరసంగా మాట్లాడి బయటకు పంపించేవాడు.

"చాల పెద్ద తప్పు చేశావు. ఒక అమాయకురాలు అయిన అమ్మాయిని మోసం చేశావు. ఆమె జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరిని చేశావు. నీలాంటి వాడు బతికి ఉండటానికి వీలులేదు. లేకపోతే వసంత సేన లాంటి ఇంకో అమ్మాయిని నాశనం చేస్తావు. ఆ అవకాశం నీకు ఇవ్వను. గుడ్ బై "అంటు ట్రిగ్గర్ నొక్కాడు.

తుపాకి రెండు సార్లు పేలింది. మొదటి గుండు రాహుల్ చాతిలో దిగబడింది. రెండో గుండు అతని గొంతులోంచి దూసుకుపోయింది. రాహుల్ అరవలేదు. కనీసం మూల్గలేదు. చాపచుట్టలా నేలమీద పడిపోయాడు. క్షణంలో అతని ప్రాణం గాలిలో కలిసిపోయింది.

అబ్బాస్ తుపాకిని జేబులో పెట్టుకున్నాడు. రాహుల్ శవం వైపు నిర్లిప్తంగా చూసి గదిలోంచి బయటకు నడిచాడు.

పాకిస్థాన్ ఇస్లామాబాద్

ఇండియన్ ఎంబసి లైట్ల వెలుగులో దేదిప్యమానంగా వెలిగిపోతుంది. ఇండియన్ అంబాసిడర్ ఆయన భార్య మెయిన్ గేటు దగ్గర నిలబడి ఉన్నారు. లోపలికి వస్తున్న ఆహుతులను సాధరంగా లోపలికి ఆహ్వానిస్తున్నారు. వాళ్ళకు కొంచం దూరంలో మిత్రవింద నిలబడిఉంది. ఆమె కళ్ళు ఆత్రంగా అబ్బాస్ కోసం చూస్తున్నాయి.

రెండు రోజులకు ముందు ఇస్లామాబాద్ చేరుకుంది మిత్రవింద. బయలుదేరేముందు అబ్బాస్ కు కాల్ చేసింది. తను ఏ ఫ్లైట్ లో వస్తుందో ఏ సమయంలో బయలుదేరుతుందో అంతా వివరంగా చెప్పింది. తనని రిసివ్ చేసుకోవటానికి ఏయిర్ పోర్ట్ కు ఖచ్చితంగా రమ్మని చెప్పింది. సరే అన్నాడు అబ్బాస్. అనుకున్నటుగానే షెడ్యుల్ టైం ప్రకారం విమానం ఇస్లామాబాద్ చేరుకుంది. మిత్రవింద ఆత్రంగా

అబ్బాస్ కోసం చూసింది.

కాని అతను ఎక్కడ కనబడలేదు. ఒకవేళ ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుని ఉండవచ్చని భావించింది. అందుకే మరికొంత సేపు కాచుకుంది. కాని అప్పటికి అబ్బాస్ జాడలేదు. గత్యంతరంలేక అతనికి కాల్ చేసింది. రింగ్ పోతుంది కాని అతని వైపు రెస్పాన్స్ లేదు. ఒకసారి కాదు చాల సార్లు ట్రై చేసింది. కాని ఫలితం మాత్రం శూన్యం.

ఇక గత్యంతరం లేక ఒంటరిగా ఎంబసికి బయలుదేరింది మిత్రవింద. ఎంబసి చేరుకుని అంబాసిడర్ ను కలుసుకుంది. తన అపాయింట్ మెంట్ ఆర్డర్ చూపించింది. అదే రోజు డ్యూటిలో జాయిన్ అయింది. ఆమెలాగే అంబాసిడర్ కూడా ఇస్లామాబాద్ లో కొత్తగా చార్జ్ తీసుకుంటున్నాడు. ఆ శుభసందర్భం పురస్కరించుకుని ఆయన ఒక పార్టీ ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఆ పార్టీకి మిలిట్రి అధికారులతో పాటు రక్షణమంత్రిని కూడా అహ్వానించారు. ఎవరెవరిని పిలువాలో మిత్రవింద స్వయంగా లిస్ట్ తయారుచేసింది. అందులో అబ్బాస్ పేరు కూడా చేర్చింది.

ఆమె చేర్చకపోయిన అతను తప్పకుండ వచ్చేవాడు. భారత్ తో సమావేశం అయిన తరువాత ప్రభుత్వం అతన్ని రక్షణమంత్రికి సెక్యురిటి చీఫ్ గా నియమించింది. అంబాసిడర్ రక్షణమంత్రిని పిలిచాడు. అతనికి సెక్యురిటిగా వ్యవహరిస్తున్న జహీర్ అబ్బాస్ కూడా తప్పకుండ వస్తాడు. రావాలి. పార్టీకి కావల్సిన ఏర్పాట్లు కూడా మిత్రవింద స్వయంగా చేసింది. అన్ని అనుకున్నట్టుగానే పూర్తయ్యాయి. పార్టీ మొదలైంది. అహుతులు ఒక్కొక్కరే వస్తున్నారు. వాళ్ళను చిరునవ్వుతో లోపలికి ఆహ్వానిస్తున్నారు అంబాసిడర్ దంపతులు. దూరంగా నిల్చున్న మిత్రవింద అహుతులను లోపలికి ఎలా వెళ్ళాలో డైరక్ట్ చేస్తోంది. పైకి చిరునవ్వు నవ్వుతూ ఎంతో చలాకిగా ఉంది మిత్రవింద. కాని లోపల మాత్రం బాధతో రగిలిపోతుంది. ఆ రోజు బారముల్లాకు వచ్చి ఆమెను ఓదార్చాడు అబ్బాస్. తరువాత వెళ్ళిపోయాడు. ఆ తరువాత అతని వైపు నుంచి ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదు. మిత్రవింద స్వయంగా కాల్ చేసి తన అపాయింట్ మెంట్ సంగతి చెప్పింది.

“నువ్వేం కంగారుపడకుండ బయలుదేరు. ఇస్లామాబాద్ ఏయిర్ పోర్ట్ లో నిన్ను రిసివ్ చేసుకుంటాను”అని అబ్బాస్ ఖచ్చితంగాచెప్పాడు. ఆ మాటలను నమ్మింది మిత్రవింద. దాంతో ఆమె భయం ఆందోళన పూర్తిగా పోయింది.

కాని చెప్పినట్టు అబ్బాస్ ఏయిర్ పోర్ట్ కు రాలేదు. అంతేకాదు ఆమెను ఫోన్ లో కూడా కాంటాక్ట్ చెయ్యలేదు. మిత్రవింద కాల్ చేసిన రెస్పాన్స్ లేదు. చెప్పినట్టుగా అబ్బాస్ ఏయిర్ పోర్ట్ కు రాలేదు. ఫోన్ చేసిన రెస్పాన్స్ ఇవ్వలేదు. దాంతో కొంచం ఆందోళన చెందింది మిత్రవింద.

ఆహుతులంతా దాదాపు వచ్చేశారు. కాని ఇంకా రక్షణమంత్రి రాలేదు. ఆయన కోసం ఎదురుచూస్తున్నారు ఇండియన్ అంబాసిడర్ దంపతులు.

మిత్రవింద మాత్రం ఉద్వేకంతో ఊగిపోతుంది. ఇంకా అబ్బాస్ రాకపోవటంతో ఆమె ఆందోళన ఇంకా ఎక్కువైంది. ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తే మెయిన్ గేటు దగ్గర కలకలం వినిపించింది. అంబాసిడర్ దంపతులు హడావిడిగా గేటు దగ్గరకు వెళ్ళారు. వాళ్ళ వెనుక మిత్రవింద వెళ్ళింది.

మెయిన్ గేటు దగ్గర ఒక పెద్ద విదేశీ కారు ఆగింది. దానిమీద పాకిస్తాన్ రక్షణ సంస్థ గుర్తు ఉంది. అదే పాకిస్తాన్ రక్షణమంత్రి కారు. ముందు కారులోంచి జహీర్ అబ్బాస్ దిగాడు. అలవాటు ప్రకారం చుట్టూ ఒక సారి చూశాడు. తరువాత కారు తలుపులు తెరిచాడు. అందులోంచి రక్షణమంత్రి దిగాడు.

అంబాసిడర్ దంపతులు ఆయనకు ఎదురు వెళ్ళారు. సాధరంగా లోపలికి ఆహ్వానించాడరు. రక్షణమంత్రి ముందు అబ్బాస్ ఉండటం మిత్రవింద గమనించింది. ఆమె శరీరం సంతోషంతో ఊగిపోయింది. అంతవరకు ఆమెను ఆవహించిన ఉద్వేకం టెన్షన్ పోయింది. శరీరం దూదిపింజలా గాలిలో ఎగురుతున్న అనుభూతి కలిగింది ఆమెకు.

మిత్రవింద ఆత్రంగా అబ్బాస్ వైపు చూసింది. అతను ఆమె వైపు చూడలేదు. రక్షణమంత్రిని గమనిస్తూ ముందుకు దారితీస్తున్నాడు. తన వైపు చూస్తాడని మిత్రవింద ఎంతో ఆశపడింది. కాని అబ్బాస్ ఆమెను ఒక్కసారి కూడా చూడలేదు. ఆమె ఉన్నా లేనట్టుగానే ప్రవర్తించాడు. అవమానంతో రగిలిపోయింది మిత్రవింద. అతికష్టంమీద తన కోపాన్ని అణుచుకుని మొహంమీద నవ్వు పులుముకుంది.

అందరు విశాలమైన మీటింగ్ హాలులోకి వచ్చారు. హాలులో రెండు వైపుల పొడుగాటి టేబుల్స్ అమర్చారు. వాటిమీద ఖరీదైన హాట్ డ్రింక్స్ అమర్చారు. ఇంకో వైపు అలాంటి టేబుల్ మీద సాఫ్ట్ డ్రింక్స్ ఏర్పాటుచేశారు. జ్యూక్ బాక్స్ లోంచి సన్నగా విదేశీ సంగీతం వినిపిస్తోంది. రక్షణమంత్రి రావటంతో పార్టీ మొదలైంది. తెల్లడ్రస్సు వేసుకున్న స్టీవర్డ్స్ అందరికి డ్రింకులు సర్వ్ చేస్తున్నారు. రక్షణమంత్రి విస్కీ సిప్ చేస్తూ అంబాసిడర్ దంపతులతో మాట్లాడుతున్నాడు. అంబాసిడర్ వేసిన జోక్ కు పగలబడి నవ్వుతున్నాడు. అబ్బాస్ కూడా దూరంగా నిలబడిఉన్నాడు. అతని చుట్టు కొంతమంది అధికారులు ఉన్నారు. వాళ్ళంతా ఏదో విషయం గురించి మాట్లాడుకుంటున్నారు.

ఒక్క మిత్రవింద మాత్రమే ఒంటరిగా నిలబడి ఉంది. ఆమె చేతిలో సాఫ్ట్ డ్రింక్ ఉంది. అది తాగుతూ మాటిమాటికి అబ్బాస్ వైపు చూస్తుంది. కనీసం ఒక్కసారి అయిన తన వైపు చూస్తాడని ఆమె ఆశపడుతోంది. కాని అబ్బాస్ మాత్రం ఆమెను గమనించటం లేదు. రెండు నిమిషాలు గడిచాయి. అబ్బాస్ ఏదో పని ఉన్నట్టు ఒక స్టీవర్డ్ ను పిలిచాడు. చిన్న కాగితం మీద ఏదో రాసి అతనికి ఇచ్చాడు. తరువాత అతన్ని దగ్గరకు పిలిచి చెవిలో ఏదో చెప్పాడు. స్టీవర్డ్ అలాగే అనితలూపి అవతలకు వెళ్ళిపోయాడు.

ఈ విషయం మిత్రవింద గమనించలేదు. అప్పుడే అంబాసిడర్ దంపతులు ఆమె ఉన్న వైపు వచ్చారు. దాంతో ఆమె అబ్బాస్ మీద నుంచి తనచూపు మరల్చుకుంది.

అయిదు నిమిషాలు గడిచాయి. అందరు తాగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. అప్పుడే ఒక స్టీవర్డ్ మిత్రవింద దగ్గరకు వచ్చాడు. విస్కీ గ్లాసు ఇవ్వబోతూ ట్రే మీద ఉన్న ఒక చిన్న కాగితాన్ని ఆమెకు ఇచ్చాడు. మిత్రవింద ఆశ్చర్యంగా చూసింది. ఏదో అడగబోయింది. కాని స్టీవర్డ్ ఆమెకు అవకాశం

ఇవ్వలేదు. ఏదో పని ఉన్నట్టు హడావిడిగా దూరంగా వెళ్ళిపోయాడు.

ఒకవైపు ఆశ్చర్యపోతునే చీటి తీసి చూసింది. అందులో రెండు వాక్యాలు మాత్రం రాసి ఉంది.


"ఎంబసి వెనుకవైపు ఉన్న వేపచెట్టుదగ్గరకు రా. నీకోసం కాచుకుని ఉంటాను"అంతే అంతకుమించి ఆ చీటిలో ఏం లేదు. అది అబ్బాస్ రాసిందని ఆమెకు అర్ధమైంది. చీటిచేత్తోపట్టుకుని అటు ఇటు చూసింది. ఎవరు ప్రత్యేకంగా ఆమెను గమనించటం లేదు. అందరు ఎవరి పనిలో వాళ్ళు ఉన్నారు.

చీటి తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళింది మిత్రవింద. మొహం కడుక్కుని చీటిని ముక్కుముక్కలుగా చింపి ఫ్లష్ అవుట్ చేసింది. తరువాత బాత్‌రూంలోంచి బయటపడింది. ఎందుకైన మంచిదని చుట్టు చూసింది. ఎవరు కనిపించలేదు. హాలులోకి వచ్చి అబ్బాస్ కోసం చూసింది. అతను అక్కడ లేడు. బహుశా చెట్టు దగ్గరకు వెళ్ళి ఉంటాడని గ్రహించింది మిత్రవింద.

మెయిన్ హాలులోంచి కుడివైపుకు తిరిగింది. వందగజాలు నడిచిన తరువాత ఆమె భవనం వెనుక వైపు చేరుకుంది. అక్కడ ఒక పెద్ద వేపచెట్టు కనిపించింది. అక్కడ ఆమెకోసం ఎదురుచూస్తూ అబ్బాస్ కనిపించాడు.

సుడిగాలిలా దూసుకుపోయి అతన్ని చుట్టుకుపోయింది మిత్రవింద. అబ్బాస్ అప్యాయంగా ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ముడురోజుల తరువాత అబ్బాస్ కనిపించటంతో ఆమెలో విపరీతమైన ఎమోషన్ కలిగింది. గట్టిగా ఏడ్చేసింది.

అబ్బాస్ ఓదార్చలేదు. కనీసం ఒక్క మాట కూడా అనలేదు. కొన్ని సమయంలో మాటల కంటే మౌనమే గొప్ప ఓదార్పును ఇస్తుంది. అందుకే ఆమె తలనిమురుతూ మౌనంగా ఉండిపోయాడు.




అయిదు నిమిషాల పాటు ఇద్దరు అదే భంగీమలో ఉండిపోయారు. ముందుగా మిత్రవింద తేరుకుంది. సిగ్గు పడుతూ దూరంగా తప్పుకుంది.

“నీ బాధ నాకు అర్ధమైంది మిత్రవింద. ఏయిర్ పోర్ట్ రాకపోవటానికి చాల బలమైన కారణం ఉంది”అన్నాడు అపాలజటిక్ గా.

“అంత అర్జంట్ పని ఏమొచ్చింది”అడిగింది కళ్ళు తుడుచుకుంటు మిత్రవింద.

“మీ ఎంబసి స్టాఫ్ లిస్ట్ మా దగ్గరకు వచ్చింది. అందులో కొత్తగా రిక్రూట్ అయిన వాళ్ళ పేర్లు మాత్రం ఉన్నాయి. వాళ్ళలో నీ పేరు కూడా ఉంది. మీ గురించి పూర్తిగా ఎన్క్వైరీ చెయ్యమని మాకు ఆర్డర్స్ వచ్చాయి. ఇలా జరగటం మాములే కనుక నేను పెద్దగా ఆశ్చర్యపోలేదు. మాకు తెలిసిన పద్ధతిలో మీ గురించి చెక్ చేశాం.మీ బ్యాక్ గ్రౌండ్ మీ కుటుంబం గురించి అంతా ఆరా తీశాం. ముఖ్యంగా మీకు ఇంతకు ముందు ఎప్పుడైన క్రిమినల్ రికార్డ్ ఉందేమో కూడా చూశాం. అందరి రికార్డ్ క్లీన్ గా ఉంది. ఆ పనిలో బిజీగా ఉండటం వల్ల నువ్వు వస్తున్న విషయం పూర్తిగా మరిచిపోయాను. కొంచం కూడా గుర్తులేదు. ఆ పని పూర్తయ్యే సరికి రాత్రి పన్నెండు దాటింది. అప్పుడు నీ విషయం అప్రయత్నంగా గుర్తుకు వచ్చింది. వెంటనే కాల్ చేసి క్షమాపణ కోరాలని అనుకున్నాను. కాని ఎందుకులే అని మానుకున్నాను. ఆ రోజు మరో అఫీషియల్ పని తల మీద పడింది. అందుకే ఈ రెండు మూడు రోజులు నీతో టచ్ లో లేకపోయాను”అన్నాడు.

“ఎన్ని సార్లు కాల్ చేసిన నువ్వు రెస్పాండ్ కాలేదు. దాంతో నాకు చాల భయం వేసింది. ఈ ప్రపంచంలో నాకంటు ఎవరు లేరు. అమ్మ నాన్న చెల్లీ అందరు నన్ను విడిచివెళ్ళిపోయారు. ఈ ప్రపంచంలో నా కుంటు ఉన్నది నువ్వే. నీ మీద నమ్మకంతోనే నా దేశం విడిచి ఈ దేశం వచ్చాను. దాదాపు రెండు రోజులనుంచి నీతో మాట్లాడాలని ప్రయత్నించాను. కాని వీలుకాలేదు. కనీసం పార్టీలో అయిన

పలకరిస్తావని భావించాను. కాని కనీసం నువ్వు నా వైపు చూడనుకూడా లేదు. పలకరింపుగా నవ్వలేదు. నీ ప్రవర్తన నాకు అనుమానం కలిగించింది. నా వాళ్ళలాగే నువ్వు కూడా నన్ను విడిచి వెళ్ళిపోతున్నావని ఒక పిచ్చి భయం కలిగింది. అందుకే ఇలా ప్రవర్తించాను. ఏం అనుకోకు"అంది మిత్రవింద.

అబ్బాస్ మాట్లాడలేదు. మిత్రవింద వైపు కళ్ళార్పకుండ చూశాడు.

"ఏమిటి అలా చూస్తున్నావు. ఎప్పుడు చూడనట్టుగా"అంది మిత్రవింద.

"సరిహద్దు ఫెన్సింగ్ దాటివచ్చిన మిత్రవింద ఇప్పుడు నా ఎదురుగా ఉన్న మిత్రవింద ఒక్కరేనా అని అనుమానం కలుగుతోంది"అన్నాడు అబ్బాస్.

"నీకు అంతా నవ్వులాటగా ఉంటుంది. నా పరిస్థితిలో నువ్వు ఉంటే తెలిసేది"అంది భారంగా మిత్రవింద.

అబ్బాస్ ఆమె చేతిని తన చేతులలోకి తీసుకున్నాడు.

"నీ పరిస్థితి నేను అర్థంచేసుకోగలను. అందుకే బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను. ఇంకో కొత్త సిమ్ తీసుకున్నాను. ఆ నెంబర్ ఇస్తాను. నాతో మాట్లాడాలని అనుకుంటే ఆ నెంబర్ కు కాల్ చెయ్యి. ఈ క్షణం నుంచి నా పాత నెంబర్ కు కాల్ చెయ్యకు."

"ఎందుకు?

"ఏ సమయంలో ఏం జరుగుతుందో చెప్పలేము. పైగా అది నా అఫీషియల్ కాంటాక్ట్ నెంబర్. ఒక్కొక్కొసారి మా అధికారులు మా ఫోన్ చెక్ చేస్తారు. అందులో ఉన్న నెంబర్స్ ను నోట్ చేసుకుంటారు. సమయం వచ్చినప్పుడు వాటిని చెక్ చేస్తారు. ఎక్కడ నుంచి ఆ నెంబర్ వచ్చింది, ఎవరు చేశారు మొదలైన వివరాలు తెలుసుకుంటారు. ఈ విషయం నాకు నిన్ననే తెలిసింది. అందుకే వెంటనే ఇంకో సిమ్ తీసుకున్నాను. ఇంతకు ముందు నువ్వు చేసిన కాల్స్ అని ఫోన్ లోంచి డిలీట్ చేసేశాను. ప్రస్తుతానికి ఏం ప్రమాధం లేదు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేము. ఆ లోగా మన పెళ్ళయిపోతుంది. ఆ తరువాత వాళ్ళు అనుమానించిన లాభం ఉండదు"అన్నాడు.

"మనం పెళ్ళెప్పుడు చేసుకుందా"అంది మిత్రవింద.

"ఇంకా కొన్ని రోజులు ఆగాలి."

"ఎందుకు ఆగాలి. ఇప్పుడు మనకు ఏ సమస్యలు లేవుగా."

"సమస్యలు లేకపోవచ్చు. కాని పరిస్థితులు బాగా లేవు."

"ఏమిటా పరిస్థితులు."

"కొన్ని రోజులకు ముందే మన రెండు దేశాల మధ్య చారిత్రాత్మక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో కొన్ని విషయాల మీద రెండు దేశాలు సంతకాలు కూడా చేశాయి. సమావేశం ముగిసిన అదే రోజున ఉగ్రవాదులు బారముల్లా మీద దాడిచేశారు. కొన్ని వందలమందిని పొట్టనపెట్టుకున్నారు. రక్తపుటేరులు పారించారు. ఈ దారుణమైన సంఘటనను ఇంకా రెండు దేశాలు పూర్తిగా మరిచిపోలేదు. ముఖ్యంగా భారత్ ఈ విషయాన్ని చాల సీరియస్ గా తీసుకుంది. ఆరునూరైన ఇంత దారుణం చేసిన ఉగ్రవాదులను పట్టుకోవటానికి ప్రయత్నిస్తోంది. వాళ్ళు ఎప్పుడో భారత్ సరిహద్దులు దాటి మా దేశంలోకి వచ్చేశారు. ఇప్పుడు వాళ్ళను పట్టుకునే బాధ్యత మా మీద పడింది. ముఖ్యంగా నా మీద

పడింది. వాళ్ళ ఆచూకి గురించి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను. వాళ్ళు దొరికేంతవరకు భారత్ ఊరుకోదు. మా మీద వత్తిడి తెస్తునే ఉంటుంది.ఈ పరిస్థితిలో మనం పెళ్ళిచేసుకుంటే సమస్య ఇంకా తీవ్రతరమవుతుంది. ఒకవేళ రిజిస్ట్రార్ అఫీసులో చేసుకున్న ఈ సంగతి బయటపడుతుంది. దాన్ని మీడియా పెద్దగా హైలెట్ చేస్తుంది. ఉన్నది లేనిది ఊహించుకుని ఇష్టంవచ్చినట్టు రాస్తుంది. అందుకు మీ ప్రభుత్వం కూడా తోడవుతుంది. "

"దాంతో మా దేశం మీద ఇంకా వత్తిడి ఎక్కువుతుంది. ముఖ్యంగా నా మీద ఎక్కువవుతుంది. పైగా మీ ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి నా మీద కంటే నీ మీదే ఎక్కువ అనుమానం ఉంటుంది. నువ్వు మాములుగా పొలిటికల్ అటాచివి కావని అనుమానిస్తుంది. ఆ ఉద్యోగం అడ్డం పెట్టుకుని భారత్ ఏజంటువని మా దేశం నిన్ను భావిస్తుంది. ఒకసారి అనుమానం అంటు రాకూడదు. వస్తే చాల ఇబ్బందులు కలుగుతాయి. మొదటగా నిన్ను అరెస్ట్ చేసి జైలులో పెడుతుంది. నువ్వు ఏజంటా కాదా అని తెలుసుకోవటానికి చిత్రహింసలు పెడుతుంది. ఆ టార్చర్ ఎలా ఉంటుందో నాకు బాగా తెలుసు. మనిషైన వాడు ఆ చిత్రహింసలను భరించలేడు. అంతకంటే ఆత్మహత్య చేసుకోవటం నయం అనుకుంటాడు. నీకు ఆ పరిస్థితి రాకూడదు. అందుకే కొంచం ఆగమని చెప్పుతున్నాను."

"ఇంకా ఎన్ని రోజులు ఆగాలి" అంది మెల్లగా మిత్రవింద.

ఆమె మొహంలో కళ పూర్తిగా ఇంకిపోయింది.

"అంతగా భయపడకు మిత్రవింద. పరిస్థితులు ఎప్పుడు ఒకేలా ఉండవు. త్వరలోనే ఆ ఉగ్రవాదులను నేను పట్టుకుంటాను. అప్పుడు అన్ని సమస్యలు తీరిపోతాయి. ముఖ్యంగా మీ దేశానికి మా దేశం మీద ఉన్న అనుమానం పూర్తిగా తొలగిపోతుంది. మళ్ళి మన రెండుదేశాలు స్నేహంగా ఉంటాయి. ముఖ్యంగా ఒకరి మీద ఒకరికి పూర్తి నమ్మకం కలుగుతుంది. అప్పుడు మన పెళ్ళిజరిగితే ఎవరికి ఆక్షేపణ ఉండదు. అందుకే కొంచం ఓపికతో కొన్ని రోజులు ఆగమంటున్నాను. నన్ను అర్ధంచేసుకుంటావని అనుకుంటున్నాను"అన్నాడు అబ్బాస్.

మిత్రవింద ఏం మాట్లాడకుండ మౌనంగా ఉండిపోయింది. ఏదో ఆలోచిస్తున్నట్టు కళ్ళు మూసుకుంది. ఆమె మనస్సులో ఎలాంటి బడబాగ్నులు రగులుతున్నాయో అబ్బాస్ ఊహించగలడు. ఆమె ఒక అమ్మాయి. వెనుక ముందు ఎవరు లేని అమ్మాయి. ఉద్యోగం మీద మక్కువతో దేశం కాని దేశం వచ్చింది. ఆమెకు ఒక అబ్బాస్ మాత్రమే ఈ దేశంలో తెలుసు. అతను తప్ప చుట్టాలు కాని బంధువులుకాని, స్నేహితులు కాని, ఎవరు లేరు. అబ్బాస్ ను పూర్తిగా నమ్మకుని ఇంత దూరం వచ్చింది. ఇప్పుడు అతను పెళ్ళి వాయిదా వేస్తున్నాడు. అందుకే కొంచం కలవరపడుతుంది.

రెండు క్షణాలపాటు ఎవరు మాట్లాడలేదు. వాళ్ళ మద్య పూర్తిగా నిశబ్దం అలుముకుంది. పైన చెట్టుమీద పక్షులు కిలకిలమంటు చప్పుడు చేస్తున్నాయి. సన్నగా గాలి వీస్తోంది.

"సరే అబ్బాస్ నువ్వు చెప్పినట్టుగానే చేద్దాం. ఇంకా కొన్ని రోజులు ఆగుదాం"అంది మిత్రవింద నవ్వుతూ. ఆ నవ్వు మాములు నవ్వులా లేదు. తెచ్చిపెట్టుకున్నట్టుగా ఉంది. ఆ విషయం అబ్బాస్ గ్రహించాడు.

"నీ ఆందోళన నేను అర్ధంచేసుకోగలను. నా పరిస్థితి కూడా నువ్వు గమనించాలి. నేను మాములు సివిలియన్ అయితే నిన్ను లేవదీసుకుపోయి పెళ్ళిచేసుకునేవాడిని. కాని నేను ఒక మిలిట్రి అధికారిని. నువ్వు ఇండియన్ ఎంబసిలో పనిచేస్తున్న పొలిటికల్ అటాచివి. అందుకే ఇన్ని జాగ్రత్తలు తీసుకోవలసివచ్చింది."అన్నాడు.

నిజమే అన్నట్టుగా తలూపింది మిత్రవింద.

అబ్బాస్ చేతి గడియారం చూసుకున్నాడు.

"మిత్రవింద నేను బయలుదేరుతున్నాను. ఇదిగో నా కొత్త నెంబర్. వీలుచూసుకుని కాల్ చేస్తూ ఉండు. ఇప్పటికి సెలవు. నా కోసం మంత్‌రిగారు చూస్తుఉంటారు. నేను వెళ్తాను. నువ్వు వెంటనే బయలుదేరకు. రెండు క్షణాలు ఆగి తరువాత బయలుదేరు. అప్పుడే ఎవరికి అనుమానం రాదు"అన్నాడు అబ్బాస్.

ఆ తరువాత అబ్బాస్ వెళ్ళిపోయాడు. వెళ్ళేముందు ఆమెకు తన కొత్త నెంబర్ ఇచ్చాడు. దాన్ని తన సెల్ లో లోడ్ చేసుకుంది మిత్రవింద. ఇప్పుడు ఆమె మనస్సు ప్రశాంతంగాఉంది. అంతవరకు కలవరపెడుతున్న సమస్యకు ఆమెకు జవాబు దొరికింది. అబ్బాస్ కలిసి మాట్లాడింది. దాంతో అంతవరకు అలుముకున్న అనుమానాలన్ని పటాపంచలైయ్యాయి.

రెండు క్షణాల తరువాత బయలుదేరింది మిత్రవింద. ఆమె హాలులో కి వెళ్ళేసరికి పార్టీ తారస్థాయిని అందుకుంది. అందరు తాగుతూ తూలుతూ ఎంజాయ్ చేస్తున్నారు. దానికి తగినట్టు జ్యూక్ బాక్స్ లోంచి సంగీతం పెద్దగా వినిపిస్తోంది. అబ్బాస్ కోసం చూసింది మిత్రవింద. అతను రక్షణమంత్‌రి వెనుక నిలబడిఉన్నాడు. ఇండియన్ అంబాసిడర్ ఆయన సతీమణి ఇద్దరు రక్షణమంత్‌రితో పిచ్చాపాటిలో పడ్డారు.

రాత్‌రి పదకొండువరకు పార్టీ జరిగింది. ఆ రాత్‌రి ప్రశాంతంగా నిద్రపోయింది మిత్రవింద.

"పాకిస్థాన్ రాజకీయాల గురించి మీకేం తెలుసు మిస్ మిత్రవింద"అడిగాడు నవ్వుతూ ఇండియన్ అంబాసిడర్.

సమయం పదిగంటలు కావస్తోంది. స్టాఫ్ అంతా ఎవరి పనిలో వాళ్ళు బిజీగా ఉన్నారు. మిత్రవింద కూడా ఒక ముఖ్యమైన ఫైలు తీసి చూస్తోంది. అప్పుడే అటెండర్ వచ్చి అంబాసిడర్ గారు పిలుస్తున్నారని చెప్పాడు. ఆయన ఎందుకు పిలుస్తున్నాడో చూచాయిగా ఊహించింది మిత్రవింద. దానికి సిద్ధంగానే ఉంది. తను తయారుచేసుకున్న నోట్స్ తీసుకుని చాంబర్స్ లోకి వెళ్ళింది.

"కూర్చోండి మేడం"మర్యాదగా అన్నాడు అంబాసిడర్.

పుస్తకం టేబుల్ మీద పెట్టి కూర్చుంది మిత్రవింద.

ఉపోద్ఘాతం లేకుండ అంబాసిడర్ పాకిస్థాన్ రాజకీయాల గురించి అడిగాడు. ఆయనకు జవాబు చెప్పటానికి సిద్ధంగానే ఉంది మిత్రవింద. పాకిస్థాన్ లో అడుగుపెట్టిన వెంటనే తన పని మొదలుపెట్టింది. అక్కడ దొరికే ఇంగ్లీష్ న్యూస్ పేపర్స్ అన్ని సంపాదించుకుంది. వాటిని పూర్తిగా చదివి ఆకళింపుచేసుకుంది. నెట్ లో పాకిస్థాన్ అసలు పరిస్థితి గురించి తెలుసుకుంది. అందులో ఉన్న విషయాలు కూడా ఆమెకు చాల ఉపయోగపడ్డాయి. వాటిని పేపర్ ద్వార సంపాదించిన వార్తలను క్రోడికరించుకుని ఒక రిపోర్ట్ తయారుచేసుకుని సిద్ధం చేసుకుంది. ఇది ఎప్పటికైన ఉపయోగపడుతుందని ఆమె నమ్మకం. ఆమె ఊహించినట్టుగానే అంబాసిడర్ ఆ విషయం గురంచి అడిగాడు.

"పాకిస్థాన్ రాజకీయాల గురించి ప్రత్యేకంగా చెప్పటానికి ఏంలేదు. ఇంచుమించి మన దేశంలో లాగే ఇక్కడ కూడా ఉంది. పేరుకు ప్రజాస్వామ్య దేశం కాని ఇక్కడ అధికారమంతా మిలిట్‌రి అధికారులది. వాళ్ళు ఏం నిర్ణయం తీసుకున్న దాన్ని పాటించితీరాలి. అది మంచిదైన చెడ్డదైన ఒప్పుకుని తీరాలి. ఎవరు నోరెత్తటానికి వీలులేదు. పేరుకు మాత్రమే ప్రధానమంత్‌రి. కాని నిర్ణయాలు తీసుకునేది మాత్రం మిలిట్‌రి అధికారులది. "

“దీనికి ముఖ్య కారణం దిలావర్ దాదా అతని పార్టీ. అంతకుముందు ఎన్నికలలో దిలావర్ దాదా పార్టీ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసింది. చదువుకున్న యువతి యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పింది. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని వాగ్దానం చేసింది. స్త్రీలకు ప్రతి ఏరియాలో ప్రాతినిధ్యం కల్పిస్తామని గట్టిగా చెప్పింది. అన్నిటికంటే ముఖ్యంగా ఆదివాసలకు లెక్కలేనన్ని వాగ్దానాలు చేసింది. కాని దిలావర్ దాదా ఒక్క వాగ్ధానం నెరవేర్చలేదు.

“ప్రజలు అయిదుసంవత్సరాలు ఓపికగా కాచుకున్నారు. కాని ఏం ఫలితం కనిపించలేదు. ఈ సారి ఎన్నికలు జరిగినప్పుడు అతనికి ఆ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలని తీర్మానించుకున్నారు ప్రజలు. వాళ్ళకు తోడుగా ప్రతిపక్షం కూడా నిలబడింది. ఈ విషయం తెలుసుకున్న దిలావర్ దాదా చాల కంగారుపడ్డాడు. ఈ సారి ఎన్నికలలో తను తప్పకుండ ఓడిపోతానని అతనికి భయం పట్టుకుంది. అందుకే ఒక అద్భుతమైన పధకం ఆలోచించాడు.

రహస్యంగా అతను మిలిటర్రి అధికారులను సంప్రదించాడు. ఎన్నికల ప్రచారంలో తనకు సహాయం చెయ్యాలని కోరాడు. దానికి ప్రతిఫలంగా వాళ్ళకు తగిన ప్రాధాన్యత ఇస్తానని వాగ్దానం చేశాడు. వాళ్ళు దానికి సరే అన్నాడు. గత సంవత్సరం పాకిస్తాన్ లో మళ్ళీ ఎన్నికలు జరిగాయి. ఈ సారి మిలిటర్రి అధికారులు ప్రచారంలో పాల్గొన్నారు. దిలావర్ దాదాకు ఓటువేసి గెలిపించాలని గట్టిగా చెప్పారు. అలా చెయ్యకపోతే అందరి అంతు చూస్తామని బెదిరించారు. పోలీసులు బెదిరిస్తే ఆశ్చర్యపోనవసరం లేదు. కాని దేశాన్ని కాపాడుతున్న మిలిటర్రి అధికారులు బెదిరిస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో వాళ్ళకు అర్ధంకాలేదు. మిలిటర్రి వాళ్ళతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో వాళ్ళకు తెలుసు. అందుకే అందరు దిలావర్ దాదా పార్టీకి మళ్ళీ ఓటు వేశారు. దాంతో అతను అతని పార్టీ మళ్ళీ గెలిపించింది. ఇటివల జరిగిన ఎన్నికలలో కూడా దిలావర్ దాదా పార్టీ ఎన్నో వాగ్దానాలు చేశారు. ఇది చేస్తాం అది చేస్తాం అని నమ్మబలికారు. కాని ఒక్క పని కూడా చెయ్యలేదు. దానికి ఇంకో కారణం మిలిటర్రి అధికారులు. దిలావర్ దాదా అధికారంలోకి రావటంతోనే మిలిటర్రి అధికారులు ప్రభుత్వాన్ని ఖబ్జా చేశారు.”

“పేరుకు మాత్రమే పాకిస్తాన్ లో ప్రజాస్వామ్యం ఉంది. కాని అధికారం ప్రజలు ఎన్నుకున్న నాయకుల చేతులలో ఎంతమాత్రం లేదు. మిలిటర్రి అధికారుల చేతులలో ఉంది. వాళ్ళు ఏం చెపితే అది చెయ్యాలి. ఏ నిర్ణయం తీసుకున్నా వాళ్ళే తీసుకోవాలి. దేశప్రధాన మంత్రి అయిన దిలావర్ దాదా కాని సహచరలు కాని అడ్డుచెప్పటానికి వీలులేదు. నోరు మూసుకుని చెప్పిన చోట సంతకం చెయ్యాలి. లేక పోతే ఏం జరుగుతుందో దిలావర్ దాదాకు తెలుసు. అంతకుముందు ఎన్నోసార్లు పాకిస్తాన్ మిలిటర్రి ప్రభుత్వాన్ని కూలదోసింది. అధికారాన్ని తమ హస్తగతం చేసుకుంది. అడ్డు చెప్పినవాళ్ళను జైలులో పెట్టింది. ఈ విషయం దిలావర్ కు తెలుసు. అయిన అతను మిలిటర్రిల సహాయం కోరాడు. వాళ్ళు తనకు సహకరిస్తారని భావించాడు. కాని మిలిటర్రి అధికారులు తమ బుద్ధి చాటుకున్నారు. తమ అధికారదాహాన్ని బహిర్గతం చేసుకున్నారు. దాంతో దిలావర్ దాదా వాళ్ళ చేతుల్లో పావు అయిపోయాడు. వాళ్ళు ఎటు కదిపితే అటు కదులుతున్నాడు. ఏం చెప్పితే అది చేస్తున్నాడు. తన కంటు సొంతంగా ఏ నిర్ణయం తీసుకోలేడు. ఒకవేళ తీసుకున్న దాని ఆమోదం కోసం మిలిటర్రి అధికారులను సంప్రదించాలి. వాళ్ళు అతని నిర్ణయాన్ని ఒప్పుకోవచ్చు. ఒప్పుకోకపోవచ్చు. అది అధికారుల మూడ్ మీద ఆధారపడి ఉంటుంది.”

“ప్రజలు తాము రెండోసారి మోసపోయామని గ్రహించారు. వాగ్దానం చేసిన ఒక్క సంక్షేమ కార్యక్రమం కూడా అమలుకాలేదు. నిరుద్యోగం కొండలా పేరిపోయింది. దేశంలో నేరాలు హత్యలు మానభంగాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై పోయింది. ఏ క్షణంలో ఏం జరుగుతందో ఎవరికి అర్ధంకావటంలేదు. ప్రతి క్షణం ప్రజలు బిక్కుబిక్కుమంటు బతుకుతున్నారు. ఈ అరాచాకాన్ని కొంతమంది చదువుకున్న యువకులు సహించలేకపోయారు. వాళ్ళంతా ఒక కూటమిగా ఏర్పాడ్డారు. రోడ్డు మీద దర్నాలు చేస్తూ ప్రభుత్వాన్ని విమర్శించసాగారు. మరికొంత మంది

రాస్తోరోకోలు చేశారు. మరి కొంతమంది అధికారులను గెరావ్ చేశారు. ఏం చేసిన ఏది చేసిన అంతా శాంతియుతంగా చేశారు. అందుకే ప్రభుత్వం కాని అధికారులు కాని వాళ్ళను పట్టించుకోలేదు. వాళ్ళందరిని పిచ్చివాళ్ళ కింద జమకట్టింది.


"ఎన్ని రోజులు ఆందోళన చేసిన ప్రభుత్వం వాళ్ళను పట్టించుకోలేదు. కనీసం పిలిచి మాట్లాడలేదు. దాంతో వాళ్ళు కోపంతో రెచ్చిపోయారు. శాంతియుతంగా ఏం చేసిన ప్రభుత్వం పట్టించుకోదని వాళ్ళకు అర్థమైంది. అందుకే హింసను ఆశ్రయించారు. మొదటిసారిగా ఒక రాజకీయనాయకుడి మీద దాడిచేశారు. అతను దిలావర్ ప్రభుత్వంలో ఒక మంత్రి. ఆ రోజు మంత్రి సిటికి పక్కనే ఉన్న ఊరిలో తన సెక్యురిటితో సమావేశానికి వెళ్ళాడు. సమావేశం తరువాత తిరిగివస్తుంటే అకస్తాతుగా కొంత మంది అతని కాన్వాయ్ మీద దాడిచేశారు. ఆ దాడిలో   సెక్యురిటితో పాటు మంత్రి కూడా చనిపోయాడు. మరికొంతమందికి తీవ్రంగా గాయాలయ్యాయి."

"ఊహించని ఈ సంఘటన చూసి ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వెంటనే పోలీసులను రంగంలోకి దింపింది. ఆ తరువాత విప్లవకారులు అని పిలువబడే వీళ్ళు మరికొన్ని దాడులు చేశారు. కాని ఏది చేసిన చాల పకడ్బందిగా ఒక ప్లాన్ ప్రకారం చేసేవాళ్ళు. చిన్న క్లూ కాని ఆధారం కాని విడిచిపెట్టేవాళ్ళుకారు. దాంతో వీళ్ళను పట్టుకోవటం ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారిపోయింది. ఇలా తరుచు ప్రభుత్వ అధికారుల మీద మంత్రులమీద దాడిచేస్తూ రక్తపాతం సృష్టిస్తున్నారు. దాంతో సామాన్యప్రజలు రోడ్డు మీద తిరగటానికి విపరీతంగా భయపడిపోతున్నారు. ఏ క్షణంలో ఎక్కడ బాంబు పేలుతుందో అని ఆందోళనపడుతున్నారు. చీమచిటుక్కుమన్నా భయపడుతున్నారు. పోలీసులు రక్షణసంస్థలు విప్లవకారులను పట్టుకోవటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కాని ఏం లాభం లేకుండ పోతుంది. విప్లవకారులు ఎక్కడ ఉన్నారో ఎక్కడ దాక్కున్నారో ఎవరికి తెలియదు. సమయం వచ్చినప్పుడు ప్రత్యేక్షమవుతారు. పనిపూర్తిచేసుకుని మెరుపులా మాయమై పోతున్నారు´"

"ప్రస్తుతం పాక్ ప్రభుత్వానికి వీళ్ళు పెద్ద తలనొప్పిగా తయారయ్యారు" అని ముగించింది మిత్రవింద.

"ఎక్సలెంట్ మిస్ మిత్రవింద. చాల చక్కగా చెప్పారు. మీరు ఇక్కడికి వచ్చి కొద్దిరోజులే అయింది. అయిన పాకిస్థాన్ రాజకీయాలగురించి ఈ దేశపరిస్థితుల గురించి చక్కగా అవగాహన చేసుకున్నారు. మీరు తెలుసుకున్న విషయాలను ఒక రిపోర్ట్ గా తయారుచెయ్యండి.దాన్ని నా టేబుల్ మీద పెట్టండి. నేను సంతకం చేసిన తరువాత దాన్ని డిప్లమెటిక్ పౌచ్ లో ప్రధానమంత్రి ఆఫీసుకు పంపించండి. ఈ పని వెంటనే జరగాలి"అన్నాడు అంబాసిడర్.

అలాగే అని తలూపింది. తరువాత అంబాసిడర్ చాంబర్స్ నుంచి బయటకు వచ్చింది. తన చాంబర్స్ లోకి వెళ్ళి అంబాసిడర్ చెప్పినట్టు చేసింది. తను తెలుసుకున్న విషయాలను ఒక రిపోర్ట్ గా తయారుచేసి దాని అంబాసిడర్ టేబుల్ ముందు పెట్టింది. ఆయన వెంటనే దాని మీద సంతకం చేశాడు. ఆ కాగితాలను జాగ్రర్తగా ఒక కవరులో పెట్టి సీల్ చేసింది. తరువాత ఆ కవరును డిప్లమెటిక్ పౌచ్ లో పెట్టి అదే రోజు ఇండియా పంపించింది.




ఆ రోజు ఆదివారం. మిత్రవిందకు సెలవు. సాధారణంగా ఆదివారం రోజు స్టాఫ్ అందరు తన కుటుంబాలతో సైట్ సీయింగ్ కు వెళ్ళిపోతారు. ఉదయం వెళ్ళి సాయంత్రం ఆరుగుంటలకు తిరిగివస్తారు. ఈ తతంగం ప్రతి ఆదివారం జరుగుతుంది. ఎంబసిలో చాల మంది బయటకు వెళతారు. ఇద్దరు తప్ప. వాళ్ళలో ఒకరు మిత్రవింద. ఆమె ఎక్కడికి వెళ్ళదు. వచ్చిన కొత్తలో పనిగట్టుకుని అన్ని ప్రదేశాలు చూసింది. ఇక చూడటానికి ఆమెకు ఏం కనిపించలేదు. అందుకే తన క్వార్టర్స్ లోనే ఉండిపోతుంది.

"టైం పాస్ కావటానికి పుస్తకాలు చదువుతుంది. కొంచం సేపు టీవి చూస్తుంది. తరువాత హాయిగా పడుకుంటుంది. ఆమెకు బయటకు వెళ్ళి ఎంజాయ్ చెయ్యాలనే ఆసక్తి కాని కోరిక కాని లేవు.

ఇకపోతే రెండవ వ్యక్తి పేరు రాజేష్. అతను ఎంబసిలో క్రిప్టాలజిస్ట్. క్రిప్టాలజిస్ట్ అంటే కోడ్ లో ఉన్న సమాచారాన్ని డీకోడ్ చెయ్యటం. డిఫెన్స్ డిపార్ట్ మెంట్ లో క్రిప్టాలజిస్ట్ కు ఎంతో ప్రాధాన్యత ఉంది. అలాగే ఎంబసిలో కూడా. ఒక్కోక్కోసారి ఎంబసికి ముఖ్యమైన రహస్య సమాచారం వస్తుంది. ఆ సమాచారం అంతా కోడ్ భాషలో ఉంటుంది. అప్పుడు క్రిప్టాలజిస్ట్ అవసరం ఎంతో ఉంటుంది. అతని సహాయంతో కోడ్ లో వచ్చిన సమాచారాన్ని డీకోడ్ చేస్తారు. ఈ తతంగం చాల రహస్యంగా జరుగుతుంది. డీకోడ్ చేసిన సమాచారం అంబాసిడర్ కు క్రిప్టాలజిస్ట్ కు మాత్రమే తెలుసు. అంబాసిడర్ శత్రువులు కిడ్నాప్ చెయ్యటానికి ప్రయత్నించరు. అది చాల రిస్క్ తో కూడుకున్నది. అందుకే వాళ్ళు క్రిప్టాలజిస్ట్ ను అపహరించటానికి ప్రయత్నిస్తారు. అతని ద్వార దేశరహస్యాలు తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. అందుకే ఎంబసిలో పని చేసే క్రిప్టాలజిస్ట్ ను సాధారణంగా బయటకు పంపించరు. ఒక వేళ పంపించిన పూర్తి సెక్యురిటితో పంపిస్తారు. అలా తరుచు జరగదు. ఎప్పుడో ఒకసారి తప్పదనుకున్నప్పుడు జరగుతుంది.

అందుకే ఎంబసిలో ఎవరు వెళ్ళిన రాజేష్ మాత్రం తన క్వార్టర్స్ కు అంకితమైపోతాడు.ప్రతి క్వార్టర్స్ లో హడావిడి కనిపిస్తుంది. అందరు సైట్ సీయింగ్ కు వెళ్ళటానికి తయారవుతున్నారు. కాఫీ తాగుతూ క్వార్టర్స్ లోంచి బయటకు వచ్చింది మిత్రవింద. నిజానికి ఆమెకు కూడా ఎక్కడికైన వెళ్ళాలని ఉంది. కాని ఒంటరిగా కాదు. అబ్బాస్ తో. కాని ఆ కోరిక నెరవేరదని ఆమెకు తెలుసు. అయిన ఏదో తెలియని ఆశ. అందుకే అలవాటు ప్రకారం అబ్బాస్ కు కాల్ చేసింది. ఎప్పుడు జరిగినట్టుగానే అతని వైపునుంచి రెస్పాన్స్ లేదు. మాములు రోజులలో కంటే అధివారం అతను మరింత బిజీగా ఉంటాడు. అందుకే మిత్రవింద కాల్ కు రెస్పాండ్ కాడు.

విసుగ్గా సెల్ ఆఫ్ చేసి కొంచం ముందుకు నడిచింది. ఆమెకు ఎదురుగా స్టాఫ్ క్వార్టర్స్ ఉన్నాయి. ప్రతి క్వార్టర్ లో సందడి కనిపిస్తోంది. పిల్లల అరుపులతో హడావిడిగా గందరగోళంగా ఉంది. అదృష్టవంతులు చక్కగా జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నారు అనుకుంది మిత్రవింద. గంట తరువాత స్టాఫ్ దాదాపు చాల మంది తమ వాహనాలలో వెళ్ళిపోయారు. ఎంబసిలో ఒక్కసారిగా నిశబ్దం అలుముకుంది.

ఆ రోజు అంబాసిడర్ ఎంబసిలో లేడు. అర్జంట్ పనిమీద ఢిల్లీ వెళ్ళాడు. ఎప్పుడు వస్తాడో తెలియదు. ఎవరికి ఏం చెప్పలేదు ఆయన. సెక్యురిటి వాళ్ళు గేటు మూసి తాళం వేస్తున్నారు. అప్పుడే రాజేష్ మిత్రవింద దగ్గరకు వచ్చాడు. ప్రతి ఆదివారం అతను మిత్రవింద దగ్గరకు వస్తాడు. ఇద్దరు కొంచం సేపు కబుర్లు చెప్పుకుంటారు. తరువాత రాజేష్ తన క్వార్టర్స్ కు వెళ్ళిపోతాడు. మిత్రవింద రొటిన్ పనిలో పడిపోతుంది.     “హలో రాజేష్ “అంది మిత్రవింద.

“హలో మేడం. మీరు ఫ్రీగా ఉన్నారా”అడిగాడు అతను.

“ఎందుకు అడుగుతున్నావు? ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద.

“ఏం లేదు మేడం మీతో ఒక విషయం మాట్లాడాలి”అన్నాడు.

“అయితే ఇంట్లోకి రండి. అక్కడ ఫ్రీగా మాట్లాడుకోవచ్చు.”

“లోపలికి వద్దు. ఇక్కడే మాట్లాడుకుందాం.”

“సరే చెప్పు”అంది మిత్రవింద.

“నేను బయటకు వెళ్ళాలని అనుకుంటున్నాను”అన్నాడు అతను.

మిత్రవింద ఒక్కసారిగా నవ్వింది.

ఆమె ఎందుకు నవ్వుతుందో అతనికి అర్ధం కాలేదు. ఆశ్చర్యంగా చూశాడు.

అతని ఉద్దేశం గ్రహించింది మిత్రవింద.

“చూడు రాజేష్ ఈ మాటలు నువ్వు నా దగ్గర ఎన్నోసార్లు అన్నావు. నేను కూడా ఎన్నోసార్లు నీకు జవాబు చెప్పాను. అయిన మళ్ళీ అడిగావు కనుక మళ్ళీచెప్తాను. నువ్వు బయటకు వెళ్ళటానికి నీకు అధికారం లేదు. పంపించటానికి నాకు కూడా అధికారం లేదు. నువ్వు బయటకు వెళ్ళాలంటే అంబాసిడర్ అనుమతి కావాలి. ప్రస్తుతం అంబాసిడర్ గారు ఎంబసిలో లేరు. అర్జంట్ పనిమీద ఢిల్లీ వెళ్ళారు. ఎప్పుడు వస్తారో నాకు తెలియదు. ఆయన వచ్చిన తరువాత ఈ విషయం ఆయనతో చెప్పు. ఆయన పంపిస్తే నిరభ్యంతరంగా వెళ్ళు. నాకేం అభ్యంతరంలేదు”అంది మిత్రవింద.

“ఈ విషయం నాకు తెలుసు మేడం. ఇంతకుముందు అంబాసిడర్ గారిని ఎన్నోసార్లు అడిగాను. కాని ఆయన ఒప్పుకోలేదు”అన్నాడు రాజేష్.

“ఆయనకు అన్ని విషయాలు తెలుసు. అందుకే వద్దని చెప్పిఉంటారు. ప్రస్తుతం మన రెండు దేశాల మధ్య పరిస్థితులు బాగా లేవు. పైకి మాత్రం స్నేహంగా ఉంటున్నారు. మొహం మీద నవ్వు పులుముకుని మాట్లాడుతున్నారు. కాని లోపల మాత్రం ఒకరిమీద ఒకరు అనుమానం పెంచుకున్నారు. దానికి కారణం బారముల్లాలో జరిగిన దారుణమైన సంఘటన. ఆ దాడిలో ఎంతో మంది అమాయకులు దారుణంగా చనిపోయారు. చాల మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ రక్తపు మరకలు ఇంకా ఆరలేదు. ప్రత్యేక్షంగా కాదుకాని పరోక్షంగా రెండు దేశాల మధ్య ఏదో తెలియని టెన్షన్ నెలకొని ఉంది. ఈ పరిస్థితిలో నీ లాంటి క్రిప్టాలజిస్ట్ బయటకు వెళ్ళటాం చాల ప్రమాధం. ఒక రకంగా ఆత్మహత్యతో సమానం. ఈ విషయాలు నీకు తెలుసు. అయిన చిన్న పిల్లవాడిలా అడుగుతున్నావు. నేనేం చెయ్యగలను”అంది మిత్రవింద.

“అంతేనా మేడం. నేను బయటకు వెళ్ళే అవకాశం లేనేలేదా”అడిగాడు నిరుత్సాహంగా రాజేష్.

“ఎందుకు లేదు. ఖచ్చితంగా ఉంది. కాని అది ఇప్పుడుకాదు. ఇంకా కొన్ని రోజులు ఆగాలి. మన రెండు దేశాలమధ్య మళ్ళీ స్నేహభావం మొలకెత్తుతుంది. అప్పుడు పరిస్థితులు ప్రశాంతంగా ఉంటాయి.

అప్పుడు నువ్వు తప్పకుండ వెళ్ళవచ్చు."

"ఆ సమయం ఎప్పుడు వస్తుంది. ఇరవైనాలుగు ఈ నాలుగుగోడల మద్య గడుపుతున్నాను. ఏం తోచక పిచ్చేత్తి పోతుంది. ఎంత సేపని టీవిచూడాలి. ఎంత సేపని పుస్తకాలు చదవాలి. ప్రతి అదివారం ఇలాగే చేస్తున్నాను. కొంచం కూడా మార్పు లేదు. నేను మనిషినే మేడం. నాకు కోరికలు సంతోషాలు ఉంటాయి. అందరిలాగే నేను కూడా జీవితాన్ని అనుభవించాలని అనుకుంటున్నాను. కాని ఒక్కరోజు కూడా నా కోరిక నెరవేరటం లేదు. ఇంకా ఈ నరకం ఎంతకాలం అనుభవించాలో"స్వగతంగా అన్నాడు రాజేష్.

అతని మొహం విచారంతో నిండిపోయింది. లోలోపల కోపంతో ఉడికిపోతున్నాడు అతను. కాని ఆ కోపాన్ని ఎవరి మీద చూపించాలో అతనికి అర్ధంకావటం లేదు.

మిత్రవింద జాలిగా అతని వైపుచూసింది. అతని పరిస్ధితి ఆమె అర్ధంచేసుకోగలదు. అతనే కాదు అతని స్ధానంలో ఇంకేవరున్నా అలాగే ప్రవర్తిస్తారు. అతను కాబట్టి రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఫాలో అవుతున్నాడు. అది బలవంతంగా కావచ్చు. కాని అతని స్ధానంలో ఇంకేవరైన ఉంటే దొంగతనంగా ఎంబసినుంచి జారుకునేవారు. హాయిగా బయట ఎంజాయ్ చేసి వచ్చేవారు.

కాని రాజేష్ కు అంత ధైర్యం లేదు. అందుకే తన నిస్సహయతకు లోలోపలే కుమిలిపోతున్నాడు. మిత్రవిందతో ఇంకేం మాట్లాడాలో అతనికి తోచలేదు. నిద్రలో నడుస్తున్నవాడిలా తన క్వార్టర్స్ చేరుకున్నాడు. లాప్ టాప్ ముందు కూర్చుని ఫేస్ బుక్ ఓపన్ చేశాడు. అప్పుడే అతనికోసం నస్రీన్ ఎదురుచూస్తోంది. ఆమె అతనికి ఫేస్ బుక్ లో పరిచయం అయింది. అప్పటినుంచి ప్రతి రోజు ఆమెతో చాట్ చేస్తున్నాడు అతను.

ఆమె లైన్ లోకి రావటం అతనికి ఎంతో సంతోషం కలిగించింది. జరిగింది మరచిపోయి ఆమెతో చాట్ లో పడిపోయాడు రాజేష్."ఆ గదిలో నిశబ్దం ఘనీభవించని మంచులా ఉంది. ఆ గదిలో ముగ్గురు ఉన్నారు. ఒకరు పాకిస్థాన్ రక్షణమంత్రి. ఇంకోకరు డిఫెన్స్ సెక్రటరి. మూడో వ్యక్తి అబ్బాస్. రక్షణమంత్రి ముందు ఒక ఎర్రపంగు ఫైలు ఉంది. దాని మీద టాప్ సీక్రేట్ అని ఎర్రరంగు ఇంకులో రాసి ఉంది. సరిగ్గా ఒక గంట ముందే ఆ ఫైలు రక్షణమంత్రి టేబుల్ మీదకు వచ్చింది. అది భారతదేశం నుంచి వచ్చిన ఫైలు.

అందులో బారముల్లాలో దాడిచేసిన ఉగ్రవాదుల గురించి పూర్తి వివరాలు ఉన్నాయి. దాంతోపాటు అధికారులు చేసిన దర్యాప్తు మిగత వివరాలు కూడా ఉన్నాయి.ఆ సమాచారం సేకరించటానికి భారత ఇంటలిజెన్స్ సంస్ధ ఎంతో కష్టపడింది. తన నెట్ వర్క్ పూర్తిగా యాక్టివేట్ చేసింది. రాత్రిపగలు కష్టపడిన తరువాత ఆ ఉగ్రవాదుల గురించి పూర్తి సమాచారం తెలుసుకుంది. వాళ్ళ వివరాలు మాత్రమే కాకుండ ఫోటోలు కూడా పంపింది.

అంతకుముందే భారత ఇంటలిజెన్స్ సంస్థ డేటా బేస్ లో వాళ్ళ వివరాలు ఫోటోలు ఉన్నాయి. తమ సేకరించిన విషయాలను విపులంగా రాసి ఒక ఫైలు తయారుచేశారు. దాన్ని పాకిస్థాన్ కు పంపించారు. దానికి ముఖ్యమైన కారణం ఉంది. అంత దారుణం చేసినవాళ్ళు ఇండియాలో లేరు. పని పూర్తిఅయినవెంటనే రహస్యంగా పాకిస్థాన్ పారిపోయారు. అంతవరకు మాత్రమే భారతఅధికారులకు తెలుసు. వాళ్ళు పాకిస్థాన్ లో ఎక్కడ ఉన్నారో ఎక్కడ దాక్కున్నారో తెలియదు. ఆ విషయం తెలుసుకోవలసిన బాధ్యత ఇప్పుడు పాకిస్థాన్ మీద ఉంది.

ఆ ఫైలు చివరలో ఇండియన్ డిఫెన్స్ మినిస్టర్ రాసిన ఉత్తరం కూడా ఉంది.

“ఆనరబుల్ డిఫెన్స్ మినిస్టర్ ఆఫ్ పాకిస్థాన్.

“జరిగిన దారుణం గురించి నేను మీకు మళ్ళీ చెప్పనవసరంలేదు. మీకు తెలుసు. మా అధికారులు రాత్రిపగలు కష్టపడి ఈ వివరాలు సేకరించారు. ఆ దారుణం చేసింది ఎవరో కూడా తెలుసుకున్నారు. కాని దురదృష్టవశాతు వాళ్ళను పట్టుకునే అవకాశం మాత్రం మాకు కలగలేదు. అసైన్ మెంట్ పూర్తిచేసిన వెంటనే ఆ ముష్కరులు మీ దేశం పారిపోయారు. మీ దేశంలోనే ఎక్కడో రహస్యంగా దాక్కుని ఉన్నారు. వాళ్ళను పట్టుకుని మాకు అప్పగించాలి. అది మీ బాధ్యత. అప్పుడే మన సంబంధాలు స్నేహపూర్వకంగా ఉంటాయి. లేకపోతే ఆ దారుణం మీరు దగ్గరుండి చేయించారని నమ్మవలసివస్తుంది. ఆలా జరగటం మాకు ఇష్టంలేదు. అందుకే దయచేసి ఆ నేరస్థులను తొందరగా కనిపెట్టండి. వాళ్ళ ఆచూకి తెలుసుకుని పట్టుకోండి. తరువాత వాళ్ళను సగౌరవంగా మాకు అప్పగించండి. మా దేశన్యాయవ్యవస్థ ప్రకారం వాళ్ళకు తగిన శిక్ష విధిస్తాం. ఇది ఎంత తొందరగా జరిగితే అంత మంచిది. మన రెండు దేశాలు పరస్పర స్నేహభావంతో మెలగాలంటే వీళ్ళ ఆచుకి మీరు తప్పకుండ తెలుసుకోవాలి. అంతవరకు మన మధ్య కొంచం కూడా సంబంధాలు ఉండవు. దయచేసి నన్ను అపార్థంచేసుకోకండి. నేను నా ప్రభుత్వం ప్రతిపక్షాలనుంచి ఎంత వత్తిడి అనుభవిస్తున్నామో మీకు తెలియదు. నన్ను అర్థంచేసుకుంటారని ఆశిస్తూ,

భారతరక్షణమంత్రి

అని కింద సంతకం సీల్ ఉంది.

ఆ ఉత్తరం చదవగానే పాకిస్థాన్ రక్షణమంత్రి మొహం కత్తివాటుకు నెత్తురుచుక్కలేనంతగా పాలిపోయింది. సిగ్గు కోపం అతన్ని కలిసికట్టుగా కుదిపేశాయి. జరిగింది మాములు విషయం కాదు. నరమేధం జరిగింది. ఆ దాడిలో దాదాపు రెండువందలమంది పైన చనిపోయారు. కొన్ని వందలమంది తీవ్రంగా గాయపడ్డారు. బారముల్లాలో ఇంకా రక్తపుమరకలు పూర్తిగా ఆరలేదు. అక్కడ ఉంటున్న ప్రజలు ఇంకా మాములు స్థితికి రాలేదు. కొంతమంది ఇంటికి తాళం వేసి ఎక్కడికో వెళ్ళిపోయారు. రోజు పోలీసులు అక్కడ కవాతు నిర్వహిస్తున్నారు. అయిన ప్రజల మనస్సులో ఇంకా భయం పోలేదు.

ఈ విషయాలన్ని పాకిస్థాన్ రక్షణమంత్రికి తెలుసు. కాని అతను మాత్రం ఏం చెయ్యగలడు. కాని ఒక విషయంలో అతనికి చాల సంతోషంగా ఉంది. ఆ దారుణం చేసింది ఎవరో భారతప్రభుత్వం తెలుసుకుంది. వాళ్ళ గురించి పూర్తి వివరాలు ఫోటోలతో సహ పంపించింది. ఇప్పుడు వాళ్ళను పట్టుకోవలసిన బాధ్యత పాకిస్థాన్ మీద ఉంది. అంతేకాదు పట్టుకున్న వాళ్ళను భారత్ కు కూడా అప్పగించాలి. ఈ పని ఒక్క అబ్బాస్ వల్లే సాధ్యమవుతుంది. ఈ విషయం చీఫ్ సెక్రటరికి చెప్పాడు రక్షణమంత్రి. అతను వెంటనే అబ్బాస్ కోసం కబురుపంపాడు.

ఒక్క నిమిషం ఆలస్యం అబ్బాస్ బయలుదేరాడు.అతను పావుగంటలో రక్షణమంత్రి చాంబర్స్ చేరుకున్నాడు. లోపల రక్షణమంత్రితో పాటు డిఫెన్స్ సెక్రటరి కూడా ఉన్నారు. ఇద్దరి చాల టెన్షన్ తో ఉన్నారు. వాళ్ళ మొహలలో కళ పూర్తిగా ఇంకిపోయింది. ఏదో తీవ్రమైన సమస్య వచ్చిందని అబ్బాస్ కు అర్ధమైంది. ప్రోటోకోల్ ప్రకారం ఇద్దరికి సెల్యుట్ చేశాడు.

"కూర్చో అబ్బాస్"అన్నాడు భారంగా రక్షణమంత్రి.

అబ్బాస్ కూర్చుని సాభిప్రాయంగా మంత్రి వైపు చూశాడు. రక్షణమంత్రి అతని ఉధ్ధేశం గ్రహించాడు. మెల్లగా ఫైలును అబ్బాస్ ముందుకు తోశాడు.

ఏమిటన్నట్టుగా అబ్బాస్ చూశాడు.

"ఈ ఫైలు భారత్ నుంచి వచ్చింది. నేను చదివాను. నువ్వు కూడా పూర్తిగా చదువు. తరువాత ఏం చెయ్యాలో నువ్వే నిర్ణయించు. నీ కాల్ కోసం వెయిట్ చేస్తూ ఉంటాను"అన్నాడు రక్షణమంత్రి.

"ఇక్కడే చదవమంటరా"ఫైలు అందుకుంటు అడిగాడు అబ్బాస్.

"ఇక్కడ కాదు. నీ ఆఫీసుకు తీసుకువెళ్ళి చదవు"అన్నాడు మంత్రి. ఫైలు తీసుకుని లేచి నిలబడ్డాడు అబ్బాస్. ఇద్దరికి మళ్ళి మర్యాదపూర్వకంగా సెల్యుట్ చేసి మంత్రి చాంబర్ నుంచి బయటకు వచ్చాడు. తన చాంబర్స్ చేరుకుని టేబుల్ ముందు కూర్చున్నాడు. ఫైలును మెల్లగా తెరిచాడు.

దాదాపు అరగంట పట్టింది అబ్బాస్ కు ఫైలు పూర్తిచెయ్యటానికి. అందులోభారత అధికారులు చేసిన దర్యాప్తు వివరాలు ఒకటికి పదిసార్లు చదివాడు. తరువాత వాళ్ళు పంపించిన ఆల్ ఖైదా ఉగ్రవాదుల ఫోటోలు చూశాడు.

అందులో ఒకడి పేరు నసీర్. అతను ఆల్ ఖైదా సంస్థలో సీనియర్ సభ్యుడు. అతని డెసిగ్నేషన్ ఎక్జీక్యూషనర్. ఎక్జీక్యూషనర్ అంటే గాలిలో ఎగురుతున్న విమానాలను పేల్చటం రైలులో బాంబులు పెట్టటం మొదలైన దారుణాలను చేసే వాడిని ఎక్జీక్యూషనర్ అంటారు. రెండోవాడిపేరు మజీద్ ఖాన్. వాడు కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ సంస్థలో సభ్యుడు. సాధారణంగా రెండు ఉగ్రవాదసంస్థలు కలిసి పనిచెయ్యవు. ఎవరి అజెండాలు ఆశయాలు లక్ష్యాలు వారికి ఉంటాయి. అయితే ఒక్కోక్కోసారి రెండు సంస్థల ఎజండాలు ఒకటే ఉంటాయి. ఆ సమయంలో ఇద్దరు కలిసి పనిచేసే అవకాశం ఉంది. ఇలా ఎప్పుడో కాని జరగదు. ఇప్పుడు అనుకోకుండ ఆ అవకాశం వచ్చింది. ఇద్దరు భారత్ లో రక్తపాతం సృష్టించాలని తీర్మానించుకున్నారు.

అనుకున్నట్టుగానే చేశారు. ఆ దాడిలో మొత్తం అయిదుగురు పాల్గొన్నారు. ఇద్దరు గురించి పూర్తిగా తెలిసింది. ఇంకా ముగ్గురు మిగిలిఉన్నారు. వాళ్ళఅందరు నసీర్ తో ఉన్నారని అబ్బాస్ భావిస్తున్నాడు. కాని ఎక్కడ దాక్కున్నారో ఇంకా తెలియలేదు.

ఫైలు మూసి లేచి నిలబడ్డాడు అబ్బాస్. అటుఇటు తీవ్రంగా పచార్లు చెయ్యటం మొదలుపెట్టాడు. పదినిమిషాల తరువాత తన టేబుల్ దగ్గరకు వెళ్ళాడు. డ్రాయర్ తెరిచి అందులోంచి పాకిస్తాన్ మ్యాప్ బయటకు తీశాడు. మ్యాప్ ను విశాలంగా టేబుల్ మీద పరిచి జాగ్రత్తగా చూశాడు. ఎక్కడెక్కడ దాక్కునే అవకాశం ఉందో ఎర్రపెన్సిల్ తో మార్క్ చేశాడు. తరువాత టెలిఫోన్ తీసి ఒక నెంబర్ కు కాల్ చేశాడు. అతను కాల్ చేసింది డిపార్ట్ మెంట్ ఇన్ ఫార్మర్ కు.

"నేను ఇప్పుడు రెండు ఫోటోలు పంపిస్తాను. వాళ్ళు ఎక్కడ ఉన్నారో కనుక్కో. అలాగే ఆ ఫోటోలను నీ వాళ్ళందరికి పంపించు. సాధ్యమైనంత తొందరగా ఫోటోలో ఉన్న వాళ్ళు ఎక్కడ ఉన్నారో తెలుసుకో. ఇది చాల అర్జంట్ పని. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చెయ్యటానికి వీలులేదు. అర్ధమైందా"అన్నాడు అబ్బాస్.

"తప్పకుండ క్యాప్టన్ నా వాళ్ళకు ఇప్పుడే ఫోటోలు పంపిస్తాను"అన్నాడు అతను.

అబ్బాస్ లైన్ కట్ చేసి ఇంకో నెంబర్ కాల్ చేశాడు. అతనికి కూడా అదే విషయం చెప్పాడు. ఇలా దాదాపు యాభైమందికి కాల్ చేశాడు. అందరికి సెల్ ద్వార ఫోటోలు పంపించాడు. తనకు అందుబాటులో ఉన్న నెట్ వర్క్ ను అంతా యాక్టివేట్ చేశాడు. వాళ్ళంతా కలిసి దాదాపు అయిదువందలమంది ఉంటారు. వాళ్ళంతా దేశంనాలుగుమూలల వ్యాపించిఉన్నారు. అందరుకలిసి దేశం మొత్తాని జెల్లెడ పడతారు. ఈ రోజు కాకపోయిన రేపయిన నసీర్ ఆచూకి తప్పకుండ తెలుస్తుంది. ఒకసారి అతని ఆచూకి తెలిస్తే అతన్ని పట్టుకోవటం అబ్బాస్ కు పెద్ద కష్టం కాదు.

ఈ తతంగం అంతా పూర్తయిన తరువాత అబ్బాస్ మిత్రవిందకు కాల్ చేశాడు. అప్పుడు టైం సరిగ్గా ఒంట గంట కావస్తోంది. అది లంచ్ టైమ్. మిత్రవింద ఫ్రీగా ఉంటుంది.

“చెప్పు అబ్బాస్”అంది ఉత్సాహంగా మిత్రవింద.

అబ్బాస్ రోజుకు ఒకసారి అయిన ఆమెకు కాల్ చేస్తాడు. అతను కాల్ చేసిన ప్రతిసారి ఉత్సాహంతో ఊగిపోతుంది ఆమె. తమ పెళ్ళి గురించి ఏదైన చెప్తాడేమో అని ఆమె ఆశ.

“నేను చెప్పేది జాగ్రర్తగా విను. మద్యలో అడ్డుప్రశ్నలు వెయ్యకు. ఈ రోజు సాయంత్రం సరిగ్గా ఆరుగంటలకు కారులో నువ్వు జిన్నా స్క్వేర్ దగ్గరకు చేరుకో. దాని ఎదురుగా ఒక పెద్ద మాల్ కనిపిస్తుంది. అందులో ఉన్న రిఫ్రెష్ రూమ్ లోకి వెళ్ళి బురఖా వేసుకో. ఆ డ్రస్సుతో మాల్ లోపలికి వెళ్ళు. కొంచం దూరం వెళ్ళిన తరువాత కుడివైపు ఇంకో ఎంట్రన్స్ కనిపిస్తుంది. అందులోంచి వస్తే వెనుకవైపు రోడ్డుకు చేరుకుంటావు. రోడ్డు కు అవతలవైపు నీ కోసం కాచుకుని ఉంటాను. నా పక్కన కారు ఉంటుంది. నువ్వు తేలికగా గుర్తుపట్టవచ్చు”అన్నాడు అబ్బాస్.


ఎందుకు ఎక్కడికి వెళుతున్నాం? అడిగింది మిత్రవింద.

“అంతా సస్పెన్స్. అక్కడికి వచ్చిన తరువాత నీకే తెలుస్తుంది.”

“కనీసం బురఖా ఎందుకు వేసుకోవాలో అయిన చెప్పు”

“అది కూడా సస్పెన్స్. ఇప్పుడు కాదు. ఇక్కడికి వచ్చిన తరువాత చెప్తాను. అంతవరకు ఏం మాట్లాడకు”అన్నాడు అబ్బాస్.

ఇంకేం మాట్లాడలేదు మిత్రవింద. అలాగే అని తలూపింది.




అబ్బాస్ తో మాట్లాడిన తరువాత మిత్రవింద సమయం చూసింది. గోడ గడియారం మూడుగంటలుచూపిస్తోంది. ఇంకో మూడు గంటలలో ఆమె అబ్బాస్ చెప్పిన చోటుకు వెళ్ళాలి. అది ఏమంత పెద్ద విషయం కాదు. కాని ఒక విషయం మాత్రం మిత్రవిందకు అర్ధంకావటంలేదు. మాల్ కు వెళ్ళి బురఖా వేసుకోమని మరిమరిచెప్పాడు అబ్బాస్. దానికి కారణం ఏమిటో ఆమె ఊహకు అందటంలేదు. కాని ఒక విషయం మాత్రం నిజం. ఏదో ముఖ్యమైన పని ఉంటే కాని అబ్బాస్ బురఖా వేసుకోమని చెప్పడు. అయితే ఆ పని ఏమిటో మిత్రవింద ఊహకు అందటంలేదు.

ఆ విషయం గురించి ఆలోచిస్తూ టైం పాస్ చేసింది. సరిగ్గా నాలుగు గంటలకు అంబాసిడర్ తన చాంబర్స్ నుంచి బయటకు వచ్చాడు. ఆయన ఏదో ముఖ్యమైన పనిమీద బయటకు వెళుతున్నాడు. ఎప్పుడు తిరిగివస్తాడో తెలియదు. అయిదు నిమిషాల తరువాత అంబాసిడర్ వెళ్ళిపోయాడు. ఆయన అఫీషియల్ కారు గేటు దాటటం మిత్రవింద చూసింది.

దాంతో రిలాక్స్ గా వెనక్కి వాలింది మిత్రవింద. ఆమె ఆలోచనలన్ని అబ్బాస్ చుట్టు తిరుగుతున్నాయి. పాకిస్థాన్ వచ్చిన తరువాత ఇంతవరకు ఆమ అబ్బాస్ తో ఒక్కసారి కూడా బయటకు వెళ్ళలేదు. దానికి కారణం ఆమెకు తెలుసు. అందుకే దాని గురించి పెద్దగా ఫీల్ కాలేదు. కాని ఈ రోజు అనుకోకుండ అబ్బాస్ బయటకు రమ్మని పిలిచాడు. పైగా బురఖా వేసుకుని మరి రమ్మన్నాడు. కారణం ఏమిటో ఆమెకు తెలియదు. కాని ఏదో ముఖ్యమైన కారణం కోసమే అబ్బాస్ అలా చెప్పాడని ఆమెకు అర్ధమైంది. అదృష్టవశతు ఒక బురఖా డ్రస్సు ఆమె దగ్గర ఉంది.

పాకిస్థాన్ బయలుదేరుతున్నప్పుడు షాపింగ్ కు వెళ్ళింది. మాములు డ్రస్ మెటిరీయల్ తీసుకుంది.

అప్పుడే ఆమె చూపులు ఒక బురఖా డ్రస్సు మీద పడింది. అది చాల అందంగా గ్రేస్ ఫూల్ గా ఉంది. పైగా మెటీరియల్ కూడా చాల నాణ్యమైనదిగా ఉంది. ఆమె వెళుతోంది ఒక ముస్లిం దేశం. ఈ బురఖా అక్కడ ఎప్పుడైన ఉపయోగపడవచ్చు. అందుకే ముచ్చటపడి దాన్ని కొనుక్కుంది. కొనుక్కుని చాల రోజులైన దాన్ని వేసుకునే అవకాశం ఆమెకు ఎప్పుడు కలగలేదు. కలుగుతుందని కూడా అనుకోలేదు.

కాని ఈ రోజు ఆ అవకాశం వచ్చింది. మొదటిసారి బురఖా వేసుకుని బయటకు వెళుతోంది. అది తలుచుకుంటే ఆమెకు చాల ధ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగింది. ఏదో అద్భుతం జరగబోతుందని ఆమె సిక్స్త్ సెన్స్ హెచ్చరిస్తోంది.

మరో రెండు గంటలలో ఆఫీసు పని పూర్తిచేసింది. సరిగ్గా అయిదుగంటలకు తన క్వార్టర్స్ చేరుకుంది. గబగబ స్నానం చేసి మంచి చీర కట్టుకుంది. తరువాత బ్యాగ్ లో బురఖా డ్రస్సు మరికొన్ని సామానులు పెట్టుకుని రెడి అయింది. బ్యాగ్ తీసుకుని క్వార్టర్స్ లోంచి బయటపడింది. ఇంటికి తాళం వేసి పార్కింగ్ స్పేస్ వైపు నడిచింది.

మిత్రవిందకు కారు డ్రైవింగ్ తెలుసు. పాకిస్థాన్ వచ్చిన కొత్తలో నేర్చుకుంది. కాని ఎప్పుడు డ్రైవ్ చేసే అవకాశం రాలేదు. మాములుగా అయితే తనే ధైర్యంచేసి డ్రైవ్ చేసుకుంటు వెళ్ళేది. కాని అబ్బాస్ ఒక నియమం పెట్టాడు. డ్రైవర్ ను తీసుకుని రమ్మని చెప్పాడు. అతను ఎందుకు అలా చెప్పాడో ఆమెకు తరువాత అర్ధమైంది.

ఎంబసి రూల్ ప్రకారం స్టాఫ్ ఎక్కడికైన బయటకు వెళ్ళవచ్చు. ఎవరితో అయిన గడపవచ్చు. కాని రాత్రి ఎనిమిది గంటలకు ఎంబసిలో రిపోర్ట్ చెయ్యాలి. ఒకవేళ ఆ టైం దాటిపోతే అంబాసిడర్ కు ఎక్స్ ప్లెనేషన్ ఇవ్వాలి. ఎందుకు ఆలస్యంఅయిందో వివరంగా చెప్పాలి. అది సహేతుకంగా ఉంటే ఏం జరగదు. లేకపోతే ఆ స్టాఫ్ మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకోబడుతుంది.

ఎప్పుడు ఎంబసిలో ఇద్దరు డ్రైవర్లు అందుబాటులో ఉంటారు. వాళ్ళలో ఒకడిని పిలిచింది మిత్రవింద. అతను కారు తాళాలు తీసుకుని డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. మిత్రవింద బ్యాగ్ తో వెనుక సీటులో కూర్చుంది.

"ఎక్కడికి వెళ్ళాలి మేడం"అడిగాడు డ్రైవర్.

"జిన్నా స్క్వేర్ దగ్గరకు వెళ్ళు. నేను మాల్ లోకి వెళ్ళి కొన్ని సరుకులు తీసుకుంటాను. ఈ లోగా నువ్వు కారుతో పార్కింగ్ లాట్ లో వెయిట్ చెయ్యి"అంది మిత్రవింద.

అలాగే అని తలూపాడు డ్రైవర్. తరువాత కారు వేగంగా ముందుకు దూసుకుపోయింది. గంట

తరువాత కారు జిన్నా స్క్వేర్ దగ్గర ఆగింది. మిత్రవింద క్యాజువల్ గా పక్కకు చూసింది. ఎదురుగా మాల్ కనిపించింది. అది చాల పెద్ద మాల్. ఇస్లామాబాద్ ఉన్న ముఖ్యమైన మాల్ లో అదిఒకటి.

“ఒక గంటలో తిరిగివస్తాను. అంతవరకు కాచుకుని ఉండు”అని డ్రైవర్ తో చెప్పింది మిత్రవింద. తరువాత బ్యాగ్ తీసుకుని మాల్ లోకి నడిచింది. అటు ఇటు చూసింది. ఎడంవైపు రిఫ్రెష్ రూమ్ కనిపించింది. అందులోకి వెళ్ళి గడియపెట్టుకుంది. గబగబ బ్యాగ్ తెరిచి అందులోంచి బురఖా తీసి పైన వేసుకుంది. అద్దం ముందు నిలబడి తనని తాను ఒకసారి చూసుకుంది. ఆ డ్రస్సులో తను ఎంతో గ్రేస్ ఫుల్ గా ఉన్నట్టుగా తోచింది మిత్రవిందకు.

తరువాత బ్యాగ్ తీసుకుని రిఫ్రెష్ రూమ్ లోంచి బయటకు వచ్చింది. నింపాదిగా మాల్ మెయిన్ హాలులోకి నడిచింది. అక్కడనుంచి తిన్నగా కొంచం ముందుకు నడిచింది. కుడివైపు ఆమెకు ఇంకో ఎంట్రన్స్ కనిపించింది. అది మెయిన్ రోడు కు దారితీస్తుంది. ఆ ఎంట్రన్స్ నుంచి బయటపడింది మిత్రవింద.

ఎదురుగా మెయిన్ రోడ్డు అవతలవైపు అబ్బాస్ కనిపించాడు. అతని పక్కన ఒక కారు ఉంది. ఆ రోజు అబ్బాస్ మిలిట్రి యూనిఫారమ్ లో లేడు. సివిలియన్ డ్రస్సులో ఉన్నాడు. నీలంరంగు జీన్స్ దాని మీద తెల్లటీషర్ట్ వేసుకున్నాడు. దానిమీద పంచ్ మీద హియర్ అని ఉంది. పక్కన తళతళమెరుస్తున్న కారు ఉంది.

మిత్రవింద పేవ్ మెంట్ మీద నిలబడి అబ్బాస్ ను చూసి చెయ్యి ఊపింది. అతను కూడా ఊపాడు. తనవైపు రమ్మని చెయ్యిఊపాడు అబ్బాస్. మిత్రవింద మెల్లగా రోడ్డు క్రాస్ చేసి అవతలవైపుకు చేరుకుంది.

“హమ్మయ్య క్షేమంగా వచ్చావు అంతే చాలు”అన్నాడు ఆమె చెయ్యిపట్టుకుంటు అబ్బాస్.

“ఏమిటిదంతా నాకేం అర్ధం కావటం లేదు. ఈ బురఖా ఎందుకు తీసుకురమ్మని చెప్పావు?

“అంత తొందరపడకు. అన్ని విషయాలు నీకే తెలుస్తాయి. ముందు కారులో కూర్చుని బురఖా వేసుకో”అన్నాడు అబ్బాస్. మిత్రవింద కారులోకి వెళ్ళి బురఖా వేసుకుంది. తరువాత డ్రైవింగ్ సీటు పక్కన కూర్చుంది. అబ్బాస్ డ్రైవింగ్ సీటులో కూర్చుని కారు స్టార్ట్ చేశాడు. “మనం ఇప్పుడు ఎక్కడికి వెళుతున్నాం”అడిగింది మిత్రవింద.

“తినబోతూ రుచులు అడగటం ఎందుకు. అన్ని విషయాలు కొంచంసేపట్లో తెలుస్తాయి. అంతవరకు ఓపికపట్టు చాలు”అన్నాడు అబ్బాస్. అతని చూపులు తీక్షణంగా ముందు ఉన్న రోడ్డు వైపు

చూస్తున్నాయి.

ఇంకేం మాట్లాడలేకపోయింది మిత్రవింద. మెయిన్ రోడ్డు వైపు చూస్తూ మౌనంగా ఉండిపోయింది. అరగంట తరువాత  కారు పాకిస్థాన్ డిఫెన్స్ క్వార్టర్స్ లో ఒక ఇంటి ముందు ఆగింది. మెయిన్ గేటు దగ్గర ఇద్దరు మిలిటరీ జవాన్లు కాపలా కాస్తున్నారు. అబ్బాస్ కారును చూడగానే అటెన్షన్ లో నిలబడి గేటు తెరిచారు. కారును పోర్టికోలో ఆపాడు అబ్బాస్.

ముందు అబ్బాస్ దిగాడు. తరువాత నింపాదిగా మిత్రవింద దిగింది. అది అబ్బాస్ ఇల్లని ఆమె గ్రహించింది. కాని ఉన్నట్టుండి తన ఇంటికి ఎందుకు తీసుకువచ్చాడో మాత్రం అర్థంకాలేదు. వీళ్ళు వచ్చిన విషయం లోపల తెలిసినట్టుగా ఉంది. క్షణం తరువాత షబ్నమ్ హారతి పళ్ళెంతో వీళ్ళ దగ్గరకు వచ్చింది.

అబ్బాస్ పక్కన బురఖాలో ఉన్న మిత్రవింద వైపు ఆశ్చర్యంగా చూసింది. తరువాత అబ్బాస్ వైపు చూసింది. అబ్బాస్ కళ్ళతోనే ఆమెకు జవాబు చెప్పాడు.

షబ్నమ్ ఇద్దరికి దిష్టితీసింది.

“కోడలు పిల్లా మొదటిసారి మా ఇంటికి వస్తున్నావు. కుడికాలు పెట్టి లోపలికి రా”అంది షబ్నమ్.మిత్రవింద షాక్ అయినట్టు చూసింది. మొహం మీద బురఖా ఉండటం వల్ల ఆమె భావాలు బయటకు తెలియలేదు. ఇద్దరు లోపల అడుగుపెట్టారు. షబ్నమ్ వాళ్ళిద్దరిని లోపలి గదిలోకి తీసుకువెళ్ళింది. అక్కడ టేబుల్ మీద ఇద్దరికి కొత్త బట్టలు ఉన్నాయి.

“మిత్రవింద ఇక బరుఖా తీసేయ్యావచ్చు”అన్నాడు అబ్బాస్.

ఆ మాట కోసమే ఆమె ఎదురుచూస్తోంది. వెంటనే బురఖా విప్పి చేత్తో పట్టుకుంది. ఒకరకమైన ట్రాన్స్ లో ఉన్నట్టు షబ్నమ్ మిత్రవింద అలాగే చూస్తూ ఉండిపోయింది. ఆమె మొహంలో అంతుతెలియని సంతోషం కనిపిస్తోంది. తనకు కాబోయే కోడలు చాల అందంగా ఉంటుందని ఆమెకు తెలుసు. అబ్బాస్ మిత్రవింద ఫోటో చూపించినప్పుడు ఎంతో మురిసిపోయింది. కాని ఇప్పుడు ప్రత్యేక్షంగా ఆమెను చూస్తుంటే షబ్నమ్ కు నోట్లోంచి మాట రాలేదు. ఫోటోలో కంటే పది రెట్లు అందంగా కనిపిస్తున్న మిత్రవిందను సభ్యత మరిచి అలాగే చూస్తూ ఉండిపోయింది.

మిత్రవింద మాత్రం  సిగ్గుతో తలవంచుకుంది. ఈ పరిణామం అబ్బాస్ కు మాత్రం ఎంతో సంతోషం కలిగించింది. తను ఎంతో గాఢంగా ప్రేమించిన అమ్మాయిని తల్లి మెచ్చుకోలుగా చూస్తుంటే అతనికి తను మిత్రవిందను ఎన్నుకుని మంచి పనే చేశాడనిపించింది.

“నువ్వు చాల అందంగా ఉన్నావు మిత్రవింద”మిత్రవింద చేతులు పట్టుకుని అంది షబ్నమ్.

మిత్రవింద ఏం మాట్లాడకుండ సిగ్గుతో చిన్నగా నవ్వింది.

“లోపలికి రామ్మా. మొదటి సారి ఈ ఇంట్లోకి అడుగి పెడుతున్నావు. కుడికాలు తీసి లోపల పెట్టు”అంది షబ్నమ్.

ఈ తతంగం అంతా ఎందుకో మిత్రవిందకు కొంచం కూడా అర్థం కాలేదు. అబ్బాస్ ఏమైన చెప్తాడేమో అని అతని వైపుచూసింది. అబ్బాస్ కు ఆమె అనుమానం అర్థమైంది. అయిన ఏం మాట్లాడకుండ నవ్వి ఊరుకున్నాడు.షబ్నమ్ చెప్పినట్టుగానే మిత్రవింద కుడికాలు తీసి లోపలికి అడుగుపెట్టింది. ఆమె వెనుక అబ్బాస్ వెళ్ళాడు. హాలులో టేబుల్ మీద హారతిపళ్ళెం, కొత్త బట్టల ప్యాకెట్స్ ఉన్నాయి.

“మీరిద్దరు పక్కపక్కన నిలబడండి. హారతి తీస్తాను”అని చెప్పి షబ్నమ్ టేబుల్ దగ్గరకు వెళ్ళి హారతి పళ్ళెం చేతిలోకి తీసుకుంది. ఈ లోగా మిత్రవింద అబ్బాస్ పక్కపక్కన ఆనుకుని నిలబడ్డారు. ఇద్దరికి హారతి తీసి పళ్ళెం తీసుకుని లోపలికి వెళ్ళింది షబ్నమ్. రెండు క్షణాల తరువాత తిరిగి కొత్త బట్టలు చెరో జత ఇద్దరికి ఇచ్చింది.

“మీ మీ గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకుని రండి”అంది షబ్నమ్.అలాగే అని తలూపి తన బట్టలు తీసుకుని ఒక గదిలోకి వెళ్ళింది. అబ్బాస్ తన బట్టలు తీసుకుని వేరే గదిలోకి వెళ్ళాడు. బట్టలతో లోపలికి వచ్చిన మిత్రవిందకు అంతా కలలాగా తోస్తుంది. షబ్నమ్ ఉద్దేశం ఏమిటో ఆమెకు చూచాయిగా అర్థమైంది.  అది తలుచుకుంటే మిత్రవింద శరీరం ఆనందంతో పులకరిస్తోంది. ఈ శుభసమయం కోసమే ఆమె చాల రోజులనుంచి ఎదురుచూస్తోంది. అది ఈ రోజు తీరబోతుంది. ఈ శుభసమయంలో తల్లి తండ్రి చెల్లెలు లేకపోవటం ఎంతో దురదృష్టకరం. వాళ్ళు ఎక్కడ ఉన్నా తనని తప్పకుండ మంచిమనస్సుతో ఆశీర్వదిస్తారని అనుకుంటోంది మిత్రవింద.

తను వేసుకున్న బట్టలు విప్పి కొత్త బట్టలు వేసుకుంది. అది కంచిపట్టుచీర.అబ్బాస్ ఈ చీరను ఎక్కడ కొన్నాడో ఆమెకు తెలియదు. అబ్బాస్ కూడా చెప్పలేదు.  ఇప్పుడు జరుగుతున్న శుభకార్యం కూడా అబ్బాస్ ఆమెకు చెప్పలేదు. కనీసం చూచాయిగా కూడా హింట్ ఇవ్వలేదు. బట్టలు మార్చుకుని గదిలోంచి బయటకు వచ్చింది మిత్రవింద. అప్పటికే అబ్బాస్ కొత్త బట్టలు కట్టుకుని ఆమెకోసం తయారుగా ఉన్నాడు. అతను వేసుకున్న పట్టు పంచె తెల్లషర్ట్ చూసి ఆశ్చర్యంతో నవ్వు కూడా వచ్చింది మిత్రవిందకు. అతి కష్టం మీద వస్తున్న నవ్వును ఆపుకుంటు వెళ్ళి అబ్బాస్ పక్కన నిలబడింది.

ఇద్దరికి చేరో దండ ఇచ్చి ఎదుటివాళ్ళ మెడలో వెయ్యమని చెప్పింది. ముందు మిత్రవింద తన చేతిలో ఉన్న దండను అబ్బాస్ మెడలో వేసింది. తరువాత అబ్బాస్ మిత్రవింద మెడలో వేశాడు. అదే సమయంలో ఒక ఆర్డర్లీ టేబుల్ మీద ఉన్న టేప్ రికార్డర్ ఆన్ చేశాడు. అందులోంచి కమ్మగా పెళ్ళి మంత్రాలు వినిపిస్తున్నాయి.

మిత్రవింద ఆశ్చర్యంగా అబ్బాస్ వైపు చూసింది.

"అంతా శాస్త్ర ప్రకారం జరగాలని మా అమ్మగారు మరిమరిచెప్పారు. ఒక వేళ మీ అమ్మ నాన్న బతికిఉంటే అంతా ఒక పద్ధతిలో జరిగేది. కాని వాళ్ళు లేరుకనుక కనీసం పెళ్ళి మంత్రాలు అయిన శాస్త్రోక్తంగా ఉండాలని అమ్మ మరిమరి పట్టుపట్టింది. అందుకే ఈ ఏర్పాటు చేశాను"అన్నాడు అబ్బాస్.

టేప్ రికార్డర్ లోంచి పెళ్ళి మంత్రాలు వస్తుంటే షబ్నమ్ అబ్బాస్ కు తాళిబొట్టు ఇచ్చి మిత్రవింద మెడలో కట్టమని చెప్పింది. అబ్బాస్ తన మెడలో తాళికడుతుంటే మిత్రవింద ఉద్వేకంతో జలధరించిపోయింది. ఆమె శరీరం ఆమె ప్రమేయం లేకుండానే సన్నగా వణికింది. పెళ్ళి మంత్రాల మద్యఅబ్బాస్ మిత్రవింద మేడలో తాళికట్టాడు.

తరువాత ఇద్దరు ముందు షబ్నమ్ కు నమస్కారం చేశారు.

"లేవండి. ఇద్దరు సంతోషంగా పిల్లా పాపలతో సుఖంగా ఉండండి"అంటు ఇద్దరిని పైకి లేపింది. అంతవరకు బిగపట్టుకున్న ఆనందం దుఖ్ఖం ఒక్కసారిగా మిత్రవిందలో కట్టలు తెంచుకుని బయటపడింది. బోరున ఏడుస్తూ షబ్నమ్ ను చుట్టుకుపోయింది ఆమె. ఊహించని ఈ పరిణామానికి అబ్బాస్ బిత్తరపోయాడు. తమ వల్ల ఏదైన పొరపాటు జరిగిందా అని భయపడ్డాడు.

"ఊరుకో మిత్రవింద. ఈ శుభసమయంలో మీ వాళ్ళు లేరని బాధపడకు. ఈ క్షణం నుంచి అన్ని నేనే నీకు. నాలో నువ్వు నీ తల్లిని తండ్రిని చూసుకో. నేను కూడా నీలో కూతురుని చూసుకుంటాను. ఈ రోజు నుంచి నీ మొహంలో సంతోషం తప్ప విచారం బాధ ఏం కనిపించటానికి వీలులేదు. అబ్బాస్ నీకు కూడా చెప్పుతున్నాను. ఎట్టిపరిస్థితిలోను అమ్మాయిని ఏడ్పించకు.పరుషంగా మాట్లాడకు. ఆమె ఏం కోరిన చెప్పిన విను. ఆమె కళ్ళలో చిన్న కన్నీటి బొట్టు చూసిన నేను సహించను"అంది షబ్నమ్.

షబ్నమ్ మాటలతో కొంచం తేరుకుంది మిత్రవింద. కళ్ళు తుడుచుకుని నవ్వుతూ అత్తగారి వైపు చూసింది.

"మీ చల్లని నీడ దొరికిన తరువాత ఇక జన్మలో ఎప్పుడు ఏడ్వను. విచారంగా ఉండను. ప్రతి క్షణం మీ నీడలో సంతోషంగా జీవిస్తాను. నా భర్తకు అత్తకు సేవలు చేసుకుంటు ఆనందంగా గడుపుతాను. ఈ

రోజు నుంచి మిమ్మల్ని అమ్మ అని పిలుస్తాను. మీకేం అభ్యంతరం లేదుకదా"అంది మిత్రవింద.

"ఈ మాట నేనే చెప్పాలని అనుకున్నాను. నువ్వే అన్నావు. అంతకంటే నాకు మాత్రం కావల్సింది ఏం ఉంది. అలాగే పిలువు"అంది షబ్నమ్.

"మీరిద్దరు నా గురించి కూడా కొంచం పట్టించుకోండి. నాకో ఎంతో ఆకలిగా ఉంది. వెంటనే భోజనం వడ్డించు అమ్మా. ఇప్పటికే బాగా ఆలస్యమైంది. భోజనం చేసిన తరువాత ఎనిమిది గంటలలోగా మిత్రవింద ఎంబసి ఆఫీసు చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయిన ఆఫీసర్ గారికి సంజాయిషి చెప్పుకోవలసివస్తుంది"అన్నాడు చలోక్తిగా అబ్బాస్.

అప్పుడు కాని ఇద్దరికి తాము ఏ పరిస్థితిలో ఉన్నామో అర్థంకాలేదు. వెంటనే ఇద్దరు వేరుపడ్డారు. వాళ్ళు డైనింగ్ టేబుల్ దగ్గరకు చేరుకునేసరికి ఆర్డర్లీ అంతా సిద్ధం చేసాడు. ఒక మూలగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"నువ్వు వెళ్ళు. ఈ రోజు నేను వడ్డిస్తాను"అంది షబ్నమ్ ఆర్డర్లీతో.

వినయంగా నమస్కారం చేసి ఆర్డర్లీ అక్కడనుంచి వెళ్ళిపోయాడు.   మిత్రవింద అబ్బాస్ పక్కపక్కన కూర్చున్నారు. వాళ్ళకు వడ్డించిన తరువాత షబ్నమ్ కూర్చుంది. పళ్ళెంలో ఉన్న పదార్థాలను చూసి ఒక్కసారిగా నిర్ఘాంతపోయింది మిత్రవింద. అంతా వెజిటేరియన్ వంటలే. వాటిలో ఒకటి కూడా నీచు లేదు. ఆమెకు తెలిసినంతవరకు రోజు నీచులేనిదే అబ్బాస్ భోజనం చెయ్యాడు. ఈ విషయం అతను స్వయంగా మిత్రవిందతో చెప్పాడు. కాని ఈ రోజు విచిత్రంగా అన్ని వెజిటేరియన్ వంటకాలే ఉన్నాయి.

ఆమె ఉద్దేశం అర్థం చేసుకుంది షబ్నమ్. చిన్నగా నవ్వి అంది.

"నీతో పరిచయం అయిన తరువాత అబ్బాస్ పూర్తిగా మాంసాహరం మానేశాడు. పూర్తిగా వెజిటేరియన్ గా మారిపోయాడు. నాకు ఒక్కదానికి నాన్ వెజ్ ఎందుకుని నేను కూడా పూర్తిగా మానేశాను. నీతో పరిచయం అయిన రోజునుంచి మేమిద్దరం పూర్తిగా శాఖాహారులుగా మారిపోయాం"

మిత్రవింద   విస్తూబోయింది. ఆమెకు ఏం మాట్లాడాలో వెంటనే అర్థంకాలేదు. ఒక రకమైన ట్రాన్స్ లో ఉన్నట్టు తల్లి కొడుకులను చూస్తూ ఉండిపోయింది. ప్రపంచంలో మంచివాళ్ళు ఉంటారని తెలుసు. కాని ఇంత మంచివాళ్ళుంటరని ఆమెకు తెలియదు. మొదటిసారి అలాంటివాళ్ళను చూస్తోంది. వాళ్ళు ఇద్దరు తన వాళ్ళు కావటం ఆమె అదృష్టం. ఏం చెయ్యాలో దీనికి ఎలా స్పందించాలో మిత్రవిందకు అర్థం కాలేదు. ఎలోగో తేరుకుని భోజనం ముగించింది. అందరు భోజనం ముగించేసరికి దాదాపు ఎనిమిది కావస్తోంది. మిత్రవింద ఇంటికి వెళ్ళే సమయం దగ్గరఅయింది. ఎనిమిది గంటలకల్లా స్టాఫ్ అంతా ఎంబసిలో ఉండాలి. ఒక వేళ లేటు అవుతుందని అనుకుంటే ముందే

అంబాసిడర్ గారికి కాల్ చేసి కారణం చెప్పాలి. ఆ కారణం సహేతుకంగా ఉండాలి. అప్పుడే అంబాసిడర్ ఆ స్టాఫ్ మీద ఎలాంటి చర్య తీసుకోడు. ఈ విషయం మిత్రవిందకు బాగా తెలుసు. అందుకే వెళ్ళటానికి తయారయింది. షబ్నమ్ ను ఆ ఇంటిని విడిచివెళ్ళాలంటే ఆమెకు లోపల చాల బాధగా ఉంది. కాని వెళ్ళక తప్పదు.

తన దృష్టిలో ఆమెకు అబ్బాస్ కు పెళ్ళయింది. కాని ఇంకా ఈ విషయం బయటవాళ్ళకు చెప్పటానికి ఇంకా సమయం రాలేదు. అవకాశం రాలేదు. అవి వచ్చేంతవరకు ఈ పెళ్ళి విషయం చాల రహస్యంగా ఉంచవలసిన అవసరం ఇద్దరి మీద ఉంది.

తన గదిలోకి వెళ్ళి కట్టుకున్న చీర విప్పేసి   మాములు బట్టలు వేసుకుంది. ఈ లోగా అబ్బాస్ కూడా తన డ్రస్సు మార్చుకున్నాడు. ఇద్దరు గదిలోంచి వచ్చి షబ్నమ్ కాళ్ళకు మళ్ళి నమస్కారం చేశారు. “జాగ్రర్తగా వెళ్ళిరా తల్లి. తొందరలోనే నువ్వు ఈ ఇంటికి కోడలుగా రావాలని మనసారా కోరుకుంటున్నాను”అంది షబ్నమ్. కన్నీళ్ళతో అలాగే అని తలూపింది మిత్రవింద. విడవలేక విడుస్తున్నట్టుగా షబ్నమ్ ను విడిచిపెట్టి అబ్బాస్ తో ఇంట్లోంచి బయటకు వచ్చింది. అది మిలిట్రి క్వార్టర్స్ కనుక చుట్టు పక్కల ఇంట్లో దేదిప్యమానంగా లైట్లు వెలుగుతున్నాయి. అబ్బాస్ డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. మిత్రవింద అతని పక్కన కూర్చుంది. వెంటనే కారు స్టార్ట్ చేశాడు. కారు వేగంగా ముందుకు దూసుకుపోయింది. ఇస్లామాబాద్ లైట్ల వెలుగులో కొత్త పెళ్ళికూతరిలా మెరిసిపోతుంది. అబ్బాస్ రోడ్డు వైపు చూస్తూ డ్రైవ్ చేస్తునే ఓరగా మిత్రవింద వైపు చూశాడు.ఆమె ఈ ప్రపంచంలో లేదు. వెనక్కి వాలి కళ్ళు మూసుకుని ఉంది. ఆమె కుడిచెయ్యిమాత్రం మెడలో ఉన్న తాళిని ఆప్యాయంగా తడుముతోంది.ఆ దృశ్యంఎంతో అద్భుతంగా తోచింది అబ్బాస్ కు, డ్రైవ్ చేస్తున్నాడు కనుక సరిపోయింది. లేకపోతే అలాగే చూస్తూ ఉండిపోయేవాడు. తాళిబొట్టుకు ఆమె ఇస్తున్న ప్రాధాన్యత గౌరవం చూసి అతనికి ఎంతో ముచ్చటవేసింది. తనను అబ్బాస్ చూస్తున్నాడని మిత్రవిందకు తెలియదు. జరిగిన శుభకార్యం తలుచుకుని లోలోపల ఎంతో మురిసిపోతుంది. తాళిబొట్టుని స్పృశిస్తూ అదో రకమైన ఆలౌకికమైన ఆనందంలో మునిగిపోయింది. అరగంట తరువాత కారు సూపర్ బజార్ ముందు అగింది.

“మిత్రవింద సూపర్ బజార్ వచ్చేసింది”అన్నాడు అబ్బాస్ మెల్లగా మిత్రవింద చెవిలో. హిప్నటిక్ ట్రాన్స్ లోంచి బయటపడినట్టుగా ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది మిత్రవింద. “సారీ ఎందుకో కారణం తెలియదు కాని బాగా నిద్రపట్టేసింది”అంది నవ్వి.

“ఫర్వాలేదు. నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి”అన్నాడు అబ్బాస్. “చెప్పు”అంది మిత్రవింద. “మన ఇద్దరికి పెళ్ళయిన విషయం మూడో మనిషికి తెలియటానికి వీలులేదు. అందుకే తాళిబొట్టును ఎవరికి కనిపించకుండ దాచుకో”అన్నాడు.

“అంటే ఈ తాళిబొట్టుని వేసుకోకూడదని అంటావు”అంతేగా అంది నిరుత్సాహంగా.

“నీకు పరిస్థితి అంతా తెలుసు. ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ప్రస్తుతం మన రెండు దేశాల మధ్య అపార్థాలు నెలకొని ఉన్నాయి. ఎంతో మంది అమాయకులను చంపిన ఉగ్రవాదుల గురించి మీ వాళ్ళు తరుచూ అడుగుతున్నారు. ఇంకా వాళ్ళ గురించి ఆచూకి దొరకలేదని చెప్పుతున్నాం. పదేపదే ఈ మాట చెప్పటం నాకు మా డిపార్ట్ మెంట్ కు ఎంతో సిగ్గుగా ఉంది. అలాగని మా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదు. రాత్రి పగలు అని తేడా లేకుండ వాళ్ళ కోసం గాలిస్తునే ఉన్నాం. అయిన వాళ్ళ గురించి చిన్న క్లూ కూడా దొరకలేదు. అయిన ఏం ఫర్వాలేదు. ఈ రోజు కాకపోయిన రేపయిన వాళ్ళు దొరక్క పోరు. కాకపోతే కొంచం ఓపికగా వెతకాలి. ఆ పని మా వాళ్ళు చేస్తున్నారు. నా అద్వర్యంలో ఒక టీమ్ వాళ్ళను వెతకటానికి ఎప్పుడో బయలుదేరింది”అన్నాడు అబ్బాస్.

“ఇంకా ఎన్ని రోజులు ఇలా మనం దొంగచాటుగా కలుసుకుంటం”అంది మిత్రవింద. ఆమె మొహంలో అంతకుముందు ఉన్న సంతోషచాయలు లేవు. వాటి స్థానంలో నీలి నీడలు కమ్ముకున్నాయి. అబ్బాస్ ఆప్యాయంగా ఆమె చేతిని తన చేతులలోకి తీసుకున్నాడు. “నువ్వేం వర్రికాకు మిత్రవింద. అల్లా దయవల్ల మన పెళ్ళి జరిగిపోయింది. అలాగే మన చుట్టు కమ్ముకున్న సమస్యలు కూడా తొందరలోనే తొలగిపోతాయి. నువ్వు మాత్రం నేను చెప్పినట్టు నడుచుకో. ధైర్యంగా ఉండు. ఒకసారి ఉగ్రవాదలు నా చేతుల్లో పడిన తరువాత ఇంకే సమస్యలు ఉండవు. వాళ్ళను మీ ప్రభుత్వానికి అప్పగించి నా బాధ్యత తీర్చుకుంటాను. కాకపోతే కొన్ని రోజులు పడుతుంది. అంతవరకు మన విషయం ఎవరికి తెలియటానికి వీలులేదు. అనవసరంగా లేనిపోని సమస్యలలో మనం ఇరుక్కోకూడదు. అర్ధమైందనుకుంటాను”అన్నాడు మెల్లగా.

అలాగే అని తలూపింది మిత్రవింద. “సరే ఇక బయలుదేరు. ఇప్పటికే ఆలస్యమైంది. మీ ఆఫీసర్ కు కోపం రావచ్చు”అన్నాడు అబ్బాస్. మిత్రవింద అబ్బాస్ చేతిని మెల్లగా నొక్కి తన బ్యాగ్ తీసుకుంది. విడవలేక విడిచి వెళుతున్నట్టు అతన్ని విడిచి ముందుకు కదిలింది. రోడ్డు క్రాస్ చేసి అవతలవైపుకు చేరుకుంది. అక్కడ నిలబడి అబ్బాస్ కు టాటా అంటు చేతులు ఊపింది. అబ్బాస్ కూడా చేతులు ఊపాడు. ఒక్క క్షణం ఆలస్యం చెయ్యలేదు మిత్రవింద. బ్యాగ్ భుజానికి తగిలించుకుని గబగబ సూపర్ బజార్ లోపలికి వెళ్ళింది. మామలుగా ఉత్తచేతులతో వెళ్ళితే స్టాఫ్ తో పాటు అంబాసిడర్ కు కూడా అనుమానం వస్తుంది. అందుకే కొన్ని కాస్మోటిక్స్ కొనుక్కుని సంచిలో పెట్టుకుని సూపర్ బజార్ నుంచి బయటకు వచ్చింది. అప్పుడే డ్రైవర్ ఆమెకు ఎదురువచ్చాడు. చాల సేపటినుంచి మిత్రవింద రాకకోసం అతను ఎదురుచూస్తున్నాడు. ఆమె ఎంతకు రాకపోయేసరికి ఏమైందో అని కంగారుపడుతూ సూపర్ బజార్ లోపలికి వెళ్ళుతున్నాడు.

“మీరు బాగానే ఉన్నారు కదా మేడం”అన్నాడు డ్రైవర్ కంగారుగా.

“నాకేం కాలేదు. నేను బాగానే ఉన్నాను. అనుకోకుండ నా స్నేహితురాలు లోపల కలిసింది. ఇద్దరం కాఫీతాగుతూ కబుర్లు చెప్పుకునేసరికి ఈ వేళ అయింది”అంది మిత్రవింద.

“మీరు వెళ్ళి చాల సేపయింది.ఎంతకి రాకపోయేసరికి కొంచం కంగారుపడి ఇప్పుడే మీ కోసం లోపలికి రాబోతున్నాను. ఈ లోగా మీరే వచ్చారు. పది వెళదాం. ఇప్పటికే ఆలస్యమైంది”అంటు కారు దగ్గరకు నడిచాడు డ్రైవర్.

మిత్రవింద కారుడోర్ తెరిచి వెనుక సీటులో కూర్చుంది. డ్రైవర్ ముందు సీట్లో కూర్చుని కారుస్టార్ట్ చేశాడు. వాళ్ళు ఎంబసికి చేరుకునేసరికి ఎనిమిదిన్నర కావస్తోంది. గేటు దగ్గర ఉన్న సెక్యూరిటి వీళ్ళ కోసమే ఎదురుచూస్తున్నట్టుగా గేటు తెరిచి కూర్చున్నాడు. కారు వేగంగా లోపలికి దూసుకుపోయి పార్కింగ్ స్పేస్ లో ఆగింది. మిత్రవింద దిగి మెల్లగా లోపలికి వెళ్ళి చూసింది. అంబాసిడర్ చాంబర్స్ లో ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. లోపల అంబాసిడర్ ఏదో ముఖ్యమైన పనిలో ఉన్నాడని మిత్రవిందకు అర్ధమైంది. ఒక్కోక్కోరోజు అంబాసిడర్ రాత్రంతా తన చాంబర్స్ కూర్చుని పనిచేస్తూ ఉండటం మిత్రవిందకు తెలుసు.

తాళిని జాగ్రర్తగా లోపలికి తోసి తన క్వార్టర్స్ వైపు నడిచింది మిత్రవింద. తలుపు తాళం తీసి లోపలికి వెళ్ళింది. తరవాత తలుపులు గడియపెట్టి తన బెడ్ రూంలోకి వెళ్ళింది. బ్యాగ్ ను మంచం మీద పెట్టింది. అందులోంచి బురఖా తీసి జాగ్రత్తగా బీరువాలో పెట్టింది. ప్రస్తుతానికి దాని అవసరం ఇప్పుడు లేకపోవచ్చు. కాని భవిష్యత్తులో దాని అవసరం రావచ్చు. మంచం పక్కనే అలమారాలో ఆమె తల్లి తండ్రి కలిసి దిగిన ఫోటో ఉంది. దాని ముందు భక్తితో నిలబడి కళ్ళు మూసుకుంది మిత్రవవింద.

“అమ్మా నాన్న నాకు పెళ్ళిఅయిపోయింది. మీరు కోరినట్టుగానే జహీర అబ్బాస్ తో నా పెళ్ళి జరిగిపోయింది. ఈ రోజు కోసం మీరు ఎంతో ఆశతోఎదురుచూశారు. అది ఈరోజుకు నేరవేరింది. మీరు ఈ శుభకార్యం చూడలేనందకు నాకు ఎంతో బాధగా ఉంది. మీరు లేని లోటు స్పష్టంగా కనిపించింది. కాని అబ్బాస్ తల్లిని చూసిన తరువాత నా విచారం పటాపంచలైపోయింది. నన్ను తన కోడలుగా కాకుండ కన్న కూతురిలా ఆదరించింది. అక్కున చేర్చుకుంది. నాలో ఉన్న బాధను విచారాన్ని చేత్తో తీసేసినట్టుగా తీసేసింది. ఇప్పుడు నాకు చాల సంతోషంగా ఉందమ్మా. నీ కూతురిని ఇంకా ఏ లోటు లేదు. జహీర్ అబ్బాస్ నీడలో నా జీవితం సుఖంగా సాగిపోతుంది. జహీర్ అబ్బాస్ లాంటి భర్త షబ్నమ్ లాంటి అత్తగారు నాకు దొరకటం నిజంగా నా అదృష్టం. ఇంతకంటే నేను ఇంకేం కోరుకోను. మీరు ఎక్కడ ఉన్నా మీకు మనశాంతి కలగాలని ఆ దేవుడిని ప్రార్ధిస్తున్నాను”అంది మెల్లగా.

తల్లి తండ్రి గుర్తుకురావటంతో మిత్రవింద కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి. కొన్ని క్షణాలపాటు ఫోటో ముందు కళ్ళు మూసుకుని నిలబడింది. తరువాత తిరిగి బెడ్ రూంలోకి వచ్చింది. బట్టలు మార్చుకుని మంచం మీద పడుకుంది. ఇప్పుడు ఆమె మనస్సు చాల ప్రశాంతంగా ఉంది. ఎలాంటి అలజడి కాని అనుమానాలు కాని లేవు. కొన్ని రోజులకు ముందు ఇస్లామాబాద్ లో అడుగుపెట్టినప్పుడు చాల భయపడింది కంగారుపడింది. ముఖ్యంగా ఆమెకు భవిష్యత్తు అగమ్యగోచరంగా కనిపించింది. అలాగని అబ్బాస్ మీద నమ్మకం లేకకాదు. అతని మీద ఆమెకు ఎప్పుడు నమ్మకం ఉంది. అంతగా నమ్మకపోతే ఇంత దూరం వచ్చేది కాదు. ఇండియాలోనే ఎక్కడో అక్కడ ఉద్యోగం సంపాదించుకునేది. కేవలం ఇష్టంతోనే ఆమె ఈ ఉద్యోగంలో చేరలేదు. ప్రతి క్షణం అబ్బాస్ నీడలో గడపవచ్చని అతనితో మాట్లాడవచ్చని తరువాత పెళ్ళిచేసుకోవచ్చని భావించి ఇక్కడకు వచ్చింది. ఆ కోరిక ఈ రోజుతో తీరిపోయింది. అనుకున్నట్టుగానే అబ్బాస్ తో ఆమె పెళ్ళి జరిగిపోయింది. అది అతని తల్లి సమక్షంలో. ఇంతకంటే మిత్రవిందకు కావల్సింది ఏంఉంది.

జహీర్ అబ్బాస్ తన చాంబర్స్ లో కూర్చుని ఉగ్రవాదులకు సంబంధించిన ఫైలు చూస్తున్నాడు.

అతను నియమించిన ఏజంట్లు నసీర్ , మజీద్ ఖాన్ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. అయిన ఇంతవరకు వాళ్ళ ఆచూకి దొరకలేదు. ఆ ఇద్దరు ముష్కరులు ఎక్కడ దాక్కున్నారో ఏం చేస్తున్నారో ఎవరికి తెలియదు. కనీసం వాళ్ళు ఎక్కడ ఉండగలరో కూడా ఊహించలేకపోతున్నారు.

ఇప్పటికే రక్షణసంస్థలు ఆ ముష్కరుల కోసం దేశం అంతా గాలించాయి. మూలమూలలు వెతికాయి. కాని వాళ్ళ గురించి చిన్న క్లూ కూడా దొరకలేదు. ఎక్కడ ఉన్నారో ఎక్కడ దాక్కున్నారో అబ్బాస్ ఊహకు కూడా అందటం లేదు. వాళ్ళను పట్టుకోవటం అతని వృత్తి ధర్మం మాత్రమే కాదు, వ్యక్తిగత సమస్య కూడా. వాళ్ళను పట్టుకుంటే కాని దేశం మీద ఉన్న అపవాదు తొలగిపోదు. అదే సమయంలో రెండు దేశాలమధ్య నెలకొని ఉన్న అపార్థాలు తొలగిపోతాయి. మళ్ళీ రెండు దేశాలు స్నేహభావంతో మెలుగుతాయి. దీని వల్ల అతనికి మిత్రవిందను పెళ్ళిచేసుకోవటం చాల తేలికవుతుంది. వాళ్ళ పెళ్ళికి ఎవరు అభ్యంతరాలు చెప్పరు. కాని అది అంత తేలిక కాదని అతనికి తెలుసు. ఇంకా ఆ ఇద్దరు ఆచూకి తెలియలేదు. తెలిసిన తరువాత వాళ్ళను పట్టుకుని అతను స్వయంగా భారత్ అధికారులకు అప్పచెప్పాలి. అప్పుడు కాని అతని మెషిన్ పూర్తికాదు.

ఈ విషయం తలుచుకుంటే అబ్బాస్ మూడ్ బాగా అప్ సెట్ అయింది. దానికితోడు అతని తల్లి షబ్నమ్ కోడలు పిల్లను ఎప్పుడు తీసుకువస్తావని పోరుపెడుతోంది. ఇంకో వైపు మిత్రవింద తనని భార్యగా అందరికి పరిచయం ఎప్పుడు చేస్తావని అడుగుతోంది. ఈ ఇద్దరి మధ్య అతను పొకచెక్కలా నలిగిపోతున్నాడు. ఇద్దరి సమస్య తీరాలంటే ఒక్కటే మార్గం. ఆ నసీర్ మజీద్ ఖాన్ ఆచూకి తెలుసుకుని వాళ్ళను బందించటం. అందుకే ఈ రోజు పెందళాడే ఆఫీసుకు వచ్చాడు. అతని ఆలోచనలకు బ్రేక్ వేస్తూ టేబుల్ మీద టెలిఫోన్ మోగింది.

"సార్ నేను జీరాఫిని మాట్లాడుతున్నాను"అవతలనుంచి ఒక గొంతు వినిపించింది. కాల్ చేసింది ఎవరో జహీర్ అబ్బాస్ కు తెలుసు. అతను అబ్బాస్ ఇన్ ఫార్మర్. అతని అసలు ఎవరికి తెలియదు. కాని అందరికి అతను జీరాఫిగా మాత్రమే తెలుసు.

"చెప్పు జీరాఫి. ఏమిటి విషయం"? అడిగాడు అబ్బాస్. "అన్ని చోట్ల తిరిగాను సార్. నా వాళ్ళందరిని యాక్టివేట్ చేశాను. కాని ఆ ఇద్దరి ఆచూకి మాత్రం ఇంకా తెలియదు. కొండలు కోనలు నదులు అడవులు అన్ని చోట వెతికాను. కాని ఇంతవరకు వాళ్ళ గురించి చిన్న క్లూ కూడా దొరకలేదు"అన్నాడు అతను నిరుత్సాహంగా."కనీసం వాళ్ళ గురించి చిన్న సమాచారం కూడా దొరకలేదా"అడిగాడు అబ్బాస్. అతని మనస్సు ఓటమితో కుతకుతలాడిపోతుంది. "ఇంకా లేదు సార్. మా వాళ్ళు ఫోటో పుచ్చుకుని గల్లీ గల్లీ తిరిగారు. మనుష్యులు ఉండలేని చోటుకు కూడా వెళ్ళి వాకబు చేశారు. చివరకు కొండలు లోయలు అడవులలో కూడా గాలించారు. కాని ఏం ఫలితం కనిపించలేదు. వాళ్ళగురించి చిన్న ఆధారం కూడా దొరకలేదు. గాలిలో కలిసిపోయినట్టుగా మాయమైపోయారు. అయిన మీరేం వర్రికాకండి. రెట్టించిన ఉత్సాహంతో ఇంకా మా ప్రయత్నం కొనసాగిస్తాం. రెండు మూడు రోజులలో మీకు వాళ్ళ గురించి కనీసం చిన్న సమాచారం అయిన ఇస్తాం"అన్నాడు జీరాఫి. అబ్బాస్ భారంగా నిటుర్చి "అలాగే నీ కాల్ కోసం ఎదురుచూస్తూ ఉంటాను"అనిచెప్పి రిసివర్ క్రెడిల్ చేశాడు. తరువాత కూర్చిలో కూర్చుని భారంగా వెనక్కి వాలాడు.ఇంతలో మళ్ళి టెలిఫోన రింగ్ అయింది. ఈ సారి కూడా అతను ఏర్పాటుచేసిన ఏజంట్ కాల్ చేశాడు.

"క్యాప్టన్

"ఎంత వెతికిన నసరీ, మజీద్ ఖాన్ ఆచూకి ఇంకా దొరకలేదు. మన వాళ్ళు విసుగుపడకుండ అన్ని ప్రదేశాలు గాలిస్తున్నారు. కొన్ని చోట్ల హౌజ్ టూ హౌజ్ ఆపరేషన్ కూడా చేస్తున్నారు. ఆ దేశద్రోహులకు ఎవరైన ఆశ్రయం ఇస్తే తీవ్రపరిణామాలు ఎదురుకోవలసివస్తుందని కూడా హెచ్చరించాం. మన వాళ్ళు రాత్రిపగలు అని తేడాలేకుండ వాళ్ళకోసం గాలిస్తున్నారు. ఈ రోజు కాపోయిన రేపయిన వాళ్ళు దొరుకుతారు. మీరేం వర్రికాకండి. తొందరలోనే వాళ్ళ ఆచూకి తెలుసుకుంటాం"అన్నాడు అతను.

"ఒకే మీ ప్రయత్నాలు మీరు చెయ్యండి. మీ కాల్ కోసం ఎదురుచూస్తూ ఉంటాను బై "అని లైన్ కట్ చేశాడు అబ్బాస్. తరువాత రిసివర్ క్రెడిల్ చేసి భారంగా వెనక్కి వాలాడు. పది నిమిషాల తరువాత మరో కాల్ వచ్చింది. ఆ కాల్ చేసిన మనిషి కూడా నసీర్ గురించి మజీద్ ఖాన్ గురించి కాని శుభవార్త చెప్పలేదు. మిగతవాళ్ళు చెప్పినట్టుగానే రొటిన్ రిపోర్ట్ ఇచ్చాడు. అప్పుడే అప్రయత్నంగా అతనికి మిత్రవింద గుర్తుకువచ్చింది. దాంతో పాటు రేపు ఆమె పుట్టినరోజని కూడా జ్ఞాపకానికి వచ్చింది. చప్పున జేబులోంచి ఇంకో సెల్ తీసి ఆమెకు కాల్ చెయ్యబోయాడు. కొద్దిరోజులకు ముందే ఆ సెల్ నెంబర్ మిత్రవిందకు ఇచ్చాడు.

సెల్ తీసి రింగ్ చెయ్యబోతుంటే అదే సెల్ చప్పుడు చేసింది. డిస్ ప్లే మీద మిత్రవింద నెంబర్ కనిపించింది. ఉత్సాహంగా ఆన్ చేసి "చెప్పు మిత్రవింద అన్నాడు.

"నా గురించి పూర్తిగా మరిచిపోయినట్టున్నావు"అంది నిష్టురంగా.

అబ్బాస్ జవాబు చెప్పకుండ చిన్నగా నవ్వాడు. ఆమె ఎందుకు ఆ మాట అన్నదో అబ్బాస్ ఊహించకపోలేదు.

"నేను విచారంగా ఉంటే నీకు నవ్వులాటగా ఉందా"అంది చిరుకోపంతో.

"నీమీద కోపగించుకుంటే నేను బతకగలనా."

"మళ్ళీ ఎందుకు నవ్వుతున్నావు.?

“నీ పసిపిల్ల మనస్తతత్వానికి నవ్వు వచ్చింది. అందుకే నవ్వాను. సరే ఆ విషయం పక్కన పెట్టు. ఇంతకి ఎందుకు కాల్ చేసినట్టు”అడిగాడు అబ్బాస్. “ఎందుకు కాల్ చేశావని అడుగుతున్నావంటే నా విషయం నీకు గుర్తులేదని తెలుస్తోంది”అంది మిత్రవింద.“నువ్వు ఏ విషయం గురించి ఆడుగుతున్నావో నాకు బాగా తెలుసు. రేపు నీ పుట్టిన రోజు అంతేగా”అన్నాడు అబ్బాస్ నవ్వుతూ. “అబ్బా ఇప్పటికి ట్యూబ్ లైట్ లాంటి అయ్యగారి బుర్ర వెలిగింది”అంది మిత్రవింద మళ్ళీ గట్టిగా నవ్వుతూ.“నీ బర్తడేకు ఎలాంటి ప్రజంటేషన్ కావాలి”మెల్లగా అడిగాడు అబ్బాస్. నిజానికి ఈ రోజు సాయంత్రం వెళ్ళీ ఒక మంచి డ్రస్ కొనాలని అనుకున్నాడు అబ్బాస్. ఈ విషయం మిత్రవిందకు చెప్పకుండ సస్పెన్స్ లో పెట్టాలని అనుకున్నాడు.“ప్రత్యేకంగా ఇదే కావాలని అడగను. నీకు ఇష్టమైంది ఏం ఇచ్చిన తీసుకుంటాను”అంది మిత్రవింద. “అయితే నాకు ఇష్టమైందే నీకు ప్రెజంట్ చేస్తాను. ఏం ఇస్తానో మాత్రం ఇప్పుడు నీకు చెప్పను. చూసిన తరువాత నీకే తెలుస్తుంది”అన్నా అబ్బాస్.

“అబ్బాస్ నాదో చిన్న కోరిక”అంది మిత్రవింద.

“ఆజ్ఞాపించు. ఈ సేవకుడు తప్పకుండ తీరుస్తాడు.” “నవ్వులాటకు కాదు. సీరియస్ గానే చెప్పుతున్నాను. రేపు మనం ఎక్కడికైన వెళదాం.” “ఎక్కడికి వెళదాం? అది కూడా నువ్వే చెప్పు”అన్నాడు అబ్బాస్ నవ్వుతూ. “రేపు సాయంత్రం మంచి రెస్టారెంటుకు వెళ్ళీ భోజనం చేద్దాం”అంది మిత్రవింద. “అలాగే తప్పకుండ వెళదాం. ఏ హోటల్ కు వెళదాం”అడిగాడు అబ్బాస్. “నాకేం తెలుసు. నువ్వే డిసైడ్ చెయ్యి. ఇంకో చిన్న రిక్వెస్ట్”మెల్లగా అంది మిత్రవింద. “ఏమిటో చెప్పు.? “అత్తగారిని కూడా మనతో తీసుకువెళదాం.” “నాకు ఆవిడను ప్రతిచోటుకు తీసుకువెళ్ళాలనే ఉంది. కాని ఆవిడ మాత్రం ఇంటినుంచి కదలదు. ఎన్నోసార్లు చెప్పిచూశాను. బ్రతిమాలాను. అయిన తన మొండి పట్టువిడువలేదు ఆవిడ. రోజు ఇరవైనాలుగు గంటలు తన గదిలో కూర్చుని ఖురాన్ చదువుతూ గడుపుతుంది. ఎన్నోసార్లు మా ఆఫీసులో జరిగిన పార్టీలకు గెట్ టూ గెదర్ కు తీసుకువెళ్ళాలని ప్రయత్నించాను. కాని లాభం లేకుండ పోయింది. ఒక్కసారి కూడా నా కోరిక మన్నించి ఆవిడ నాతో రాలేదు. ఎంత బ్రతిమాలిన ఆవిడ తన వైఖరి మార్చుకోదని నాకు అర్థమైంది. అందుకే అప్పటినుంచి అడగటం మానేశాను” అన్నాడు అబ్బాస్. అతని గొంతులో అంతులేని నిరాశ కనిపించింది. తల్లి సన్యాసినిలా బతకటం అతను తట్టుకోలేకపోతున్నాడు.

అతని గొంతులో కనిపించిన బరువును చూసి మిత్రవింద కూడా ఫీలయింది. ఒక్క క్షణం పాటు ఆమె కూడ మాట్లాడలేకపోయింది.టున్నావా మిత్రవింద”మెల్లగా అడిగాడు అబ్బాస్.“వింటున్నాను. వింటుంటేనే ఇంత బాధగా ఉంది. నీకు ఎలా ఉంటుందో ఊహించుకోగలను. కాని ఈ సారి మాత్రం మనం ఊరుకోము. చేతులు కట్టుకుని నిలబడం. తప్పకుండ మనతో ఆవిడను కూడారెస్టారెంటుకు తీసుకువెళతాం”అంది మిత్రవింద దృఢంగా.“ఎలా మిత్రవింద? అమ్మ గురించి నీకు పూర్తిగా తెలుసు. చాల మొండి మనిషి. తను ఏదైన నిర్ణయం తీసుకుంటే అంత తేలికగా మార్చుకోదు”అన్నాడు అబ్బాస్.

“మొదటిసారి కలుసుకున్నప్పుడే ఆవిడ మనస్తత్వం వ్యక్తితత్వం నాకు పూర్తిగా అర్థమైంది. ఆవిడది ఒక విశిష్టమైన వ్యక్తితత్వం అని అప్పుడే నాకు తెలిసింది. అందుకే నేను చెప్పినట్టు చెయ్యండి. తను బయటకు రాకపోతే మిత్రవింద కూడా వెళ్ళదని గట్టిగా చెప్పండి. అప్పుడు తప్పకుండ

ఒప్పుకుంటుంది"అంది మిత్రవింద. "అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?"నేనంటే తనకు ఎంత ఇష్టమో ఆ రోజే నాకు బాగా తెలిసింది. నా సంతోషం కోసం ఆనందంకోసం ఆవిడ ఏమైన చేస్తుంది. దేనికైన ఒప్పుకుంటుంది. ఇంకేం అనుమానం పెట్టుకోకుండ నేను చెప్పినట్టు చెప్పు. ఫలితం తెలుసుకుని నువ్వే ఆశ్చర్యపోతావు"అంది మిత్రవింద.

"సరే నువ్వు ఇంతగా చెప్పుతున్నావు కనుక తప్పకుండ మాట్లాడతాను"ఎలాగు లైన్ లోకి వచ్చావు కనుక నీ పుట్టినరోజుకు నా అడ్వాన్స్ అభినందనలు అందుకో. మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే. ఉంటాను ఇప్పటికే ఆలస్యమైంది. బై "అన్నాడు. అబ్బాస్."రేపు కలుసుకుందాం బై"అని లైన్ కట్ చేసింది మిత్రవింద. అబ్బాస్ కూడా సెల్ఆఫ్ చేసి వెనక్కి వాలాడు. మాటవరుసకు మిత్రవిందతో తల్లిని ఒప్పిస్తానని అన్నాడు కాని అది అది అంత తేలిక కాదని అతనికి తెలుసు. ఇంతకుముందు ఎన్నోసార్లు ఇలాంటి విషయంలో చాల సార్లు తల్లి కొడుకుల మద్య వాగ్వివాదం జరిగింది. ఎంత బ్రతిమాలిన ఆవిడ అబ్బాస్ తో బయటకు రావటానికి ఒప్పుకోలేదు. అందుకే అప్పటినుంచి ఆవిడను ఆహ్వానించటం మానుకున్నాడు.    మళ్ళి చాల రోజుల తరువాత ఆదే విషయం గురించి తల్లిని అడగబోతున్నాడు. ఈ సారి కూడా అదే జవాబు ఇస్తుందని అతనికి తెలుసు. అయిన మిత్రవింద తృప్తికోసం తల్లితో మాట్లాడాలని అనుకున్నాడు.

టైం చూశాడు. సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది. ఇంకో గంట వరకు అతను ఆఫీసులోనే ఉండాలి. ఏ సమయంలో అయిన ఏజంట్లు కాల్ చెయ్యవచ్చు. సాయంత్రం అయిదుగంటలవరకు వాళ్ళు ఆఫీసు లాండ్ లైన్ కు కాల్ చేస్తారు. అయిదుగంటలు దాటిన తరువాత అతని సెల్ కు కాల్ చేస్తారు.పది నిమిషాల తరువాత ఒక ఏజంట్ దగ్గరనుంచి కాల్ వచ్చింది. అతను కూడా పెద్దగా సమాచారం ఇవ్వలేదు. అందరు ఇచ్చినట్టుగానే రోటిన్ గా మాట్లాడాడు. గంటలోపు దాదాపు పది కాల్స్ వచ్చాయి. కాని ఎవరు సనీర్ గురించి కాని మజీద్ ఖాన్ గురించి కాని సమాచారం ఇవ్వలేదు. సరిగ్గా అయిదుగంటలకు తన చాంబర్స్ నుంచి బయటకు వచ్చాడు అబ్బాస్. ఆలోచిస్తూ మెల్లగా పార్కింగ్ స్పేస్ లో ఉన్న తన వాహనం వైపు నడిచాడు. అతని బుర్రఅంతా సనీర్ మజీద్ ఖాన్ నిండి ఉన్నారు. దాదాపు దేశంలో ప్రతి చోట వాళ్ళకోసం ఏజంట్లు గాలించారు. చివరకు హౌజ్ టూ హౌజ్ ఆపరేషన్ కూడా చేశారు. కాని ఇంతవరకు వాళ్ళ గురించి చిన్న క్లూ కూడా దొరకలేదు. దొరుకుతుందో లేదో అని అనుమానంగా ఉంది. ఇలాంటి పరిస్థితి అబ్బాస్ కు ఎప్పుడు కలగలేదు. ఆలోచిస్తునే జీపులో కూర్చుని స్టార్ట్ చేశాడు. ఒక జెర్క్ ఇచ్చి జీపు వేగంగా ముందుకు కదిలింది. గమ్యస్థానం చేరుకునేంతవరకు అబ్బాస్ ఆ ఉగ్రవాదుల గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు. పార్కింగ్ స్పేస్ లో జీపు పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. వెంటనే ఆర్డర్లీ వచ్చి అతని చేతిలో ఉన్న బ్రీఫ్ కేసు అందుకున్నాడు.

అబ్బాస్ సోఫాలో కూర్చుని బూట్లు విప్పి తల్లి గదిలోకి వెళ్ళాడు. యధాప్రకారం తల్లి నేలమీద కూర్చుని ధ్యాన్యంలోఉంది. ఈ దృశ్యం అతనికి మాములే కనుక మెల్లగా వెళ్ళి ఆవిడ ఒడిలో తల పెట్టుకుని పడుకున్నాడు.చప్పున కళ్ళు తెరిచింది షబ్నమ్. చిన్న పిల్లవాడిలా తన ఒడిలో పడుకున్న కొడుకును చూసి చిన్నగా నవ్వింది. ఆవిడ పెద్దగా స్పందించలేదు. ఎప్పుడైన ఏదైన చిన్న సమస్య వచ్చినప్పుడు ఇలా తల్లి ఒడిలో పడుకోవటం అబ్బాస్ కు అలవాటు. అందుకే ఈ విషయాన్ని షబ్నమ్ సీరియస్ గా తీసుకోలేదు. ఇంతకుముందులాగే ఏదో ఆఫీసు సమస్యతో సతమతమవుతున్నాడని భావించింది."ఏమైంది అబ్బాస్. మళ్ళి ఆఫీసులో ఏదైన సమస్య వచ్చిందా"కొడుకు తలనిమురుతూ అడిగింది ఆమె.

“ఆఫీసు సమస్య అయితే ఏదో రకంగా కష్టపడి సరిచేసుకుంటాను. కాని నాకు వచ్చింది ఆఫీసు సమస్యకాదు”అన్నాడు భారంగా అబ్బాస్. “అఫీసు సమస్య కాదా మరి ఇంకేమిటి”ఆశ్చర్యంగా అడిగింది షబ్నమ్. అబ్బాస్ మాట్లాడకుండ లేచి కూర్చున్నాడు. తల్లివైపు జాలిగా చూసి సమస్య నీ వల్లే వచ్చింది “అన్నాడు.షబ్నమ్ బిత్తరపోయింది.“నా వల్ల సమస్య వచ్చిందా ఏమిటి నువ్వు మాట్లాడుతున్నది”అంది మెల్లగా.“అవునమ్మా నువ్వు నాతో ఎక్కడికి రావు. ఇరవైనాలుగుగంటలు ఇంట్లో కూర్చునే ఉంటావు. సరదగా అలా బయటకు వచ్చి పది మందితో తిరగటానికి ఇష్టపడవు. నా అధికారం కాని హోదా కాని నిన్ను ఏ రకంగాను సంతోషపెట్టలేకపోతున్నాయి”అన్నాడు బాధగా అబ్బాస్.కొడుకు వైపు జాలిగా చూసిందామే.“నేను సంతోషంగా లేనని నీకు ఎవరు చెప్పారు. నేను చెప్పానా”అందామే.“నువ్వు వేరేగా చెప్పాలా. చూస్తుంటే తెలియటంలేదా. నాతో పనిచేస్తున్నవాళ్ళ తల్లి తండ్రులు ఎంతో కలుపుగోలపుగా ఉంటారు. మా ఆఫీసులో జరిగే ప్రతి శుభకార్యానికి వాళ్ళు కూడా వస్తారు. ఎంతో సరదాగా నలుగురితో కలిసి మెలిసి పోతారు. మాతో పాటు వాళ్ళు సంతోషంగా ఆడుతారు పాడుతారు. చిన్నపిల్లులా గెంతులువేస్తారు. కాని నువ్వు మాత్రం అందరికి బిన్నంగా ఉంటావు. ఎక్కడికి నాతో రావు. చివరకు నా పుట్టినరోజు ఫంక్షన్ కు కూడా మాతో కలవవు. ఇది నాకు ఎంత బాధ కలిగిస్తుందో నీకు తెలియదు. ఒక్కోక్కోసారి ఏడుపు వస్తుంది. ఇంత పెద్ద ఉద్యోగంలో ఉండి కన్న తల్లిని సంతోషపెట్టలేకపోతున్నానని రోజు బాధతో రగిలిపోతున్నాను. ఇది నీకు కొంచం కూడా అర్థం కావటం లేదు. నీకోసం ఎన్నో ఖరీదైన చీరలు నగలు కొనిచ్చాను. అయిన ఒక్కోరోజు కూడా ఆ ఖరీదైన చీరలు కట్టుకోలేదు. నగలు పెట్టుకోలేదు. నీ ఈడు వాళ్ళందరు ఎంతో అందంగా అలంకరించుకుని బయట తిరుగుతున్నారు.

కాని నువ్వు మాత్రం ఎప్పుడు ఈ గది దాటి బయటకు రావు. కనీసం నలుగురితో సరదాగా మాట్లాడవు”అన్నాడు అబ్బాస్.అతని కళ్ళు పూర్తిగా తడిఅయ్యాయి. చాల రోజులనుంచి బిగపెట్టుకున్న బాధ విచారం కన్నీళ్ళ రూపంలో బయటకు వచ్చింది. తన కోసం ఎంతో కష్టపడిన తల్లిని సంతోషపెట్టలేకపోతున్నందుకు అతను లోలోపల కుమిలిపోతున్నాడు.కొడుకు బాధ షబ్నమ్ కు అర్థమైంది.ఆమె ఆప్యాయంగా కొడుకు చేతిని తన చేతులలోకి తీసుకుంది. “ఖరీదైన నగలు చీరలు మాత్రమే మనిషిని సంతోషపెట్టలేవు. అది మనస్సుకు సంబంధించింది. నేను సంతోషంగా లేనని నీకు ఎవరు చెప్పారు. నేను ఎప్పుడైన చెప్పానా. లేదే. నువ్వు ఏదేదో ఊహించుకుని బాధపడుతున్నావు. ఏ పరిస్థితిలో మీ నాన్నగారు మనిద్దరిని విడిచివెళ్ళారో నీకు బాగా తెలుసు. ఆ రోజు నుంచి నా జీవితంలో సుఖసంతోషాలు దూరమైపోయాయి. నా లక్ష్యం ఆశయం ఒక్కటే. ఎలాగైన మీ నాన్నగారి ఆశయం నెరవేర్చాలి. అందుకే రాత్రి పగలు యంత్రంలా కష్టపడ్డాను. నిన్ను ఇంతవాడిని చేశాను. నువ్వు కూడా చక్కగా చదువుకుని మీ నాన్నగారి కోరికను తీర్చావు. చాల సంవత్సరాలనుంచి ఒక రకమైన జీవితానికి నేను బాగా అలవాటుపడిపోయాను. కష్టాలు తప్ప సుఖాలు ఎరుగను.

అప్పుడు నాకు ఇది లేదని అది లేదని ఎప్పుడు అనుకోలేదు. కాని ఇప్పుడు అవి ఉన్నా వాటి గురించి నేను పట్టించుకోవటం లేదు. నాకు ఈ ప్రాపంచిక విషయాలమీద ఆసక్తి నశించింది. నీకోసమే నేను బతుకుతున్నాను. నువ్వు తెచ్చిన చీరలు నగలు నేను వేసుకోలేకపోవచ్చు. కాని నా కోడలు పిల్ల వేసుకుంటుంది. వాటిలో నా కోడలు అందాలను తనివితీరా చూసుకుంటాను. ఇంతకంటే నాకు మాత్రం ఇంకేం కోరిక ఉంటుంది. సందర్భం వచ్చింది కనుక చెప్పుతున్నాను. నిజానికి నేను చాల సంతోషంగా ఆనందంగా ఉన్నాను. ఏ తల్లి లేనంత ఆనందంగా ఉన్నాను. త్వరలోనే నా ఇంటికి కోడలు రాబోతుంది. నువ్వు తను ఆనందంగా ఇంట్లో తిరుగుతుంటే ఈ కళ్ళతో చూసే భాగ్యం నాకు దొరకబోతుంది. ఇంతకంటే ఈ వయస్సులో ఇంకేం కావాలి. నిజంగా మీ నాన్నగారి మీద ఒట్టు వేసి

చెప్పుతున్నాను. నేను ఎంతో ఆనందంగా ఉన్నాను. నన్ను ఎంతో ప్రేమతో చూసుకునే కొడుకు నాలో తన తల్లిని చూసుకునే కోడలు పిల్ల దొరకటం నిజంగా నా అదృష్టం. నేను పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం. దయచేసి ఇంకేప్పుడు ఈ ప్రసక్తి తేకు. నేను తట్టుకోలేను"అంది షబ్నమ్."అమ్మా రేపు మిత్రవింద పుట్టిన రోజు. చిన్న పార్టీ ఇవ్వాలని పట్టుపట్టింది. నేను కూడా సరే అన్నాను. కాని తను ఒక కండిషన్ పెట్టింది"అన్నాడు అబ్బాస్."కండిషన్ పెట్టిందా ఏమిటది"అంది ఆశ్యర్యంగా షబ్నమ్."పార్టీకి నువ్వు కూడా మాతో రావాలని అంది.""నేనెందుకు మీ మద్యలో పానకంలా పుడకలా. మీరిద్దరు హాయిగా ఆనందంగా వెళ్ళిరండి"అంది షబ్నమ్. "లాభం లేదమ్మా. నువ్వు నన్ను సమాధానపరిచినట్టు మిత్రవిందను సమాధానపరవటం సాధ్యం కాదు. తను నీలాగే చాల మొండిది. నువ్వు వస్తే కాని తను నాతో రానని గట్టిగా చెప్పింది"అన్నాడు అబ్బాస్. "నిజంగానే అలా చెప్పిందా"అంది అనుమానంగా షబ్నమ్."నీతో ఎప్పుడైన అబద్ధం చెప్పానా. కావాలంటే మిత్రవిందతో మాట్లాడు"అని సెల్ తీసి ఇవ్వబోయాడు.


"అవసరంలేదు. నేను నిన్ను నమ్ముతాను"అంటు కళ్ళు మూసుకుంది షబ్నమ్.ఆమె ఏం ఆలోచిస్తుందో అబ్బాస్ గ్రహించాడు. అందుకే డిస్ట్రబ్ చెయ్యకుండ మౌనంగా ఉండిపోయాడు. క్షణం తరువాత కళ్ళు తెరిచింది షబ్నమ్. అబ్బాస్ వైపు చూసి చిన్నగా నవ్వింది."సరే వస్తానని చెప్పు"అంది. ఒక్కసారిగా సంతోషంతో ఊగిపోయాడు అబ్బాస్. ఎగిరి గెంతులు వెయ్యాలనిపించింది అతనికి. అతికష్టంమీద తన ఉత్సాహాన్ని ఆపుకున్నాడు."ఈ శుభవార్త వెంటనే మిత్రవిందతో చెప్పాలి వస్తాను'అని చువ్వలా లేచి గదిలోంచి బయటకు వెళ్ళాడు అబ్బాస్. కొడుకు వాలకం చూసి చిన్నగా నవ్వుకుంది షబ్నమ్. తరువాత యధాప్రకారం ఖురాన్ చదవటంలో మునిగిపోయింది.గదిలోంచి బయటకు వచ్చిన అబ్బాస్ సెల్ తీసి మిత్రవిందకు కాల్ చేశాడు. అతని కాల్ కోసమే ఎదురుచూస్తుంది మిత్రవింద. వెంటనే రెస్పాండ్ అయింది.

"నీకో శుభవార్త మిత్రవింద. మనతో రావటానికి అమ్మ సంతోషంగా ఒప్పుకుంది"అన్నాడు అబ్బాస్. అతని గొంతులో ఎక్కడలేని సంతోషం ఆనందం కనిపిస్తోంది. ఒక అద్భుతమైన విషయం తెలుసుకున్నప్పుడు ఒక సైంటిస్ట్ ఎంతో సంబరపడతాడో అబ్బాస్ వాలకం కూడా ఇంచుమించు అలాగే ఉంది.

"మీ అమ్మగారు నా ప్రపోజల్ కు ఒప్పుకున్నారు అంతేగా"అంది మిత్రవింద నవ్వి."అరే ఈ విషయం నీకు ఎలా తెలుసు? ఆశ్చర్యంగా అడిగాడు అబ్బాస్."అవిడ మనతో కలిసి రావటం కంటే నీకు ఇంకో సంతోషకరమైన వార్త ఇంకేం ఉంటుంది""గుడ్ కరెక్టుగా ఊహించావు. తను రాకపోతే నువ్వు రావని చెప్పటంతో సరే అని ఒప్పుకుంది. సరే సమస్య తీరిపోయింది కనుక ఇక అసలు విషయానికి వస్తాను. రేపు సరిగ్గా ఆరుగంటలకు నువ్వు షాలిమార్ హెూటల్ కు వచ్చేయ్. మాములుగా కాదు బురఖా వేసుకుని రా. నా కొలిగ్స్ తరుచుగా ఆ హెూటల్ కు తమ ఫామిలితో వస్తుంటారు. నిన్ను కనుక చూస్తే అనుమానపడతారు. తరువాత లేని పోని సమస్యలు ఎదురుకోవలసివస్తుంది. బురఖా వేసుకుని వస్తే వాళ్ళు నిన్ను చూడలేరు. నువ్వు ఇండియన్ ఎంబసిలో పనిచేస్తున్న పొలిటకల్ అటాచి అని తెలుసుకోలేరు. నేను కూడా నువ్వు మా దూరపు చుట్టాలమ్మాయివని పరిచయం చేస్తాను."

"అలాగే నువ్వు చెప్పినట్టుగానే వస్తాను. కాకపోతే నేను డైరక్టుగా హెూటల్ కు రాను"అంది మిత్రవింద."అంటే? "మీ ఇంటికి వస్తాను. నా చేతులతో నా అత్తగారిని అలంకరిస్తాను. కాని ఈ విషయం నువ్వు అత్తగారితో చెప్పకు. సస్పెన్స్ గా ఉండనివ్వు.""అది అంత అవసరం అంటావా" అడిగాడు

అబ్బాస్. “తప్పదు. నా చేతులతో ఆవిడను అలంకరించాలని నా ఆశ. ఆ కోరిక అవకాశం ఇంత తొందరగా తీరుతుందని నేను ఊహించలేను. ఇంకేం మాట్లాడకు అబ్బాస్. సరిగ్గా అయిదుగంటలకు మీ ఇంటికి వస్తాను. డ్రైవర్ తో కాదు. నేనే కారు డ్రైవ్ చేసుకుంటువస్తాను”అంది మిత్రవింద.సరే అన్నాడు అబ్బాస్.




ఆ రోజు అంబాసిడర్ ఊళ్ళోలేడు. అర్జంట్ పని మీద ఢిల్లీ వెళ్ళాడు. ఒక ముఖ్యమైన విషయం మాట్లాడటానికి ఆయన ఇండియన్ ప్రైమ్ మినిస్టర్ ను కలవటానికి వెళ్ళాడని మిత్రవిందకు అర్థమైంది. అందుకే పెద్దగా పని లేక పోయినా తన చాంబర్స్ లోనే కూర్చుంది మిత్రవింద. కొన్ని పెండింగ్ ఫైల్స్ చూస్తూ బిజిగా ఉండి పోయింది. నిన్న అబ్బాస్ తో మాట్లాడిన మాటలు పదే పదే ఆమెకు గుర్తుకువస్తున్నాయి. ఆమెకు చాల సంతోషం గాను ఉద్వేగం గాను ఉంది. ఇస్లామాబాద్ వచ్చి ఎన్నో రోజులైంది. కాని ఒక్కసారి కూడా అబ్బాస్ తో ఏకాంతంగా గడిపే అవకాశం దొరక లేదు. కాని ఈ రోజు అది దొరక బోతుంది. అందుకే ఈ పుట్టిన రోజు తన జీవితంలో ఒక ప్రత్యేకమైన రోజుగా భావిస్తోంది ఆమె. ఈ శుభ సందర్భంలో ఏ డ్రస్సు వేసుకోవాలో ముందే నిర్ణయించుకుంది మిత్రవింద. చాలా రోజులకు ముందు తన కొలిగ్స్ తో కలిసి ఒక పెద్ద మాల్ కు వెళ్ళింది. అక్కడ ఒక ఖరీదైన చూడీదార్ ఆమె దృష్టిని ఆకర్షించింది. మంచి డిజైన్ తో జరితో చాల అందంగా ఆకర్షణీయంగా ఉంది అది. ఆ డ్రస్సును చూడగానే మిత్రవింద దాని మీద మనస్సు పారేసుకుంది. రాబోయే పుట్టిన రోజున వేసుకోవటానికి ఈ డ్రస్సు చక్కగా సరి పోతుందని భావించింది. అందుకే ఖరీదు ఎక్కువ అయినా వెంటనే కొనుక్కుంది. తరువాత దాన్ని జాగ్రత్తగా బీరువాలో పెట్టి తాళం వేసింది. ఈ రోజు అదే డ్రస్సు వేసుకుని అబ్బాస్ కు కనువిందు చెయ్యబోతుంది. ఆ విషయం తలుచుకుంటే మిత్రవింద శరీరం దూదిపింజలా ఎగిరి పోతోంది.

ఈ రకమైన ఆలోచనలతో ఆమె సతమతమవుతుంటే లంచ్ టైమ్ వచ్చింది. ఫైలు మూసి తన

చాంబర్స్ నుంచి బయటకు వచ్చింది మిత్రవింద. అప్పుడే మిగత స్టాఫ్ లంచ్ చెయ్యటానికి క్యాంటిన్ వైపు నడుస్తున్నారు. కాని మిత్రవింద మాత్రం వాళ్ళతో కలవలేదు. సాయంత్రం పార్టి గురించి తలుచకుంటుంటే ఆమె కడుపు నిండిపోయింది.

బ్యాగ్ లోంచి సెల్ తీసి అబ్బాస్ కు కాల్ చేసింది. ఫోన్ రింగ్ అవుతుంది కాని అబ్బాస్ వైపు నుంచి రెస్పాన్స్ లేదు. సెల్ ఆఫ్ చేసి మళ్ళీ చేసింది. ఈసారి కూడా రింగ్ పోతుంది కాని అవతల నుంచి రెస్పాన్స్ లేదు. విసుగ్గా సెల్ ఆఫ్ చేసి తన క్వార్టర్స్ వైపు దారితీసింది. క్వార్టర్స్ చేరుకుని లోపలికి వెళ్ళింది. అద్దం ముందు నిలబడి తనని తాను చూసుకుంది. మెడలో ఠీవిగా వేలాడుతోంది అబ్బాస్ కట్టిన తాళిబొట్టు. మిత్రవింద పూర్తిగా క్లోజ్ నెక్ బ్లౌజ్ వేసుకుంటుంది. అందుకే ఎవరికి తాళబొట్టు కనిపించే అవకాశం లేదు.

తాళిబొట్టును జాగ్రత్తగా తీసి మంచం మీద పెట్టింది. తరువాత రిఫ్రెష్ అయి కిచెన్ లోకి వెళ్ళింది. కాఫీ తాగుతూ బీరువాలో లోంచి డ్రస్సు తీసి మంచం మీద పెట్టింది. ఆ డ్రస్సు అబ్బాస్ కు కూడా నచ్చుతుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. దాదాపు ఇద్దరి అభిరుచులు అభిప్రాయాలు ఒక్కటే. కొంచం సేపు ఇంట్లో గడిపి తిరిగి తన చాంబర్స్ కు వచ్చేసింది మిత్రవింద. నాలుగు గంటల వరకు రొటీన్ పనులు చూస్తూ ఉండి పోయింది. ఆ రోజు వచ్చిన న్యూస్ పేపర్స్ అన్ని క్షుణ్ణంగా చదివింది. వాటిలో పాకిస్థాన్ ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని తన డైరీలో నోట్ చేసుకుంది. కొన్ని క్లిప్పింగ్స్ కట్ చేసి ఒక ఫైలులో ఫైలు చేసింది. ఈ తతంగం అంతా ముగిసే సరికి నాలుగు గంటలవుతోంది. ఆమె బయలు దేరే సమయం వచ్చింది. ఫైల్స్ మిగత డాక్యుమెంట్స్ జాగ్రత్తగా బీరువాలో పెట్టి తాళం వేసింది. తరువాత చాంబర్స్ నుంచి బయటకు వచ్చింది. తిన్నగా అంబాసిడర్ తరువాత ఆఫీసర్ చాంబర్స్ లోకి వెళ్ళింది.

“హల్లో మిత్రవిందగారు ఏమిటి విషయం నా చాంబర్స్ లో అడుగుపెట్టారు” చలోక్తిగా అడిగాడు ఆ జూనియర్ ఆఫీసర్. “మీ పర్మిషన్ కోసం వచ్చాను”అంది నవ్వుతూ మిత్రవింద.

“ఏ విషయంలో” అడిగాడు అతను.

“ఈ రోజు నేను ఒక గంట ముందే వెళ్ళి పోవాలనుకుంటున్నాను. దానికి మీ అనుమతి కావాలి” అంది మిత్రవింద.

“ఎనీ స్పెషల్ అకేషన్?

“అలాంటిది ఏం లేదు. కొంచం ఇంట్లో పని ఉంది” అంది మిత్రవింద.

“అలాగే వెళ్ళండి” అన్నాడు అతను.

మిత్రవింద అతనికి ద్యాంక్స్ చెప్పి గదిలోంచి బయట పడింది. తన చాంబర్స్ తలుపులకు తాళం వేసి క్వార్టర్స్ చేరుకుంది. తలుపులు గడియ పెట్టి గబగబ తయారైంది. మాల్ లో కొన్న డ్రస్సు వేసుకుంది. తరువాత బయటకు కనిపించకుండ తాళి కట్టుకుంది. తరువాత అద్దంలో తనని తాను చూసుకుంది. తాళి కనిపించటం లేదని నిర్ధారణ చేసుకున్న తరువాత గదిలోకి వెళ్ళింది. బ్యాగ్ లో బురఖా డ్రస్సు పెట్టుకుని క్వార్టర్స్ లోంచి బయట పడింది. ఇంకా స్టాఫ్ ఎవరు బయటకు రాలేదు. చుట్టూ నిశబ్దంగా ఉంది. మెల్లగా పార్కింగ్ స్పేస్ లో ఉన్న తన కారు దగ్గరకు చేరుకుంది.

“నన్ను రమ్మంటరా మేడం” అక్కడే నిలబడి ఉన్న డ్రైవర్ అడిగాడు.

“అవసరం లేదు. నేనే డ్రైవ్ చేస్తాను. ద్యాంక్స్“ అని చెప్పి కారు స్టార్ట్ చేసింది. బ్యాగ్ ను తన పక్కనే పెట్టుకుంది. మరు క్షణం కారు వేగంగా మెయిన్ గేటు లోంచి బయటకు దూసుకు పోయింది. కారు కొంచం దూరం వెళ్ళిన తరువాత పేవ్ మెంట్ పక్కన కారు ఆపింది. కారు కిటికి తలుపులు మూసి బ్యాగ్ లోంచి బురఖా డ్రస్సు తీసి వేసుకుంది. తరువాత కారు స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చింది. ఒక్కసారి అబ్బాస్ ఇంటికి వెళ్ళినా తేలికగా అతని ఇల్లు గుర్తు పట్ట గలిగింది. పోర్టికోలో కారు అపి లోపలికి వెళ్ళింది. పోయిన సారి అబ్బాస్ ఇంటికి వచ్చినప్పుడు బురఖా లోనే వచ్చింది. అందుకే సెక్యూరిటి వెంటనే గుర్తు పట్టి సెల్యూట్ చేసి గేటు తెరిచాడు.

లోపల ఆమె రాక కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు అబ్బాస్ షబ్నమ్.

“ఏం ప్రాబ్లం లేదు కదా” అడిగాడు అబ్బాస్.

“ఏం లేదు నువ్వు చెప్పినట్టుగానే బురఖా వేసుకుని వచ్చాను కదా” అంది మిత్రవింద.

“తొందరగా తయారవ్వండి. ముందు అమ్మని ముస్తాబు చెయ్యి. తరువాత నీకు నీ పుట్టిన రోజు ప్రెజెంటేషన్ ఇస్తాను” అన్నాడు అబ్బాస్.

“నాకు ఎందుకు ఈ ముస్తాబు అంతా. నన్ను నేనుగా ఉండనివ్వండి” అంది షబ్నమ్ ఇబ్బందిగా చూస్తూ.

మిత్రవింద ఆవిడ మాటలు పట్టించుకోకుండ గదిలోకి తీసుకు వెళ్ళింది. పది నిమిషాల తరువాత

షబ్నమ్ ను వెంటపెట్టుకుని బయటకు వచ్చింది. తల్లిని చూసి ఒక్కసారిగా ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు అబ్బాస్. మిత్రవింద ఆవిడను ఎంతో అందంగా డిగ్నిఫైడ్ గా ముస్తాబు చేసింది. ఒక పెద్ద మిలిటరీ అధికారి తల్లి ఎలా ఉండాలో అచ్చంగా అలాగే ఉంది షబ్నమ్.

అబ్బాస్ ఒక్క క్షణం పాటు తల్లి వైపు అలాగే చూస్తూ ఉండి పోయాడు. షబ్నమ్ మాత్రం సిగ్గుగా నవ్వింది.

"చాల బాగుంది మిత్రవింద. ఇదిగో నీ బర్తడ్ ప్రెజెంటేషన్" అని ఒక పాకెట్టు మిత్రవిందకు అందించాడు. అతనికి ధ్యాంక్స్ చెప్పి అది తీసుకుని గదిలోకి వెళ్ళింది. అయిదు నిమిషాల తరువాత అబ్బాస్ తెచ్చిన డ్రస్సు వేసుకుని బయటకు వచ్చింది మిత్రవింద. తల్లి కొడుకులు ఇద్దరూ మెస్మరైజ్ అయినట్టు చూస్తూ ఉండిపోయారు. అతను తెచ్చిన డ్రస్సు చక్కగా మిత్రవిందకు సూట్ అయిపోయింది. అతికినట్టుగా సరిపోయింది.

"చాల బాగుంది కోడలు పిల్ల. నీ వల్ల బట్టలకు అందం వచ్చిందో లేక బట్టల వల్ల నీలో ఆకర్షణ ఎక్కువైందో చెప్పటం కష్టం" అంది షబ్నమ్ నవ్వుతూ.

అబ్బాస్ కూడా నిజమే అన్నట్టుగా తలూపాడు.

"ఇలాగే ఒకరినొకరు పొగడ్తూ ఉంటే టైం అయిపోతుంది. నేను ఇంకా మీ కోడలుగా ఇంట్లో అడుగు పెట్టలేదు. ఇంకా ఇండియన్ ఎంబసిలో పని చేస్తున్న పొలిటికల్ అటాచిని. అది మీరు మరిచి పోయినట్టున్నారు" అంది మిత్రవింద.

షబ్నమ్ ఒక్కసారిగా గట్టిగా నవ్వింది. చాలా సంవత్సరాల తరువాత తల్లి మనసారా నవ్వటం ఇప్పుడే చూస్తున్నాడు అబ్బాస్. అతనికి ఎంతో సంతోషం కలిగింది.

"సరే బయలు దేరండి" అంటు గదిలోంచి బయటకు వచ్చాడు అబ్బాస్. అతని వెనుక షబ్నమ్ బయలు దేరింది. చివరగా పైన బురఖా వేసుకుని మిత్రవింద బయలు దేరింది. ముగ్గురు వెళ్ళి కారులో కూర్చున్నారు. డ్రైవర్ ముందుకు రాబోతుంటే అబ్బాస్ వారించాడు.

"ఈ రోజు నేనే డ్రైవ్ చేస్తాను. నువ్వు అవసరం లేదు" అన్నాడు అబ్బాస్. డ్రైవర్ అక్కడే నిలబడి పోయాడు. అబ్బాస్ డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. షబ్నమ్ వెనుక సీటులో కూర్చుంది. మిత్రవింద కూడా వెనుక కూర్చోబోతుంటే వారించింది షబ్నమ్.

"నా దగ్గర కూర్చోవటం ఎందుకు. వెళ్ళి అబ్బాయి పక్కన కూర్చో" అంది నవ్వుతూ.

మిత్రవింద కూడా నవ్వి వెళ్ళి అబ్బాస్ పక్కన కూర్చుంది. క్షణం తరువాత కారు స్టార్ట్ అయి వేగంగా ముందుకు దూసుకు పోయింది. గేటు దాటి మెయిన్ రోడ్డు మీదకు ప్రవేశించింది. చాల రోజుల తరువాత భర్తతో కారులో వెళ్ళటం ఆమెకు చాల ఆనందంగా ఉంది. అంతకు పై పెచ్చు ఉద్వేకంగా కూడా ఉంది. ఇది ఒక మంచి శకునంగా భావిస్తోంది ఆమె. త్వరలోనే ఇద్దరు కలిసి జీవించే అవకాశం వస్తుందని నమ్మకంగా ఉంది ఆమెకు.

అరగంట తరువాత కారు షాలిమార్ రెస్టారెంటు ముందు ఆగింది. అప్పటికే హొటల్ పార్కింగ్ స్పేస్ కార్లతో నిండి పోయింది. ఎలోగో సందు చూసుకుని తన కారు పార్క్ చేశాడు అబ్బాస్. తరువాత ముగ్గురు లోపలికి వెళ్ళారు. లోపల టేబుల్స్ అన్ని దాదాపు నిండిపోయాయి. అంతకు ముందే అబ్బాస్ తమ కోసం ఒక టేబుల్ రిజర్వ్ చేశాడు. అందరు వెళ్ళి ఆ టేబుల్ ముందు కూర్చున్నారు. అ ప్రాంతంలో పెద్దగా వెలుతురు లేదు. కాని ప్రతి టేబుల్ పైన ఒక నీలం రంగు బల్బ్ వెలుగుతోంది. అందు లోంచి వస్తున్న కాంతి టేబుల్ మీద పడుతోంది. అంతకు మించి చుట్టు పక్కల ఎలాంటి వెలుతురు లేదు.

అబ్బాస్ కు ఎదురుగా షబ్నమ్ మిత్రవింద కూర్చున్నారు. హొటల్ లో అడుగు పెట్టిన వెంటనే తన మొహం మీద ఉన్న బురఖాను తీసేసింది మిత్రవింద. బల్బ్ లోంచి వస్తున్న కాంతి ఆమె మొహం మీద పడతోంది. దాని వల్ల ఆమె మొహం వింత కాంతితో మెరిసి పోతుంది.

"ఏం ఆర్డర్ చెయ్యమంటావు మిత్రవిందా" బేరర్ ఇచ్చిన మెను కార్డ్ చూస్తూ అడిగాడు అబ్బాస్.

"పుట్టిన రోజు ఫంక్షన్ నాదే అయినా పార్టీ ఇస్తుంది మీరు..అందుకే మీరు ఆర్డర్ చెయ్యటం బాగుంటుంది" అంది మిత్రవింద.

అబ్బాస్ ముగ్గురికి సౌత్ ఇండియన్ తాలీ ఆర్డర్ చేశాడు.

పది నిమిషాల తరువాత బేరర్ భోజనం తీసుకు వచ్చాడు. వాళ్ళ మద్య వాటిని సర్ది వెళ్ళి పోయాడు. ముగ్గురూ భోజనం చెయ్యటం మొదలు పెట్టాడు. అప్పుడే అబ్బాస్ కాని మిత్రవింద కాని ఊహించని అనూహ్యమైన విషయం జరిగింది.

అబ్బాస్ టేబుల్ వెనుక కూర్చున్న ఒక వ్యక్తి అప్పుడే టిఫిన్ చేసి లేచి నిలబడ్డాడు. క్యాజువల్ గా వెనక్కి తిరిగి చూశాడు. భోజనం చేస్తున్న అబ్బాస్ ను చూడగానే అతని మొహం విప్పారింది.

"హల్లో క్యాప్టన్" అన్నాడు ఆ వ్యక్తి. "హల్లో అమానుల్లా" అన్నాడు అబ్బాస్ కూడా నవ్వుతూ.

“చాల రోజులైంది మనం కలుసుకుని కదూ” అన్నాడు అమానుల్లా.

“రోజులు కాదు సంవత్సరాలు. నిన్ను చూసినందుకు నాకు చాల సంతోషంగా ఉంది అమానుల్లా” అన్నాడు అబ్బాస్.

“నాకు కూడా ఫ్యామిలితో ఎంజాయ్ చెయ్యటానికి వచ్చినట్టుగా ఉన్నావు. మద్యలో ఇబ్బంది పెట్టినట్టున్నాను. వస్తాను” అని అమానుల్లా వెనక్కి తిరిగ బోయాడు.

“ఎలాగు వచ్చావు కదా. నా వాళ్ళను పరిచయం చేస్తాను. ఈవిడ నా కన్న తల్లి పేరు షబ్నమ్. ఇతను అమానుల్లా అని నాకు మంచి స్నేహితుడు. వేరే డిపార్ట్ మెంట్ లో క్యాప్టన్ గా ఉంటున్నాడు” అని ముందు తన తల్లికి పరిచయం చేశాడు. తరువాత మిత్రవిందను పరిచయం చేశాడు.

“ఈమే పేరు బెనజీర్. మాకు దూరపు చుట్టం. ఇస్లామాబాద్ కు సైట్ సీయింగ్ కు వచ్చింది” అని మిత్రవిందను పరిచయం చేశాడు.

“హల్లో “ అన్నాడు అమానుల్లా” నవ్వుతూ మిత్రవింద వైపు చూసి.

మిత్రవింద కూడా "హలో" అంది. క్యాజువల్ గా ఆమె మొహం వైపు చూసిన అమానుల్లా ఆశ్చర్య పడ్డాడు. మిత్రవిందను ఇంతకు ముందు ఎక్కడో చూసిన అనుభూతి కలిగింది.

“మిమ్మల్ని ఇంతకు ముందు ఎక్కడో చూసినట్టుగా ఉంది” అన్నాడు అమానుల్లా.

మిత్రవింద షబ్నమ్ కమ్చీ దెబ్బ తిన్నట్టు ఉలిక్కి పడ్డారు.“అలా జరిగే అవకాశం లేదు. బెనజీర్ ఇంతకు ముందు ఒక్కసారి కూడా ఇస్లామాబాద్ రాలేదు. తను తన అమ్మ నాన్నలతో కరాచిలో ఉంటుంది” అన్నాడు అబ్బాస్.

“అఫ్ కోర్స్ అది నిజమే కావచ్చు. కాని ఈ మద్యనే ఈ అమ్మాయి లాంటి అమ్మాయిని ఎక్కడో చూశాను. కాని ఎక్కడ చూశానో మాత్రం గుర్తుకు రావటం లేదు” అన్నాడు అమానుల్లా. అబ్బాస్ తేలికగా నవ్వాడు.

“మనిషిని పోలీన మనిషి ఉండటం సహజం. ఏ మాత్రం రక్త సంబంధం లేకుండ ఇద్దరు వ్యక్తులు ఒకేలా ఉండటం మనం తరుచు చూస్తూ ఉంటాము. అలాంటి వాళ్ళను డోపుల్ గ్యాంగర్ అంటారు.

నిజానికి ఆ వ్యక్తుల మధ్య ఎలాంటి రక్త సంబంధం ఉండదు. వాళ్ళు చుట్టాలు కానీ బంధువులు కాని కారు. ఇద్దరి కుటుంబాలకు కొంచం కూడా సంబంధం ఉండదు. అయిన ఇద్దరు దాదాపు ఒకేలా ఉంటారు. అలాంటి మనుష్యులు చాలా మంది ఉన్నారు. బహుశా నువ్వు బెనజీర్ డోపుల్ గ్యాంగర్ ను చూసిఉంటావు" అన్నాడు అబ్బాస్ నవ్వి.

అమానుల్లా కూడా నిజమే సుమా అన్నట్టుగా తల ఆడించాడు. దాంతో మిత్రవింద షబ్నమ్ కూడా తేలికగా నిట్టూర్చారు.

రెండు క్షణాల తరువాత అమానుల్లా బై చెప్పి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ముగ్గురూ భోజనం ముగించారు. వాళ్ళు బిల్ చెల్లించి హోటల్ నుంచి బయటకు వచ్చే సరికి దాదాపు తొమ్మిది గంటలు అవుతుంది. మామూలుగా అయితే ఎంబసి రూల్ ప్రకారం ఉద్యోగస్థులు ఎనిమిది గంటలకు ఎంబసి చేరుకోవాలి. ఒకవేళ ఆలస్యం అవుతుందని అనుకుంటే సంబంధిత అధికారికి కాల్ చేసి చెప్పాలి. అంబాసిడర్ ఆఫీసులో లేడు. అర్జంట్ పని మీద ఢిల్లీ వెళ్ళాడు. రావటానికి రెండు రోజులు పడుతుంది. అందుకే మిత్రవింద ఇన్ చార్జ్ అధికారి పర్మిషన్ తీసుకుంది.

ఆ విషయం కాదు మిత్రవింద ఆలోచిస్తుంది. అమానుల్లా గురించి మధన పడుతోంది. ఇంత వరకు ఆమెకు అబ్బాస్ కు ఉన్న సంబంధం గురించి ఎవరికి తెలియదు. ఇప్పుడు ఆనుకోకుండా విలన్ లా ఈ అమానుల్లా వచ్చి ఊడి పడ్డాడు. ఆమెను ఎక్కడో చూసినట్టు తన అనుమానం వెలిబుచ్చాడు. అతను ఎక్కడ చూశాడో మిత్రవింద ఊహించింది. కొన్ని రోజులకు ముందు అంబాసిడర్ కొత్తగా తను చార్జ్ తీసుకుంటున్నప్పుడు పెద్ద పార్టీ ఇచ్చాడు. దానికి పాకిస్థాన్ రాజకీయ నాయకులతో పాటు చాల మంది పెద్ద అధికారులు కూడా వచ్చారు. ఆ ఫంక్షన్ కు అమానుల్లా కూడా వచ్చి ఉంటాడు. అక్కడే ఆమెను ఒక ఇండియన్ పొలిటికల్ అటాచిగా ఆమెను చూసి ఉంటాడు. అది విషయం.

"ఏమిటి ఆలోచిస్తున్నావు" అన్నాడు అబ్బాస్.

మిత్రవింద ఆలోచన నుంచి తేరుకుని "అమానుల్లా గురించి ఆలోచిస్తున్నాను. అతని వల్ల మనకు ప్రమాదం వస్తుందేమో అని భయపడుతున్నాను" అంది.

"ఆ రోజు నాతో పాటు అతను కూడా ఆ పార్టీకి వచ్చాడు. అప్పుడు నిన్ను చూసి ఉంటాడు. అందుకే ఎక్కడో చూశానని అనుమానం వ్యక్తం చేశాడు" అన్నాడు అబ్బాస్.

"నాకు చాల భయంగా ఉంది అబ్బాస్" అంది మెల్లగా మిత్రవింద.

అబ్బాస్ ఏదో మాట్లాడ బోయాడు. అప్పటి వరకు మౌనంగా ఉన్న షబ్నం అందుకుంది.

"నువ్వేం భయపడకు. ధైర్యంగా ఉండు. అంతా అబ్బాస్ చూసుకుంటాడు. ఇంకా కొన్ని రోజులు మీరిద్దరు ఈ అవస్థ పడాలి. తరువాత మీ పెళ్ళి అట్టహాసంగా అందరి సమక్షంలో జరుగుతుంది. ఆ

తరువాత మీరు ఎవరికి భయ పడవలసిన పని లేదు. అంత వరకు కొంచం అప్రమత్తంగా ఉంటే చాలు."

"అమ్మ చెప్పింది సబబుగానే ఉంది. ఇంకా కొన్ని రోజులు ఓపిక పట్టు చాలు. ఈ లోగా ఆ ముష్కరులను పట్టుకుని మీ ప్రభుత్వానికి అప్పగిస్తాను. తరువాత మన రెండు దేశాల మధ్య ఉన్న అపార్ధాలు తొలగి పోతాయి. మళ్ళీ మన రెండు దేశాలు స్నేహ భావంతో మెలుగుతాయి. ఇది చెప్పినంత తేలిక కాదని నాకు తెలుసు. కొంచం కష్ట పడ వలసి వస్తుంది. అయిన ఏం ఫర్వాలేదు. తప్పకుండా సాధిస్తాను. నువ్వు మాత్రం లేని పోని భయాలు మనస్సులో పెట్టుకుని బాధ పడకు" అన్నాడు అబ్బాస్.

మిత్రవింద తేలికగా నిట్టూర్చి పలచగా నవ్వింది. ఆమె నవ్వు చూసి షబ్నం కూడా రిలాక్స్ అయింది. ఆ తరువాత ముగ్గురు బయలు దేరారు. ఇంటికి చేరుకున్న తరువాత షబ్నమ్ ఉన్నట్టుండి మిత్రవిందను దగ్గరకు తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుంది. అబ్బాస్ ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. మిత్రవిందకు మాత్రం ఆ స్పర్శ తల్లి స్పర్శను మరిపిస్తోంది. అచ్చంగా ఆమె కన్న తల్లి ముట్టుకున్నట్టుగానే ఉంది. అందుకే తన్మయత్వంతో కొన్ని క్షణాలు అలౌకికమైన ఆనందం అనుభవిస్తూ అచేతనంగా ఉండి పోయింది.

"జాగ్రత్తగా ఉండు కోడలు పిల్లా. ఏం భయపడకుండ వెళ్ళు" అంది షబ్నమ్.

మిత్రవిందకు కొంచెం కూడా వాళ్ళను విడిచి వెళ్ళాలని లేదు. అక్కడే ఉండిపోవాలని ఉంది. అందుకే బయలుదేరటం ఇష్టం లేక పోయినా బలవంతంగా వాళ్ళ దగ్గర వీడ్కోలు తీసుకుని బయలు దేరింది. తన కారులో కూర్చుని స్టార్ట్ చేసింది. క్షణం తరువాత కారు వేగంగా ఇండియన్ ఎంబసి వైపు దూసుకు పోయింది.


ఆ రోజు చలి విపరీతంగా ఉంది. రోడ్డు మీద జన సంచారం కూడా తక్కువగా ఉంది. అప్పుడప్పుడు లారీలు బస్సులు మాత్రం వేగంగా దూసుకు పోతున్నాయి. ఆకాశంలో చంద్రుడు మెరిసి పోతున్నాడు. మేము కూడా ఉన్నామంటూ దూరంగా నక్షత్రాలు సన్నగా వెలుతురును చిమ్ముతున్నాయి. అయిదు నిమిషాల తరువాత మిత్రవింద తన కారును పేవ్ మెంట్ మీద ఒక పక్కగా ఆగింది. పైన వేసుకున్న బురఖా తీసి జాగ్రత్తగా మడిచి సంచిలో పెట్టుకుంది. తరువాత కారు స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చింది. ఇంకో పావు గంట డ్రైవ్ చేసిన తరువాత ఆమె ఎంబసి పరిసర ప్రాంతంలోకి వచ్చింది. అక్కడ పోలీస్ చెకింగ్ జరుగుతోంది. అటుగా వస్తున్న కార్లను పూర్తిగా తనీఖీ చేస్తున్నారు. అందకే వాహనాలు ఒకదాని వెనుక ఒకటి నిలబడి చెకింగ్ కోసం కాచుకుని ఉన్నాయి.

మిత్రవింద కారును ఒక పోలీస్ అధికారి చూశాడు. వెంటనే స్టిఫ్ గా నిలబడి సెల్యూట్ చేసి దారి ఇచ్చాడు. రూల్ ప్రకారం ఎంబసిలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కార్లను వాహనాలను తనీఖీ చెయ్యరు. అందుకే ఆమెను వెళ్ళమని సైగ చేశాడు పోలీస్ అధికారి. బ్రతుకు జీవుడా అనుకుంటు తన కారును వేగంగా ముందుకు పోనిచ్చింది. అయిదు నిమిషాల తరువాత ఆమె కారు ఎంబసి మెయిన్ గేటు

ముందు ఆగింది. సెక్యూరిటీ గార్డ్ ఆమె కారును చూసి గేటును బార్లాగా తెరిచాడు. మిత్రవింద తన కారును పార్కింగ్ స్పేస్ లో పార్క్ చేసి దిగింది. సంచి తీసుకుని పక్కకు తిరిగి చూసింది. పైన మేడ మీద అంబాసిడర్ చాంబర్స్ లో లైట్లు వెలుగుతున్నాయి. అంబాసిడర్ సిటీలో లేనప్పుడు ఎవరు ఆ చాంబర్స్ లోకి అడుగు పెట్టరు. ఆ అధికారం ఎవరికి లేదు. కాని ఇప్పుడు లైటు వెలుగుతుంటే బహుశా అంబాసిడర్ ఢిల్లీ నుంచి వచ్చి ఉండాలనుకుంది.

తన క్వార్టర్స్ చేరుకుని లోపలికి వెళ్ళింది మిత్రవింద. తలుపులు గడియ వేసి తన బెడ్ రూంలోకి వెళ్ళింది. అద్దం ముందు నిలబడి తాళి బొట్టును జాగ్రత్తగా తీసి బీరువాలో దాచి పెట్టింది. దాంతో పాటు బురఖాను కూడా బీరువాలో పెట్టి తాళం వేసింది. తరువాత బట్టలు మార్చుకుని కిచెన్ లోకి వెళ్ళింది. వేడి కాఫీ తయారు చేసుకుని బెడ్ రూంలో కూర్చుంది.

ఎంబసిలో దాదాపు సద్దుమణిగింది. చుట్టూ నిశబ్దం పరుచుకుంది. అప్రయత్నంగా మిత్రవిందకు సాయంత్రం గడిపిన క్షణాలు గుర్తుకువచ్చాయి. చాల రోజుల తరువాత సంతోషంగా ఆనందంగా గడిపే అవకాశం ఈ రోజు ఆమెకు వచ్చింది. అది జహీర్ అబ్బాస్ తో గడపటం ఆమెకు ఇంకా ఆనందం కలిగించింది.




."ఇంకో గంటలో ప్రెస్ మీట్ ఉంది" గుర్తు చేశాడు పర్సనల్ అసిస్టెంట్. భారత రక్షణ మంత్రి చిన్నగా నిట్టూర్చి స్పీచ్ తయారుగా ఉందా "అని అడిగాడు.

"నిన్ననే తయారు చేసుకుని వచ్చాను. ఇదిగో స్పీచ్ డాక్యుమెంట్. దయచేసి ఇందులో ఏం ఉందో అది మాత్రం మాట్లాడండి" అన్నాడు పర్సనల్ అసిస్టెంట్.

“ఎందుకని” అసహనంగా అడిగాడు రక్షణ మంత్రి.

“నిన్న సాయంత్రం మీరు వెళ్ళిపోయిన తరువాత ప్రధాన మంత్రి గారు నాకు కాల్ చేసి వెంటనే రమ్మని చెప్పారు. మీ కోసం తయారు చేసిన స్పీచ్ ను చూపించమని అడిగారు. ఆయన చదివి అందులో కొన్ని మార్పులు చేర్పులు చేసి మళ్ళీ ఇచ్చారు. మళ్ళీ నేను దాన్ని ఫ్రెష్ గా రాసి మీకు ఇచ్చాను”

“నా ప్రెస్ మీట్ తో పి యం గారికి ఏమిటి సంబంధం ”చిరాకుగా అడిగాడు రక్షణ మంత్రి.

“నాకేం తెలియదు సార్. ఆయన రమ్మని చెప్పారు వెళ్ళాను అంతే”అన్నాడు పర్సనల్ అసిస్టెంట్. మంత్రి ఇంకేం మాట్లాడకుండ స్పీచ్ కాగితం వైపు చూస్తూ ఉండి పోయాడు. నిజానికి ఆయన మూడ్ ఏమంత బాగా లేదు. కొన్ని నెలలకు ముందు బారముల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఆయన ఇంకా మరచి పోలేదు.     ఆ సంఘటనలో దాదాపు మూడు వందల మంది అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ప్రస్తుతం ఆ ముష్కరులు పాకిస్తాన్ లో దాక్కుని ఉన్నారు. ఈ విషయంలో మంత్రి ఎన్నో సార్లు పాకిస్తాన్ రక్షణ మంత్రితో మాట్లాడాడు. సాధ్యమైనంత వరకు ఆ ఉగ్రవాదులను పట్టుకుని తమకు అప్పగించమని చెప్పాడు. కాని ఇన్ని రోజులు గడిచిన వాళ్ళు వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారు.

ఈ విషయంలో భారత పార్లమెంటులో పెద్ద రభస జరిగింది. ప్రతిపక్షాలు అధికార పక్షాన్ని ఇదే విషయం మీద కార్నర్ చేస్తున్నాయి. ప్రశ్నల మీద ప్రశ్నలు సందిస్తున్నాయి. వాటికి జవాబులు చెప్పలేక బిక్క మొహం వెయ్యవలసి వస్తుంది. ప్రధాన మంత్రి గారు ఎలా రియాక్ట్ అవుతున్నారో తెలియదు కాని రక్షణ మంత్రి మాత్రం విపరీతంగా స్పందిస్తున్నాడు. దీనికి అంతటికి కారకులు పాకిస్తాన్ ప్రభుత్వం అని అతని నమ్మకం. వాళ్ళు నిజాయితిగా ప్రయత్నించకపోవటం వల్లే ఉగ్రవాదులు ఇంకా దొరకలేదని ఆయన అభిప్రాయం. కాని ఈ విషయం ఆయన ఎక్కడ బయటపెట్టలేదు. సమయం కోసం కాచుకుని ఉన్నాడు. ఈ సమయం ఈ రోజు ప్రెస్ మీట్ రూపంలో వచ్చింది. ప్రోటోకోల్ ప్రకారం స్పీచ్ ను ఆయన పర్సనల్ సెక్రటరి తయారు చేసిన తను చెప్పదలుచుకున్న విషయం చెప్పాలనే నిర్ణయానికి వచ్చాడు అయన. సెక్రటరీ వెళ్ళిన తరువాత మెల్లగా లేచాడు మంత్రి. చేతిలో ఉన్న కాగితాన్ని మరోసారి చూసుకున్నాడు. తరువాత నింపాదిగా తన చాంబర్స్ లోంచి బయట పడ్డాడు. ఆయన బయలుదేరగానే సెక్యురిటీ ఆయన వెనుక బయలుదేరింది. అందరు కాన్ఫరెన్స్ హాలు చేరుకున్నారు. అప్పటికే చాల మంది ప్రెస్ రిపోర్టర్స్ అక్కడికి చేరుకున్నారు. రక్షణ మంత్రి ఏం చెప్పబోతున్నాడో తెలుసుకోవాలని వాళ్ళకు ఆసక్తిగా ఉంది. అందుకే ఆయన రాక కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు.

రక్షణ మంత్రి లోపలికి రాగానే అందరు మర్యాద పూర్వకంగా నిలబడ్డారు. రక్షణ మంత్రి టేబుల్ దగ్గర నిలబడి అందరిని కూర్చోమని సైగ చేశాడు. ప్రెస్ రిపోర్టర్స్ అందరు ఎవరి స్థానంలో వాళ్ళు కూర్చున్నారు. రక్షణ మంత్రి పక్కన ఆయన అధికారులు ఇద్దరు కూర్చున్నారు. వెనుక సెక్యురిటి గార్డ్స్ స్టిఫ్ గా నిలబడి అందరిని గమనిస్తున్నారు.

“పిలిచిన వెంటనే ఈ ప్రెస్ మీట్ కు వచ్చినందుకు నాకు చాల సంతోషంగా ఉంది. మీరు అడగదలుచుకున్న ప్రశ్నలు నిర్భయంగా అడగండి. నాకు తెలిసినంత వరకు చెప్తాను”అన్నాడు మంత్రి.

ఆయన మాటలు పూర్తి కాకుండానే ఒక రిపోర్టర్ లేచి నిలబడి అడిగాడు.

“మినిస్టర్ గారు బారముల్లాలో ఆ దారుణమైన సంఘటన జరిగి చాల రోజులు అయింది. కాని ఇంత వరకు ఆ నేరం చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేదు. కనీసం వాళ్ళ ఆచూకి తెలుసుకోలేకపోయారు. దీని గురించి మీరేం అంటారు?”

“ఆచూకి తెలుసుకోలేదని ఎవరు అన్నారు. సంఘటన జరిగిన వెంటనే మా అధికారులు తీవ్రంగా దర్యాప్తు చేసి వాళ్ళు పాకిస్థాన్ సరహద్దు లోంచి బారముల్లా వచ్చారని తెలుసుకున్నారు. అంతేకాదు. ఆ ముష్కరులు ప్రస్తుతం ఇంకా పాకిస్థాన్ లో ఉంటున్నారు. వాళ్ళు ఇక్కడ దాక్కుని ఉంటే వెంటనే మనవాళ్ళు వాళ్ళను పట్టుకుని చట్టానికి అప్పగించేవాళ్ళు. కాని వాళ్ళు మన పొరుగుదేశంలో తలదాచుకున్నారు. వాళ్ళను పట్టుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వానిది కాదు. పాకిస్థాన్ ప్రభుత్వానిది”అన్నాడు మంత్రి.

ఇంకోక రిపోర్టర్ లేచి “సంఘటన జరిగి ఇన్ని రోజులైన పాకిస్థాన్ ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదు. ఆ ముష్కరులను ఎందుకు పట్టుకోలేక పోతుంది. దానికి ప్రత్యేకమైన కారణం ఏదైన ఉందంటరా.”

“నాకు మాత్రం ఒకే ఒక కారణం కనిపిస్తుంది. వాళ్ళను పట్టుకుని మనకు అప్పగించటానికి పాకిస్థాన్ ప్రభుత్వం సుముఖంగా లేదని నేను అభిప్రాయపడుతున్నాను. లేకపోతే వాళ్ళను పట్టుకునే శక్తి సామర్ధ్యాలు వాళ్ళకు లేవని అనుకోవాలి. వాళ్ళ స్థానంలో మనం ఉంటే ఈ పాటికి ఆ రాక్షసులను పట్టుకుని చట్టానికి అప్పగించే వాళ్ళం. తీహార్ జైలులో చిప్పకూడు తింటు శిక్ష అనుభవిస్తూ ఉండేవారు.”

“అంటే ఇది పాకిస్థాన్ అసమర్ధత అని మీరు అభిప్రాయపడుతున్నారా?

“నేనే కాదు ఎవరికైన ఈ అభిప్రాయం కలుగుతుంది.”

ఇంకో రిపోర్టర్ లేచి “ అంటే ఇది పాకిస్థాన్ ప్రభుత్వం అసమర్ధత అని మీరు భావిస్తున్నారా.”

“నేనే కాదు మన ప్రధాన మంత్రి గారు అలాగే భావిస్తున్నారు” అన్నాడు రక్షణ మంత్రి. అంత వరకు మౌనంగా కూర్చున్న ఒక అధికారి రక్షణ మంత్రిని సైగ చేసి వారించబోయాడు. రక్షణ మంత్రికి తయారుచేసిన స్పీచ్ అతను చదివాడు. వాటికి ఏం జవాబు చెప్పాలో కూడా సెక్రటరి తయారుచేశాడు. కాని ఇప్పుడు సదరు మంత్రి చెప్తున్న జవాబులు చాల వేరేగా ఉన్నాయి. పైగా పాకిస్థాన్ ను దూషించినట్టుగా ఉంది.

ఈ మాటలు ఎంత రాద్ధాంతం కలగచేస్తాయో ఆయనకు బాగా తెలుసు. పాకిస్థాన్ అంబాసిడర్ దీనికి అభ్యంతరాలు చెప్పటానికి అవకాశం ఉంది.

“మీరు ఈ విషయం గురించి పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చించలేదా”అడిగాడు ఇంకో రిపోర్టర్,

“చాల సార్లు చర్చించాం. ప్రతి సారి ఆ ఉగ్రవాదుల గురించి అడిగినప్పుడల్లా మా వాళ్ళు వాళ్ళను పట్టుకోవటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని మాకు చెప్పేవారు. నిజంగా వాళ్ళు ప్రయత్నిస్తున్నారో లేదో మాకు తెలియదు. నిజాయితిగా ప్రయత్నించి ఉంటే వాళ్ళు తప్పకుండ ఈ పాటికి దొరికేవాళ్ళు. ప్రతిపక్ష పార్టీల నుంచి మనకు విమర్శలు తప్పేవి. అంతా మన ఖర్మ”అన్నాడు మంత్రి కోపంగా. ఆయన మొహం కోపంతో అస్తమిస్తున్న సూర్యుడిని గుర్తుకుతెస్తోంది.

“చివరి ప్రశ్న సార్. ప్రస్తుతం మీ స్టాండు ఏమిటి? అడిగాడు ఇంకో రిపోర్టర్.

“ముందు నుంచి ఈ పాకిస్థాన్ కు వెన్నుపోటు పొడిచే తత్వం ఉంది. పైన మనతో స్నేహితుడిగా నటిస్తూ లోపల మాత్రం శత్రుత్వం పెంచుకుంటోంది. ఈ విషయం మనకు తెలియదని భ్రమ పడుతోంది. ఎనివే ఇంకా కొన్ని రోజులు కాచుకుని ఉంటాం. అంతలో వాళ్ళ వైపు నుంచి ఎలాంటి జవాబు రాకపోతే అప్పుడు చెప్తాం. అంతవరకు నాతో పాటు మీరు కూడా ఓపికగా కాచుకోవాలి. ఇంతటితో ప్రెస్ మీట్ ముగిసింది” అంటు లేచి నిలబడ్డాడు మంత్రి. ఆయన లేవగానే అధికారులు కూడా లేచి నిలబడ్డారు. వెంటనే ఫోటో గ్రాఫర్స్ తమ కెమారాలను క్లిక్ మనిపించారు.

వడివడిగా నడుస్తూ రక్షణ మంత్రి తన చాంబర్స్ చేరుకున్నారు. కుర్చిలో అలసటతో కూలబడ్డాడు. ఇప్పుడు ఆయన మనస్సు చాల ప్రశాంతంగా ఉంది. పాకిస్థాన్ ను అనవలసిన నాలుగు ముక్కలు అనేశాడు. దాంతో ఆయన మనస్సు నెమ్మదించింది. రాజకీయంలో ఇంత అనుభవం ఉండి ఒక విషయం ఆయన గ్రహించ లేకపోయాడు.

తను చెప్పిన మాటలు పాకిస్థాన్ లో విపరీతంగా సంచలనం కలిగిస్తాయని దాని ప్రభావం రెండు దేశాల విశేషమైన ప్రభావం చూపిస్తుందని ఆ సమయంలో ఆయన గ్రహించలేకపోయాడు. అనుకున్నట్టుగానే జరిగింది. అదే రోజు టీవిలో రాత్రి న్యూస్ లో రక్షణమంత్రి ఇచ్చిన ప్రెస్ మీట్ ప్రసారం చెయ్యబడింది. క్యాజువల్ గా ఆ ప్రెస్ మీట్ ను చూస్తున్న పాకిస్థాన్ అంబాసిడర్ ఒక్కసారిగా

ఉలిక్కిపడ్డాడు. రక్షణమంత్రి తన దేశం గురించి అవాకులు చెవాకులు పేలటం అతను సహించలేకపోయాడు. వెంటనే భారత ప్రధాన మంత్రి పర్సనల్ సెక్రటరికి కాల్ చేశాడు.

అర్ధరాత్రి దాటి పది నిమిషాలైంది. గాఢ నిద్రలో ఉన్న మిత్రవింద ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. క్వార్టర్స్ బయట ఏదో హడావిడి వినిపించింది. ఇద్దరు సెక్యూరిటి గార్డ్స్ కంగారుగా ఏదో చెప్పుకుంటు కాంపౌండ్ లో పరిగెత్తుతున్నారు. మెల్లగా మంచం మీద నుంచిలేచింది మిత్రవింద. కాళ్ళకు చుట్టుకున్న రగ్గును పక్కకు లాగి గదిలోంచి బయటపడింది. తలుపులు తీసుకుని బయటకు వచ్చింది. కాంపౌండ్ అంతా లైట్ల వెలుగులో దేదిప్యమానంగా వెలిగిపోతుంది. అప్పుడే ఒక సెక్యూరిటి గార్డ్ ఆమె వైపుకు దూసుకువస్తున్నాడు.

"ఏం జరిగింది సెక్యూరిటి. ఏమిటి ఈ హడావిడి"అడిగింది మిత్రవింద.

"ఎవడో దొంగవెదవ ఎంబసి లోకి వచ్చాడు. మన బహదూర్ వాడిని చూసి గట్టిగా అరిచి పట్టుకోబోయాడు. కాని ఎలా మాయం అయ్యాడో తెలియదు. మెరుపులా కనిపించకుండ పోయాడు. అతని కోసమే వెతుకుతున్నాం"అన్నాడు సెక్యూరిటి.

"గేటు దగ్గర మీరు కాపలా ఉన్నారు కదా"అడిగింది మిత్రవింద.

"అవును మేడం. నేను బహదూర్ ఇద్దరం ఇరవై నాలుగు గంటలు వంతులు వేసుకుని కాపలా ఉంటాం."

"అలాంటప్పుడు వాడు ఎలా లోపలికి వచ్చాడు"సందేహంగా అడిగింది మిత్రవింద.

"అదే మాకు అర్ధంకావటం లేదు మేడం. ఒకరి తరువాత ఒకరం ఇరవై నాలుగు గంటలు వత్తులు వేసుకుని కాపలా ఉంటున్నాం. అయిన వాడు ఎలా లోపలికి వచ్చాడో అర్ధం కావటం లేదు. వస్తాను మేడం వాడిని ఎలాగైన పట్టుకుని పోలీసులకు అప్పగించాలి"అన్నాడు సెక్యూరిటి.

"సరే వెళ్ళు"అంది మిత్రవింద.

బ్రతుకుజీవుడా అనుకుంటు సెక్యూరిటి ముందుకు సాగిపోయాడు. ఇంత తతంగం జరుగుతున్నా ఒక్క మిత్రవింద తప్ప క్వార్టర్స్ లోంచి ఎవరు రాలేదు. అందరు చలికి ముడుచుకుని పడుకుని ఉన్నారు. మిత్రవింద స్వెటర్ భుజాల చుట్టు కప్పుకుని మెల్లగా నుడుస్తూ మెయిన్ గేటు చేరుకుంది. దాదాపు ఆరడుగుల ఎత్తు ఉంది మెయిన్ గేటు. దాని మీద ఎక్కి లోపలికి రావటం దాదాపు అసాధ్యం అని చెప్పాలి.

కాని గేటు పక్కన ఉన్న కాంపౌండ్ వాల్ మాత్రం దాదాపు అయిదు అడుగుల ఎత్తు మాత్రం ఉంది.

గోడలో ఒక చోట బీటలు కనిపించటం వల్ల దాన్ని వెంటనే మరమ్మత్తు చెయ్యాలని అంబాసిడర్ చెప్పాడు. రాజులు తలుచుకుంటే దెబ్బలకు కొదవ అన్నట్టుగా వెంటనే గోడ మరమ్మత్తు మొదలైంది. కొంత మేరకు గోడను కూల్చివేశారు. దాంతో కాంపౌండ్ గోడ ఒక చోట మరి ఎత్తు తగ్గిపోయింది. బహుశా ఆ దొంగవెదవ ఎవరో ఈ విషయం తెలుసుకుని గోడ దూకి లోపలికి వచ్చి ఉంటాడు. చుట్టు గమనిస్తూ తిరిగి తన క్వార్టర్స్ దగ్గరకు చేరుకుంది మిత్రవింద. అప్పుడే ఇద్దరు సెక్యూరిటి గార్డ్స్ తమ పని పూర్తిచేసుకుని మొహాలు వేలాడవేసుకుని వస్తున్నారు.

"దొంగ దొరికాడా "అడిగింది మిత్రవింద.

"లేదు మేడం. ఇటువైపు అంతా వెతికాం. ఎక్కడ కనిపించలేదు"అన్నాడు బహదూర్ అనే సెక్యూరిటి గార్డ్.

"బహుశా బయటకు వెళ్ళిపోయిఉంటాడు. సరే నేను వెళ్ళి పడుకుంటాను. మంచి నిద్ర చెడిపోయింది"అని తన క్వార్టర్ వైపు నడిచింది మిత్రవింద. తలుపులు గడియ వేసుకుని తన బెడ్ రూంలోకి నడిచింది. మంచం దగ్గరకు వెళ్ళబోతూ అప్రయత్నంగా తన మెడ వైపు చూసుకుంది. తాళిబొట్టు ఇంకా మెడలో వేలాడుతోంది. సాధరణంగా తాళి కట్టుకుని ఆఫీసుకు వెళ్ళదు మిత్రవింద. ఇంట్లో బీరువాలో దాటి వెళుతోంది. కాని ఆఫీసునుంచి ఇంటికి వచ్చిన తరువాత మళ్ళీ తాళిని మెడలో వేసుకుంటుంది. అద్దంలో దాన్ని చూసుకుంటు మురిసిపోతుంది. కొంచం సేపు తాళివేసుకుని ఇంటిపనులు చేసుకుంటుంది. నిద్రపోయేటప్పుడు మాత్రం తాళిని జాగ్రత్తగా తీసి బీరువాలో పెట్టి తాళం వేస్తుంది. ఇది రోజు జరిగే కార్యక్రమం. కాని ఆ రోజు రాత్రి ఒక పుస్తకం చదువుతూ పరిసరాలను మరిచిపోయింది. ఆ పుస్తకం పేరు ది డైరీ ఆఫ్ ఆనీ ఫ్రాంక్.

ఆ పుస్తకం చదువుతుంటే టైం తెలియలేదు. ఏగబీగిన నలబై పేజీలు చదివేసరికి నిద్రముంచుకు వచ్చింది. పుస్తకం మూసి వెంటనే నిద్రలోకి జారుకుంది. ఎంత సేపు నిద్రపోయిందో తెలియదు కాని కాంపౌండ్ లో హడావిడి వినేసరికి అనుకోకుండ ఆమెకు మేలుకువ వచ్చింది. కంగారులో తాళిబొట్టుతోనే ఇంట్లోంచి బయటకు వచ్చింది. సెక్యూరిటి గార్డ్స్ తో మాట్లాడింది. వాళ్ళు మెడలో వేలాడుతున్న తాళిని చూశారో లేదో తెలియదు. కాని మిత్రవిందకు మాత్రం చాల భయం వేసింది. వెంటనే తాళిబొట్టును తీసి బీరువాలో పెట్టి తాళం వేసింది. అప్పుడు కాని ఆమె మనస్సు కుదుటపడలేదు.వెళ్ళి మంచం మీద పడుకుంది. పడుకుందన్న మాట ఎంత ప్రయత్నించిన మిత్రవిందకు నిద్రపట్టలేదు. మెల్లగా కిటికిలు తెరిచి బయటకు చూసింది. ఒక్కసారిగా చల్లగాలి మొహానికి తాకింది. ఆ రోజు చలి మరి ఎక్కువగా ఉంది. కాంపౌండ్ లో ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. ఇద్దరు సెక్యూరిటి గార్డ్స్ వంతులువారిగా చుట్టు తిరుగుతూ కాపలా కాస్తున్నారు.

ఆకాశంలో చంద్రుడు వెన్నల ముద్దలా మెరిసిపోతున్నాడు. దూరంగా నక్షత్రాలు మేము కూడా ఉన్నామంటు సన్నగా వెలుగుతున్నాయి. ఈ సమయంలో పక్కన అబ్బాస్ ఉంటే ఎంత బాగుంటుంది. ఇంకా ఎన్ని రోజులు అతన్ని విడిచి దూరంగా ఉండాలో తెలియటం లేదు. అందరు పెళ్ళయిన తరువాత హాయిగా సంతోషంగా ఉంటారు. కాని మిత్రవింద అబ్బాస్ మాత్రం దూరంగా

ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండ కాలం గడుపుతున్నారు.

అబ్బాస్ గుర్తుకు రావటంతో మిత్రవింద సెల్ తీసి అతనికి కాల్ చేసింది. రింగ్ పోతుంది కాని అతని వైపు నుంచి రెస్పాన్స్ లేదు. అయిన ఆగకుండ మళ్ళీ ప్రయత్నించింది మిత్రవింద. రెండు సార్లు ఆఫ్ చేసి రింగ్ చేసిన తరువాత మూడో సారి రెస్పాండ్ అయ్యాడు అబ్బాస్.

"ఇప్పటికైన రెస్పాండ్ అయినందుకు చాల ధ్యాంక్స్. ఏం చేస్తున్నావు మహానుభావ"అంది చలోక్తిగా మిత్రవింద.

"నీకు అంత నవ్వులాటగా ఉంది"అన్నాడు అబ్బాస్ నిరుత్సాహంగా.

"ఏం జరిగింది. అంత డల్ గా ఉన్నావు.?

"ఎంత ప్రయత్నించిన ఆ ఉగ్రవాదుల ఆచూకి తెలియలేదు. ఎక్కడ ఉన్నారో ఎక్కడ దాక్కున్నారో అర్ధంకావటం లేదు. పై అధికారుల నుంచి ఒకటే వత్తిడి. ఈ మధ్య నిద్రకూడ పట్టటం లేదు"అన్నాడు భారంగా అబ్బాస్.

"వాళ్ళు ఎక్కడికి పోతారు. ఈ రోజు కాకపోతే రేపు తప్పకుండ దొరుకుతారు. అనవసరంగా వాళ్ళ గురించి ఆలోచిస్తూ నీ మనస్సు ఆరోగ్యం పాడుచేసుకోవద్దు"అంది మిత్రవింద.

"అమ్మ కూడా ఒకటే పోరపెడుతోంది."

"ఏ విషయంలో?

"మన పెళ్ళి విషయంలో. రోజు ఆవిడ పోరపడలేకపోతున్నాను. ఏదో సాకు చెప్పితప్పించుకుంటున్నాను."

"మన పెళ్ళి అయిపోయిందిగా అబ్బాస్. మళ్ళీ పెళ్ళి ఏమిటి?

"నువ్వు నేను అనుకుంటే సరిపోదు. నా డిపార్ట్ మెంట్ అనుకోవాలి. ఆ ఉగ్రవాదులు దొరికితే మన పెళ్ళికి ఎలాంటి ఆటంకం ఉండదు. రెండు దేశాల మధ్య ఉన్న అపార్ధాలు తొలగిపోతాయి కనుక

ఎవరు మన పెళ్ళికి అభ్యంతరం చెప్పరు. తరువాత మనం ఇద్దరం హాయిగా కలిసి ఉండవచ్చు."

"నాకు మాత్రం అలా ఉండాలనిలేదనుకుంటున్నావా. నువ్వు నేను అనుకున్నంత మాత్రాన్న అన్ని జరిగిపోవు. దానికి సమయం రావాలి. ఆ ముష్కరులు పట్టుబడితే అన్ని సమస్యలు తీరిపోతాయి"అంది మిత్రవింద.

"అది సరే ఇంత రాత్రి అయిన నిద్రపోకుండ ఏం చేస్తున్నావు"అడిగాడు అబ్బాస్.

మిత్రవింద జరిగిన దంతా చెప్పింది.

"ఇప్పుడు ఎంత నిద్రపోదామని అనుకున్నా నిద్ర రావటం లేదు. అందుకే ఏం తోచక నీకు కాల్ చేశాను. నీకు కూడా నా లాగే నిద్రపట్టటం లేదా."

"ఇప్పుడే డ్యూటి ముగించుకుని ఇంటికి వచ్చాను. ఇంతలో నువ్వు కాల్ చేశావు."

"ఆ ఉగ్రవాదుల గురించి ఏమైన ఆచూకి తెలిసిందా."

"ఇంకా లేదు. మా వాళ్ళు రాత్రిపగలు అని తేడాలేకుండ వాళ్ళ కోసం వెతుకుతున్నారు. కాని ఇంతవరకు వాళ్ళగురించి చిన్న క్లూ కూడా దొరకలేదు"అన్నాడు నిరుత్సాహంగా అబ్బాస్.


మిత్రవింద చల్లగా నవ్వింది.

"అంత నిరుత్సాహపడకు అబ్బాస్. మనిషి గట్టిగా ప్రయత్నిస్తే ఏద్దైన సాధించగలడు. ఎలాంటి సమస్య అయిన పరిష్కరించుకోగలడు. ఈ మాటలు నిజమని మీ అమ్మగారు నువ్వు నిరూపించారు. మిమ్మల్ని చూసి నేను మోటివేట్ అయి నేను అనుకున్న ఉద్యోగం సంపాదించుకోగలిగాను. నీకు కూడా తప్పకుండ వాళ్ళ గురించి ఏదో ఒక క్లూ దొరకపోదు. ఈ రాత్రి ఏం ఆలోచించకుండ ప్రశాంతంగా నిద్రపో. రేపు ఉదయం ప్రశాంతమైన మనస్సుతో వాళ్ళ గురించి ఆలోచించు. తప్పకుండ ఏదో లీడ్ దొరుకుతుంది"అంది మిత్రవింద.

"నీ మాటలు విన్నతరువాత నాలో మళ్ళీ ఉత్సాహం కలిగింది. నువ్వు చెప్పినట్టుగానే రేపు ఆఫీసుకు వెళ్ళి ప్రశాంతంగా ఆలోచిస్తాను. సరే ఇప్పటికే బాగా పొద్దుపోయింది. ఇక పడుకుంటాను. గుడ్ బై గుడ్

నైట్"అని చెప్పి లైన్ కట్ చేశాడు అబ్బాస్.

మిత్రవింద కూడా సెల్ ఆఫ్ చేసి పడుకుని కళ్ళు మూసుకుంది.




ఇండియన్ అంబాసిడర్ అప్పుడే మిత్రవిందతో పాకిస్థాన్ రాజకీయాల గురించి చర్చించి రిలాక్స్ గా కూర్చున్నాడు. ఆమె వెళ్ళిపోయిన తరువాత టేబుల్ మీద ఉన్న పేపర్ అందుకుని చదవబోయాడు. అప్పుడే టేబుల్ మీద ఉన్న టెలిఫోన్ చప్పుడు చేసింది. చప్పున రిసివర్ ఎత్తి యస్ అన్నాడు హుందాగా.

"నేను పాకిస్థాన్ రక్షణమంత్రి పర్సనల్ అసిస్టెంట్ ను మాట్లాడుతున్నాను"అవతలనుంచి వినిపించింది.

"ఓ మీరా చెప్పండి. ఏమిటి విషయం"అన్నాడు అంబాసిడర్.

"మిమ్మల్ని ఒకసారి మంత్రిగారు రమ్మని చెప్పారు"అన్నాడు అసిస్టెంట్.

"ఎందుకో తెలుసుకోవచ్చా'అడిగాడు అంబాసిడర్.

"పెద్దగా సీరియస్ విషయం కాదు. ఒక విషయంలో క్లారిఫికేషన్ కోసం రమ్మనిచెప్పారు"

"అది ఏమిటో తెలుసుకోవచ్చా. మీకు అభ్యంతరం లేకపోతే చెప్పండి"అన్నాడు అంబాసిడర్

సందిగ్ధంగా.

"నాకు కూడా అసలు విషయం తెలియదు. నాతో ఏం చెప్పలేదు"అన్నాడు పర్సనల్ సెక్రటరి.

"సరే ఒక గంటలో వస్తానని మంత్రిగారికి చెప్పండి"అన్నాడు అంబాసిడర్.

"ద్యాంక్స్ "చెప్పి లైన్ కట్ చేశాడు పర్సనల్ సెక్రటరి. అంబాసిడర్ కూడా రిసివర్ క్రెడిల్ చేసి ఆలోచనలో పడ్డాడు. అసలు విషయం చెప్పకుండ ఉన్నట్టుండి రక్షణ మంత్రి తనని రమ్మని చెప్పటం కొంచం కంగారుపెట్టింది అంబాసిడర్ ను. ఇలా వెళ్ళటం ఆశ్చర్యం కాకపోయిన విషయం చెప్పకుండ రమ్మని చెప్పటం మాత్రం కొంచం విచిత్రంగా తోచింది అంబాసిడర్ కు. గోడ గడియారం పదకొండుగంటలు చూపిస్తోంది. బయలుదేరటానికి ఇంకో గంట టైం ఉంది. ఈ లోగా కొన్ని ముఖ్యమైన ఫైల్స్ మీద సంతకం చేసి లేచి నిలబడ్డాడు అంబాసిడర్. అటాచ్డ్ బాత్రూంలోకి వెళ్ళి రిఫ్రెష్ అయి ఇవతలకు వచ్చాడు. మెల్లగా నడుస్తూ పార్కింగ్ స్పేస్ లో ఉన్న తన కారు వైపు నడిచాడు. కారు పక్కనే సిగరెట్ తాగుతూ విడియో గేమ్ చూస్తున్న డ్రైవర్ అంబాసిడర్ ను చూసి అలర్ట్ అయ్యాడు. సెల్ వెంటనే ఆఫ్ చేసి స్టిఫ్ గా నిలబడ్డాడు. వెనుక డోర్ తెరిచిపట్టుకున్నాడు. అంబాసిడర్ ఏం మాట్లాడకుండ వెళ్ళి కూర్చున్నాడు.

"ఎక్కడికి వెళ్ళాలి సార్"కారు స్టార్ట్ చేస్తూ అడిగాడు డ్రైవర్.

"డిఫెన్స్ మినిస్టర్ ఆఫీసుకు వెళ్ళు" మెల్లగా అన్నాడు అంబాసిడర్. కారు మెల్లగా కదిలి గమ్యస్థానం వైపు సాగిపోయింది. అంబాసిడర్ వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. అరగంట తరువాత కారు రక్షణమంత్రి ఆఫీసు ప్రాంగణంలో ఆగింది. కారు పార్కింగ్ స్పేస్ లో పార్క్ చేసిన వెంటనే అంబాసిడర్ దిగాడు. రక్షణమంత్రి చాంబర్స్ ఎక్కడుందో ఆయనకు బాగా తెలుసు. ఇంతకుముందు రెండు మూడుసార్లు ఆయనను కలుసుకోవటం జరిగింది. ఆ మూడు సమావేశాలు చాల స్నేహపూరితవాతావరణంలో జరిగాయి. విశాలమైన పొడుగాటి కారిడార్ దాటి రక్షణమంత్రి చాంబర్స్ దగ్గరకు చేరుకున్నాడు. కోటు జేబులోంచి ఖర్చీఫ్ తీసి మొహాన్ని తుడుచుకున్నాడు. తరువాత తలుపుతోసుకుని లోపలికి వెళ్ళాడు. లోపల రక్షణమంత్రితో పాటు ఇంకో మిలిటరి అధికారి కూడా ఉన్నాడు. అతను వయస్సులో చాల చిన్నవాడిలా కనిపిస్తున్నాడు. కాని కళ్ళలో తెలివితేటలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి.

"రండి అంబాసిడర్"మర్యాదపూర్వకంగా ఆహ్వానించాడు రక్షణమంత్రి.

"ద్యాంక్స్ మినిస్టర్ "అని చెప్పి ఆ అధికారి పక్కన కూర్చున్నాడు అంబాసిడర్.

“ఈయన పేరు జహీర్ అబ్బాస్. కౌంటర్ టెర్రరిజం డిపార్ట్ మెంట్ లో క్యాప్టన్. ప్రస్తుతం ఈయనే ఆ ఉగ్రవాదుల గురించి దర్యాప్తు చేస్తున్నాడు’అని అబ్బాస్ ను పరిచయం చేశాడు.

“మిమ్మల్ని కలుసుకోవటం నాకు చాల ఆనందంగా ఉంది”అన్నాడు అంబాసిడర్.

“ఇంతకుముందు ఒకసారి మిమ్మల్ని కలుసుకున్నాను అంబాసిడర్. మీరు ఇచ్చిన పార్టీకి రక్షణమంత్రితో నేను వచ్చాను”అన్నాడు అబ్బాస్.“అలాగా అంటు నవ్వాడు అంబాసిడర్.

“మిమ్మల్ని పిలిపించటానికి బలమైన కారణం ఉంది. ఆ విషయం చెప్పటానికి ముందు మీరు ఒక విడీయో క్లిప్పింగ్ చూడాలి”అంటు అబ్బాస్ వైపు చూశాడు మంత్రి. అబ్బాస్ వెంటన తన టాబ్ ని ఆన్ చేసి చూపించాడు. అది భారతరక్షణమంత్రి రెండు రోజులకు ముందు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడిన క్లిప్పింగ్. రెండు నిమిషాల పాటు భారతరక్షణమంత్రి స్పీచ్ దీక్షగా విన్నాడు అంబాసిడర్. స్పిచ్ పూర్తయిన తరువాత పాకిస్థాన్ రక్షణమంత్రి అంబాసిడర్ వైపు చూసి అడిగాడు.

“స్పిచ్ విన్నారు కదా. మీకేం అనిపిస్తుంది.? అంబాసిడర్ ఒక్క క్షణం ఏం మాట్లాడలేదు. మౌనంగా ఉండిపోయాడు. గదిలో ఒక్కసారిగా నిశబ్దం నిండుకుంది. ఏయిర్ కండీషనర్ చేస్తున్న చప్పుడు మాత్రం సన్నగా వినిపిస్తోంది.

“సారీ హానరబుల్ మినిస్టర్. మా మంత్రిగారి తరపున నేను మీకు సారీ చెప్పుతున్నాను”అన్నాడు అంబాసిడర్ ఇబ్బందిగా చూస్తూ.

“మీ మంత్రిగారు ఇలా మాట్లాడటం చాల శోచనీయం మిస్టర్ అంబాసిడర్. కొన్ని రోజులకు ముందే మన రెండు దేశాల మధ్య స్నేహపూర్వక ఒడంబడికలు ఎన్నో జరిగాయి. ఉగ్రవాదులను అదుపు చెయ్యటానికి కొన్ని చర్యలు కూడా చేపట్టాం. అంతేకాదు మా అధికారులు ముఖ్యంగా జహీర్ అబ్బాస్ కూడా ఆ ముష్కరులను పట్టుకోవటానికి చాల కష్టపడుతున్నాడు. దురదృష్టవశతు ఇంకా వాళ్ళ గురించి చిన్న ఆచూకి కూడా దొరకలేదు. ఈ రోజు కాకపోయిన రేపయిన వాళ్ళ ఆచూకి దొరుకుతుంది. ఈ విషయం గురించి మీ అధికారులకు మంత్రిగారికి ఎన్నోసార్లు చెప్పాం. అయిన మీ హనరుబుల్ మంత్రిగారు ప్రత్యేకంగా ఇలా ప్రెస్ మీట్ పెట్టి ఇలా మాట్లాడటం ఏం బాగాలేదు”అన్నాడు మంత్రి.

“సారీ మినిస్టర్. ఆయన తరుపున నేను మీకు సారీ చెప్పుతున్నాను. ఈ విషయాన్ని మా ప్రధాన మంత్రిగారి దృష్టికి తీసుకు వెళతాను” అన్నాడు అంబాసిడర్. “ఆయన మాటలు మా అధికారులమీద మా దేశప్రజలమీద విపరీతమైన ప్రభావం చూపించాయి. అతికష్టం మీద వాళ్ళను సముదాయించగలిగాం. దయచేసి ఇంకో సారి ఇలాంటి ప్రెస్ మీట్ పెట్టవదని మీ తరుపునుంచి మీ మంత్రిగారిని కోరుతున్నాం. ఇంతకంటే చెప్పటానికి ఏం లేదు. మీరు చదువుకున్నవారు”అన్నాడు మంత్రి.అలాగే అని మెల్లగా తలూపాడు అంబాసిడర్.అంతవరకు మౌనంగా ఉన్న అబ్బాస్

అందుకున్నాడు. "ప్రస్తుతం నేను నా డిపార్ట్ మెంట్ ఆ ఉగ్రవాదులను పట్టుకునే పనిలో ఉన్నాం. ఈ రోజు కాకపోయిన రేపయిన వాళ్ళను తప్పకుండ పట్టుకుంటాం. సందర్భం వచ్చింది కనుక ఒక విషయం స్పష్టంగా చెప్పదలుచుకున్నాం. మిమ్మల్ని మోసం చెయ్యటం మా ఉద్దేశం ఎంత మాత్రం కాదు. ఒకవైపు స్నేహం చూపిస్తూ ఇంకోవైపు వెన్నుపోటు పొడటటం మాకు చేతకాదు. అఫ్ కోర్స్ ఉగ్రవాదులను పట్టుకోవటంలో మేము విఫలమైన మాట నిజమే. అంతమాత్రాన్న మా నిజాయితిని శంకించవలసిన పనిలేదు. కోపంతో ఉక్రోషంతో నేను ఈ మాటలు అనటం లేదు. బాధతో అంటున్నాను. అర్థంచేసుకోండి".

"సారీ ఆఫీసర్ మిమ్మల్ని ఇబ్బందిపెట్టినందుకు ఇంకోసారి సారీ చెప్పుతున్నాను. ఇదేం మనస్సులో పెట్టుకోకండి. ఇప్పుడిప్పుడే మన రెండు దేశాల మధ్య స్నేహభావం నెలకొంటోంది. దానికి గుర్తుగా రెండు దేశాలమధ్య ఎన్నో అగ్రిమెంట్స్ జరిగాయి. దురదృష్టవశతు ఆ నేపధ్యంలోనే అలాంటి సంఘటన జరగటం శోచనీయం. జరిగింది మరిచిపోండి"అన్నాడు అంబాసిడర్.

ఇంకో అయిదు నిమిషాల తరువాత మీటింగ్ ముగిసింది. చేతి రుమాలుతో మొహం మీద చెమటను తుడుచుకుంటు బయటకు వచ్చాడు. ఆయన మొహం అవమానంతో పాలిపోయింది. ఒక దేశ దౌత్యాధికారిగా ఇది మాములే అయిన ఈ పరిణామం ఆయన ఎదురుచూడలేదు. గంట తరువాత ఆయన తన చాంబర్స్ చేరుకున్నాడు. వెంటనే హాట్ లైన్ లో ప్రధానమంత్రి పర్సనల్ సెక్రటరితో మాట్లాడాడు. కాంపౌండ్ లో హడావిడి వినిపించటంతో భారంగా కళ్ళు తెరిచింది మిత్రవింద. ఆమె గది బయట ఎవరో మాట్లాడుతున్న మాటలు వినిపించాయి. కాళ్ళకు చుట్టుకున్న రగ్గును అవతలకు పెట్టి మెల్లగా లేచి నిలబడింది మిత్రవింద. వేసుకున్న నైటిని సరిచేసుకుని తలుపు తెరుచుకుని గదిలోంచి బయటకు వచ్చింది.

అప్పటికే చాల మంది ఉద్యోగస్థులు సైట్ సీయింగ్ వెళ్ళటానికి తయారవుతున్నారు. వాళ్ళ హడావిడి చూడగానే ఆ రోజు ఆదివారం అని గుర్తుకువచ్చింది మిత్రవిందకు. తిరిగి లోపలికి వెళ్ళి శుభ్రంగా మొహం కడుక్కుంది. పెర్కులేటర్ తో కాఫీ తయారుచేసుకుని గ్లాసుతో తిరిగి బయటకు వచ్చింది. ఇంకో గంటలో దాదాపు క్వార్టర్స్ అని ఖాళీఅవుతాయి. ఎంబసిలో పనిచేస్తున్న చాల మంది తమ కుటుంబాలతో సైట్ సీయింగ్ కు వెళ్ళిపోతారు. ఉదయం పదిగంటలకు బయలుదేరి సాయంత్రం ఆరుగంటలకు తిరిగివస్తారు. టిఫిన్ లంచ్ అంతా హొటల్ లో పూర్తిచేస్తారు. మిత్రవింద క్రిప్టాలజిస్ట్ రాజేష్ మాత్రం ఎక్కడికి వెళ్ళరు. తలుచుకుంటే మిత్రవింద ఎక్కడికైన వెళ్ళవచ్చు. ఆమెను అడ్డుకునే అధికారం ఎవరికి లేదు. కాని ఎంబసి విడిచి ఒంటరిగా బయటకు వెళ్ళటం మిత్రవిందకు ఎంతమాత్రం ఇష్టం లేదు. ఇక రాజేష్. అతనికి మాత్రం అందరిలాగే బయటకు వెళ్ళి ఎంజాయ్ చెయ్యాలని ఉంటుంది. కాని ఆ అవకాశం అతనికి లేదు. ఎంతో అత్యవసర పరిస్థితులలో తప్ప రాజేష్ ను ఎట్టి పరిస్థితులలోను బయటుక పంపించరు."గుడ్ మార్నింగ్ మేడం"అని ఒక గొంతు వినిపించింది. చప్పున వెనక్కి తిరిగి చూసింది మిత్రవింద. ఎదురుగా గౌరి కనిపించింది. ఆమె కూడా ఎంబసిలో ఉద్యోగస్థురాలు కంప్యూటర్ సెక్షన్ లో పనిచేస్తుంది. మిత్రవిందకు మంచి స్నేహితురాలు. కాకపోతే మిత్రవింద కంటే ఒక సంవత్సరం సీనియర్.

"సైట్ సీయింగ్ కు వెళుతున్నారా"నవ్వుతూ అడిగింది మిత్రవింద.

“అవును మేడం. క్వార్టర్స్ ఒంటరిగా కూర్చుంటే తెగ బోర్ కొడుతుంది. పిచ్చెత్తినట్టుగా ఉంటుంది.ఆలా బయటకు తిరిగి వస్తే అటు టైం పాస్ అవుతుంది. శరీరంలోకి కొత్త శక్తివచ్చినట్టుగా ఉంటుంది. రేపు డ్యూటి ఉత్సాహంతో చెయ్యవచ్చు”అంది గౌరి.

“మీతో ఇంకేవరైన వస్తున్నారా”అడిగింది మిత్రవింద.

“లేదు నేను ఒక్కదానినే వెళుతున్నాను. సిటిలో నాకు వరుసకు మామయ్య అవుతారు. ఆయన చాల కాలం నుంచి ఇక్కడే సెటిల్ అయ్యారు. వాళ్ళ ఇంటికి వెళ్ళి సాయంత్రం వరకు అక్కడ సరదాగా గడిపి తిరిగి వస్తాను”అంది గౌరి.

“మీరు చాల అదృష్టవంతులు. దేశంకాని దేశంలో మీ చుట్టాలు ఉన్నారు”అంది మిత్రవింద.

“మీరు ఎక్కడికి వెళ్ళారా మేడం”అడిగింది గౌరి.

“మీ లాగా నాకు ఇక్కడచుట్టాలు కాని బంధువులు కాని స్నేహితులు కాని ఎవరు లేరు. పైగా ఎంబసి విడిచి ఒంటరిగా బయటకు వెళ్ళటం నాకు ఇష్టంలేదు”అంది మిత్రవింద.

“నిజంగా మిమ్మల్ని మెచ్చుకోవాలి. ఎక్కడికి వెళ్ళకుండ ఇరవైనాలుగు గంటలు ఈ నాలుగుగోడల మధ్య ఎలా గడుపుతున్నారో నాకు అర్ధం కావటం లేదు. అఫ్ కోర్స్ ఎవరి ఇష్టం వాళ్ళది. ఒకే మేడం నేను బయలుదేరుతాను”అని మెల్లగాతన కారు వైపు నడిచింది గౌరి.

మరో ఇద్దరు ఉద్యోగస్తులు మిత్రవిందను పలకరించి వెళ్ళిపోయారు. సరిగ్గా గంట తరువాత ఎంబసి దాదాపు నిశబ్ధమైపోయింది. మిత్రవింద ఉంటున్న వైపు ఆమె రాజేష్ మాత్రమే ఉన్నారు. మిగిలిన వాళ్ళు ఒంటరిగానో తమ కుటుంబాలతో వెళ్ళిపోయారు. మెల్లగా ముందుకు వెళ్ళి ఒక క్వార్టర్ వైపు తొంగిచూసింది. రాజేష్ హాలులో కూర్చుని లాప్ టాప్ తో కుస్తీ పడుతున్నాడు. అతన్ని డిస్టబ్ చెయ్యటం ఇష్టంలేక తన ఇంట్లోకి వచ్చేసింది మిత్రవింద.

ఎంబసి అంతా నిశబ్ధంగా నిస్తేజంగా ఉంది. అప్పుడే సెక్యురిటి మెయిన్ గేటు తలుపులు మూస్తున్న చప్పుడు అస్పష్టంగా వినిపించింది.        హాలులో కూర్చుని అబ్బాస్ కు కాల్ చేసింది. ఆశ్చర్యంగా మొదటి రింగ్ కే రెస్పాండ్ అయ్యాడు అతను.

“ఏం చేస్తున్నావు భార్యామణి” హాస్కిగా అడిగాడు అబ్బాస్.

“ఎప్పుడు చేసేదే చేస్తున్నాను. ఏం తోచక హాలులో గోళ్ళు గిల్లుకుంటు కూర్చున్నాను. నువ్వు ఏం చేస్తున్నావు”అడిగింది నవ్వుతూ మిత్రవింద.

“నిన్న రాత్రంతా నైట్ డ్యూటి చేసి ఇప్పుడే ఇంటికి వచ్చాను. కాఫీ తాగుతుంటే నువ్వు కాల్ చేశావు. సరే ఈ రోజు నీ ప్రోగ్రాం ఏమిటి? “ఏం లేదు. అన్ అఫీషియల్ గా ఎంబసికి సెక్యూరిటి గార్డ్ ను. నేను ఎక్కడికి వెళ్ళగలను”అంది మిత్రవింద నిరుత్సాహంగా.

“నీ బాధ నాకు అర్ధమైంది. ఆ ఉగ్రవాదులు పట్టుబడితే కాని మన సమస్య తీరదు. కాని ఎంత కష్టపడిన ఆ రాక్షసుల ఆచూకి తెలియటంలేదు. ఒకవైపు మా అధికారుల వత్తిడి ఇంకో వైపు మీ రక్షణమంత్రి అవాకులుచెవాకులు విపరీతమైన టెన్షన్ కలగచేస్తున్నాయి. ఆయిన నేను ఎంత మాత్రం నిరుత్సాహపడను. నాశాయశక్తుల ప్రయత్నించి వాళ్ళను పట్టుకుంటాను. అది ఖచ్చితంగా జరిగి తీరుతుంది. అంతవరకు నువ్వు ఓపికగా కాచుకో చాలు.”

“ఆ నమ్మకం నాకు ఉంది అబ్బాస్. నువ్వు తప్పకుండ విజయం సాధించగలవు. నిన్ను ఇబ్బంది పెట్టాలని అలా అనలేదు. ఏదో సరదాగా మాట వరుసకు అన్నాను.”

“ఇంతకుముందే చెప్పాను. ఇప్పుడు మళ్ళిచెప్పుతున్నాను. ఎట్టిపరిస్థితిలోను ఆ క్రిష్టాలజిస్ట్ రాజేష్ ను మాత్రం బయటకు పంపించకు. మన రెండు దేశాల పరిస్థితులు అంత బాగా లేవు. పైకి స్నేహంగా నటిస్తున్నారు కాని లోపల మాత్రం కోపంతో అనుమానంతో రగిలిపోతున్నారు. ఏ సమయంలో ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి”అన్నాడు అబ్బాస్ భారంగా.

“నాకు తెలుసు అబ్బాస్. ఇంకేమిటి విషయాలు. మా అత్తగారు ఎలా ఉన్నారు”అంది మిత్రవింద.

“నిజం చెప్పాలంటే ఆవిడ బాధ చూడలేకపోతున్నాను. నా కోడలు పిల్లను ఎప్పుడు తీసుకువస్తావని రోజు పోరుపెడుతోంది. ఏదో జవాబు చెప్పి తప్పించుకుంటున్నాను. పరిస్థితుల గురించి ఆమెకు బాగానే తెలుసు. అయిన ఆత్రం అణుచుకోలేక ప్రతిరోజు అడుగుతూ నన్ను ఇబ్బంది పెడుతోంది.”

“నేను అత్తగారితో మాట్లాడతాను. దయచేసి ఆవిడ సెల్ నెంబర్ ఇవ్వండి.”

“ఆమెకు సెల్ ఆపరేట్ చెయ్యటం చాతకాదు. నా లాండ్ లైన్ నెంబర్ ఇస్తాను. కావాలనుకుంటే

మాట్లాడు.నెంబర్ మెసెజ్ చేస్తాను"అన్నాడు అబ్బాస్.వెంటనే మిత్రవింద లైన్ కట్ చేసింది. క్షణం తరువాత అబ్బాస్ ఇంటి లాండ్ లైన్ నెంబర్ ఆమె ఫోన్ లో ప్రత్యేక్షమైంది. వెంటనే ఆ నెంబర్ కు కాల్ చేసింది. బహుశా ఈ విషయం అబ్బాస్ ఆమెకు చెప్పిఉంటాడు. అందుకే మామూలుగా ఆర్డర్లీ కాకుండ షబ్నమ్ రిసివర్ ఎత్తింది.

"నేను అత్తయ్య మిత్రవిందను మాట్లాడుతున్నాను"అంది మిత్రవింద.

"నువ్వా తల్లి ఎలా ఉన్నావు."

"నేను బాగానే ఉన్నాను. మీరు ఎలా ఉన్నారు. మీ ఆరోగ్యం ఎలా ఉంది"అడిగింది మిత్రవింద.

"నాకేం గుండు రాయిలా ఉన్నాను. నువ్వు ఎప్పుడు ఈ ఇంట్లో కాలుపెడతావా అని ఎదురుచూస్తున్నాను."

"మీరేం బాధపడకండి. తొందరలోనే ఆ రోజు వస్తుంది. మీరు మాత్రం ధైర్యంగా ఉండండి. ఉగ్రవాదులను పట్టుకోవటానికి మీ అబ్బాయి రాత్రిపగలు అని తేడాలేకుండ ప్రయత్నిస్తున్నారు. తప్పకుండ విజయం సాధిస్తారు. వాళ్ళను పట్టుకుని భారతప్రభుత్వానికి తొందరలోనే అప్పగిస్తారు. కొంచం ఓపిక పట్టాలి అంతే."అంది మిత్రవింద.

అయిదు నిమిషాలు మాట్లాడి షబ్నమ్ ను సముదాయించగలిగింది మిత్రవింద. ఆమెతో మాట్లాడిన తరువాత లైన్ కట్ చేసి ఇవతలకు వచ్చింది. అప్పుడే ఒక అనూహ్యమైన పరిణామం జరిగింది.

రాత్రి మామూలుగా తెల్లవారిపోయింది. మిత్రవిందకు మాత్రం అది కాళరాత్రి అయింది. రాత్రంతా ఆమె రాజేష్ శవం పెట్టిన బాక్స్ దగ్గర కూర్చునే ఉంది. భోజనం చెయ్యటం మాట అటు పక్కన పెడితే కనీసం మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు. చలనం లేకుండ బొమ్మలా కూర్చుంది. ఎవరు పట్టించుకోకపోతే ఆమె ఇంకా అలాగే కూర్చునే ఉండేది. అప్పుడే అంబాసిడర్ ఆమె దగ్గరకు వచ్చాడు. ఆమె పరిస్థితి చూడగానే అతని మనస్సు కరిగిపోయింది.

"సారీ మేడం. రాత్రి ఏదో ఆవేశంలో పరుషంగా మాట్లాడాను. ఆవేం పట్టించుకోకండి. ఇంటికి వెళ్ళి కొంచం సేపు విశ్రాంతి తీసుకోండి"అన్నాడు.

మెల్లగా లేచి నిలబడింది మిత్రవింద. నిద్రలో నడుస్తున్నట్టుగా నడుస్తూ తన ఇంటికి చేరుకుంది. రాత్రంతా నిద్రపోకపోవటం వల్ల కళ్ళు ఎర్రగా అయ్యాయి. మనిషిలో పూర్తిగా శక్తి ఉడిగిపోయినట్టు బలహీనంగా కనిపిస్తోంది. కొన్ని గంటలలోనే పది లంకణాలుచేసిన దానిలా ఉంది. గంట తరువాత

స్నానం చేసి బట్టలు మార్చుకుంది. టిఫిన్ సహించలేదు. కాఫీ మాత్రం తాగి తిరిగి ఆఫీసు చేరుకుంది. అప్పటికే స్టాఫ్ అందరు వచ్చేశారు. అందరి మొహంలో విచారం బాధ గూడుకట్టుకుని ఉన్నాయి.

కొన్ని గంటలకు ముందు తమ కళ్ళముందు తిరిగిన రాజేష్ ఇప్పుడు లేడు. అది తలుచుకుంటే అందరికి చేదుమాత్ర మింగినట్టుగా ఉంది. తల్లి తండ్రికి రాజేష్ ఒక్కడే కొడుకు. ఆ దంపతులు రాజేష్ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అలాంటిది ఇప్పుడు తమ కొడుకు అర్ధాంతరంగా చనిపోయాడని తెలిస్తే ఏమాత్రం తట్టుకోలేరు. వాళ్ళను తలుచుకుంటే మిత్రవిందకు దుఖ్ఖం ఆగటం లేదు.

అంబాసిడర్ హాట్ లైన్ లో భారతప్రభుత్వంతో మాట్లాడుతూ చాల బిజీగా కనిపించాడు. మూడు గంటల తరువాత అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాజేష్ శవాన్ని డిప్లమెటిక్ విమానంలో ఇండియా పంపిస్తున్నారు. తరువాత అక్కడనుంచి అతని తల్లితండ్రి ఉంటున్న గ్రామానికి తీసుకువెళతారు. పన్నెండు గంటలకు మిగత తతంగం పూర్తయింది. రాజేష్ శవాన్ని అంబులెన్స్ లో పెట్టారు. చివరిసారిగా అందరు అతన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. మిత్రవింద పరిస్ధితి చెప్పనవసరం లేదు. దుఖ్ఖానికి ప్రతిరూపంలా ఉంది.

అంబులెన్స్ రాజేష్ శవాన్ని తీసుకుని ఏయిర్ పోర్ట్ కు బయలుదేరింది. ఆ తరువాత స్టాఫ్ అందరు వెళ్ళిపోయారు. ఎవరికి ఆఫీసులో పని చెయ్యబుద్ధి కాలేదు. మిత్రవింద తన గదిలో నిస్తేజంగా కూర్చుంది. అప్పుడే ఆమె సెల్ చప్పుడు చేసింది. అబ్బాస్ చేశాడు.

“ఎలా ఉన్నావు మిత్రవింద”మెల్లగా అడిగాడు అబ్బాస్.“చావలేక బతుకుతున్నాను అబ్బాస్. నా నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలిఅయింది”అంది మిత్రవింద.

“అనవసరంగా నిన్ను నువ్వు దోషిగా భావించకు. ఇదంతా కాకతాళీయకంగా జరిగిపోయింది. ఇందులో ఎవరి తప్పు లేదు.”

“లేదు అబ్బాస్. నేను కొంచం కఠినంగా ప్రవర్తించిఉంటే ఈ అనర్ధం జరిగేది కాదు. సెంటిమెంట్ కు లొంగిపోయి పెద్ద తప్పుచేశాను. మొహమాటం అనేది ఎంత పెద్ద బలహీనతో సెంటిమెంట్ కూడా ఒక రకమైన బలహీనత. అది అన్ని వేళలా మంచి చెయ్యదని రాజేష్ సంఘటన నిరూపించింది.”

“జరిగింది మరిచిపో మిత్రవింద.”

“ఈ సంఘటన ప్రభావం మన దేశాల మీద ఎలా ఉంటుంది.?

“ఇది ఇంతటితో ఆగిపోదు. మీ ప్రభుత్వం ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోదు. ముఖ్యంగా మీ ప్రజలు విపరీతంగా స్పందిస్తారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఊహించటం చాల కష్టం. నువ్వు మాత్రం చాల జాగ్రర్తగా ఉండు. “

“అసలు   రాజేష్ ను ఎవరు చంపారు. అంత దారుణంగా చంపవలసిన అవసరం ఎవరికి వచ్చింది”?

“ఎవరు చంపారో ఖచ్చితంగా తెలియదు. నాకు మాత్రం మా ఇంటర్ సర్వీస్ డిపార్ట్ మెంట్ మీద అనుమానంగా ఉంది. రాజేష్ హత్య జరిగిన విధానం చూస్తుంటే నాకు వాళ్ళమీదే ఎక్కువగా అనుమానంగా ఉంది. ఆ డిపార్ట్ మెంట్ అధికారులు మాత్రమే పాయింట్ బ్లాంక్ రేంజిలో నుదుటి మద్యలో కాలుస్తారు. ఇవి కేవలం నా అనుమానాలు మాత్రమే. వాటికి తగిన ఆధారాలు లేవు.

“చంపటానికి ముందు అతన్ని రాక్షసంగా టార్చర్ చేశారు. ఎందుకు?

“బహుశా మీ దేశం రహస్యాలు తెలుసుకోవటానికి అనుకుంటాను”అన్నాడు అబ్బాస్. అతను చెప్పకపోయేసరికి కోపంతో కాల్చి చంపిఉంటారు. ఐయస్ఐ పెద్ద తప్పుచేసింది. ఇది ఇంతటితో ఆగిపోదు. దీనికి రిటార్టుగా మీ దేశంలో ఏదైన జరగవచ్చు. మనం చెయ్యగలిగింది ఏం లేదు. ఈ సంఘటన వల్ల మన రెండు దేశాలు చాల నష్టపోతాయి. అంతో ఇంతో స్నేహభావంతో ఉన్న మన దేశాల మీద ఈ సంఘటన విపరీతమైన ప్రభావం చూపిస్తుంది. ఉగ్రవాదుల దాడి ఒక ఎత్తు అయితే ఈ సంఘటన మరో ఎత్తు. దీని పర్యావసానం ఎలా ఉంటుందో తలుచుకుంటే భయంగా ఉంది. అదే జరిగితే అందరికంటే మనం ఇద్దరం బాగా నష్టపోతాం. ఇబ్బందిలో పడతాం”

“ఎలా?

“ఈ సంఘటన మీ ప్రభుత్వం అంత తేలికగా తీసుకోదు. ప్రెస్ మీట్ పెట్టి మా దేశాన్ని తీవ్రంగా విమర్శిస్తారు. దీని వల్ల మన రెండు దేశాల మద్య టెన్షన్ నెలకొంటుంది. ఇంతవరకు స్నేహితులుగా ఉన్న ఈ రెండుదేశాలు అగర్భశుత్రవులుగా మారిపోతాయి. ఇద్దరిమద్య యుద్ధ వాతావరణం నెలకొన్ని ఆశ్చర్యపోనవసరం లేదు. దీని వల్ల మన పెళ్ళి ఇంకా కొన్ని రోజులు వాయిదా పడే అవకాశం ఉంది. రెండు దేశాలు ఒకరి మీద ఒకరు కారాలు మిరియాలు నూరుకుంటున్నప్పుడు మనం పెళ్ళిచేసుకోలేం కదా”అన్నాడు అబ్బాస్.

ఆ మాటలు వినగానే మిత్రవింద మొహంలో కళ పూర్తిగా ఇంకిపోయింది.

“ఇప్పుడు ఏం చేద్దాం. ఈ జన్మలో మనం కలిసి ఉండలేమా?

“తప్పకుండ ఉంటాం. నువ్వేం కంగారుపడకు. ఈ దేశాలు ప్రభుత్వాలు కాదు కదా ఆ పాలాక్షుడు కూడా మనని వీడదీయ్యాలేడు. నేనే ఏదో ప్లాన్ ఆలోచిస్తాను. నువ్వు మాత్రం ఏం జరగనట్టుగా ఉండు”

“అంతా నీదే భారం అబ్బాస్. నువ్వు తప్ప నాకు ఈ ప్రపంచంలో ఎవరులేరు. నా ఉద్యోగం మన పెళ్ళికి అటంకం అనుకుంటే ఉద్యోగానికి రాజీనామా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాను. ఈ ఉద్యోగం కంటే నీతో కలిసి ఉండటమే నాకు కావల్సింది”అంది మిత్రవింద.

“అప్పుడే అంత నిరుత్సాహపడకు. అంతా నాకు వదిలి పెట్టు. ఈ సమస్యకు పరిష్కారం నేనే ఏదో ఒకటి ఆలోచిస్తాను. సరే ఉంటాను. తరువాత కాల్ చేస్తాను”అని లైన్ కట్ చేశాడు అబ్బాస్. మిత్రవింద కూడా సెల్ ఆఫ్ చేసి అన్యమనస్కంగా ఉండిపోయింది. ఉగ్రవాదుల దాడి వల్ల తాత్కాలికంగా ఆమె పెళ్ళి వాయిదా పడింది. ఇప్పుడు రాజేష్ సంఘటన వల్ల ఇంకా కొన్ని రోజులు వాయిదా పడే అవకాశం ఉంది.

ఎందుకో కారణం తెలియదు కాని తమ పెళ్ళి జరగదని ఆమెకు అనుమానం వేస్తోంది. అబ్బాస్ చెప్పినట్టు జరిగితే దాని ఫలితం ఇద్దరు అనుభవించకతప్పదు.

రాజేష్ సంఘటన భారతప్రభుత్వాన్ని కదిలించివేసింది. ఈ దారుణానికి కారకులు ఎవరో తెలుసుకోవాలని భారతప్రధాని స్వయంగా పాకిస్థాన్ ప్రధానితో మాట్లాడాడు. నేరంచేసినవాళ్ళను తప్పకుండ పట్టుకుంటామని హామీ ఇచ్చాడు పాకిస్థాన్ ప్రధాని. భారత రక్షణసంస్థలు ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంచనీయమైన సంఘటన జరిగిన ఎదురుకోవటానికి సిద్ధం అయ్యాయి.

నాలుగు రోజులు ప్రశాంతంగా గడిచాయి. ఢిల్లీలో ఎలాంటి సంఘటన జరగలేదు. ప్రభుత్వం అధికారులు తేలికగా నిటుర్చి కొంచం రిలాక్స్ అయ్యారు. అదే వాళ్ళు చేసిన తప్పు. తుపాను వచ్చేముందు వాతావరణం చాల ప్రశాంతంగా ఉంటుంది. ఢిల్లిలో కూడా నాలుగురోజులు ప్రశాంతంగా గడిచింది. సరిగ్గా ఆయిదవ రోజు ఎవరు ఊహించని భయంకరమైన సంఘటన జరిగింది.

సంఘటన రెండు దేశాలను అతలాకుతలం చేసింది. ముఖ్యంగా మిత్రవింద అబ్బాస్ కు పెద్ద సమస్యగా మారింది.ఇండియా న్యూఢిల్లీ.

పాకిస్థాన్ ఎంబసికి కొంచం దూరంలో ఒక పాత మారుతి కారు ఆగిఉంది. అందులో ఇద్దరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. నీలంరంగు జీన్స్ దాని మీద టీషర్ట్ వేసుకున్నారు. వాటిమీద పంచ్ మీ హియర్ అన్న అక్షరాలు ముద్రించి ఉన్నాయి. చూడటానికి ఇద్దరు కాలేజి స్టూడెంట్స్ లా ఉన్నారు. దాదాపు గంట నుంచి వాళ్ళు ఎంబసిని గమనిస్తున్నారు. ఎవరికి అనుమానం కలగకుండ వాళ్ళలో ఒకడు అప్పుడప్పుడు కారు బాయ్ నెట్ తెరిచి కారును పరీక్షిస్తున్నట్టు నటిస్తున్నాడు. చూసినవాళ్ళకు కారు చెడిపోయిందని దాన్ని రిపేర్ చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారని అనుకుంటారు తప్ప వాళ్ళు ఎంబసిని వాచ్ చేస్తున్నారని ఎవరికి అనుమానం రాదు.

క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి. అప్పుడే ఎంబసి మెయిన్ గేటు తలుపులు తెరుచుకున్నాయి. ఒక చిన్న గారు గేటులోపలనుంచి బయటకు వచ్చిది. డ్రైవింగ్ సీటులో ఒక అందమైన అమ్మాయి కూర్చుని ఉంది. ఆమె పేరు నస్రీన్. పాకిస్థాన్ ఎంబసిలో అడ్మినిస్ట్రేషన్ వింగ్ లో పనిచేస్తుంది. ఆ రోజు ఆదివారం కనుక తన బాయ్ ఫ్రెండ్ ను కలుసుకోవటానికి వెళుతోంది. ఆమె కారు ముందుకు వెళ్ళిన వెంటనే ఆమె కోసమే ఎదురుచూస్తున్న కారు ముందుకు కదిలింది. నస్రీన్ కారు వెనుకే ఫాలో అయింది. పావు గంట తరువతా నస్రీన్ కారు సిటి లిమిట్స్ దాటి నేషనల్ హైవే మీద ప్రవేశించింది. అక్కడికి కొంచం దూరంలో లవర్స్ ప్యారడైజ్ అనే ఏరియా ఉంది. ఆ ప్రాంతంలో పెద్దగా జనసంచారం ఉండదు.

అందుకే వయస్సులో ఉన్న వాళ్ళు అక్కడికి వచ్చి స్వీట్ నదింగ్స్ చెప్పుకుంటారు. ప్రస్థుతం నస్రీన్ కూడా తన బాయ్ ఫ్రెండ్ ను అక్కడే కలుసుకోబోతుంది. ఉన్నట్టుండి వెనుక కారు వేగంగా వచ్చి నస్రీన్ కారుకు అడ్డంగా వచ్చి ఆగింది. నస్రీన్ కంగారుపడి ఒక్కసారిగా బ్రేక్ ను గట్టిగా అదిమింది. కీచుమంటు చప్పుడు చేస్తూ కారు ఆగిపోయింది. వెంటనే ఆ యువకులు వేగంగా నస్రీస్ కారు దగ్గరకు పరిగెత్తుకుంటు వచ్చారు. ఒకడు మెరుపువేగంతో తన జేబులోంచి ఒక డబ్బా తీసి నస్రీన్ మొహం మీద పెట్టి ప్రెస్ చేశాడు. పిచ్చికారిలా ఆమె మొహం మీద ఏదో చిమ్మింది. ముందు తియ్యని వాసన వేసింది. శరీరం అంతా ఒక్కసారిగా మత్తుతో సోలిపోయింది. అయిదు నిమిషాల తరువాత నస్రీన్ శరీరం అచేతనంగా స్టీర్టింగ్ మీద వాలిపోయింది.

వెంటనే ఆ ఇద్దరు యువకులు నస్రీన్ శరీరాన్ని ఎత్తుకుని తమ కారు దగ్గరకు నడిచారు.వెనుక సీటులో పడుకోపెట్టారు. క్షణం తరువాత ఆ యువకులు డ్రైవ్ చేస్తున్న కారు వేగంగా ముందుకు సాగిపోయింది.

ఆ రోజు సాయంత్రం అయ్యేసరికి బయటకు వెళ్ళిన ఎంబసి స్టాఫ్ అందరు తిరిగి వచ్చేశారు. ఒక్క నస్రీన్ తప్ప. ఇంతకుముందు ఆమె ఎన్నోసార్లు బయటకు వెళ్ళింది. కాని సాయంత్రం ఆరుగంటలకల్లా ఎంబసి చేరుకునేది. కాని ఆ రోజు మాత్రం ఏడుగంటలైన ఆమె తిరిగి రాలేదు. ఎంబసి స్టాఫ్ కంగారుపడి ఆమె సెల్ ఫోన్ కు కాల్ చేశారు. ఫోన్ రింగ్ అవుతుంది కాని ఆమె వైపు నుంచి రెస్పాన్స్ లేదు.

ఈ విషయం తెలుసుకున్న పాకిస్థాన్ అంబాసిడర్ పోలీసులకు రిపోర్ట్ ఇచ్చారు. వాళ్ళు వెంటనే రంగంలోకి దిగారు. కాని గంటలు గడిచిన పోలీసులకు ఆమె ఆచూకి దొరకలేదు. కాని ఆమె కారు మాత్రం లవర్స్ ప్యారడైజ్ సమీపంలో కనిపించింది. కాని కారులో ఆమె మాత్రం లేదు. కారు వెనుక సీటులో ఆమె సెల్ ఫోన్ కనిపించింది.

రాత్రంతా పోలీసులు నస్రీన్ కోసం వెతుకుతునే ఉన్నారు. కాని ఆమె గురించి చిన్న క్లూ కూడా తెలుసుకోలేకపోయారు. ఆమె సెల్ ఫోన్ రికార్డ్స్ ప్రకారం ఆమె చివరి కాల్ అమన్ అనే వ్యక్తికి కాల్ చేసినట్టు తెలిసింది. వెంటనే అతని సెంబర్ కు కాల్ చేశారు పోలీసులు. కాని అతని సెల్ స్విచ్ ఆఫ్

అని వచ్చింది.

ఆ రాత్రి పాకిస్థాన్ ఎంబసిలో చాల మంది నిద్రపోలేదు. నస్రీన్ కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. సరిగ్గా తెలవారుజామున అయిదుగంటలకు ఒక కారు వచ్చి పాకిస్థాన్ ఎంబసి ముందు ఆగింది. అందులోంచి ఇద్దరు ఒక అమ్మాయి శరీరాన్ని మోసుకువచ్చి గేటు ముందు పడేశారు. తరువాత కారులో వేగంగా అక్కడనుంచి వెళ్ళిపోయారు.

ఉదయం అలవాటు ప్రకారం ఆరుగంటలకు సెక్యూరిటి గార్డ్స్ మెయిన్ గేటు తెరిచారు. బయట నస్రీన్ శవాన్ని చూసి గట్టిగా అరుస్తూ లోపలికి వెళ్ళారు. క్షణంలో ఈ విషయం అందరికి తెలిసిపోయిది.అందురు గుంపులు గుంపులుగా వచ్చి గేటు దగ్గర నిలబడ్డారు. పది నిమిషాల తరువాత నైట్ డ్రస్సులో అంబాసిడర్ వచ్చాడు.

ఆచేతనంగా ఉన్న నస్రీన్ శవాన్ని చూసి ఆయన గుండెలు అవిసిపోయాయి. సెక్యూరిటి గార్డ్స్ ఆమె శవాన్ని తీసుకువచ్చి లోపల పెట్టారు. మరునాడు ఈ దారుణమైన వార్త మీడియాకు లీక్ అయింది. దాంతో పాకిస్థాన్ ప్రజలు ఒక్కసారిగా రియాక్ట్ అయ్యారు. పోలీసులు వచ్చి అంబాసిడర్ తో మాట్లాడారు.

“మీ ఎంబసిలో పనిచేస్తున్న అమ్మాయికి అమన్ అని ఒక బాయ్ ఫ్రెండ్ ఉన్నాడు. చివరికాల్ ఆమ అతనికే చేసింది. అతన్ని పట్టుకుని దర్యాప్తు చేద్దామని అతని సెల్ కు కాల్ చేశాం. కాని స్విచ్డ్ ఆఫ్ అని వచ్చింది. ఎలోగో అతని ఇంటి అడ్రస్సు తెలుసుకుని అతని ఇంటికి వెళ్ళాం. కాని అతను అక్కడలేడు. ఇంటికి తాళం వేసి ఉంది. ఎక్కడికి వెళ్ళాడో ఎప్పుడు వెళ్ళాడో తెలియదు. అతని ఫోటో కాని అతనికి సంబంధించిన వివరాలు కాని ఏం దొరకలేదు. నెహ్రూనగర్ లో ఒక చిన్న పోర్షన్ లో అతను అద్దెకు ఉంటున్నాడు. ఆ ఇంటి యజమానిని పట్టుకుని విచారిస్తే అమన్ గురించి కొన్ని వివరాలు తెలిశాయి. అదృష్టవశతు అతని ఫోటో రెంటల్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ మీద కనిపించింది. వెంటనే అతని ఫోటోను సిటి అంతా సర్కులేట్ చేశాం. అన్ని చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేశాం. ఇప్పుడే కాకపోయిన రేపయిన అతను ఖచ్చితంగా దొరికితీరుతాడు”అని తమ రిపోర్ట్ ఇచ్చారు పోలీసులు.

“ద్యాంక్స్ ఆఫీసర్ మీరు ఇక వెళ్ళండి. ఏద్రైన అప్ డేట్ తెలిస్తే వెంటనే నాకు కాల్ చెయ్యండి”అన్నాడు అంబాసిడర్. అలాగే అని చెప్పి నమస్కారం చేసి పోలీసులు వెళ్ళిపోయారు. అంబాసిడర్ వెంటనే తన చాంబర్స్ లోకి వెళ్ళి రక్షణమంత్రికి హాట్ లైన్ లో కాల్ చేశాడు. “హానరుబుల్ మినిస్టర్ చాల దారుణం జరిగిపోయింది”అన్నాడు అంబాసిడర్.

“ఏం జరిగింది అంబాసిడర్” మాములుగా అడిగాడు మంత్రి.

“మన ఎంబసిలో పనిచేస్తున్న నస్రీన్ అనే అమ్మాయిని ఎవరో దారుణంగా రేప్ చేసి చంపేశారు. గంట

ముందు ఆమె శవాన్ని మెయిన్ గేటు దగ్గర పడేసి వెళ్ళిపోయారు"అన్నాడు భారంగా అంబాసిడర్.

"ఎవరు చేశారు ఈ దారుణం?

"తెలియదు సార్. కాని ఎందుకు చేశారో ఊహించగలను".

"ఎందుకు చేశారు. ఒక అమ్మాయిని అందులోను ఎంబసిలో పనిచేస్తున్న అమ్మాయిని అంతదారుణంగా రేప్ చేసి చంపవలసిన అవసరం ఎవరికి వచ్చింది"ఆవేశంతో ఊగిపోతూ అడిగాడు మంత్రి.

"బహుశా రాజేష్ చావుకు ప్రతి కారంగా ఈ పని చేశారని నాకు అనుమానంగా ఉంది. ఇందులో నిజం ఉండవచ్చు ఉండకపోవచ్చు. కాని అలా జరగటానికి అవకాశం ఉంది. దయచేసి నాదోక చిన్న విన్నపం"అన్నాడు అంబాసిడర్.

"చెప్పండి.

"ఎట్టిపరిస్థితిలోను ఈ విషయం మీడియాకు లీక్ చెయ్యకండి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ఉన్న పరిస్థితి మీకు తెలియంది కాదు. ఈ సమయంలో ఈ విషయం బయటకు పొక్కితే చాల ప్రమాధం జరుగుతుంది. మన ప్రజలు ఆవేశంతో ఊగిపోతారు. హిందువుల మీద దాడి చెయ్యటానికి అవకాశం ఉంది. అప్పుడు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఏర్పడుతుంది. ఆ పరిస్థితి రాకముందే మనం ముందు జాగ్రత్త తీసుకోవటం చాల అవసరం. అందుకే సాధ్యమైనంతవరకు ఈ విషయాన్ని మీడియాకు లీక్ చెయ్యకండి"అన్నాడు అంబాసిడర్.

"అలాగే మీరు ఇంతగా చెప్పుతుంటే కాదంటనా. మీ కోరిక ప్రకారమే ఎవరికి చెప్పను. చివరకు నా పర్సనల్ అసిస్టెంట్ కు కూడా చెప్పను"అన్నాడు మంత్రి.

"ద్యాంక్స్ సార్"అని లైన్ కట్ చేశాడు పాకిస్థాన్ అంబాసిడర్.

"మీరు ఏం చేస్తారో ఎలా చేస్తారో నాకు తెలియదు. తొందరలోనే ఆ ఉగ్రవాదులను పట్టుకోవాలి. వాళ్ళను భారతప్రభుత్వానికి అప్పగించాలి.మన సత్తా ఏమిటో చూపించాలి"అన్నాడు బ్రిగేడియర్.

“యస్ సార్”అన్నాడు అబ్బాస్.

“భారత ప్రభుత్వానికి మన మీద పూర్తిగా సదభిప్రాయం పోయింది. మనం కావాలనే ఉగ్రవాదులను పట్టుకోవటం లేదని వాళ్ళ అనుమానం. ఈ విషయాన్ని భారతరక్షణమంత్రి కూడా తన ప్రెస్ మీట్ లో వెల్లడించాడు. ఒక రకంగా ఆయన చెప్పింది నిజమే. బారముల్లాలో దాడిజరిగి చాల రోజులైంది. నెలలు దాటిపోయింది.అయినమనం ఇంతవరకు ఆ ఉగ్రవాదులను పట్టుకోలేదు. కనీసం వాళ్ళ ఆచూకి తెలుసుకోలేక పోయాం. ఇది నిజంగా మనం సిగ్గుపడవలసిన విషయం. మనం నిజాయితిగానే వాళ్ళకోసం ప్రయత్నిస్తున్నాం అయిన వాళ్ళగురించి చిన్న క్లూ కూడా సంపాదించలేకపోయాం. ఇది చాల శోచనీయం”అన్నాడు భారంగా బ్రిగేడియర్.

“మీ బాధ నాకు అర్ధమైంది బ్రిగేడియర్. నేను నా టీమ్ ఎంతో కష్టపడుతున్నాం. ఆ ముష్కరుల ఆచూకితెలుసుకోవటానికి అయిదు వందలమంది ఏజంట్లను నియమించాం. రోజు వాళ్ళదగ్గరనుంచి రిపోర్ట్స్ వస్తున్నాయి కాని వాటిలో ఉగ్రవాదుల ప్రసక్తి మాత్రం లేదు. మీరేం వర్రి కాకండి. వాళ్ళ ఆచూకి తప్పకుండ తెలుసుకుంటాను. మనమీద అనుమానం పడుతున్న భారత్ ఆపోహ పోగోడ్తాను. నాకు వారం రోజులు టైం ఇవ్వండి. ఈ లోగా వాళ్ళను పట్టుకుని మీ ముందు నిలబెడతాను”అన్నాడు అబ్బాస్ దృఢంగా.

“మీ మీద నాకా నమ్మకం ఉంది క్యాప్టన్ క్యారీ ఆన్. మీకు ఏ సహాయం కావాలనుకున్నా ప్రభుత్వం చేస్తుంది”అన్నాడు బ్రిగేడియర్.అబ్బాస్ స్టిఫ్ గా ఆయనకు సెల్యూట్ చేసి తన చాంబర్స్ వచ్చి కూర్చున్నాడు. డ్రాయర్ తెరిచి అందులోంచి పాకిస్తాన్ మ్యాప్ తీసి టేబుల్ మీద పరిచాడు. అతని మనుష్యులు దాదాపుదేశం మొత్తం చూశారు. హౌజ్ టూ హౌజ్ సెర్చ్ కూడా చేశారు. కాని ఉగ్రవాదుల ఆచూకి కాని వాళ్ళకు సంబంధించిన చిన్న క్లూ కాని ఇంతవరకు దొరకలేదు. విచిత్రంగా ఆ ఇద్దరు ఉగ్రవాదులు గాలిలో కలిసిపోయినట్టుగా కలిసి పోయారు.

అయిన అనుమానం తీరక మళ్ళీ మ్యాప్ ను జాగ్రర్తగా చూస్తున్నాడు అబ్బాస్. కంగారులో ఏదైన ప్రదేశాన్ని విడిచి పెట్టిఉండవచ్చని అతని అనుమానం. ఏసి నిర్విరామంగా పనిచేస్తున్నా అబ్బాస్ నుదుటిమీద చిరుచెమటలు అలుముకున్నాయి. తీక్షణంగా మ్యాప్ లో ప్రదేశాలను చూస్తున్నాడు. ఉన్నట్టుండి ఒక ప్రదేశం చూసి చప్పున ఆగిపోయాడు.

అది పిఓకే ప్రాంతం అంటే పాకిస్థాన్ ఆకుపైడ్ కాశ్మీర్ ఏరియా. ఆ పేరును చూసి ఒక్కసారిగా నిటారు అయ్యాడు అబ్బాస్. ఇంతవరకు అతని మనుష్యులు ఆ ప్రాంతానికి వెళ్ళేదు. అసలు ఆ ప్రదేశం గురించి అబ్బాస్ చూచాయిగా కూడా వాళ్ళకు చెప్పలేదు. ఆ ప్రదేశం తప్ప అన్ని చోట్ల వెతికారు. సో ఖచ్చితంగా ఆ ఇద్దరు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో తలదాచుకుని ఉంటారని గట్టిగా నమ్మకం కలిగింది అబ్బాస్ కు. దాదాపు 133000 చదరపు కిలోమీటర్లు ఉన్న పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ను ఆజాద్ కాశ్మీర్ అని కూడా పిలుస్తారు. ఆ ప్రాంతంలో దాదాపు నలభై లక్షలమంది నివసిస్తున్నారు. బహుశా అక్కడ నివసిస్తున్న ప్రజలతో ఆ ఇద్దరు ఉగ్రవాదులు కలిసిపోయిఉంటారు.

అబ్బాస్ మ్యాప్ ను మూసి డ్రాయర్ లో పడేశాడు. తన సెల్ తీసి ఒక నెంబర్ కు కాల్ చేశాడు. అవతలమనిషితో అయిదునిమిషాల సేపు మాట్లాడాడు. చివరగా "ఆ ప్రదేశాన్ని జాగ్రర్తగా వెతకండి. నసీర్ మజీద్ ఖాన్ తప్పకుండ కనిపిస్తారు. వాళ్ళు కనిపించినవెంటనే నాకు కాల్ చెయ్యండి. అలాగే వాళ్ళు ఎక్కడ ఉంటున్నారో కూడా తెలుసకోండి. దీనికోసం ఎంత ఖర్చయిన ఫర్వాలేదు. ఎంతమంది కావాలంటే అంతమందిని ఉపయోగించుకో. కాని నాకు ఫలితం మాత్రం కావాలి"అన్నాడు అబ్బాస్.

"యస్ క్యాప్టన్. వెంటనే పని ప్రారంభిస్తాను. ఎప్పటికి అప్పుడు మీకు అప్ డేట్స్ ఇస్తాను ఉంటాను"అని లైన్ కట్ చేశాడు అవతలమనిషి.       అప్పుడే అతని రెండో సెల్ చప్పుడు చేసింది. ఫోన్ డిస్ ప్లే మీద మిత్రవింద నెంబర్ కనిపించింది."మిత్రవింద ఏమిటి విషయం"సెల్ ఆన్ చేస్తూ అన్నాడు అబ్బాస్.

"ఏం లేదు ఊరికే కాల్ చేశాను"అంది నిర్లిప్తంగా మిత్రవింద."రాజేష్ ఎపిసోడ్ నువ్వు ఇంకా మరచిపోనట్టుగాఉంది. జరిగింది ఏదో జరిగిపోయింది. అస్తమానం అదే తలుచుకుంటు వర్రీకాకు. అనవసరంగా నీ ఆరోగ్యం దెబ్బతింటుంది"అన్నాడు అబ్బాస్.     బలహీనంగా నవ్వింది మిత్రవింద.

"నువ్వు ఎన్నోసార్లు బాధ్యతలు తీసుకున్న వాళ్ళకు సెంటిమెంట్ కాని జాలి మనస్సు కాని ఉండరాదని చెప్పావు. ఆ మాటలు నేను పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. కాని రాజేష్ ఎపిసోడ్ జరిగిన తరువాత నీ మాటలు నిజమని తెలిసింది."

"రాజేష్ విషయం మరిచిపో. అతన్ని తలుచుకుంటే నాకు ఎంతో బాధగా ఉంది. ఎంతో వృద్ధిలోకి రావలసినవాడు. అర్ధాంతరంగా ప్రాణాలు పోగొట్టుకున్నాడు. పోలీస్ డిపార్ట్ మెంట్ ఆ కేసును సీరియస్ గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తొందరలోనే నేరస్థులను పట్టుకుంటారు."       "ఆ ఉగ్రవాదుల ఆచూకి తెలిసిందా"ఉన్నట్టుండి అడిగింది మిత్రవింద.

"నా అనుమానం నిజమైతే ఇంకో రెండు రోజులలో వాళ్ళిద్దరు నా చేతులకు దొరుకుతారు. వాళ్ళను క్షేమంగా మీ ప్రభుత్వానికి అప్పగిస్తాను. దాంతో నా బాధ్యత తీరిపోతుంది. అప్పుడు మన పెళ్ళికి ఎలాంటి అటంకం భయం అనుమానాలు ఉండవు"అన్నాడు అబ్బాస్.

"అబ్బ ఎంత మంచి వార్త చెప్పావు. ఆ రోజు తొందరగా రావాలని కోరుకుంటున్నాను. అదే నిజమైతే నేను ఉద్యోగానికి రాజీనామా చేసేస్తాను. హాయిగా నీకు వండిపెడుతూ అత్తకు సేవలు చేస్తూ ఆనందంగా గడుపుతాను."

“అదేమిటి ఎంతో కష్టపడి సాధించుకున్న ఉద్యోగాన్ని అంత తేలికగా వదిలేస్తావా”ఆశ్చర్యంగా అన్నాడు అబ్బాస్.

“ఉద్యోగం హోదా జీతం కంటే నీ ప్రేమ నాకు ముఖ్యం. నీతో కలిసి జీవించటం నాకు ఆనందం. వాటిముందు ఈ ఉద్యోగం ఒక లెక్కలోనిది కాదు”అంది మిత్రవింద.అతను ఏదో చెప్పబోతుంటే అప్పుడే అతని అఫీషియల్ సెల్ చప్పుడుచేసింది. “మిత్రవింద అర్జంట్ కాల్ వచ్చింది. తరువాత నీతో మాట్లాడతాను”అని లైన్ కట్ చేసి ఆ సెల్ తీసుకున్నాడు. “క్యాప్టన్ నసీర్ మజీద్ ఖాన్ ఆచూకి దొరికింది”అన్నాడు అవతల మనిషి ఉత్సాహంగా.

“ఎక్కడ ఉన్నారు”అన్నాడు అబ్బాస్. సెల్ పట్టుకున్న అతనిచేతులు గట్టిగా బిగుసుకున్నాయి. “బల్టిస్తాన్ ప్రాంతంలో ఆడవిలో టెంట్ వేసుకుని ఉంటున్నారు ఇద్దరు. ఈ విషయం తెలుసుకోవటానికి నేను చాల కష్టపడవలసివచ్చింది. చాల డబ్బు కూడా ఖర్చయింది”అన్నాడు ఏజంట్.

“గుడ్ వర్క్ నీ కష్టం ఊరికే ఉంచుకోను. నీకు కావల్సిన డబ్బు ఇస్తాను.వెంటనే వాళ్ళు ఉంటున్న ప్రాంతం ఫోటో తీసి నా సెల్ కుపంపించు”అన్నాడు అబ్బాస్. రెండు నిమిషాల తరువాత ఒక ఫోటో అతని సెల్ లో ప్రత్యేక్షమైంది.అందులో అడవి ప్రాంతంలో ఒక టెంట్ కనిపించింది. ఆ టెంట్ ముందు నసీర్ కూర్చుని వంటచేస్తున్నాడు. మజీద్ ఖాన్ తుపాకి పట్టుకుని చుట్టు పక్కల గమనిస్తున్నాడు.

ఎన్నో రోజులనుంచి వెతుకుతున్న ఉగ్రవాదుల ఆచూకి ఇప్పుడుదొరికింది. అబ్బాస్ ఉత్సాహంగా సెల్ తీసి తన సూపీరియర్ ఆఫీసర్ కు కాల్ చేశాడు.

“చోర్ చోర్ పకడో”అంటు బయట పెద్దగా సెక్యూరిటి గొంతు వినిపించింది. మిత్రవింద ఉలిక్కిపడి కళ్ళు తెరిచి చూసింది. సమయం పన్నెండుగంటలు కావస్తోంది.   కాళ్ళకు చుట్టుకున్న దుప్పటిని పక్కకు నెట్టి మెల్లగా మంచం దిగింది. నైటీ సరిచేసుకుని గది తలుపులు తెరుచుకుని బయటకు వచ్చింది. కాంపౌండ్ అంతా లైట్లు దేదిప్యమానంగా వెలుగుతున్నాయి.

“ఏం జరిగింది సెక్యూరిటి”చిరాకుగా అడిగింది మిత్రవింద.

“ఎవడో దొంగవెదవ లోపలికి దూరాడు మేడం. అతని పట్టుకోవాలని ప్రయత్నిస్తే మాయమైపోయాడు. ఎక్కడికి వెళ్ళాడో తెలియటం లేదు”అన్నాడు సెక్యూరిటి నిరుత్సాహంగా.

“ఇది రెండోసారి ఎవడో లోపలికి రావటం”అడిగింది మిత్రవింద.

“అవును మేడం. రెండు సార్లు చాల చాకచక్యంగా తప్పించుకున్నాడు. అన్ని చోట్ల వెతికిన దొరకలేదు”అన్నాడు సెక్యూరిటి.

గాలిచల్లగా వీస్తోంది. ఆకాశంలో చంద్రుడు వెన్నల ముద్దలా మెరిసిపోతున్నాడు.

అప్పుడే లోపలికి వచ్చిన మనిషి కోసం వెళ్ళిన రెండో సెక్యూరిటి అక్కడికి వచ్చాడు.

“ఆ మనిషి కనిపించాడా”ఆత్రంగా అడిగింది మిత్రవింద.

“లేదు మేడం. అన్ని చోట్ల గాలించాం. చివరకు చెట్టు పుట్ట కూడా చూశాం. కాని ఎక్కడ ఆమనిషి జాడలేదు. ప్రతిసారి దొరికినట్టు దొరికి చేపపిల్లలా తప్పించుకుంటున్నాడు”అన్నాడు మొదటి సెక్యూరిటీ.

“ ఆ మనిషి లోపలికి వచ్చాడో తెలియదు కాని మీరు మాత్రం నా మంచి నిద్రచెడగొట్టారు. వస్తాను”అని చెప్పి తన ఇంట్లోకి వెళ్ళింది మిత్రవింద. తలుపులు గడియపెట్టి బెడ్ రూంలోకి అడుగుపెట్టింది. ఎదురుగా ఉన్న నిలువెత్తు అద్దం ముందు నిలబడింది. తనని తాను చూసుకుంది. అప్పుడే మెడలో ఉన్న తాళిబొట్టు ఠీవిగా వేలాడుతూ కనిపించింది.

క్షణం పాటు గుండె ఆగినంత పని అయింది మిత్రవిందకు.

తాళిబొట్టును ఏ మాత్రం కవరు చేసుకోకుండ అలాగే బయటకు వెళ్ళి సెక్యూరిటితో మాట్లాడింది. వాళ్ళు చూశారో లేదో తెలియదు కాని వాళ్ళ మొహంలో ఎలాంటి భావం కనిపించలేదు. మెల్లగా తాళిబొట్టును తీసి బీరువాలో పెట్టబోయింది. బీరువా వెనుక ఒక మనిషి దూరేంత సందు ఉంది. అక్కడ నుంచి ఒక మనిషి బయటకు వచ్చాడు.

మిత్రవింద ఫ్రీజ్ అయిపోయినట్టు చలనం లేకుండ ఉండిపోయింది. చలిజ్వరం వచ్చినట్టుగా ఆమె శరీరం చల్లబడిపోయింది.

“ఎవరు నువ్వు”అతికష్టం మీద ధైర్యం తెచ్చుకుంటు అడిగింది మిత్రవింద.

“నా పేరు జావేద్. పాకిస్థాన్ బార్డర్ సెక్యూరిటి ఫోర్స్ లో పనిచేస్తున్నాను”అన్నాడు అతను.

“ఇక్కడికి ఎందురు వచ్చారు?

“నా గరల్ ఫ్రెండ్ ను కలుసుకోవటానికి.”

“ఎవరు నీ గరల్ ఫ్రెండ్”ఆసక్తిగా అడిగింది మిత్రవింద.

“మీకు తెలుసు గౌరి”అన్నాడు జావేద్.

“అంటే ఇప్పుడు గౌరిని కలుసుకోవటానికి వచ్చావా” ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద.

“అవును మేడం. గౌరి నేను ప్రేమించుకున్నాం. పెళ్ళిచేసుకోవాలని అనుకున్నాం. కాని పరిస్థితుల వల్ల ధైర్యంగా ఎవరికి చెప్పలేకపోతున్నాం. మా ఇంట్లో వాళ్ళు ఒప్పుకున్నారు. కాని ఇంకా గౌరివాళ్ళ వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. అందుకే సమయం దొరికినప్పుడు రహస్యంగా ఇక్కడికి వచ్చి ఆమెను కలుసుకుంటున్నాను.”

“సెక్యూరిటికి తెలియకుండ లోపలికి ఎలా రాగలుగుతున్నావు.”

“ప్రతి రోజు సాయంత్రం గౌరి సరుకులు కొనటానికి సూపర్ బజార్ కు కారు తీసుకుని వెళుతుంది. నేను కారు డిక్కిలో దాక్కుని ఆమెతో పాటు ఎంబసికి వస్తాను. ఎవరు చూడనప్పుడు ఆమె నన్ను తన గదిలోకి తీసుకువెళుతుంది. అక్కడ కొన్ని గంటలు ఆనందంగా గడిపిన తరువాత వెళ్ళిపోతాను. సెక్యూరిటి గార్డ్స్ గేటు దగ్గర లేనప్పుడు గోడదూకి బయటకు వెళ్ళిపోతాను. మాములుగా అయితే ఉదయం నాలుగుగంటలకు వెళ్ళాలని అనుకున్నాను. కాని అనుకోకుండ నా స్నేహితుడి దగ్గర నుంచి కాల్ వచ్చింది. వాడికి యాక్సిడెంట్ అయిహాస్పటల్ లో ఉన్నాడు. అందుకే వెంటనే నన్ను రమ్మని కాల్ చేశాడు. నేను బయటకు వెళ్ళబోతుంటే అనుకోకుండ అటువైపు వచ్చిన సెక్యూరిటి గార్డ్

నన్ను చూశాడు. గట్టిగా అరుస్తూ నా వెంటపడ్డాడు. నేను వెళ్ళి వేపచెట్టు వెనుక దాక్కున్నాను. అప్పుడే మీరు తలుపు తెరుచుకుని బయటకు వచ్చారు. సెక్యూరిటి మీతో మాట్లాడుతుంటే నేను నక్కి నక్కి మీ ఇంట్లో దూరాను. ఆ టైంలో చుట్టుపక్కల ఎవరు లేరు. అది నాకు ప్లస్ అయింది. ఇది జరిగింది మేడం.

"జరిగింది ఏదో జరిగింది. మీరు వెంటనే వెళ్ళిపోండి. మిమ్మల్ని నా ఇంట్లో చూస్తే లేనిపోని సమస్యలు వస్తాయి"అంది మిత్రవింద కంగారుగా.

"వెళతాను. కాని ఎవరికి ఈ విషయం చెప్పకండి. మీరు చెప్పరని నాకు తెలుసు. ఎందుకంటే మీరు కూడా మేముఉన్న పరిస్థితిలో ఉన్నారు కనుక"అన్నాడు జావేద్.

"ఏమిటి మీరు అంటున్నది"చిరుకోపంతో అంది మిత్రవింద.

"మీ గురించి గౌరి నాకు అంతా చెప్పింది. మీకు ఇంకా పెళ్ళికాలేదు. కాని మీ మెడలో తాళిబొట్టు ఉంది. అద్దంముందు నిలబడి దాన్ని సరిచేసుకోవటం నేను చూశాను. బహుశా మీరు కూడా మా లాగే ప్రేమలో పడినట్టున్నారు. మీకు మాకు ఒక్కటే తేడా. మీకు పెళ్ళయింది మాకు ఇంకా కాలేదు. మీరు కాని మా విషయం బయటపెడితే మేము మీ రహస్యం చెప్పవలసివస్తుంది.అందుకే ఇద్దరం ఏం తెలియనట్టు నోరు మూసుకుని ఉందాం"అన్నాడు జావేద్.

గత్యంతరం లేక అలాగే అని తలూపింది. తరువాత జావేద్ బయలుదేరాడు.మిత్రవింద తలుపు తీసి అటుఇటు చూసింది. కాంపౌండ్ లో లైట్లు ఆరిపోయాయి.

"సమయానికి నన్ను కాపాడినందుకు మీకు చాల ధ్యాంక్స్ వస్తాను"అని వడివడిగా మెయిన్ గేటు వైపు వెళ్ళిపోయాడు.

మిత్రవింద తేలికగా నిటూర్చి తలుపులు వేసి బెడ్ రూంలోకి వెళ్ళింది. తాళిబొట్టును తీసి బీరువాలో పెట్టి తాళం వేసింది. ఎవరికి తెలియకూడని రహస్యం అనుకోకుండ జావేద్ కు తెలిసిపోయింది. ఎందుకైన మంచిది ఈ విషయం అబ్బాస్ కు చెప్పాలి.

మంచం మీద పడుకుని అబ్బాస్ కు కాల్ చేసింది. కాని అటువైపు నుంచి ఏమాత్రం రెస్పాన్స్ లేదు. అయిదునిమిషాలపాటు ఆగకుండ ట్రై చేస్తునేఉంది మిత్రవింద. కాని ఏం లాభం లేకుండ పోయింది. ఇక చేసేది లేక సెల్ ఆఫ్ చేసి పక్కన పడేసింది.

నిద్రపోదామని కళ్ళు మూసుకుంది. కాని ఆశ్చర్యంగా ఎంత ప్రయత్నించిన నిద్రరాలేదు. ఆ రాత్రి అబ్బాస్ ను తలుచుకుంటు జాగారం చేసింది మిత్రవింద.

## 38 వ భాగం.

హెలిక్యాప్టర్ రోటర్స్ చప్పుడు చెవులను బద్దలు చేస్తోంది.దాదాపు యాభై అడుగుల ఎత్తులో ఎగురుతోంది మిలిట్రి చోపర్. అందులో కూర్చున్న జహీర్ అబ్బాస్ తన కళ్ళముందు బైనాకూలర్స్ పెట్టుకుని ముందుకు చూస్తున్నాడు.

అది పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం.

"పైలెట్ ఇక్కడ దిగిపోతాను. పని పూర్తిఅయిన తరువాత సాటిలైట్ ఫోన్ తో నిన్ను కాంటాక్ట్ చేస్తాను. నువ్వు వెంటనే బయలుదేరి రావాలి"అన్నాడు అబ్బాస్.

తరువాత పైలెట్ చోపర్ ను కొంచం కిందికి దించాడు. వెంటనే అబ్బాస్ భుజం మీద బ్యాగ్ తో

నేలమీద దూకాడు. అది పూర్తిగా అడవి ప్రాంతం. జనసంచారం కొంచం కూడా లేని ఏరియా. అబ్బాస్ దిగిన చోటునుంచి ఒక పావుగంట లోపలికి నడిస్తే నసీర్ ఖాన్ మజీద్ ఖాన్ ఉంటున్న చోటు వస్తుంది. నిజానికి ఇలాంటి ఆపరేషన్ లో అబ్బాస్ కు సహయంగా ఇంకో నలుగురు వెళ్ళవలసిఉంది. కాని అంతమంది వెళితే నసీర్ ఖాన్ కు తెలిసే అవకాశం ఉంది. అందుకే రిస్క్ తీసుకుని ఒంటరిగా బయలుదేరాడు అబ్బాస్.

సమయం ఎంతయిందో తెలియదు. ఎండ మండిపోతుంది. బ్యాగ్ లోంచి తన సర్వీస్ తుపాకి తీసి చేత్తో పట్టుకుని ముందుకు నడిచాడు. చెట్లను అడ్డం పెట్టుకుని ఆగకుండ నడుస్తూ స్పాట్ కు చేరుకున్నాడు. ఒక చెట్టు చాటను నిలబడి బైనాకులర్స్ తో ముందుకు చూశాడు. దాదాపు రెండు వందల అడుగుల దూరంలో ఒక టెంట్ కనిపించింది. టెంట్ ముందు ఒక ఉగ్రవాది కూర్చుని వంటచేస్తున్నాడు. పొయిలోంచి వస్తున్న పొగ సుడులు తిరుగుతూ పైకి లేస్తోంది.అతను మజీద్ ఖాన్ అని గుర్తుపట్టాడు అబ్బాస్. అయితే చుట్టుపక్కన ఎక్కడ నసీర్ ఖాన్ కనిపించలేదు. బహుశా అతను టెంట్ లోపల ఉండి ఉండాలి. లేకపోతే బయటకు అయిన వెళ్ళిఉండాలి.

ముందు మజీద్ ఖాన్ మీద దాడి చేసి అతన్ని బందించాలి. తరువాత నసీర్ ఖాన్ విషయం చూడాలి. సమయంకోసం ఓపికగా కాచుకున్నాడు అబ్బాస్.

క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి. చుట్టు పెద్దగా చడి చప్పుడు లేదు. అప్పుడప్పుడు పక్షులు చేస్తున్న కిలకిలరావాలు మాత్రం అస్పష్టంగా వినిపిస్తున్నాయి. సరిగ్గా పావుగంట తరువాత మజీద్ ఖాన్ వంట పూర్తిచేశాడు. గిన్నెలు ముందు పెట్టుకుని సర్దుతున్నాడు. అబ్బాస్ పిల్లిలా అడుగులు వేస్తూ అతని వైపు సాగిపోయాడు. మజీద్ ఖాన్ పరిసరాలను పట్టించుకోకుండ తన పనిలో బిజీగా ఉన్నాడు. రెండు నిమిషంలో అతని దగ్గరకు చేరుకున్నాడు అబ్బాస్.

అప్పుడే పని పూర్తిచేసి లేచిన మజీద్ ఖాన్ కు ఎదురుగా తుపాకి తో అబ్బాస్ కనిపించేసరికి కంగారుపడ్డాడు. చప్పున నేలమీద ఉన్న తుపాకిని అందుకోబోయాడు. విద్యుత్ వేగంతో ముందుకు కదిలాడు అబ్బాస్. అరచెయ్యి అడ్డం పెట్టు అతని మెడ మీద బలంగా చరిచాడు. సరిగ్గా అతను అనుకున్న చోట ఖాన్ కు దెబ్బ తగిలింది. ఖాన్ కనీసం అరవలేదు మూల్గలేదు. చాపచుట్టలా కిందికి జారిపోయాడు. అతన్ని తీసుకుని టెంట్ వెనుక పడోకోపెట్టాడు.

ఇంకో నాలుగు గంటలవరకు ఎనుగులు తొక్కిన అతను లేవడు. అబ్బాస్ టెంట్ లోపలికి వెళ్ళి చూశాడు. లోపల బట్టలు కొన్ని వంటసామానులు ఒక తుపాకి కనిపించింది. కాని నసీర్ ఖాన్ మాత్రం లేడు. తుపాకిని తీసుకుని తన జేబులో పెట్టుకున్నాడు అబ్బాస్.

నసీర్ ఖాన్ ఎక్కడికి వెళ్ళాడో తెలియదు. అతని కోసం వెతుక్కుంటు వెళ్ళటం కంటే అతని కోసం కాచుకుని ఉండటం మంచిది. ఎక్కడికి వెళ్ళిన తప్పకుండ అతను టెంట్ దగ్గరకు వస్తాడు. అందుకే టెంట్ లోపల కూర్చుని బయటకు చూస్తూ గడిపాడు అబ్బాస్.

అతను అనుకున్నది నిజమైంది.

దూరంగా నసీర్ ఖాన్ వస్తున్నాడు. అతని చేతిలో ఏవో సామానులు ఉన్నాయి. బహుశా సిటిలోపలికి వెళ్ళి వస్తున్నట్టుగా ఉంది. అబ్బాస్ చప్పున లేచి ఒక పక్కగా నక్కి నిలబడ్డాడు. నిమిషం తరువాత మజీద్ ఖాన్ ను పిలుస్తూ నసీర్ ఖాన్ లోపలికి వచ్చాడు. మజీద్ ఖాన్ కు బదులు అబ్బాస్ కనిపించేసరికి అతని పై ప్రాణాలు పైనే పోయినంత పనిఅయింది.

కంగారుగా వెనక్కి తిరిగి పారిపోవాలని అనుకున్నాడు. కాని అంతకంటే ముందే అబ్బాస్ రియాక్ట్ అయ్యాడు. విసురుగా ముందుకు కదిలి తన తుపాకితో అతని తలమీద బలంగా కొట్టాడు. కీచుగా అరుస్తూ నసీర్ ఖాన్ తలపట్టుకున్నాడు. మరో దెబ్బ వేశాడు. దాదాపు రెండు వందలమంది

ప్రాణాలను హరించిన నసీర్ మీద కొంచం కూడా జాలిదయలేదు అబ్బాస్ కు. నసీర్ ఖాన్ తలచిట్లి రక్తం ప్రవహించసాగింది. తలపట్టుకుని అలాగే నేలమీద కూలిపోయాడు.

అతన్ని భుజంమీద వేసుకుని మజీద్ ఖాన్ పక్కనే పడేశాడు. తరువాత తన సెటిలైట్ ఫోన్ తీసి చోపర్ పైలెట్ కు కాల్ చేశాడు. అయిదు నిమిషాల తరువాత చోపర్ వచ్చి టెంట్ కు కొంచం దూరంలో సమతల ప్రదేశంలో ఆగింది. పైలెట్ అబ్బాస్ కలిసి స్పృహతప్పిన ఇద్దరిని చోపర్ లోకి ఎక్కించారు. తరువాత చోపర్ గమ్యస్థానం వైపు సాగిపోయింది.

పైకి గంభీరంగా ఉన్నాడుకాని లోపల మాత్రం అబ్బాస్ సంతోషంతో ఊగిపోతున్నాడు. సాధించింది ఏం తక్కువ విజయం కాదు. ఈ సమయం కోసమే ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాడు. అది ఈ రోజు తీరింది. వీళ్ళిద్దరిని సురక్షితంగా భారతప్రభుత్వానికి అప్పగిస్తే అతని బాధ్యత తీరిపోతుంది. దాంతో రెండు దేశాలమధ్యఉన్న అపోహలు అనుమానాలు పూర్తిగా తొలగిపోతాయి.

రెండు గంటల తరువాత చోపర్ మిలిటరీ అబ్బాస్ డిపార్ట్ మెంట్ చేరుకుంది. అబ్బాస్ ఇద్దరు ఉగ్రవాదులను సంబంధిత అధికారులకు అప్పగించాడు.

"ఎక్సలెంట్ క్యాప్టన్. చెప్పిన పని చక్కగా పూర్తిచేశారు. రేపు మీరు వీళ్ళిద్దరిని తీసుకుని ఢిల్లీ వెళ్ళాలి. అధికారులకు స్వయంగా మీరు అప్పగించి రావాలి"అన్నాడు బ్రిగేడియర్.

"యస్ సార్"అన్నాడు అబ్బాస్.

పావుగంటలో మిగత ఫార్మాలిటిస్ పూర్తిచేసుకుని తన చాంబర్స్ చేరుకున్నాడు అబ్బాస్. సెల్ తీసి మిత్రవిందకు కాల్ చేశాడు. అతని కాల్ కోసమే ఎదురుచూస్తున్నట్టుగా వెంటనే రెస్పాండ్ అయింది ఆమె.

"అనుకున్న పని పూర్తయింది మిత్రవింద. ఆ ఇద్దరు ఉగ్రవాదులను పట్టుకుని మా అధికారులకు అప్పగించాను"అన్నాడు అబ్బాస్.

"అబ్బా ఇప్పుడు నా మనస్సు ప్రశాంతంగా ఉంది. ఇక మన పెళ్ళికి ఎలాంటి ఆటంకం ఉండదు కదూ"అంది మిత్రవింద. ఆమె గొంతులో ప్రపంచాన్ని జయించినంత సంతోషం కనిపిస్తోంది.

"అవును. ఈ శుభవార్తను అమ్మకు చెప్పాలి. తను కూడా సంతోషిస్తుంది"అన్నాడు అబ్బాస్.

"ఉద్యోగానికి రిజైన్ చెయ్యనా"అంది మిత్రవింద.

"నీకు ఏది వచ్చిన పట్టలేం. అప్పుడే అంత తొందరపడకు. ఉన్నట్టుండి నువ్వు ఉద్యోగానికి రాజీనామా చేస్తే అందరికి అనుమానం వస్తుంది. అందుకే కొన్ని రోజులు ఓపిక పట్టు. సమయం అనుకూలంగా ఉన్నప్పుడు నేనే నిన్ను రిజైన్ చెయ్యమని చెప్తాను సరేనా."

"అలాగే అంది నిరుత్సాహంగా.

"ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటి"మళ్ళీ అంది మిత్రవింద.

"రేపు ఉగ్రవాదులను తీసుకుని ఢిల్లీ వెళుతున్నాను. వాళ్ళను మీ అధికారులకు అప్పగించిన తరువాత వెంటనే తిరిగి వస్తాను. తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం"అన్నాడు అబ్బాస్.

పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఏయిర్ లైన్ కు చెందిన స్పెషల్ విమానం ఢిల్లీ ఏయిర్ పోర్ట్ లో మెత్తగా లాండ్ అయింది. అందులోంచి ముందు ఇద్దరు సెక్యూరిటి కమెండోలు దిగారు. చుట్టు ఒకసారి సర్వేచేశారు. తరువాత చేతితో లోపల సైగ చేశారు. లోపలనుంచి ఇంకో ఇద్దరు సెక్యూరిటి మజీద్ ఖాన్ నసీర్ ఖాన్ లను పట్టుకుని దిగారు. వాళ్ళిద్దరు మత్తుతో జోగుతున్నారు. భారత అధికారులకు వాళ్ళను అప్పగించే సమయంలో ఎలాంటి సమస్యలు రాకూడదని అబ్బాస్ వాళ్ళను డ్రగ్ చేశాడు.

చివరగా అబ్బాస్ దిగాడు.

వాళ్ళను రిసివ్ చేసుకోవటానికి భారత్ నుంచి సంబంధిత అధికారులు వచ్చారు.

"ఇదిగో నుంచి మీరు వెతుకతున్న ఉగ్రవాదులు"అన్నాడు అబ్బాస్.

"ద్యాంక్స్ మిస్టర్ క్యాప్టన్. మీ వాళ్ళు చెప్పిన పని పూర్తిచేశారు. మాకు చాల సంతోషంగా ఉంది"అన్నాడు భారత అధికారి.

"ఇక మేము బయలుదేరవచ్చా"అడిగాడు అబ్బాస్.

"నో మీరు అప్పుడే వెళ్ళటానికి వీలులేదు. మా రక్షణమంత్రి మీ గౌరవార్ధం ఒక పార్టీ ఏర్పాటు చేశాడు. దానికి మీరు తప్పకుండ రావాలి. ఈ రోజు సాయంత్రం ఆరుగంటలకు పార్టీ. పార్టీ అయిన తరువాత మీరు వెళ్ళవచ్చు"అన్నాడు ఆ అధికారి.

అబ్బాస్ కు పెద్దగా ఇష్టంలేకపోయిన సరే అన్నాడు.

తరువాత కార్యక్రమం చాల వేగంగా జరిగిపోయింది. ఇద్దరు ఉగ్రవాదులను తీసుకుని అధికారులు వెళ్ళిపోయారు. అబ్బాస్ కు అతని టీమ్ కు మిలిటరి గెస్ట్ హవుస్ విడిది ఏర్పాటు చేశాడు. అక్కడికి చేరుకున్న వెంటనే అబ్బాస్ తన పై అధికారికి కాల్ చేసి పార్టీ విషయం చెప్పాడు.

"పార్టీ అటెండ్ అయిన తరువాతనే బయలుదేరండి. అంతగా ఆహ్వానించినప్పుడు కాదనటం బాగుండదు"అన్నాడు బ్రిగేడియర్.

ఆ తరువాత అబ్బాస్ మిత్రవిందకు కాల్ చేసి మాట్లాడాడు.

"అంతా సవ్యంగా జరిగింది మిత్రవింద. మీ వాళ్ళు పార్టీ ఏర్పాటు చేశారు. పార్టీ ముగిసిన తరువాత బయలుదేరుతాను"అన్నాడు అబ్బాస్.

ఆ రోజు సాయంత్రం అరుగంటలకు పెద్ద హొటల్ లో పార్చీ జరిగింది. రక్షణమంత్రి స్వయంగా వచ్చి అబ్బాస్ ను అభినందించాడు.

"ఎక్సలెంట్ వర్క్ నాకు మాత్రం ఒక విషయంలో ఆశ్చర్యంగా ఉంది అన్నాడు మంత్రి.

"ఏమిటి మినిస్టర్"అన్నాడు అబ్బాస్.

"ఇంత తొందరగా మీరు వాళ్ళను పట్టుకుంటారని నేను ఊహించలేదు. మీ దేశంలో నీ లాంటి సమర్ధుడైన ఆఫీసర్ ఉన్నాడంటే నాకు ఇంకా నమ్మకం కలగటంలేదు"అన్నాడు నవ్వుతూ.

ఆ మాటలు చురకు్క మంటు తగిలాయి అబ్బాస్. తలుచుకుంటే అతను రిటార్ట్ ఇచ్చేవాడు. కాని అతిధిగా వచ్చాడు కనుక నవ్వుతూ ఉండిపోయాడు.

"వాళ్ళను పట్టుకోవటానికి ఇన్ని రోజులు తీసుకున్నారంటే మీ అధికారులు ఉగ్రవాదుల

విషయాన్ని చాల సీరియస్ గా తీసుకున్నట్టుగా కనిపించటంలేదు. నేను ప్రెస్ మీట్ పెట్టి కొంచం గట్టిగా మాట్లాడేసరికి మీ వాళ్ళు బెదిరిపోయి ఆఘమేఘాలమీద వీళ్ళను పట్టుకున్నారు. ఈ పని ముందే చేసి ఉంటే సమస్య ఉండేది కాదు కదా"అన్నాడురక్షణమంత్రి.

అబ్బాస్ ఏం మాట్లాడలేదు. భావరహితంగా నిలబడి ఆయన మాటలు వింటున్నాడు.

రక్షణమంత్రి పక్కన ఉన్న భారతఅధికారి కంగారుగా మంత్రి వైపు చూశాడు. ఇలాంటి శుభసందర్భంలో ఆయన ఇలాంటి పరుషమైన మాటలు మాట్లాడటం అతనికి ఏమాత్రం నచ్చలేదు. సదరు మంత్రిని ఆపాలని ప్రయత్నించాడు కాని అతని ప్రయత్నం పూర్తిగా విఫలమైంది.

అబ్బాస్ మాట్లాడకపోయేసరికి మంత్రి ఇంకా రెచ్చిపోయాడు.

"అయిన మీ వాళ్ళకు ఎందుకంత అహంకారం. మీ దేశం కొత్తగా ఆకాశంలోంచి ఉడిపడింది కాదు. ఒకప్పుడు అఖండ భారత్ లో మీ దేశం ఒక భాగం. మేము దయతలిసి ఇస్తే మీకో దేశం ఏర్పడింది. మీ రక్షణమంత్రి మా దేశం గురించి అవాకులు చెవాకులు పేలాడు. తలుచుకుంటే మీ దేశాన్ని కొన్ని గంటలలో మేము స్వాధీనం చేసుకోగలం. ముందు నుంచి మా దేశం శాంతిని స్నేహాన్ని కాంక్షించే దేశం. అందుకే మీ విషయంలో మేము పెద్దగా సీరియస్ గా లేము. మా మంచితనాన్ని చేతకాని తనంగా భావిస్తోంది మీ ప్రభుత్వం. ఇది మంచిది కాదని మా మాటగా మీ వాళ్ళకు చెప్పండి. ఇలా మాట్లాడినందుకు ఏం అనుకోకండి"అంటు నవ్వాడు.

అప్పుడు కూడా అబ్బాస్ ఏం మాట్లాడలేదు. కాని భారత అధికారి మాత్రం ఆందోళనగా అటుఇటు చూశాడు. పార్టికి కొంతమంది పత్రిక విలేఖరులు కూడా వచ్చారు. వాళ్ళలో ఎవరో ఒకరు ఈ మాటలు వింటే రేపు పేపర్ లో ఫ్రంట్ పేజిలో ఈ విషయం ప్రముఖంగా వస్తుంది. వాళ్ళకు కొంచం దూరంలో ఒక వ్యక్తి మాత్రం కనిపించాడు. అతను కూడా ఒక పత్రిక విలేఖరి. పాకిస్థాన్ దేశానికి సంబంధించిన మనిషి. అతను క్యాజువల్ గా తన ఫోన్ లో రికార్డర్ ను ఆన్ చేసి పెట్టాడు. అనుకోకుండ రక్షణమంత్రి మాట్లాడిన మాటలు అందులో రికార్డ్ అయ్యాయి.

మాములుగా కొంతమంది తమ సెల్ ఫోన్ తో మరికొంతమంది విడియోతో ఆ పార్టీని షూట్ చేస్తున్నారు. అబ్బాస్ మాత్రం మంత్రి మాటలు కొంచం కూడా పట్టించుకోలేదు. దాని వల్ల అతనికి నష్టమే కాని లాభం ఏమాత్రం లేదు. ప్రస్తుతం అతని ఆలోచన అంతా మిత్రవిందకు తనకు జరిగే పెళ్ళి మీద ఉంది. ఒకసారి పెళ్ళయితే దేనికి ఎవరిని లెక్కచెయ్యవలసిన అవసరం ఉండదు. అలాగని అతనికి దేశభక్తి లేదనలేం. ఇలాంటి మాటలు అతని రక్షణమంత్రి కూడా అన్నాడు. ఇద్దరు మంత్రులు దొందుదొందే. ఇద్దరు అనుభవం ఉన్న రాజకీయనాయకులు. కాని నోరును మాత్రం అదుపులో ఉంచుకోలేకపోతున్నారు. ఎప్పుడు ఏ సమయంలో ఏం మాట్లాడాలో ఇద్దరికి తెలియదు.

అయితే అబ్బాస్ కాని భారతరక్షణమంత్రి కాని ఒక విషయం గమనించలేదు. అబ్బాస్ కు కొంచం దూరంలో ఇద్దరు సెక్యూరిటి సిబ్బంది ఉన్నారు. వాళ్ళు రక్షణమంత్రి మాటలు విన్నారు. ఒక్కసారిగా కోపంతో ఊగిపోయారు. ఆవేశంతో వాళ్ళ పిడికిళ్ళు గట్టిగా బిగుసుకున్నాయి.

పార్టీ అయిన తరువాత అదే రోజు రాత్రి పాకిస్థాన్ బయలుదేరారు అబ్బాస్ అతని టీమ్.




ఇస్లామాబాద్ చేరుకున్న వెంటనే అబ్బాస్ తన సూపీరియర్ దగ్గరకు వెళ్ళి రిపోర్ట్ చేశాడు. రక్షణమంత్రి ఇచ్చిన పార్టీలో జరిగింది మాత్రం అతను చెప్పలేదు. మాములుగా ప్రోటోకోల్ ప్రకారం జరిగింది చెప్పి అతను వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోయిన తరువాత నలుగురిలో ఇద్దరు వెళ్ళిపోయారు కాని ఇద్దరు మాత్రం వెళ్ళకుండ అక్కడే నిలబడ్డారు. "బ్రిగేడియర్ మీతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి "అన్నాడు సెక్యూరిటిలో ఒకడు."ఏమిటి?అడిగాడు బ్రిగేడియర్. సెక్యూరిటి ఏం మాట్లాడకుండ తన సెల్ ఫోన్ ఆన్ చేశాడు. అందులో రక్షణమంత్రి పార్టీలో మాట్లాడిన మాటలు స్పష్టంగా వినిపించాయి. ఆ మాటలు ఎంతో పరుషంగా ఆహంకారపూరితంగా ఉండటంతో బ్రిగేడియర్ మొహం అవమానంతో రగిలిపోయింది. వెంటనే ఆ సెల్ తీసుకుని తన సూపీరియర్ ఆఫీసర్ కల్నల్ దగ్గరకు వెళ్ళాడు. ఇద్దరు కలిసి ఒకటికి రెండు సార్లు ఆ విడియో క్లిప్పింగ్ చూశారు."ఎంత ధైర్యం మంత్రి ఇష్టంవచ్చినట్టు మాట్లాడతాడా. మనమేనా చేతికి గాజులు తొడుక్కుని కూర్చుంది"అన్నాడు కల్నల్ "ఈ విషయాన్ని మనం తేలికగా తీసుకోవటానికి వీలులేదు. దీనికి తగిన రిటార్డ్ ఇవ్వాలి"అన్నాడు బ్రిగేడియర్. "అవును ముందు మన మంత్రితో చర్చిద్దాం. ఆయన అభిప్రాయం ఏమిటో తెలుసుకుందాం. తరువాత మన నిర్ణయం చెప్తాం"అన్నాడు కల్నల్. ఇద్దరు ఇంకా కొంచం సేపు మాట్లాడుకున్న తరువాత గదిలోంచి బయటకు వచ్చారు.

వాళ్ళకోసం ఎదురుచూస్తూ సెక్యూరిటి ఇంకా అక్కడే ఉన్నాడు. "చాల మంచి సమాచారం ఇచ్చావు. నువ్వు వెళ్ళు నీ సెల్ తరువాత పంపిస్తాం"అన్నాడు బ్రిగేడియర్. సెక్యూరిటి స్టిఫ్ గా వాళ్ళకు సెల్యూట్ చేసి వెళ్ళిపోయాడు. వెంటనే   కల్నల్ ఫోన్ తీసి రక్షణమంత్రి పిఏతో మాట్లాడాడు. "నాకు అర్జంటుగా మంత్రిగారితో అపాయింట్ మెంట్ కావాలి. నాతో పాటు బ్రిగేడియర్ కూడా వస్తున్నాడు' అన్నాడు. ఆ రోజు రాత్రి పదిగంటలకు మంత్రి అపాయింట్ మెంట్ దొరికింది ఇద్దరికి. సరిగ్గా ఆ టైంకు ఆయన ఫారమ్ హౌజ్ లోకి కలుసుకున్నారు.ముగ్గురు స్విమ్మింగ్ పూల్ పక్కన సమావేశం అయ్యారు.ఉపోద్ఘాతం లేకుండ కల్నల్ అసలు విషయానికి వచ్చేశాడు. సెల్ తీసి విడియో క్లిప్పింగ్ చూపించాడు. "మైగాడ్ ఎంత అహంకారం. మనం వాళ్ళతో స్నేహం చెయ్యటానికి చెయ్యి అందిస్తే ఆ

చేతినే నరకాలని చూస్తాడా. ఏం చూసుకుని ఆ మంత్రిగాడికి అంత గర్వం"కోపంతో కుతకుతలాడిపోతూ అన్నాడు మంత్రి."ఇలా మనం చేతులు కట్టుకుని కూర్చుంటే లాభం లేదు. ఏదో ఒకటి చెయ్యాలి. ఆ భారత్ ను దెబ్బతియ్యాలి"అన్నాడు కల్నల్."ఏం చెయ్యాలో మీరే చెప్పండి. పేరుకు మేము మంత్రులం అయిన అధికారం అంతా మీ చేతులలో ఉంది. మీరు ఏం చేసిన నాకేం అభ్యంతరం లేదు."అన్నాడు మంత్రి.ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్నాడు కల్నల్. తన ప్లాన్ ఏమిటో మెల్లగా చెప్పటం మొదలుపెట్టాడు.

అయిదు నిమిషాల తరువాత పూర్తిచేసి అన్నాడు."ఇలా చేస్తే మన ప్రజలు కోపంతో రగిలిపోతారు. దీన్ని మనం అవకాశంగా తీసుకుని ఇండియా మీద యుద్ధం ప్రకటిద్దాం. మనం కొత్తగా కనిపెట్టిన మిసైల్ ను ఇప్పుడు ప్రయోగించే అవకాశం దొరుకుతుంది.""దీనికి మన ప్రధాన మంత్రిగారు ఒప్పుకుంటారా"సందేహం వెలిబుచ్చాడు మంత్రి." ఆ విషయంలో మీకు ఎలాంటి అనుమానం వద్దు. ఆయనను ఒప్పించే బాధ్యత మాది. ఈ లోగా మీరు చెయ్యవలసినంది చెయ్యండి. మొదట చిన్న నిప్పును రాజేయ్యండి. క్రమంగా అది అగ్ని జ్వాలగా మారిదేశాన్ని అతలాకుతలం చేస్తుంది. ఆ తరువాత మనం అనుకున్నది తేలికగా జరిగిపోతుంది"అన్నాడు కల్నల్."ఆ విషయం నాకు విడిచి పెట్టండి అంతా నేను చూసుకుంటాను"ఉత్సాహంగా అన్నాడు మంత్రి.అయిదు నిమిషాలు మాట్లాడిన తరువాత అధికారులు ఇద్దరు బయలుదేరారు. ఇద్దరి మొహాలు ఆనందంతో ఏదో గొప్ప విజయం సాధించినట్టు వెలిగిపోతున్నాయి. ఎలాగు ఇంకా కొన్ని రోజులలో ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారం చేజిక్కించుకోవటానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

చిన్న జవాన్లతో సహా అధికారులందరిని తమకు అనుకూలంగా మరల్చుకున్నారు. కాని అంతవరకు ఆగకకముందే ఇప్పుడు ఇద్దరికి ఒక మంచి సాకు దొరికింది. దీన్ని అడ్డంపెట్టుకుని తమ లక్ష్యం పూర్తిచేసుకోవాలని వాళ్ళ ప్లాన్.అదే రోజు రాత్రి భారతరక్షణమంత్రి మాట్లాడిన విడియో క్లిప్పింగ్ వైరల్అయింది. చాల మంది సెల్ ఫోన్ లలో అది అప్ లోడ్ అయింది. యువకులు, యువతు లు, స్టూడెంట్స్ అధికారులు అన్న తేడా లేకుండ అందరి సెల్ ఫోన్ లలో ఆ విడియో వచ్చేసింది. అది చూసిన యువకులు కోపంతో రగిలిపోయారు. కాలేజి స్టూడెంట్స్ అందరు ఒక్కసారిగా ఉవెత్తున లేచారు. భారత్ ను ఇష్టం వచ్చినట్టు తిడుతూ కాలేజిలను మూయించారు. ఉద్యోగస్తులు కూడా అదే విధంగా రియాక్ట్ అయి తమ ఆఫీసులోంచి బయటకు వచ్చారు. చిన్నవాళ్ళు పెద్దవాళ్ళు అన్న తేడాలేకుండ జనం ఉవ్వెత్తున లేచి రోడ్డు మీద పడ్డారు. అదే రోజు రాత్రి సిటిలో పెద్ద గొడవ జరిగింది. కొంతమంది యువకులు ఒక పెద్ మాల్ లోకి వెళ్ళి ఇష్టంవచ్చినట్టు దాన్ని ధ్వసం చేశారు. అడ్డుపడిన షాపు సిబ్బందిని ఇష్టంవచ్చినట్టు కొట్టారు.

అదే సమయంలో మరో నాలుగు చోట ఇలాగే ధ్వసం జరిగింది. కేవలం ఇస్లామాబాద్ లో మాత్రమే కాకుండ కరాచి ఇంకా పెద్ద పెద్ద సిటిలో గొడవలు మొదలు అయ్యాయి. అన్ని ఒక ప్లాన్ ప్రకారం జరుగుతున్నట్టుగా ఒకే టైం లో జరిగిపోయాయి. సందటిలో సడేమియాలా కొంత మంది గూండాలు రౌడీలు క్రిమినల్స్ స్టూడెంట్స్ గుంపులోకి ప్రవేశించి ఆడవాళ్ళమీద యువతుల మీద అత్యాచారం చేశారు కొంతమందిని నడిరోడ్డు మీద పట్టుకుని బట్టలు తీసేసి మృగంలా ప్రవర్తించారు. దాంతో పోలీసులు కాల్పులు జరపవలసివచ్చింది. ఇలాంటి సంఘటనలు నాలుగు సిటిలో జరగటంతో పోలీసులు కూడబలుక్కున్నట్టు ఒకే సారి గుంపుమీద కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో దాదాపు వంద మంది మరణించారు. అయిన గొడవలు కాని రాస్తారోకాలు కని తగ్గలేదు. మరింత ఎక్కువయ్యాయి. అధికారు ప్రభుత్వం ఏమాత్రం గొడవలను అణచలేకపోవటంతో ఇది సాకుగా

తీసుకుని మిలిట్రివాళ్ళు రంగంలోకి దిగారు.

అధికారంలో ఉన్న మంత్రులందరిని హౌస్ అరెస్ట్ చేసి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో మార్షల్ లా అమలులోకి తెచ్చారు. రెండు రోజుల తరువాత పాకిస్థాన్ సైన్యం టాంకులతో మిస్సైల్స్ తో సరిహద్దు దగ్గర మోహరించింది. ఈ వార్త విని అబ్బాస్ షాక్ అయ్యాడు. ఒక్క క్షణం పాటు అతని మైండ్ బ్లాంక్ అయిపోయింది. సమస్యమీద సమస్యవస్తూ అతన్ని అతలాకుతలం చేస్తోంది. మిత్రవిందకు అతనికి బహిరంగంగా పెళ్ళికానివ్వకుండ అడ్డుపడుతోంది. ఏం చెయ్యాలో ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో అతనికి అర్థం కావటంలేదు. ఇప్పటికే మిత్రవిందతో దూరంగా ఉంటు నరకయాతన అనుభవిస్తున్నాడు అతను. ఉగ్రవాదుల సమస్యతీరిన తరువాత ఇద్దరు హాయిగా పెళ్ళిచేసుకుని సంతోషంగా ఉందామని అనుకున్నారు. అతను అనుకున్నది ఒకటి జరిగింది ఇంకోకటి. ఈ పరిస్థితిలో అసలు పెళ్ళిచేసుకోవటానికి వీలులేదు. పెళ్ళిమాట అల్లా ఎరుగు అతను ఒక ఇండియన్ పొలిటికల్ అటాచిని ప్రేమించాడని తెలిస్తే చాలు అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెడతారు. మిత్రవిందను కూడా ఊరికే విడిచి పెట్టరు. పొలిటికల్ అటాచి ఉద్యోగం అడ్డం పెట్టుకున తమ దేశంలో ఏజంట్ గా వచ్చిందని అనుమానించి ఇంటరాగేట్ చేస్తారు.

ఆ ఇంటరాగేషన్ పద్ధతులు ఎలా ఉంటాయో అబ్బాస్ కు తెలుసు. మనిషి అయిన వాడు ఆ బాధలను తట్టుకోలేడు. అంతకంటే ఆత్మహత్య నయం అనుకుంటాడు. అలాగని అబ్బాస్ కు చేతులు ముడుచుకుని కూర్చోవాలని లేదు. ఇలాంటి స్థితి వస్తుందని అతను ఊహించ లేకపోయిన ఏదో సమస్య మాత్రం వస్తుందని అతను అనుమానపడ్డాడు. అందుకే మిత్రవిందను పెళ్ళిచేసుకునే ఉపాయం ఆలోచించాడు. ఆ రోజు అతను చాంబర్ లో కూర్చుని భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాడు. దేశం మొత్తాని మిలిట్రి తమ అధీనంలోకి తీసుకోవటంతో అల్లర్లు తగ్గాయి. దాదాపురెండు వందలమంది అమాయకులు పోలీసు కాల్పులలో చనిపోయారు. అదే కాకుండ పాకిస్థాన్ తన సైన్యాన్ని సరిహద్దు దగ్గర మోహరించింది. దీనికి రాటార్థుగా భారత్ కూడా తన బలాలను అవతలవైపు తప్పకుండ సిద్ధం చేస్తుంది. అదే జరిగితే రెండు దేశాల మద్య యుద్ధం అనివార్యం. సమస్య మరింత జటిలం కాకముందే అతనితో మిత్రవింద పెళ్ళి జరిగిపోవాలి. ఏం చెయ్యాలి. టైం గడిచిపోతుంది. సాయంత్రం అయిన అతనికి ఎలాంటి ప్లాన్ తట్టలేదు. ఇంటికి బయలుదేరుతూ మిత్రవిందకు కాల్ చేశాడు."

ఎలా ఉన్నావు"అడిగాడు. "ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దినదినగండంగా గడుపుతున్నాను. ఏ క్షణంలో రౌడీలు వచ్చి ఎంబసీమీద దాడిచేస్తారో అని భయంతో హడలిచస్తున్నాను"అంది మిత్రవింద."లోపల ఉన్నంతవరకు మీకు ఏ సమస్య రాదు. దయచేసి ఎట్టిపరిస్థితిలోను బయటకు మాత్రం రాకు. ఎట్టి పరిస్థితిలోను ఎంబసి మీద మాత్రం దాడి జరగదు. నేను గ్యారంటి"అన్నాడు అబ్బాస్."ఏమిటి ఈ దారుణం. మన పరిస్థితి ఏమిటి? ఇంకా ఎంతకాలం మనం ఇలా దూరదూరంగా ఉండాలి."“వర్రికాకు. ఇంకో రెండు రోజులు ఓపికపట్టు. మన సమస్యకు శాశ్వతమైన పరిష్కారం చెప్తాను. ఆ తరువాత మనిద్దరిని ఎవరు వేరు చెయ్యలేరు. రెండు ప్రభుత్వాలు ఏకమైన మన జోలికి రాదు. నాకు రెండు రోజులు టైం ఇవ్వు చాలు. ఈ లోగా నువ్వు మాత్రం ఒంటరిగా ఎక్కడికి బయటకు వెళ్ళకు".“అలాగే నువ్వు మాత్రం ఏదో ప్లాన్ ఆలోచించి నన్ను ఈ జైలునుంచి బయటకు తీసుకురా. ఇక్కడ నాకు ఊపిరి అడటం లేదు. పైగా మీ దేశంలో పరిస్థితులు చాల అద్వాన్నాంగా మారిపోయాయి. ఏ సమయంలో ఏం జరుగుతుందో ఊహించలేకుండ ఉన్నాను."

“నాకు మాత్రం తెలియదా. అందుకే నిన్ను రెండు రోజులు ఓపికపట్టమని చెప్పుతున్నాను. ఈ లోగా ఏదో ప్లాన్ ఆలోచించి మన పెళ్ళి జరిగేలా చూస్తాను. సరే ఉంటాను. వీలుచూసుకుని రాత్రి కాల్ చేస్తాను”అని చెప్పి లైన్ కట్ చేశాడు అబ్బాస్. అరగంట తరువాత అతను ఇంటికి చేరుకున్నాడు. వాహనాన్ని పార్కింగ్ స్పేస్ లో పార్క్ చేసి వస్తుంటే అప్పుడే అనూహ్యమైన పరిణామం జరిగింది. అతని మెదడులో ఒక అద్భుతమైన పధకం వచ్చింది. రెండు రోజులు గడిచాయి. అయిన అబ్బాస్ నుంచి ఎలాంటి కాల్ రాలేదు. బహుశా బిజీగా ఉన్నాడని భావించి సరిపెట్టుకుంది. ఆ రోజు మాములుగా అంబాసిడర్ చాంబర్స్ లోకి వెళ్ళింది. ఆయన చాల అనీజీగా ఉన్నాడు. మూడ్ ఏమాత్రం బాగాలేదని ఆయన వాలకం చప్పకనే చెప్పుతుంది. “ఏం జరిగింది సార్ “అలా ఉన్నారు”అడిగింది మిత్రవింద.“పాకిస్తాన్ రక్షణమంత్రి దగ్గరనుంచి ఇప్పుడే కాల్ వచ్చింది. ఇంకో గంటలో తనని కలుసుకోమని చెప్పాడు”అన్నాడు అంబాసిడర్.“దీనికి     ఇంత కంగారు ఎందుకు. ఇంతకుముందు కూడా మీరు రెండుమూడుసార్లు వెళ్ళారు కదా. ఇది కొత్త కాదు కదా”అంది మిత్రవింద. “అప్పుడు స్నేహపూర్వకంగా వెళ్ళాను. కాని ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. రెండు దేశాలు ఒకరి మీద ఒకరు కారాలు మిరియాలు నూరిపోసుకుంటున్నారు. పైగా పాకిస్తాన్ తన జవాన్లను మిస్సైల్స్ ను సరిహద్దు దగ్గర మొహరించింది.

ఇండియా కూడా దానికి దీటుగా సై అంటుంది. ఇలాంటి పరిస్థితిలో రక్షణమంత్రి పనిగట్టుకుని పిలిచాడంటే ఏదో ముఖ్యమైన కారణం ఉంటుంది. అదేమిటో నా ఊహకు అందటం లేదు. చూడాలి ఏం చెప్తాడో”అన్నాడు స్వగతంగా అంబాసిడర్. మిత్రవింద     కుడి కన్ను అప్రయత్నంగా అదిరింది. కుడి కన్ను అదిరితే ఏదో జరగకూడనిది జరుగుతుందని అంటారు. ఆ మాటలలో నిజం ఎంత ఉందో మిత్రవిందకు తెలియదు. కాని ఉగ్రవాదులు బారముల్లాలో తన ఇంటిమీద దాడిచేసినప్పుడు కూడా ఇలాగే ఆమె కుడికన్ను అదిరింది. అప్పుడు దానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. కాని జరగకూడని దారుణం మాత్రం జరిగిపోయింది. మళ్ళీ చాల రోజుల తరువాత మళ్ళీ అదే అనుభవం ఇప్పుడు ఎదురవుతుంది. ఎలాంటి చెడువార్త వినవలసివస్తుందో. “సరే మేడం నేను బయలుదేరుతాను. ఎవరు ఎంబసిని దాటి ఎక్కడికి వెళ్ళవద్దు”అని హెచ్చరించి వెళ్ళి తన కారులో కూర్చున్నాడు. క్షణం తరువాత ఆయన కారు వేగంగా బయటకు దూసుకుపోయింది. అరగంట తరువాత కారు పాకిస్తాన్ రక్షణమంత్రి ఆఫీసు ప్రెమిసెస్ లో ఆగింది. అంబాసిడర్ గంభీరంగా దిగి మంత్రి చాంబర్స్ లోకి వెళ్ళాడు. మాములు ఫార్మాలిటిస్ పూర్తయిన తరువాత అసలు విషయానికి వచ్చాడు మంత్రి.“మీకు మూడురోజులు టైం ఇస్తున్నాను.

ఈ లోగా మీరు మీ స్టాఫ్ ఈ దేశం విడిచి వెళ్ళిపోవాలి.”“మా వల్ల ఏం తప్పుజరిగంది మినిస్టర్”ఆందోలనగా అన్నాడు అంబాసిడర్.“మీకు సంజాయిషి చెప్పుకోవలసిన అవసరం నాకు లేదు. ఈ నిర్ణయం నేను తీసుకుంది కాదు. మా ప్రభుత్వం కూర్చుని బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. మీ స్టాఫ్ లో అందరు వెళ్ళిపోవనవసరం లేదు. మేము ఇచ్చిన లిస్ట్ లో ఉన్న వాళ్ళు మాత్రం ఖచ్చితంగా వెళ్ళాలి”అంటు ఒక కాగితాన్ని అంబాసిడర్ ముందు పెట్టాడు మంత్రి. వణుకుతున్న చేతులతో ఆ లిస్ట్ అందుకుని చూశాడు. అందులో దాదాపు యాభైమంది పేర్లు ఉన్నాయి. అందులో ఎవరి పేర్లు ఉన్నాయో చూడకుండ అంబాసిడర్ ఆ లిస్ట్ ను కోటు జేబులో పెట్టుకున్నాడు. ఇప్పుడుఏం చెప్పిన మంత్రి ఒప్పుకోడని అంబాసిడర్ కు అర్ధమైంది. మంత్రికి నమస్కారం చేసి ఆయన చాంబర్స్ లోంచి బయటకు వచ్చాడు. అరగంట తరువాత తన ఎంబసి చేరుకుని తన చాంబర్స్ లో కూర్చున్నాడు. ఆయన వాలకం గమనించిన మిత్రవింద ఆయన చాంబర్స్ లోకి వెళ్ళి “ఏం జరిగింది సార్ “అలా ఉన్నారు”అని అడిగింది.“మూడు రోజులలో మనం ఈ దేశం విడిచి

వెళ్ళిపోవాలి"అన్నాడు మెల్లగా అంబాసిడర్."ఎందుకని"ఆశ్చర్యంగా అడిగింది మిత్రవింద. "కారణం మన రెండు దేశాల మధ్య ఉన్న ఉద్వేగవాతావరణం. ఎంబసిలో పనిచేస్తున్నవాళ్ళంతా వెళ్ళనవసరం లేదు. యాభై మంది మాత్రం తప్పకుండ వెళ్ళిపోవాలి.

ఇదిగో వాళ్ళు ఇచ్చిన లిస్ట్ "అని ఇచ్చాడు అంబాసిడర్. మిత్రవింద ఆ కాగితాన్ని అందుకుని చూసింది. ఒక్కోక్కో పేరు చూస్తున్న ఆమె చివరగా ఉన్న పేరును చూసి కట్‌రాయిలా బిగుసుకుపోయింది. అది ఆమె పేరు. రక్తం ఇంకిపోయినట్టు మిత్రవింద మొహం పాలి పోయింది "సార్ ఇది అన్యాయం"అంది మిత్రవింద."దాని గురించి చర్చించటం అనవసరం ఈ విషయం గురించి స్టాఫ్ మొత్తానికి చెప్పండి. సామానులు సర్దుకుని రెడిగా ఉండమని చెప్పండి. మూడు రోజులలో వెళ్ళిపోవాలి. ఆ తరువాత ఒక్క క్షణం ఈ దేశంలో ఉన్నా పోలీసులు అరెస్ట్ చేసి జైలులో పెడతారు"అన్నాడు అంబాసిడర్.నిద్రలో నడుస్తున్న దానిలా అంబాసిడర్ చాంబర్స్ లోంచి బయటకు వచ్చిది మిత్రవింద. ఇంకో మూడు రోజులు మాత్రమే మిత్రవింద ఈ దేశంలో ఉంటుంది. తరువాత దేశం విడిచివెళ్ళిపోవాలి ఆమె. ఈ లోగా అబ్బాస్ తో ఆమె పెళ్ళి జరిగిపోవాలి. లేకపోతే ఇద్దరు శాశ్వతంగా ఒకరికి ఒకరు దూరం అయిపోతారు. ఈ జన్మలో కలుసుకోవటం జరగదదు. పైగా రెండు దేశాలు యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి.

తన చాంబర్స్ లో కూర్చుని అబ్బాస్ కు కాల్ చేసింది. ఎన్ని సార్లు చేసిన అబ్బాస్ దగ్గర నుంచి రెస్పాన్స్ లేదు. భయం కంగారు కలిసికట్టుగా మిత్రవిందను కుదిపేశాయి. ఆ రోజు సాయంత్రం అంతా ఉద్వేకంతో తల్లిడిల్లిపోయింది మిత్రవింద. సరిగ్గా ఆమె ఆఫీసునుంచి బయటకు వస్తున్న సమయంలో ఆమె సెల్ ఫోన్ చప్పుడు చేసింది. డిస్ ప్లే మీద అబ్బాస్ నెంబర్ చూసి వెంటనే సెల్ ఆన్ చేసింది మిత్రవింద. "ఉదయం నుంచి నీకోసం ట్రై చేస్తున్నాను. కాని నువ్వు రెస్పాన్స్ కాలేదు. ఎక్కడ ఉన్నావు"కంగారుగా అడిగింది మిత్రవింద."నాకు అంతా తెలుసు. మూడు రోజులు టైం ఉంది కనుక నువ్వు కంగారుపడవలసింది ఏం లేదు. భయపడకుండ కూల్ గా ఉండు. రెండు రోజులు నాకు కాల్ చెయ్యకు. మూడో రోజు పదిగంటలకు నేనే కాల్ చేసి ఏం చెయ్యాలో చెప్తాను. అంతవరకు పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకుండ కామ్ గా ఉండు. అంతా సర్దుకుంటుంది"అన్నాడు అబ్బాస్."మనకు ఉన్నది మూడు రోజులు మాత్రమే. ఈలోగా నువ్వు ఏదో చేసి మన పెళ్ళి జరిగేలా చూడాలి. ఆ గడువు దాటిపోతే మళ్ళి మనం కలుసుకోవటం అంటు జరగదు"అంది మిత్రవింద."అంతా నాకు తెలుసు. నేను చెప్పినట్టు కామ్ గాఉండుఉంటాను బై "అని లైన్ కట్ చేశాడు అబ్బాస్.మిత్రవిందతో మాట్లాడిన తరువాత అబ్బాస్ సెల్ ఆఫ్ చేసి తన ఆఫీసులోంచి బయటకు వచ్చాడు. జీపులో కూర్చుని తిన్నగా ప్రభుత్వ హాస్పటల్ చేరుకున్నాడు.

చీఫ్ డాక్టర్ ను కలుసుకుని మాట్లాడాడు. "క్యాప్టన్ మీరు కోరినట్టుగానే ఒక అమ్మాయి శవాన్ని దహనం చెయ్యకుండ జాగ్రత్త చేశాం. రండి చూపిస్తాను"అని మర్చ్యురి గదిలోకి తీసుకువెళ్ళాడు. అటెంటర్ ఒక డ్రాయర్ తెరిచి పట్టుకున్నాడు. అందులో ఒక అమ్మాయి శవం. ఆమె దాదాపు మిత్రవింద అంత ఒడ్డు పొడుగు ఉంది."ఈ మధ్య ఈ అమ్మాయి శవం తప్ప ఇంకో ఆడశవం రాలేదు. ఈ అమ్మాయి ఎవరో ఈమె పేరు ఏమిటో మాకుతెలుసు. రోడ్డు మీద చచ్చిపడిఉంటే మున్సిపాలిటి వాళ్ళు తీసుకువచ్చి ఇక్కడ పెట్టారు. ఆమె చనిపోయి పదిరోజులైంది. కాని ఇంతవరకు ఒక్కరు కూడా ఆమె శవాన్ని క్లెయిమ్ చెయ్యటానికి రాలేదు. పేపర్ లో కూడా ప్రకటన చేశాం. కాని ఏం లాభం లేకుండ పోయింది. అప్పుడే మీ దగ్గరనుంచి కాల్ వచ్చింది. పాతికసంవత్సరాలు లోపు ఏదైన అనాధ స్త్రీ శవం వస్తే మీకు చెప్పమని చెప్పారు. అందుకే రూల్స్ కు విరుద్ధం అయిన శవాన్ని జాగ్రత్త

చెయ్యవలసివచ్చింది"అన్నాడు డాక్టర్. "ద్యాంక్యు డాక్టర్. మీ మేలు ఎప్పటికి మరచిపోలేను. ఈ శవాన్ని నేను తీసుకువెళతాను. ఫార్మాలిటిస్ ఉంటే పూర్తిచేసి మరి తీసుకువెళతాను"అన్నాడు అబ్బాస్.డాక్టర్ తో మాట్లాడిన తరువాత అబ్బాస్ తిన్నగా ఆఫీసుకు వెళ్ళకుండ ఇస్లామాబాద్ లో ఒక ఇరుకువిధీలో తన జీపు ఆపాడు. ఆ ప్రాంతం అచ్చంగా హైదరాబాదులో ఉన్న బారకాస్ ఏరియాను పోలి ఉంది. అబ్బాస్ జీపు దిగి ఎదురుగా ఉన్న ఇంట్లోకి వెళ్ళాడు. గట్టిగా తలుపుమీద తట్టాడు. క్షణం తరువాత తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా ఒక పాతికసంవత్సరాల యువకుడు కనిపించాడు. యానిఫారమ్ లో ఉన్న అబ్బాస్ ను చూడగానే అతను చలిజ్వరం వచ్చినవాడిలా వణికాడు."సార్ నేను ఏ నేరం చెయ్యలేదు. రెండు రోజులకు ముందే జైలునుంచి రిలీజ్ అయ్యాను. మార్కెట్టులో చిన్న ఎలక్ట్రిక్ దుకాణం పెట్టుకుని గౌరవంగా బతుకుతున్నాను"అన్నాడు అతను."నిన్ను అరెస్ట్ చెయ్యటానికి రాలేదు. నువ్వు నాకో సహయం చెయ్యాలి. ఊరికే చెయ్యనవసరం లేదు. బాగా డబ్బు ఇస్తాను. చేస్తావా"అడిగాడు అబ్బాస్."నేను మీకు సహయం చెయ్యటం ఏమిటి"ఆశ్చర్యంగా అడిగాడు ఆ యువకుడు. అతని పేరు బేగ్. ఏం చేస్తాం. సమయం అలా వచ్చింది. సరే అసలు విషయం చెప్తాను. ఇదిగో ఫోటో. దీని వెనుక ఆ ఫోటోలో ఉన్న అమ్మాయి పేరు వయస్సు తల్లిపేరు తండ్రి పేరు ఊరు అన్ని వివరాలు ఉన్నాయి. నాకు ఈ రోజు రాత్రిలోగా ఆమె పేరుమీద ఒటర్స్ ఐడి కావాలి. సంబంధిత అధికారి సంతకం కూడా ఫోటో మీద ఉంది. సరిగ్గా అలాంటి సంతకంతోనే నాకు ఆ అమ్మాయిఒటర్ ఐడి కావాలి. నీకు ఎంత కావాలో చెప్పు ఇస్తాను"అని ఒక ఫోటో బేగ్ చేతిలో పెట్టాడు అబ్బాస్."సార్ సంవత్సరం ముందు ఫోర్జరి కేసులో మీ పోలీసులు నన్ను అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కొన్ని రోజులకు ముందే జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చాను. మళ్ళీ అదే నేరం చెయ్యమంటున్నారు"అన్నాడు బేగ్ పాలిపోయిన మొహంతో." అప్పుడు నీ కోసం ఆ తప్పు చేశావు. ఇప్పుడు నాకోసం చెయ్యమంటున్నాను. దీని వల్ల నీకు ఎలాంటి సమస్య రాదు. అంతేకాదు నీ మీద పెండింగ్ లో ఉన్న కేసులని మాఫీ చేయిస్తాను. ముఖ్యంగా ఉగ్రవాదులకు నువ్వు ఫోర్జరీ డాక్యుమెంట్స్ ఇచ్చావని నీ మీద ఆరోపణలు ఉన్నాయి. అది నిజం కాదని నాకు తెలుసు. కాని చట్టానికి తెలియదు. నీ మీద ఆ కేసులన్ని పోవాలంటే నువ్వు ఈ పని చెయ్యక తప్పదు. ఒక మంచి పనికోసం చిన్న నేరం చేస్తే తప్పులేదు ఆలోచించుకో"అన్నాడు అబ్బాస్. బేగ్ ఇంకేం ఆలోచించలేదు. ఫోటో తీసి జేబులో పెట్టుకున్నాడు.

అబ్బాస్ అతనికి ఒకకవరు ఇచ్చి తన జీపులో కూర్చున్నాడు. క్షణం తరువాత జీపు కదిలి ముందుకు వెళ్ళిపోయింది. కవరులో చాల డబ్బు ఉంది. ఆ ఫోటో మిత్రవిందది. ఫోటో కింద అబ్బాస్ కాంటాక్ట్ నెంబర్ ఉంది. రెండు రోజులు గడిచి మూడో రోజు వచ్చింది. పాకిస్థాన్ ఇచ్చిన డెడ్ లైన్ రోజది. ఆ రోజు సరిగ్గా రెండు గంటలలోగా యాభైమంది స్టాఫ్ ఇస్లామాబాద్ విడిచివెళ్ళిపోవాలి. ఆ రోజు ఉదయనుంచి హడావిడి మొదలైంది. ఇండియా బయలుదేరబోతున్న స్టాఫ్ అందరు సంతోషంతో ఊగిపోతున్నారు. ఎప్పుడెప్పుడుతమ దేశానికి వెళ్ళిపోదామా అని పదేపదే ఆరాటపడ్డారు. ఈ శుభసమయం ఈ రోజు వచ్చింది. అందరు ఉదయమే తన సామాన్లు సర్దుకుని సిద్ధంగా ఉన్నారు. మిత్రవింద కూడా తన సామాను సర్దుకుని రెడిగా ఉంది. ఇంకో ఆరుగంటలు మాత్రమే గడవు ఉంది. ఈలోగా అబ్బాస్ కాల్ చేసి అతను తమ పెళ్ళికి ఏం చెయ్యదలచుకున్నాడో తెలుసుకోవాలి. ఫోన్ చేసి చెప్పాలి అతను. కాని ఇంతవరకు అతని వైపు నుంచి ఒక్క కాల్ కూడా రాలేదు. మిత్రవింద మాత్రం భయంతో బిక్కచచ్చిపోతుంది. బయలుదేరబోతున్న స్టాఫ్ అందరు కాంపౌండ్ లో వచ్చి నిలబడ్డారు. భారతప్రభుత్వం వాళ్ళ కోసం స్పెషల్ ఫ్లైట్ సిద్ధం చేసింది. సరిగ్గా పన్నెండు గంటలకు అందరు ఏయిర్ పోర్ట్ చేరుకోవాలి.

రెండు గంటలకు స్పెషల్ ఫ్లైట్ వాళ్ళను తీసుకుని టేకాఫ్ తీసుకుంటుంది. ఏది చేసిన ఏం చేసిన అబ్బాస్ ఈ లోగా చెయ్యాలి. ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ అంబాసిడర్ అతని సతీమణి వచ్చారు."మేము బయలుదేరుతున్నాం. మీరు కూడా టైంకు ఏయిర్ పోర్ట్ చేరుకోండి. అందరు జాగ్రత్తగా ఢిల్లీ చేరుకోండి. బై"అని స్టాఫ్ అందరికి చెప్పి తమ కారులో కూర్చున్నారు. మరుక్షణం కారు వేగంగా ఏయిర్ పోర్ట్ వైపు దూసుకుపోయింది.అందరు తమ దేశానికి వెళ్తున్నందుకు ఆనందంతో కేరింతలు కొడ్తున్నారు. ఒక్క మిత్రవింద తప్ప. ఆమెకు ఆక్కడ నా అన్నవాళ్ళు ఎవరు లేరు. ఇక్కడే ఆమెకు సర్వస్వం అయిన అబ్బాస్ ఉన్నాడు. అతని లేని జీవితం ఆమె ఊహించలేకపోతుంది.పదిగంటలు గడిచాయి. స్టాఫ్ ను తీసుకువెళ్ళటానికి ఒక మెటడర్ వ్యాన్ వచ్చింది. అందులో ఇరవైమంది మాత్రమే పడతారు. అందుకే ముందు ఇరవైమంది తమ సామాన్లు తీసుకుని బయలుదేరారు. వాళ్ళు వెళ్ళిపోవటం చూసి మిత్రవింద గుండెలు రాకెట్ వేగంతో కొట్టుకోవటం మొదలుపెట్టింది. ఇంకో రెండు గంటలు మాత్రమే ఉంది. పాకిస్థాన్ ఇచ్చిన గడువు ఆ టైంతో పూర్తవుతుంది. ఒక్క క్షణం ఆ గడువు దాటిన చట్టవిరుద్ధంగా ఆ దేశంలో ఉన్నట్టు భావించబడుతోంది. మరో ఇరవైమంది వెళ్ళటానికి తయారయ్యారు. అరగంట తరువాత మళ్ళీ మెటడర్ వ్యాన్ వచ్చింది. ఇంకో ఇరవైమంది ఎక్కి ఏయిర్ పోర్ట్ కు వెళ్ళిపోయారు. మరో పదిమంది మాత్రం మిగిలిఉన్నారు.అబ్బాస్ ఇంకా ఎందుకు కాల్ చెయ్యలేదో మిత్రవిందకు అర్ధం కావటం లేదు. మళ్ళీ అరగంట తరువాత మెడటర్ వ్యాన్ వచ్చింది. అప్పుడే అబ్బాస్ దగ్గర నుంచి కాల్ వచ్చింది. ఉపోద్ఘాతం లేకుండ అతను అసలు విషయానికి వచ్చాడు."నేను చెప్పేది జాగ్రత్తగా విను. నువ్వు నీ కారు తీసుకుని ఒంటరిగా ఏయిర్ పోర్ట్ కు బయలుదేరు. నీతో పాటు నీకు సంబంధించిన అన్ని ఐటింటి కార్డ్స్ తీసుకుని బయలుదేరు. సరిగ్గా జిన్నా చౌరస్తా దగ్గరకు చేరుకో. అక్కడనుంచి తిన్నగా వెళితే ఏయిర్ పోర్ట్ వస్తుంది. కాని నువ్వు తిన్నగా వెళ్ళకుండ కుడివైపు తిరుగు. అక్కడనుంచి కొంతదూరం ప్రయాణం చేసి పదవమైలురాయి దగ్గరకు చేరుకో. ఆ రాయికి ఎడంవైపు విశాలమైన మైదానం దాని తరువాత కొండలు లోయలు కనిపిస్తాయి.

అక్కడ నీకోసం ఎదురుచూస్తూఉంటాను. వెంటనే బయలుదేరు"అని ఇంకో మాటకు అవకాశం ఇవ్వకుండ లైన్ కట్ చేశాడు అబ్బాస్.మిత్రవింద కూడా సెల్ ఆఫ్ చేసి తన సామాన్లు తీసుకుంది. అబ్బాస్ కోరిన ఐడింటి కార్డ్స్ కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్స్ ఆమె బ్యాగ్ లో ఉన్నాయి. వాటిని తీసుకుని కారులో కూర్చుంది. గేటు దగ్గర ఉన్న సెక్యూరిటి గార్డ్ ఆమె వైపు ఆశ్చర్యంగా చూశాడు. వ్యాన్ లో వెళ్ళకుండ కారులో వెళ్తున్నందుకు అతనికి విస్మయం కలిగించింది."ఏయిర్ పోర్ట్ చేరుకున్న తరువాత నేను కాల్ చేస్తాను. నువ్వు వచ్చి కారును స్వాధీనం చేసుకో అంది."అబ్బాస్ చెప్పినట్టుగానే ఆమె వేగంగా జిన్నా చౌరస్తా వైపు దూసుకుపోయింది. పావుగంటలో అక్కడికి చేరుకుంది. మిత్రవింద తిన్నగా వెళ్ళకుండ తన కారును కుడివైపుకు కోసింది. అక్కడనుంచి వేగంగా పదవమైలు రాయిదగ్గరకు చేరుకుంది. అబ్బాస్ చెప్పినట్టుగానే కుడివైపు విశాలమైన మైదానం దాని తరువాత కొండలు లోయలు కనిపించాయి. మైదానం దగ్గర ఒక చోట అబ్బాస్ కనిపించాడు. అతని పక్కనే అతని పర్సనల్ కారు ఉంది.మిత్రవింద తన కారును వేగంగా అటువైపుకు తీసుకువెళ్ళింది."మిత్రవింద వెంటనే నువ్వు వేసుకున్న బట్టలు విప్పు"అన్నాడు అబ్బాస్. మిత్రవింద ఆశ్చర్యంగా అతని వైపు చూసింది. ఆమె మొహం సిగ్గుతో ఎర్రబడింది."నా ఉద్దేశం అది కాదు. నీ బట్టలు విప్పి ఈ అమ్మాయికి తొడుగు"అంటు తన కారు డిక్కి తెరిచాడు.

అందులో ఒక అమ్మాయి శవం ఉంది."నీ బట్టలు విప్పి ఈ అమ్మాయికి తొడుగు. తరువాత నీకు సంబంధించిన ఐడింటి కార్డ్స్ కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్ నీ బ్యాగ్ లో పెట్టి ఆమె పక్కన పెట్టు. ఇద్దరం ఆమె శవాన్ని నీకారు డ్రైవింగ్ సీటులో కూర్చోపెడదాం. తరువాత కారును ఎదురుగా ఉన్న

లోయలోకి తోసేద్దాం. దాంతో భారత ఎంబసిలో పనిచేస్తున్న పొలిటికల్ అటాచి మిత్రవింద చరిత్ర సమాప్తం అవుతుంది. కాని అందరు అనుకున్నట్టుగా ఆమె చనిపోలేదు. బెనజీర్ అనే పేరుతో అబ్బాస్ భార్య అయింది"అంటు పూర్తిచేశాడు అబ్బాస్. తరువాత ఇద్దరు కలిసి ఆమెకు మిత్రవింద బట్టలు తొడిగారు. ఆమె పక్కన మిత్రవిందకు సంబంధించిన డాక్యుమెంట్స్ పెట్టి ఆమె శవాన్ని డ్రైవింగ్ సీటులో కూర్చో పెట్టారు. తరువాత ఇద్దరు కలిసి కారును గట్టిగా ముందుకు తోశారు. కారు వేగంగా ముందుకు వెళ్ళి లోయలో పడిపోయింది. ముందు ఢాం అంటు పెద్ద చప్పుడు అయింది. తరువాత కారు తునాతునకలైపోయింది. కారు ఇంజన్ బద్దలై మంటలు వ్యాపించాయి. చిక్కని పొగ సుడులు తిరుగుతు పైకి లేచింది. జరిగింది చూసిన తరువాత ఇద్దరు వెళ్ళి అబ్బాస్ కారు దగ్గర నేలమీద కూర్చున్నారు. అబ్బాస్ మిత్రవింద చుట్టు చేతులు వేసి దగ్గరకు తీసుకున్నాడు.

అతనికి సహకరిస్తూ మిత్రవింద ఇంకా అతనికి దగ్గరగా జరిగింది. ఆ స్పర్షలో కామం లేదు కోరిక లేదు. కేవలం ప్రేమ మాత్రం ఉంది."ఇంతకి ఆ అమ్మాయి ఎవరు"అబ్బాస్ గుండెల్లో తలదాచుకుంటు అడిగింది మిత్రవింద."పేరు ఊరు తెలియదు. ఒక అనాధ శవం. కాని మన పెళ్ళిజరగటానికి తను ఎంతో ఉపయోగపడింది. తను చచ్చిపోయిన మనకు సహాయం చేసింది""ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటి.? అడిగింది మిత్రవింద."మీ ప్రభుత్వానికి లోకానికి ఇండియన్ పొలిటికల్ అటాచి ప్రమాధంలో చనిపోయింది. కాని నువ్వు మాత్రం కొత్త పేరుతో కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నావు. ఈ క్షణం నుంచి నీ పేరు బెనజీర్. ఇస్లామాబాద్ కు వందకిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న గ్రామంలో నువ్వు పుట్టావు.""ఈ మాటలు ఎవరు నమ్ముతారు. పోలీసులకు అనుమానం రాదా." "అందుకే నీ పేరు మీద ఓటరు ఐడిండి కార్డ్ తయారుచేశాను. దీన్ని చూసిన తరువాత చచ్చినట్టు నమ్ముతారు"అంటు అబ్బాస్ ఆమె చేతిలో ఓటర్ కార్డ్ పెట్టాడు.అందులో తన పేరు బెనజీర్ గా ఉండటం చూసి ఆశ్చర్యపోయింది.

"నీకు తెలియకుండ ఈ పని చేసినందుకు నాకు చాల బాధగానే ఉంది. కాని ఏం చెయ్యను. ఇంతకంటే వేరే దారి నాకు కనిపించలేదు. మన కోసం మన పెళ్ళికోసం నీ ఉనికిని పూర్తిగా మార్చేశాను. మీ అమ్మనాన్న ఎంతో ముద్దుగాపెట్టిన పేరును దేశాన్ని మతాన్ని కూడా మార్చేశాను. ఇందుకు నన్ను క్షమించు మిత్రవింద"అన్నాడు అబ్బాస్."బాధపడకు. నువ్వు చేసినపని ఎంత మాత్రం తప్పు కాదు. నాకోసం నీ ఆహారపు అలవాట్లను పద్ధతులను మార్చుకున్నావు. నీతో పాటు మీ అమ్మను కూడా మార్చావు. అంతకంటే నేను మతం మారటం గొప్ప విషయం కాదు. దేశం మతం కంటే కూడా మానవత్వం గొప్పది. అది నీలోను మీ అమ్మలోను ఎంతో పుష్కలంగా ఉంది"అంది మిత్రవింద తన్మయత్వంతో. అబ్బాస్ ఏం చెప్పకుండ ఇంకా ఆమెను తనలోకి పొదుపుకున్నాడు. ఇద్దరు కొన్ని నిమిషాల పాటు ఒకరి స్పర్శను ఒకరు అనుభవిస్తూ అలౌకికమైన ఆనందంలో ఉండిపోయారు.రెండు రోజుల తరువాత అబ్బాస్ మిత్రవింద నిక్కా ఘనంగా జరిగింది. ఇన్ని రోజుల తరువాత కోడలు పిల్ల తన ఇంట్లో అడుగుపెడ్తున్నందుకు షబ్నమ్ సంతోషం అంతా ఇంతా కాదు. ఆ మరునాడు హొటల్ లో రిసప్షన్ జరిగింది. దానికి బ్రిగేడియర్ కల్నల్ మరికొంతమంది అధికారులు వచ్చారు. బెనజీర్ వేషంలో ఉన్న మిత్రవిందను చూసి ఒక అధికారి ఆశ్చర్యపోయాడు. అతను ఆ రోజు అబ్బాస్ ను హొటల్ లో కలిసినవ్యక్తి. అప్పుడు అబ్బాస్ మిత్రవిందను తన దూరపు చుట్టంగా పరిచయం చేశాడు."బ్రిగేడియర్ సాబ్ ఈ పెళ్ళి కూతురిని ఇంతకుముందు చూశాను.

ఆమె అచ్చంగా ఎంబసిలో పనిచేసిన లేడి పొలిటికల్ అటాచిలా ఉంది"అన్నాడు."పిచ్చిపిచ్చిగా వాగకు. ఆ పొలిటికల్ అటాచి ప్రమాధవశతు చనిపోయింది. ఆమెకు ఈమేకు కొంచం పోలికలు

ఉండవచ్చు. అంతమాత్రాన్న ఈమే ఆమె కాదు"అన్నాడు బ్రిగేడియర్. అయిన అతని అనుమానం తీరలేదు. తన సెల్ తో మిత్రవింద ఫోటో తీశాడు. తరువాత తమ దగ్గర ఉన్న ఎంబసి స్టాఫ్ ఫోటోలను చూశాడు. అందులో ఉన్న మిత్రవింద ఫోటోను అబ్బాస్ పక్కన బెనజీర్ రూపంలో ఉన్న మిత్రవిందను పోల్చి చూశాడు.     ఆమె ఖచ్చితంగా మిత్రవింద అని అతనికి అర్థమైంది. వెంటనే తన అనుమానాన్ని కల్నల్ కు బ్రిగేడియర్ కు రిపోర్ట్ రూపంలో పంపించాడు.ఈ విషయం ఏం తెలియని అబ్బాస్ మిత్రవింద తమ హనిమూన్ ను ఇండియాలో ఆగ్రలో గడుపాలని తీర్మానించుకున్నారు.

సమాప్తం